# సూర్యచంద్ర



చిట్టారెడ్డి సూర్యకుమారి

# సూర్య చంద్ర

## తొలి సంధ్య !

నీలాల నింగిలో నిశ్శబ్దంగా జంటగా కృష్ణ పక్ష చంద్రుడూ, రోహిణీ నక్షత్రం ఇంకా వెలుగుతూనే ఉన్నాయి.

తూర్పు తెల్లబడింది.

భక్తులు దేవుణ్ని స్తుతిస్తూ మేల్కొలుపు పాడుతుండగా తూర్పు వాకిళ్ళు తెరుచుకున్నాయి.

ఉదయాకాశం ప్రత్తి మొగ్గలా వుంది. ఉషఃకాంతికి నవ వధువుల్లా కలవలపడుతున్నాయి తామర మొగ్గలు. దక్షిణ మారుతం క్రొత్తావులను మోసుకొస్తుంది. భక్తుల సంధ్యా వందనాలు అందుకుంటూ సూర్యుడు విష్ణు పదంలోకి వచ్చాడు.

సూర్యచంద్ర ఆ ప్రాతఃకాల శోభని తనివితీరా చూస్తున్నాడు. ఇష్టంగా కొత్త రోజుని ఆహ్వానిస్తూ పడక పైనుంచి లేచాడు.

సూర్యచంద్ర ఆటుపోటులను సమానంగా భరించగల సముద్రుడిలా గంభీరంగాను, ఎట్టి పరిస్థితులలో తొణకని నిశ్చల ఆకాశం వంటివాడు. ఆరోగ్యవంతమైన శరీరం. అందంగా వుంటాడు.

ప్రతి స్త్రీ రెండోసారి చూసేటంతటి ఆకర్షణ గలవాడు. పలుచ
చెంపలు, బలంగా, పొడుగ్గా వున్న ముక్కు, చురుగ్గా తెలివిగా చూ
కన్నులు, విశాలమైన ఫాలభాగం, పైకి లేచినట్లుండే కనుబొమ్మలు, పెదా
వంపులో నవ్వు వ్యంగ్యంగ తొంగి చూస్తున్నట్లుంటుంది. వజ్రమంత క
శంగా అగుపిస్తున్న చుబుకంలో చిన్న సొట్ట, కోడెద్దును గుర్తుకు తెచ్చే
మెడ, ఆజానుబాహువు, సన్నని నడుము, మృగరాజును గుర్తుకుతెచ్చే
నడక. హావభావాలు-తనచుట్టూ వున్న ప్రపంచం, అందులోని మనుష్యు
సంగతి క్షుణ్ణంగా తెలుసు అన్నట్లుగా ంటాయి.

లోకం పుట్టిన దగ్గరనుంచి సూర్యచంద్రులు గతి తప్పలేదు. ప్రకృ
అంతా అలాగే వుంది. కాని వాటిని అనుభవిస్తున్న మనుష్యులు ఒక మా
మీద వుండరు. ఒక బాటమీద నడవరు. అందున స్త్రీ మరీ చంచల.

స్త్రీని తలుచుకోగానే ప్రశాంతంగా వున్న సూర్యచంద్ర ముఖంలో
భృకుటి ముడుచుకుంది.

చెట్టునిండా విరగబూసిన పత్తి పువ్వులను చూస్తూంటే అప్రయ
త్నంగా "దీప్తి" గుర్తుకు వచ్చింది

ప్రత్తిపువ్వులా సుకుమారంగా, చూస్తూవుంటే ఇంకా చూడాలనిపించే
ఆకర్షణ, మనోహరత్వం దీప్తి కున్నాయి. కాని వాసనలేని పువ్వువంటిద
దీప్తి రుజువు చేసింది.

ఆ రోజు కూడా సంధ్య అత్యంత మనోహరంగా వుంది. సూర్య
చంద్ర యం.ఏ. పరీక్షలు రాసి ఇంటికి వచ్చాడు. విశ్రాంతిని అనుభవిస్తూ
దీప్తి గురించి తియ్యటి కలలుకంటూ భావి జీవితానికి ఏర్పాట్లు చేసుకుంటు
డగా దీప్తి ఒక లక్షాధికారిని పెళ్ళి చేసుకున్నట్లు కబురు వచ్చింది. హత
శుడై దీప్తి లేని బ్రతుకు శూన్యమనిపించగా అంతంలేని శూన్యంలోకి చూస్తూ
వుండిపోయాడు.

"దీప్తి" పున్నమినాటి చంద్రికలా ఆహ్లాదంగా వుంటుంది సి
చుక్కల్లాంటి కన్నులు, సన్నగా సుకుమారంగా సూటిగా వున్న ముక్కు,
క్రొంజిగురులాంటి ఆధరాలు, మొనదేలిన చుబుకం, పట్టుకుంటే కందిపో
యేమోననిపించే చెక్కిళ్ళు, హంస మెడను గుర్తుకు తెచ్చే కంఠం సీమ



గుండ్రని భుజాలు, కలువ మొగ్గల్లాంటి వక్షద్వయం, యవ్వనాన్ని నింపు కుంటున్న వంపులు, మెత్తటి చేతులు, చిన్న పాదాలు, బ్రహ్మ అతి జాగ్రత్తగా చేసి ఏ అవయవానికా అవయవము పొందిక పరచినట్లుంటుందిదీప్తి.

ఆ సొగసులను తన ముందు పరచి మత్తెక్కించేది. జుంటి తేనెలను పూరించే ఆ అధరాల స్పర్శ తనకు కొత్తకాదు. ప్రవితంగావించే శీలాన్ని, యవ్వనాన్ని రెండుచేతుల తన కందివ్వటానికి వెనకాడని దీప్తిని మనస్పూరా హృదయానికి చేర్చుకున్నాడే కాని, యవ్వనాన్ని జుర్రుకోలేదు. దీప్తిది ప్రేమ పారవశ్యం అనుకున్నాడు కాని అది కేవలం యవ్వనోద్రేకం అని గ్రహించలేకపోయాడు.

ఏకాంతంలో ఎన్నో వూసులు చెప్పుకుని, మరెన్నో బాసలు చేసుకున్నారు. తన ఎదపై వాలి కోరికగా తనలోకి చూస్తూంటే, తను కోరికను అరికట్టుకోటానికి గగనమైపోయేది. "సూర్యచంద్రా! నీవు శ్రీరామ చంద్రుడవు!" అంటూ కొంటెగా నవ్వేది.

ఆ రోజు తన ధర్మం, తన సాంప్రదాయాలు జ్ఞాపకం వచ్చి దీప్తి పవిత్రతను కాపాడటానికి ఎంతో నిగ్రహం కావలసి వచ్చింది. అలాటి అవకాశాలు తనకెన్నో ఇచ్చింది. "అప్పుడే పువ్వుని నలిపినట్లు నలిపివేయవలసింది. ఆ అందాన్ని ఎంగిలి చేయవలసింది!" కసిగా, కచ్చగా సూర్యచంద్ర అనుకుంటూ చేతికి అందిన మొల్లను త్రుంచి నలిపి వేశాడు.

ఆ సమయాన తులసి కోటను శుభ్రపరచి పూజించి,

"విష్ణు నారాయణం కృష్ణం మాధవం మధు సూదనం
హరి నరహరి రామం గోవిందం దధి వామనమ్! ...."

అని విష్ణునామం జపిస్తూ ఇంట్లోకి పోతున్న శ్యామలమ్మ నిర్లిప్తంగా నింగికేసి చూస్తున్న కొడుకును చూసింది. చెట్టంత కొడుకు విరక్తుడైనట్లు అప్రసన్న భావంతో ఈ సంధ్యాకాలంలో ఒంటరిగా దేనికోసమో అన్వేషిస్తున్నట్లు జారిపోయిన దానికోసం వెదకుతున్నట్లున్న కనపడితే ఆ తల్లి హృదయం బాధగా మూలిగింది.

తన భర్త కృష్ణచంద్ర చనిపోయేటప్పటికి సూర్యచంద్ర పదేళ్ళవాడు. దుఃఖంతో భయంతో కొడుకుని గుండెకు చేర్చుకుంది. ఆ రోజే తన పాతి

కేళ్ళ శరీరానికి అరవై యేళ్ళ వృద్ధాప్యం వచ్చేసింది. తన కొడుకు కోసం కన్నీళ్ళు దాచుకుని శరీరాన్ని యంత్రంగా మార్చుకుంది. ఎందుకు? ఎందుకు తన సూరీడు కోసం. అతని జీవితం ఓ కల్పవృక్షం కావాలనుకుంది. కా యేకాకిలా నిలబడి మోడువారిపోవటానికి కాదు. బీదదే అయినా కొ కును బీదగా పెంచలేదు. కావలసిన అవసరాల కంటే ఎక్కువగా ఇచ్చింది "తను ఎందులోను తక్కువ కాదు" అన్న భావంతోనే పెరిగాడు. అలా ఇచ్చాడు దేవుడు. అలాగే వుంటాడు. ఆ నారాయణుడు- ఇష్ట సంపద అనుగ్రహిస్తాడు. కొడుకుని మనస్సులోనే ఆశీర్వదిస్తూ "సూర్యచంద్రా! అని పిలిచింది.

అమ్మ పిలుపు విని ప్రసన్న వదనంతో ఇటు తిరిగాడు. అప్పు పాలేరు నిండుగా నురుగులు గ్రక్కుతున్న పాలచెంబును తెచ్చాడు.

"త్వరగారా, కాఫీ వేళయింది" అని నవ్వుతూ కొడుకును పలు రించింది.

శ్యామలమ్మ పొయ్యిముందు పీట వాల్చుకుని గిన్నెలో పాలుపో పొయ్యిమీద వుంచింది. ఫిల్టర్ లోకి దిగిన డికాషన్ గ్లాసులోకి వంపుకుంది కాగుతున్న పాలవైపు చూస్తూంది ఆమె పెదాలు దేవున్ని పలునామాలతో స్మరిస్తూన్నాయి. చిక్కటి పాలు చూస్తూండగానే పొంగాయి. పొంగుతున్న పాలమీద నీళ్ళు చిలకరించింది.

పాల పొంగులాంటి తన సంసార జీవితంలో పదేళ్ళకే నీళ్ళు చిల రించాడు దేవుడు. పాలపొంగు చూస్తుండగానే చప్పగా చల్లారిపోయింది

ఆజాను బాహువు కృష్ణచంద్ర రీవిగా నడుచుకుంటూ వస్తుంటే ఆ పల్లెలోని ఆబాల గోపాలం శ్రీకృష్ణుని చూచినట్లు చూచేవారు.

"శ్యామల మొగుడు-శ్యామల మొగుడు" అని ఆ వూరి ఆడప చులు చెప్పుకుంటూ చూచేవాళ్ళు.

పుట్టింట్లో వారం రోజులు కూడా ఉండనిచ్చేవారు కాదు.

శ్యామల అదృష్టవంతురాలు. చక్కటి మొగుడు. ప్లీడరు. రెండు చేతులా సంపాదిస్తున్నాడు. అది జాగ్రత్త చేయాలిగా మరి. అందుకే



తోడుకుని వెళుతున్నాడు."అని ఇరుగుపొరుగు అత్తయ్యలు, పిన్నమ్మలు వేళాకోళం చేసే వాళ్ళు.

బండి వెనుక నడిచి వచ్చే భర్తను చూచుకోటానికి రెండు కళ్ళు చాలేవి కావు.

ఆ రోజు ఎప్పటిలాగే టెన్నీస్ ఆడుకోటానికి వెళ్ళారు.

దీపాలు పెట్టేవేళకి వచ్చే వారి కోసం ఎదురు చూస్తూ వారి కిష్టమయిన కనకాంబరం రంగు చీర కట్టి జెడ నిండుగా కనకాంబరాలు పెట్టుకుని, చిన్న అద్దంలో నుదుట బొట్టును సరి చేసుకుంటూ వీధి కేసి చూసింది.

జట్కా బండిలో నుంచి దిగారు_ గుండెమీద చెయ్యి పెట్టుకుని. మొదటి ఆట ఆడుతుండగానే గుండె పట్టుకున్నట్లయింది. తమాయించుకుని బండిలో ఇంటికే వచ్చాడు. గుండె పట్టుకుని కూర్చున్నప్పుడే మిత్రులు హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళటానికి బండిని తెచ్చారు.

"హాస్పిటల్‌కి వెళ్ళే టైంవుందా?"తనకోసం శ్యామలఎదురుచూస్తూ వుంటుందని ముందు ఇంటికి వచ్చాడు.

వేడి వేడిగా పాలు కాచి ఇచ్చి త్రాగిస్తూ, "ఆసుపత్రికి వెళదాం" అని తొందర పడింది. పాలుత్రాగి చిరునవ్వుతో భార్య దగ్గర పీడొక్కలు తీసుకున్నాడు.

ఆ రోజే శ్యామల గుండె బండబారిపోయింది. రోజురోజుకు బెంగతో బరువెక్కి గుండె బరువు మోయలేకపోయేది. ఆ బరువుతో పుట్టింటికి చేరుకుంది.

ఆమె దుఃఖం ఇరుగుపొరుగువారు చూడలేకపోయేవారు.

ఆమె దగ్గర కూర్చుని ఆమె దుఃఖంలో పాలుపంచుకుంటూ చనిపోయిన ఆ మంచిమనిషి గుణాలను కొండంతలుగా చేసి గొప్పగా చెప్పుకుంటూ మంచి మాటలతో ఆమె హృదయాన్ని చల్లబరచ చూసేవారు.

"శ్యామలా! కాకిలా కలకాలం తాగుబోతు, వ్యభిచారులయిన మొగుళ్ళతో మేము కాపురం చేస్తున్నాం. మాదీ ఒక బ్రతుకునే? పదేళ్ళు చేసినా నీకు ఆ సంసారం చాలు. అవే నూరేళ్ళనుకో, చదువుతున్న దానివి, నీకు

మేము చెప్పాలా? లే,లే! కాస్త ఎంగిలి పడు. సూరీడు చూడు- బెంగిల్లి పోతున్నాడు. నీవూలేకపోతే వాడి గతేంటి? ఎందరున్నా కన్నతల్లితో సమానమవుతారా!" అంటూ ప్రక్కింటి పిన్ని సూర్యచంద్రను తెచ్చి వడిలో వుంచింది.

దిగులుతో, భయముతో, దుఃఖ వాతావరణములో వాడి వళ్ళు కాలి పోతున్నది. తన హృదయం మండి పోతున్నట్లుగా సూరీడు శరీరం కాలి పోతుంది.

"ఎవ్వరూ చిరంజీవులు కారు? ఏదీచిరకాలం నిలవదు" ఆ సంగతి మనస్సున వుంచుకొని సంతోషించమన్నాడు రవీంద్రుడు. కాని తన సూరీడు చిరంజీవి కావాలి. తన ఆయుస్సు తీసుకుని, అస్తమించని సూర్యుడిలాకలకాలం వర్థిల్లాలి" అనుకుంటూ దుఃఖాన్ని దిగమ్రింగి కన్నీటిని హృదయములోనే దాచుకుంది.

అనుక్షణం భగవంతుని స్మరిస్తూ అతని రక్షణ - దీవెన రెండు చేతులా సూరీడు కిమ్మని కోరుకుంటుంది.

మనసారా దేవదేవుని స్మరిస్తూ పొంగిన పాలల్లో డికాషన్ వేసిదింపి వేడిగాఉన్న కాఫీని రెండుమూడు సార్లు గ్లాసులో క్రిందామీదాచేసి రెండు స్టీలు గ్లాసుల్లో పోస్తుండగా సూర్యచంద్ర ముఖాన్ని టవలుతో తుడుచుకుంటూ వచ్చాడు.

అత్యంత శ్రద్ధతో కాఫీని గ్లాసులలో నింపుతున్న అమ్మను చూశాడు. మధ్య పాపిట కిరుప్రక్కలనుంచి తెల్లవెంట్రుకలు- వర్షాకాలంలో కొండ మీదనుంచి క్రిందిజారే సెలయేళ్ళలావున్నాయి. వేలుముడి. విశాలమైననుదురు. కడిగిన ఆకాశంలా నిర్మలంగా ఉంది.

మగవారిలా పీట వాల్చుకుని పూజలు చేసుకునే తీరుబడిలేని అమ్మ, పనులుచూస్తూనే తన పూజ కూడా ముగిస్తుంది.

అలా కాఫీ వడబోస్తున్నా ఆమె దేవున్ని సుప్రభాత గీతాలతో మేల్కొలుపులతోనో, స్తుతిస్తూనో, వుంటుంది. లేక హనుమాన్ చాలీసాను వల్లిస్తూ ఉంటుంది! అని అనుకుంటూ సూర్యచంద్ర లోలోన నవ్వుకున్నాడు,



అమ్మ మనస్సు- శరీరం పవిత్రమయిన పూజా మందిరాలు.

ఆమెనోటితో ఒకరినిదూషించటంగాని, పరుష వాక్కులతో మాట్లాడటముగాని తనెప్పుడు వినలేదు. చివరికి కొడుకుని మోసం చేసిన దీప్తిని వొక్కమాట కూడ అనలేదు. "నిన్నుకాదని అదేంబాగుపడుతుందిలే" అని కూడా అనలేదు.

"ఎవ్వరు ఎవ్వరికి ప్రాప్తమో! అన్నీ మనమంచికే జరుగుతాయట! నీకు అంత కంటే చక్కనిది, సుగుణాలరాశి రాసిపెట్టి వుందేమో" అని మాత్రం అంది తనను ఓదార్చుతూ. కడిగిన ముత్యంలా వున్న అమ్మ కళ్ళను చూశాడు. లోకంలో వున్న మంచితనం అందులో చూడగలిగాడు. అందుకే ఆడవాళ్ళను ద్వేషించలేకపోయాడు.

ఒక్క "దీప్తి"నే అసహ్యించుకున్నాడు.

శ్యామలమ్మ ఇచ్చిన కాఫీ గ్లాసులను రెండు చేతుల్లోకి తీసుకున్నాడు. ఎడం చేతిలోని కాఫీ కాస్త చప్పరించి తృప్తిగా "హా" అన్నాడు.

శ్యామలమ్మ నవ్వుతూ "అమ్మచేతి కాఫీ లాంటి కాఫీ ఎక్కడా దొరకదూ" అంది.

"యా! యా!" అంటూ కాఫీ గ్లాసులతో మేడ మెట్లు ఎక్కాడు.

*   *   *

మేడపైన సూర్యుని కభిముఖంగా దర్భాసనంపై కూర్చున్న పురాణ పురుషుడు దీక్షగా ఆదిత్య హృదయాన్ని పఠిస్తున్నాడు.

అరవై సంవత్సరాలకుపైన వున్నా కళ్ళకి జోడులేదు. చూపు నిశితంగా ఉంది.

భోజనప్రియుడు కాదు అన్నట్లుగా కడుపు పలుచబడి లోతుకుపోయిఉంది.

ఆ వృద్ధుని ధ్యానాన్ని భంగపరచటం ఇష్టం లేదు. అలా అని వూరుకుంటే వ్యాసపీఠం పైనున్న శతకాలను ఒక దాని తర్వాత ఒకటి భగవన్నామ సంకీర్తన చేస్తూనే వుంటారు.

సూర్యచంద్ర మెత్తగా, "పెద్ద నాన్నా" అని పిలిచాడు.

ఆయన తలఎత్తి చూశాడు. అధరాలపై చిరుదరహాసం నడయాడుతున్నా, భక్తి పారవశ్యంలో కళ్ళు చెమ్మగిల్లివున్నాయి.

భగవంతుడిని స్తుతించేటప్పుడు చాలా సార్లు ఆయన కళ్ళు తడి అవడం చూశాడు "వృద్ధులయ్యేటప్పటికి హృదయం కూడా మెత్త పడుతుంది కాబోలు.

కఠినత్వం సడలి క్షమ, వోర్పు చోటు చేసుకుంటాయి కాబోలు. తొడలుకొట్టిపిలిచిన దుర్యోధనుని తొడలు విరిపోగా సంతోషించినద్రౌపది, దుశ్శాసనుని రక్తంతో తల ముడిచిన ద్రౌపది, నిద్రలో వున్న తన పుత్రులను చంపిన అశ్వత్థామను పట్టి తలనరికి తెస్తాను, కసితీర తన్ను అని అర్జునుడు చెప్పినా క్షమించి వదిలేసింది.

అలాగే తన హృదయంలో ఆరిపోని మంట చల్లారుతుందా? అని సూర్యచంద్ర తలుస్తూ, పెద్దనాన్న దగ్గరకు వచ్చి కుడిచేతిలో ఉన్న కాఫీ గ్లాసును నవ్వుతూ అందిచ్చాడు.

"థ్యాంక్యూ మైసన్!" అన్నాడు అందుకుంటూ.

పెద్దనాన్నప్రక్కన పిట్టగోడకు ఆనుకుని కూర్చుని నింగిలోరెక్కలు కొట్టకనే నెమ్మదిగా రౌండ్లు కొట్టుతున్న పక్షిరాజును చూస్తూ తాను నెమ్మదిగా కాఫీ త్రాగసాగాడు సూర్యచంద్ర.

నీలాకాశములో నుంచి దిగి వచ్చే పగటి కన్యను చూస్తూ పెద్ద నాన్న సమీపములో కూర్చునే ఈ ప్రాతఃకాల సమయాలు తనకెంతో ఇష్టం.

ఇలాటి సమయాలలోనే తనకు తెలియని విషయాలెన్నో తెలుసుకున్నాడు.

సూర్యచంద్రకు ఆయన వొట్టి పెద్దనాన్న కాదు- తండ్రి, గురువు, స్నేహితుడు కూడా.

పెదనాన్న ఎన్నో విషయాలు సూర్యచంద్రకు చెప్పుతూ చదువుతో పాటు దైవభక్తినీ నేర్పారు.

భగవంతునికి ప్రీతికరమైనవి— అహింస, సర్వభూత దయ, క్షమ, శాంతి, తపస్సు, ధ్యానం, సత్యం, ఇంద్రియ నిగ్రహమనే పుష్పాలతో



పూజింపటం నేర్పారు. అందుకే 'దీప్తి' తన యవ్వనమనే పుష్పాన్ని వడిలో వేసినా నిగ్రహం చూపాడు. దీప్తిని క్షమించగలిగాడు.

"సూర్యచంద్రా! ఇవిగో వుత్తరాలు నిన్న పోస్టుమాన్ ఇచ్చిపోయాడు!" పుస్తకంలో వుంచిన రెండు వుత్తరాలు తీసి ఇచ్చాడు. ఒకటి తన పేరున వుంది. మరొకటి అమ్మకు వచ్చింది. సూర్యచంద్ర తన కవరు చింపి అందులోని కాయితాన్ని తీసి చదువుతూ పెద్దగా నవ్వాడు.

అతని నవ్వు చూసి ఆ వుత్తరం శరత్, కీర్తులు వ్రాసి వుంటారని తలుస్తూ "ఏమంటున్నారు నీ పిల్లలు?" అని అడిగారు.

"మనకి గ్రీష్మఋతువు ప్రారంభమైంది పెదనాన్నా?" చేతికివున్న గడియారంలో తారీఖు చూస్తూ "రేపటి నుంచి వారికి సెలవలు" పెదనాన్న వైపు చూశాడు. ఆయన ముఖం నిర్మలంగా ఏ కోరికా లేనట్లు తృప్తిగా వుంది. సూర్యకాంతి ఆయన ముఖంపై పడుతుంది.

సూర్యచంద్ర లేచి పెద్దనాన్నకు చెయ్యి అందించాడు. ముందుకు చాపిన ఆ చేతిని మక్కువగా పట్టుకుని "నారాయణా!" అంటూ లేచాడు.

సూర్యచంద్ర చేతిని ఆసరాగా పట్టుకుని మేడపైనే వున్న తన కుటీరంలోకి నడిచాడు. వాకిట కెదురుగా వున్న వాలుకుర్చీలో కూర్చున్నాడు.

"పెద నాన్నా! నేను చేయవలసిన పనులు ఏమైన వున్నాయా? హైదరాబాదు పోవాలి. మన సిసింద్రీలను తీసుకురావాలి కదా?" మనీ ప్లాంట్ తీగను సరిచేస్తూ పండిన ఆకులను తుంచుతూ అడిగాడు సూర్యచంద్ర.

"సూర్యచంద్రా! నీ పితరులు తమ ధర్మాన్ని నెరవేర్చినట్లు నీవు నీ ధర్మాలను నెరవేర్చాలి. నీవు బ్రహ్మచర్యంవదలి గృహస్థాశ్రమ ధర్మాన్ని ఎప్పుడు స్వీకరిస్తావు? ఇప్పటికే ఆలస్యమైంది. నీ వయస్సుకి పవిత్రమైన గృహస్థాశ్రమాన్ని స్వీకరించి తండ్రులు అయ్యాం మేము. బ్రహ్మచర్యం నలపటం మహర్షులకే కష్టమైంది. సూర్యచంద్రా! క్రమబద్ధమైన జీవితం గడపాలంటే గృహస్థాశ్రమము స్వీకరింపకతప్పదయ్యా! శ్రేష్ఠమైన దంపతులకు జన్మించావు. నీవు పుణ్య పురుషుడవు. ఎందుకంటే దివ్యలోకాలలో

వున్న పుణ్యజీవులు దైవ నిష్ఠ, కరుణార్ద్ర హృదయం కలిగి ఉత్తమ సంస్కారముగల పుణ్యదంపతులకు జన్మించాలని ఉత్సాహపడుతుంటారట. గృహస్థుడే అన్ని యాశ్రమములో శ్రేష్ఠుడంటారు. ఆ మంచి గృహస్థుని ఆశ్రయించుకున్నవారు (మేము) సుఖంగా, సంతోషంగా సేద తీరుతారు.

"సూర్యచంద్రా! నీ వైరాగ్యానికి కారణం "దీప్తి" కదూ! పిచ్చి తండ్రీ! మంచి భార్య దేవుని వరం. పెళ్ళిళ్ళు స్వర్గలోకంలోనే నిర్ణయింప బడుతాయని నీవు వినలేదా? పైగా జన్మజన్మలకు వాళ్ళే భార్యాభర్తలుగా పుట్టుతారట! ఈ మధ్య ఒక స్వాములవారు ఒక కొత్త విషయాన్ని చెప్పారు. ఒక్కొక్క జన్మలో ఒక్కొక్కసారి భర్త భార్య గాను, భార్య భర్తగాను మారిపోతూ వుంటారట" నవ్వు ముఖంతో సూర్యచంద్ర వైపు చూశారు రామచంద్ర.

సూర్యచంద్ర ఉడికకు వ్రేలాడుతున్న అద్దంలో తనను చూసుకుంటూ పెరిగిన గడ్డాన్ని తడుముకుంటూ, "అయితే మరో జన్మలోనయినా మనకి రోజూ గడ్డం గీచుకునే బాధ తప్పుతుందన్న మాట! ఆ ఛేంజ్ బాగానే వుంటుంది!" తనను అమ్మాయిగా వూహించుకుంటే నవ్వాగలేదు సూర్య చంద్రకి. పెద్దగా నవ్వాడు.

చేతిలో వున్న అమ్మ వుత్తరం పై అడ్రస్ చూసి, "గాయత్రి ఆంటీ వ్రాసింది. వూరకే వ్రాయదు మహానుభావురాలు" అనుకుంటూ క్రిందికి వెళ్ళాడు.

గాయత్రి ఆంటీ డబ్బుకోసం గడ్డితినే రకం. అలాంటి ఆంటీకి, అమ్మకి స్నేహం. అలవాట్లు మనస్తత్వాలు ఎందులోను పొత్తుకుదరని వారి మధ్య చుట్టరికం కంటే స్నేహం ఎక్కువ. స్నేహం అయ్యేనిదే కాదు. విచిత్రమైనది కూడాను.

వంటగది ద్వారంలో నిలబడి "అమ్మా! వుత్తరం" అన్నాడు. ఆ రెండు వుత్తరాలు ఇస్తూ, "రేపటి నుంచి చేతి నిండా పని అమ్మకు" ద్వార బంధాన్ని పట్టుకుని నవ్వుతూ అన్నాడు.

*　　　*　　　*

సంధ్య మళ్ళీ వచ్చింది. సంధ్యను చూసి సూర్యుడు చల్లబడ్డాడు.



ఉవ్వెత్తున లేచిన గోధూళి పశ్చిమాకాశాన్ని చేరుకున్నట్టు పశ్చిమా కాశం ఎర్రమట్టి పులుముకున్నట్లుంది.

పిట్టగోడ దగ్గర నిలుచుని ప్రక్కింటి వైపు చూచాడు రామ చంద్రుడు.

ఆ ఇంటి ముందు బాటకు ప్రక్కగా మంచంమీద కూర్చుని తాతయ్య చుట్ట కాలుస్తున్నాడు. అవ్వ వరండా స్థంభానికి ఆనుకుని ముడుచుకుని కూర్చుంది. నేలపై పడుకుని నిద్రపోనున్న చిన్న వాడ్ని జోకొట్టుతుంది. ఆ ఇంటి కోడళ్ళు పనుల్లో మునిగిపోయివున్నారు. పిల్లలు సందడిచేస్తూ బయటికి లోపలికి పరుగెత్తుతున్నారు.

స్నానం చేసిన రమణయ్య తుండు గుడ్డ కొరకు అరుస్తున్నాడు. "ఓసేవ్! ఎక్కడ చచ్చావ్? దేంతో తుడుచుకోను? రాను రాను మతి పోతుంది దొంగ ముం...." భార్యను బూతుమాటలతో తిట్టుతూనే వున్నాడు తుండు తెచ్చే వరకు.

ఒకప్పుడు ఈ ఇల్లు వృద్ధ తల్లి తండ్రులతో, సంతోషం కలుగజేసే భార్య, వినయవంతులయిన తమ్ముళ్ళు- గుణవంతులయిన వారి భార్య పిల్లలతో కళకళ లాడుతూ వుండినది.

ఇప్పుడు ముచ్చటగా ముగ్గురే మిగిలారు. సూర్యచంద్ర పనిమీద వెళ్ళితే ఇంత పెద్ద ఇంట్లో శ్యామల, మేడపైన ఒంటరిగా తను-బిక్కు బిక్కుమని వుంటారు.

మరలా తన ఇంట్లో పుత్రునికి పుత్రులు కలిగిననాడే గృహం స్వర్గ తుల్య మవుతుంది. తను తృప్తిగా వెళ్ళిపోతాడు. తనే చివర వుండిపోయాడు అందరూ తన కంటె చిన్నవాళ్ళు ముందు వెళ్ళిపోయారు.

రామచంద్రగారు నిట్టూర్చుతుండగా ప్రక్కింటి రమణయ్య బూతు మాటలు చెవిన పడ్డాయి. అనవసరంగా ఎన్నో మాటలు అంటున్నాడు.

ఆ వయస్సులో తనకూ కోపం వూరికనే వచ్చేది. బడిలో కలిగిన విసుగు మరెవ్వరి మీదనో కలిగిన కోపం అంతా, దబ్బ పండులా నిండుగా ఎప్పుడూ నవ్వుతూ, సంతోషంగా వుండే తన భార్య "సులభ" మీద చూపేవాడు.

అప్పుడు తన తండ్రి పాండురంగ వరండాలో పంచాయితీ చేస్తూ తను వినే లాగ....

"కామంచేత రావణేశ్వరుడి వంశం నశించింది. మోహంచేత కీచకుడు హతుడయ్యాడు. క్రోధంవలన దుర్వాస మహాముని అవమానం పొందాడు. గృహస్థుడు ఈ మూడింటికి దూరంగా వుండాలి. ఇహ పరలోక సుఖాలకు భార్యయే ముఖ్యము. భార్యను నీచంగా చూసే వారికి చులకనగా పిలిచే వారికి మంచి సంతానం కలుగదు. అర్థాంగిని గౌరవించిన వానికి గంభీరాశయముగల సంతానం కలుగుతుంది" అని చెప్పేవాడు.

పంచాయితీ మధ్యలో కరణంగారు సంభాషణ మార్చి సందర్భం లేక ఏదో చెప్పుతుంటే అర్థం కాకపోయినా వినసొంపుగా వుండేవి, ఆయన మాటలు వినే వాళ్ళకు.

తను తండ్రి మాటలు విని సిగ్గుపడేవాడు. "నిజమే సుమా! తండ్రి తన తల్లిని తిట్టగ కొట్టగ చూడనేలేదు."

ఆ ఇంట సంపూర్ణ అధికారంతో, మహా సంతోషంతో గృహకృత్యాలు నెరవేర్చేది అమ్మ. కఠినంగా ఎవరితోనూ మాట్లాడేది కాదు.

ఎండాకాలం చలవ పందిళ్ళను వేయించేది. నీళ్ళబానలు ఏర్పాట్లు చేసేది. కార్తీక మాసంలో ఘృత దీప దానం- మాఘమాసంలో నువ్వుల దానం చెస్తూ ఎప్పుడు ఏదో వ్రతాలు, పూజలు చేస్తూ పేరంటాళ్ళ రాకపోకలతో ఇంటిని సందడిగా వుంచేది.

గృహలక్ష్మి సుఖంగా సంతోషంగా వుంటే ఇల్లయినా దేశమైనా సిరి సంపదలతో సుఖశాంతులతో వుంటుందన్న నగ్న సత్యాన్ని తెలుసుకున్నాడతను.

ఆనాటి నుంచి 'సులభ'ను ఒక్క మాటతోనైన నొప్పించలేదు.

జరిగిపోతున్నకాలంలో ఒక్కొక్కరు పండుటాకుల్లా రాలిపోయారు పెద్దతరం అంతరించి పోయింది.

ఆ ఇంటి తాళాలు పెద్దకోడలు సులభ చేతికివచ్చాయి. ఇంటి బరువు బాధ్యతలు తన భుజాలమీద వేసుకున్నాడు.

తను స్కూలు మాష్టారు. జీవితం చౌకగానే గడిచిపోయేది. పెద్ద



తమ్ముడు కృష్ణచంద్ర సంపాదన బాగానే వుండేది. చిన్నతమ్ముడు రవిచంద్ర డాక్టరుకోర్సు చదివాడు.

సులభ అత్తగారి అడుగుజాడల్లో నడిచి అత్తకు తగిన కోడలుఅనిపించుకుంది. కాని అమ్మకు వున్న క్షమా గుణం సులభకు లేదు.

ఎర్రటి వాడు, వుంగరాల జుట్టువాడు, నల్లని కళ్ళవాడయిన రవిచంద్రను అభిమానించి. మరిది మీద స్వంత కొడుకుమీద ఆశలు పెంచుకున్నట్లు పెంచుకుంది.

చాలుగా డబ్బు ఇచ్చేది. కాలేజీలో వున్నంతకాలం అందగాడిగా, మంచి దుస్తులు వేసుకున్నవాడిగా పేరు తెచ్చుకున్నాడు.

సులభ, రవిని అంతగా అభిమానించటానికి కారణంలేకపోలేదు. తనకిష్టమయిన చెల్లి "విశ్వవర"ను రవి చంద్ర కిచ్చి తన యింటికి తెచ్చుకోవాలని గంపెడాశతో వుండింది.

ఆశని నిరాశ చేశాడు. తనొక అమ్మాయిని ప్రేమించినట్లు పెళ్ళి చేసుకోబోతున్నట్లు చెప్పాడు.

ఆ శుభవార్త సులభకు చావువార్త అనిపించింది. ఆయువు పట్టుకు దెబ్బ తగిలినట్లు అచేతనంగా వుండిపోయింది.

ఆ వార్త వారు హర్షించరని వూహించాడేకాని వదినకు షాక్ కొట్టుతుందని అనుకోలేదు.

"ఆ అమ్మాయికూడా డాక్టరే వదినా! మీ అంత సాధ్వీమణి కాకపోయినా ఈ కాలానికి తగినట్లు ఆధునిక భావాలతో నాకు నచ్చినట్లుంది ఆ అమ్మాయికి పెళ్ళి చేసుకుంటానని మాట ఇచ్చాను వదినా। నీ అనుమతి లేకున్నా చేసుకోక తప్పదు వదినా। ఎందుకంటే మీరు అతి పవిత్రంగావించే వివాహం కాకముందే ఒకటైనాము ..."

సులభ షాక్‌నుండి తేరుకుని రవిచంద్ర ఇక తనకేమికాడని పరాయివాడయిపోయినటు బిగ్గరగా ఏడ్చింది.

తల్లిలాంటి వదిన ఏడుస్తుంటే తలవంచుకుని కుమిలిపోయాడు వదినను తనెప్పుడు నొప్పించి ఎరుగడు,

విశ్వవరను తనకు ఇవ్వాలని వుందని ఎప్పుడు స్పష్టం
చెప్పలేదు.

సులభ దుఃఖం నుండి తేరుకుంది. తనను తెలియని రవిచం
ప్రియురాలిపై ఈర్ష్యా ద్వేషాలతో వళ్ళు కుతకుతలాడింది. ఆ కోపమం
ఎదుట వున్న రవి చంద్రపై చూపించింది.

తలవంచుకుని కూర్చున్న "రవి"ని తిట్టింది. శపించింది. చివ
ఇంటినుంచే బహిష్కరించింది. అతని ముఖం ఇక తనకెన్నడూ చూపిం
వద్దని శాసించింది.

రవి చంద్ర ఆ శిక్షకు అర్హుడో కాడో కాని ఆ గృహలక్ష్మి మాట
ఎవ్వరు కాదన లేకపోయారు.

ఆ రోజు వెళ్ళిన రవిచంద్ర మరి తిరిగి రాలేదు.

చిక్కపడుతున్న మలి సంధ్యలో షోకుచేసుకున్న చుక్క
నింగిలోకి వచ్చాయి. "తనను విడిచి పోయిన తమ్ముళ్ళు ఆ చుక్కల
కనిపిస్తారా?" అన్నట్లుగా ఆకాశంలోకి చూస్తూ నిలుచున్నాడు రా
చంద్రుడు.

శ్యామలమ్మ భోజనాల బల్లపై గిన్నెలు సర్ది నీళ్ళు గ్లాసుల్లోకి వ
అన్ని అందు బాటులో వుంచి భోజనానికి రమ్మని కబురు పంపి వంట గ
లోకి తప్పుకుంది.

సూర్యచంద్ర, పెదనాన్న మాట్లాడుతూ వచ్చి కుర్చీల్లో కూ
న్నారు. పెదనాన్న వెండి కంచంలో పుల్కాలు, కూరలు తనే వడ్డిం
తనూ రెండూ పుల్కాలు తన కంచంలో పెట్టుకున్నాడు

శ్యామలమ్మ తలుపు చాటునించి ఆ తండ్రీ కొడుకులను చూచిం
వారిద్దరు గురు శిష్యులే కాదు ఒక్కొక్కసారి స్నేహితుల్లా వాదించుకు
టారు. ఒకరి మీద ఒకరు అలక బూనిన సమయాలువున్నాయి.

ఎన్ని జన్మల బంధమో వారిది. భక్తి గౌరవాలతో రామచంద్రు
వయిపు చూచింది.

ప్రశాంతంగా చిరునవ్వు తొణికిసలాడుతున్న ఆ ముఖంలోవృద్ధా



ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ మంచి మనిషిని చూసినప్పు
డల్లా చేతులెత్తి నమస్కరించాలనిపిస్తుంది.

పెరుగన్నము తిని పైకి లేస్తూ, శుచిగా రుచిగా భోజనం పెట్టిన
శ్యామలను "అన్నదాత సుఖీభవ" అని మనసులోనే దీవిస్తూ వంట గది
వయిపు చూశాడు.

తలుపుచాటున నిలుచుని వారు భోజనం చేయటం గమనిస్తూ
ఎప్పుడు ఏది అవసరం వస్తుందోనని అక్కడే భోజనం అయ్యే దాక వుం
టుందని తెలుసు.

తెల్లచీర కుచ్చెళ్ళు కనుపించాయి.

ఎన్నో ఏళ్ళుగ ఒక ఇంట్లో జీవిస్తున్నా ఆమె ఎప్పుడూ ఎదుటికి
రాలేదు. శ్యామల ఎలా వుంటుందో స్పష్టంగా నేరుగ ఎప్పుడు చూడలేదు.
కాని సులభ పోయినప్పటి నుంచీ తనను కనిపెట్టుకుని ఏ కష్టం నొప్పి
కలుగకుండా చూస్తుంది. ఆమె ఋణం తనెలా తీర్చుకోగలడు? ఆ ఋణం
తీర్చుకో లేనిది. అందుకే మనస్సా వాచా దీవిస్తూ వుంటాడు.
జన్మ అంటూ వుంటే వచ్చే జన్మలో నయినా సుమంగళిగా నూరేళ్ళు
జీవించాలని.

వక్కపొడి నములుతూ సూర్యచంద్ర వంటగదిలోకి తొంగిచూసి
తల్లిని చూసి నవ్వి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళి పోతున్న పెద
నాన్నను కలుసుకున్నాడు.

పనిపిల్ల రంగ బల్లమీద గిన్నెలుతీసి శుభ్రంచేసింది. వంటగదిలోనే
పీట వాల్చుకుని ఆకులో కాస్తఅన్నం పెట్టుకుని పెరుగు వేసుకుని తిం
టున్న శ్యామలమ్మగారిని చూస్తే రంగకి ఆశ్చర్యంగా వుంటుంది.

పులుసుకూర. వేపుడుకూరలు రొట్టెలు, ఎన్నోవుంటాయి. తినాలంటే
మరెన్నో వుంటాయి. అవేమి కాస్తకూడా రుచి చూడదు.

ఎప్పుడు గుప్పెడు మెతుకుల్లో పెరుగో, మజ్జిగో వేసుకుని కడుపు
చల్లబరుచుకుంటుంది.

రంగ కాస్త దూరంలో కూర్చుని సిల్వర్ గిన్నెలో పెట్టుకున అన్నంముద్దలు గుటుక్కు గుటుక్కుమని మింగసాగింది.

వంటగది శుభ్రంచేసి నీళ్ళతొట్టి దగ్గర గిన్నెలుకడిగి తట్టలోపె చాప తీసుకుని. అరుగుమీద పడుకుంది రంగ దాని వెన్ను నేలకు అం గానే కన్నులు మూతలు పడినాయి. తలుపులు వేసుకుని శ్యామలమ్మ త గదికి వెళ్ళింది.

భర్త కృష్ణచంద్ర ఫోటోకి పూలుదండవేసి, పూదొత్తులు వెలి చింది. అలాగే అల మారలో వున్న సులభ పటానికి బొట్టు అద్ది, పూ త్తులు వెలిగించి, ఈ ఇంటనికనిపెట్టుకుంటారని నమ్మిన శ్యామల దం పెట్టింది. ఫోటోలో వున్న "సు ల భ" చిరునవ్వు నవ్వినట్లు అ పించింది.

సుమంగళిగా పోయిన ప్రతి స్త్రీ అలాగే నవ్వుతుంది మరి! క సులభ! వ్యధిత హృదయంతో కుమిలిపోయింది, చిన్న మరిది రవి చం చావు ఆమెను మరీ క్రుంగదీసింది. "రవిని ఇంటిలో నుంచి వెళ్ళగొట్టా అయిన వాళ్ళనుంచి వేరు చేశాను. దేశంకాని దేశంలో ఆత్మీయుల దూరంగా ఎంత క్షోభించి పోయాడో. పోయేటప్పుడు తన వాళ్ళ దగ్గర చిన్న మరిది ఆత్మ ఎంత అల్లాడి పోయిందో! పాపిష్టిదాన్ని ఎంత కఠి చూపాను.

"నా ఇంట్లోనుంచి నన్నే పొమ్మనటానికి నీకేం అధికారం వుంది అని ఎదురు చెప్పక నా తండ్రి తలవంచుకుని వెళ్ళిపోయాడు. యమ దగ్గరకు నేనే తరిమేశాను" అంటూ వలవల ఏడ్చింది.

ఆ రోజు అలామరిదిని తిట్టిందేకానిసులభ అక్క మనస్సు బంగార ఏ స్త్రీకి వుండని మనస్సు వుంది. తోటి స్త్రీ కొరకు ఏ స్త్రీ చేయనిత్యాగ చేయబోయింది.

సులభ అక్క చేసినట్లు తనుకూడ చేయలేదు. సులభ దేవత.అంద దేవతల్లో కలిసిపోయింది.



కర్మకాండలు ముగించుకుని సూర్యచంద్రతో పుట్టిల్లు చేరుకుంది తను. అమ్మ వున్నంతకాలం బాగానే జరిగింది. తన దుఃఖాన్ని పంచుకోటానికి ప్రక్కన అమ్మ వుంటే ఎంతో ధైర్యంగా వుండేది. అమ్మకూడ తనను వదలి వెళ్ళిపోయింది.

వదినకు ఇంటి పెత్తనం వచ్చింది. ఆ రోజు నుంచే తను ఆ ఇంటికి పరాయిదైపోయింది. వారికి భారంగా వున్నామనిపించింది. వదిన ఇంటి తాళాలు తీసుకుంటే శ్యామల ఇంటి పనుల్లోకి జొరబడింది.

వారిని చూడటానికి వచ్చిన పెదనాన్న మెడను కరుచుకుపోయాడు సూర్యచంద్ర.

ఆ ఇంట్లో సూర్యచంద్ర సంతోషంగా లేడని, పరాయి యింట్లో వున్నట్టుగ తిరుగుతున్నాడని ఆయన గ్రహించారు.

భోజన సమయంలో మాటల సందర్భంలో వంటగదివైపు చూస్తూ, "అమ్మాయ్! మీ అక్క మిమ్మల్ని పిలుచుకు రమ్మంది. ప్రయాణం అవ్వండి" అని చెప్పారు.

శ్యామల సామాను సర్దుకుంటూంటే వదిన ఏమీ అనలేదు. వారు వెళ్ళిపోతున్నందుకు సంతోషిస్తున్నట్టుగా వుంది.

"నేను వస్తాను అత్తయ్యా!" అని ఏడుస్తున్న దీపిని కసురుకుంది.

తిరిగి వచ్చిన వారిని చూసి సులభ సంతోషించింది. మోడులావున్న శ్యామలను చూసి ఆమె కళ్ళు వర్షించాయి. ఆ కన్నీళ్ళకే గాని శక్తివుంటే తనను సుమంగళిగా చిగురింపజేసేవి. కాని మనిషి కన్నీటికి విలువ లేదు.

సనాతన కుటుంబంలో పుట్టి పెరిగి హిందూ ధర్మాన్ని ఉగ్గుపాలతో జీర్ణించుకున్న సులభ అక్క ఎప్పుడూ తన వైధవ్యాన్ని కించపరచలేదు.

నిద్ర లేచిన వెంటనే తన ముఖం చూచేందుకు సంకోచించేది కాదు. ప్రొద్దున్నే ఎవరి కంటబడకుండా జాగ్రత్త పడేది. చూచిన వారికి సంక్షోభం కలిగించక ఎవ్వరూ లేవకముందే కాలకృత్యాలు తీర్చుకుని సంధ్యలో చేయవలసిన పనులు పూర్తిచేసి తన గదిలోకి వెళ్ళిపోయేది.

ప్రొద్దున్నే తన ముఖం చాటు చేసుకుంటుంటే సులభ వ్యధితస్వరం
అంది: "ఏది నీ ముఖం! నీ నిర్మల ముఖాన్ని నన్ను చూడనీ! ఇంత అం
మైన ముఖాన్ని ఎందుకు చాటు చేసుకుంటావు! నీవేం చేశావు నీ ముఖాని
చాటు చేస్తావు! రాతలు మన చేతుల్లో లేవుగా. చనిపోయిన నా పెద్ద మరిది
నీలో చూసుకోనీ మా మరిది ముద్దుల భార్యవు. ఆయన ఉపాసించిన నిన్ను
కించపరచితే మా మరిది ఆత్మ క్షోభ పడదూ! శ్యామలా! నీవు అనాథ
కాదు. అశుభానివి కాదు. నీ ముఖం చూచినంతమాత్రాన చూచేవారి రాత
మారిపోవు. మనం పుట్టకముందే మన రాతలు వ్రాసి పెట్టి వుంటాడు
భగవంతుడు. నీవు తప్పుచేసినట్లు తప్పించుకుని తిరగటం నా కెంతో బాధ
కలిగిస్తుంది....!!"

సులభ రక్తం పంచుకుని పుట్టకపోయినా కేవలం బంధుత్వాన అక్క
అయినా, అక్క ప్రేమపూరిత మాటలకు మనస్సు కరిగిపోయేది. కళ్
జలపాతాలు అయ్యేవి

సులభ సనాధననే ఆర్భాటం ప్రదర్శించేది కాదు. గాజులవాడ
ఇంటికి వచ్చినా పనిలో వున్నానని పంపించివేసేది. తలనిండా పూలు పెట్టు
కోవటం తగ్గించి వేసింది. ఏదో శాస్త్రానికి తలలో ఒక పువ్వు ముడుచు
కునేది.

కొత్తలో పడక తన గదిలోనే యేర్పాటు చేసుకుంది. ఒకరోజు
ఏదో పనివున్నట్లు రామచంద్ర పిలిచారు. మగవాడు వూరుకుంటాడా? మ
వాడికి స్త్రీ దేవుడిచ్చిన వరం.

తన కృష్ణ ఒకటి రెండు రోజుల ఎడబాటునే సహించలేక పోయే
వారు. అపురాపురు మన్నట్టుగా వచ్చి యేకాంతాన్ని అభిలషించేవారు. తన
కినుక వహించేది. వారించ చూచేది.

"శ్యామా! భార్యనే నమ్ముకున్న వాన్ని ఆదరించాలి. ఏ వే
ఎప్పుడు వచ్చినా తిరస్కరించకూడదు. భార్య దేహార్ధము భర్తదని సృష్టి
ఆరంభమునే బ్రహ్మ చెప్పాడని మీ అమ్మగారు నీకు చెప్పలేదా? బ్రహ్మాది
దేవతలు స్త్రీని ఉపాసించారు. ఇదొక పవిత్ర కార్యం మహా యజ్ఞం అని
భావించి .. ఇలా.... భార్యను సేవించిన వాడికి వాజపేయయాగము చే



అంత ఫలం దొరుకుతుందని చెప్పారు. ఈ యజ్ఞాన్ని నిరాటంకముగ చేయటానికి సహకరించు పుణ్యం కట్టుకో...."

అలా మురిపించే ఆ కొంటెవానికి బదులు ఏమి చెప్పగలదు? గువ్వలా భర్త హృదయంలోకి వొదిగిపోయేది. ఆ మధుర స్మృతులే తనకు ప్రాణవాయువు.

భర్త పిలుపు విన్నా విననట్లే సిగ్గుపడుతూ ప్రక్కకు తిరిగి పడుకుంది సులభ.

"అక్కా! బావగారు పిలుస్తున్నారు!" అంది తను.

"శ్యామలా! నా కంటేచిన్నదానవి నీవు బ్రహ్మచర్యం ఆచరిస్తుంటే నేను తగుదునమ్మా అంటూ భర్త పడకను చేరనా?"

"నీవు ఆ విధంగా ఆలోచిస్తూంటే నేను ఇక్కడ వుండలేను. సూర్యచంద్ర పక్షి తన గూటికి చేరుకున్నట్లు తృప్తిగా ఆదమరచి నిద్రపోతున్నాడు. వాడి ముఖంలో సంతోషం మళ్ళీ ఇన్నాళ్ళకి చూశాను. వాడిని వారి స్వంత వాళ్ళనించి వేరుచేయవలసి వస్తుంది. అక్కా! ఏది ధర్మమో, అధర్మమో తెలుసుకోలేనంత మూర్ఖురాలిని కాను. లే-లే అక్కా!" అంటూ జబ్బ పట్టుకుని లేపింది. బీరువాలోనించి జరీ అంచు కనకాంబరం చీర తెచ్చింది. పూజ గదిలోనుంచి పూలు తెచ్చి తలలో పెట్టింది. "శోభనవు పెళ్ళికూతురను కుంటున్నావా?" చీర అవతలపెట్టి లేచి భర్త గదికి వెళ్ళింది సులభ.

శరీరం తీయని బాధకు గురై ఏదో కావాలని పిస్తుంది తపనగా వుంది. తనకున్నట్లే శ్యామలకు కూడా వుంటుంది కదా! అని సులభ తలచింది.

"ఏమి చేస్తే శ్యామల దుఃఖ భారం తగ్గుతుంది?" సులభ ఎప్పుడూ శ్యామల గురించి ఆలోచిస్తూ వుండేది.

తను పెట్టుకున్న పూలు తలకు భారంగా వున్నట్లనిపించాయి. కాటుకతో బిళ్ళు మండినట్లు కంట నీరు వచ్చింది. "తన భర్త రామ చంద్రున్ని శ్యామలకూ పంచి ఆమె శరీర భారాన్ని తగ్గిస్తే? తన ఆలోచన అనాలోచితమా?

భార్య పోతే తిరిగి పెళ్ళి చేసుకుంటాడు పురుషుడు. స్త్రీని మ
వివాహం చేసుకోవద్దని భగవంతుడు చెప్పలేదే! సృష్టిలో అందరూ స
నులే! పురుషునికో ధర్మం స్త్రీకి మరో ధర్మం చెప్పినట్లు ఎక్కడా లే
అన్ని ధర్మాలు తెలిసిన తన భర్త తన ఆలోచనను తప్ప
ఎంచరు. తనమాట కాదనరు." అనితలచిన సులభ నెమ్మదిగా శ్యామల
రకు వచ్చింది.

తలస్నానము చేసి పడుకున్న శ్యామలకు జరీ అంచు తెల్ల
ఇచ్చి కట్టుకోమంది. మరో మాట అడగక కటుకుని వచ్చి పడుకుంది.

"శ్యామలా! నీవు ఇక్కడ బాధపడుతుంటే నేను మీ బావగా
సుఖించలేకున్నాను, మీ బావగారిని సుఖపెట్టలేకున్నాను.

నీకు నా సుఖాన్ని, నా పుణ్యాన్ని పంచే అవకాశం ఇవ్వు. ఈ ర
నా బదులుగ నీవు వెళ్ళు సుఖించు. నన్ను సంతోషపెట్టు. ఇది తప్పు కా
నిన్ను నీవు శిక్షించుకోవద్దు; ఇది సహజము. ఋతుకాలంలో నీ క
పెద్దదాన్ని నాకు కావాలనిపించినపుడు నీకు కావాలనిపించదా? శ్యామలా!
అర్థం చేసుకున్నాను. అందుకే నిన్ను అర్థిస్తున్నాను...."

సులభ మాటలు విన్న శ్యామల అప్రతిభురాలై కళ్ళు విప్పారి
చూపింది. ఆ సమయాన కళ్ళల్లో మెదిలిన భావాలు మాటలకు అంద
మరో వ్యధితాపూరితమైన మనస్సే ఆ భావాలను చదవగలదు. "అక
అక్కా!" అంటూ సులభ పాదాలపై తలవాల్చింది. శ్యామల కన్నీ
సులభ పాదాలు తడిసిపోయినవి.

"అక్కా! నీ ప్రేమతో, మంచితనంతో నన్ను ముంచేస్తున్నా
ఇంత మంచి మనస్సు ఒక మనిషికి వుండకూడదు. నాకు భయంగా వు
అక్కా! నీకు నా జోహారులు. నీ ముందు నేను ఎంతో అల్పంగా కను
న్నాను. స్త్రీ ఏదైన ఇస్తుందేమోగాని, తన భర్తను చూస్తూ చూ
మరొకరికి పంచదు. నీ స్థానంలో నేనుంటే నాకున్నదంతా ఇస్తాను
నా భర్తను మాత్రం ఇవ్వను" వెక్కి వెక్కి ఏడుస్తున్న శ్యామల తల
చెయ్యి వుంచింది. "చెల్లీ! నేను ఇస్తున్నాను. నా మనస్ఫూర్తిగా నేను అం
స్తున్నా. నీ మనస్సున ఏ సంశయాన్ని పెట్టుకోవద్దు."



ఆ మాటలతో శ్యామల దుఃఖాన్ని దిగమింగి ముఖం పైట చెంగుతో తుడుచుకొని సులభ చేతిని చేతుల్లోకి తీసుకుని ముద్దుపెట్టుకుంది.

సులభ సంతోషంగా శ్యామల వైపు చూచింది. "క్షీరాన్నము చేసి వస్తాను" అంటూ పైకి లేవబోతూంటే లేవ నీయక చెయ్యి గట్టిగా పట్టుకొని "నేను చెప్పే మాట విని పో అక్కా!" అంది.

"అక్కా! స్త్రీ కేవలం కామాతురతో పురుషుని ఎదుట వివస్త్ర కాదు. ఆ మగవాడు ఎంతటివాడైనా సరే! చివరికి కట్టుకున్న భర్త అయినా సరే! వేదమంత్రంతో బ్రహ్మనిష్ఠుల యాశీర్వాదముతో అగ్నిసాక్షి, దైవసాక్షిగా వివాహబంధంతో బంధింపబడిన ఆ భర్త అనే మగవాడిపై నమ్మకం కలుగుతుంది. అతనితో తన జీవితం ముడిపడివుందనుకుంటుంది స్త్రీ. భర్త తనకంటే పెద్దవాడని గౌరవిస్తుంది. మంచివాడైన భర్తవైపు ఆకర్షింపబడుతుంది. ఆకర్షణలో ప్రేమ పుడ్తుంది. ఆ ప్రేమాకర్షణలు ఉప్పొంగి నిర్భయమైన కోరిక కలుగుతుంది. కోరికలో కామాతురత నిగూఢమై వుంటుంది. కోరిక పొంగు చల్లారినా వివస్త్ర అయిన తనను తాను చూచుకున్నా సిగ్గుపడదు. ఆ ప్రగాఢమైన కాంక్షలో మాతృత్వం పొందే పవిత్ర క్షణాలు అవే అని మధురమైన భావాల్లో తేలిపోతుంది. ఆ మైథునంలో విముఖత వుండదు. అశాస్త్రీయమనిపించదు. పాపమనిపించదు. సిగ్గువేయదు. పదే పదే కావాలనిపిస్తుంది. భర్త కౌగిలిలో శాశ్వతంగా ఇమిడిపోవాలనిపిస్తుంది. చూశావా అక్కా! ఒక కలయికలో ఎంత తతంగం వుంటుందో! పుటుకతోనే భగవంతునికి అర్పించుకుని బ్రహ్మచారులుగా వుంటే వారు స్వర్గలోకమునకు పోతారు. అలాగే వైధవ్యంలో బ్రహ్మచర్యం పాటించినా అలాటి స్వర్గమే ప్రాప్తిస్తుందట. అశాశ్వతమైన ఈ లోకవాంఛలు క్షణికమైనవి. శాశ్వతమైనపుణ్యలోకప్రాప్తి కొరకు ప్రయత్నించనియ్యి. నా వ్రతానికి నీవు సహకరించాలి. అక్కా! నీవు తలచినట్లు ఏ కోరిక నాలో కలవరపరచటల్లేదు. కుష్టువాడికి అవయవాలున్నా వాడికి స్పర్శజ్ఞానం వుండదట. అక్కా! నా భర్తతోటే నా స్పర్శజ్ఞానం కాలిపోయింది.

అక్కా! నీకు నమస్కరిస్తాను ఇలాటి భావన మరోసారి నీతలకూడదు. బావగారు తండ్రివంటివారు. మీరు దేవతలు. ఈ ఇల్లు పవిత్ర

మైన దేవాలయం. మేము అర్చకులం. మీ సేవలో నా శేషజీవితం గడిచి పోనీయి. నా భర్తను తీసుకుని నన్ను వుంచాడు భగవంతుడు. నా జీవితానికి అర్థంపరమార్థం ఏమిటో ....” అంతవరకు ఏక బిగువున మాట్లాడిన శ్యామల మోకాళ్ళపై తలపెట్టుకుంది.

“అమ్మా! శ్యామలా నిన్ను నొప్పించాను, క్షమించు తల్లీ! ఇక ఎప్పుడూ నా అజ్ఞానంతో నిన్ను బాధ పెట్టను. చిన్నదానివై నా ఎంత కమ్మగా మాట్లాడావు. నీ మాటలతో నా చెవులు పవిత్రమైపోయినవి. ఈ ఇంటిని, ఇంటివాళ్ళను నీ చేతుల్లో వుంచుతున్నాను. శ్యామలా! నీది నిశ్చలమైనమనస్సు. ఈ కఠోర వుపవాసాలు, నేలపై పడక మానేసి మా మనస్సులకు వుపశమనం కలిగించు.” కన్నులు వత్తుకుంది సులభ.

గత స్మృతులతో మేను వాల్చిన శ్యామలమ్మ మనస్సు నందనపై నిలిచింది.

*　　　*　　　*

‘నందన’ కు తల్లి తండ్రి రూపురాలేదు చామనఛాయ. ఆ శరీర కాంతిలో ప్రత్యేకమైన మెరుపువుంది. బరువైన వక్షం సన్నని నడుము, చురుకైన కళ్ళు, సన్నని పెదవులు కాస్త ముందుకు వచ్చి అదో ఆకర్షణీయంగా వుంటుంది.

యవ్వనం అంకురించిన తొలిరోజుల్లోనే కంటికి ఇంపైనవాడ్ని, చదువుకున్నవాడ్ని తెచ్చి ఘనంగా పెళ్ళి జరిపించారు. ఈ తరంలో మొదటి శుభకార్యం ఎంతో సంబరంగాచేశారు. ఆ పెళ్ళి వూరందరికి పండుగైంది.

పెళ్ళి పనుల్లో, శోభనపు వేడుకల్లో అలసిసొలసి తొందరగా పడకలను ఆశ్రయించారు.

శ్యామల పడుకున్నదేగాని నిద్రరావటంలేదు. శరీరానికి బాధవున్నా మనస్సు వేదనగవున్నా నిద్రాదేవి దూరమవుతుంది. శ్యామల మనస్సు భారంగా ఏదో తెలియని దిగులుతో గుండె బరువుగా వుంది.

నందనకు శోభనం అనీ కొత్త దంపతుల రతిక్రీడలను వూహిస్తూ చీకటిలాంటి తన బ్రతుకును పోల్చుకుని బాధపడటంలేదు.

భర్త మధురస్మృతులు భర్త వియోగం తనను బాధించనంతగా



మనసు ముసలిదై పోయింది. తక్కువైన తనరాతతో రాజీ పడింది. ఇప్పటి వేదనకు కారణం నందన. ఎక్కువగా తన దగ్గరే పెరిగింది. కూతురు లేని లోటు తీర్చింది.

నందన ఇంకాచిన్నపిల్ల. అతినాగరికుడైన ఆ పట్నవాసి హరిచరణ్ ముందు మొగ్గలా ముడుచుకుపోతుందేమో? అతను అనునయంగా వోర్పుగా లాలించి నందన భయాన్ని పోగొట్టుతాడా? ఏ బాధను వోర్చుకోలేదు. ఇంత దానికి అంత చేస్తుంది తల్లి మనస్సు గిలగిలలాడింది. అసహనంగా అటు ఇటు పడకమీద దొర్లుతుంటే సులభ వచ్చి శ్యామల ప్రక్కన పడుకుంటూ.... “శ్యామలా! ఈ కాలంవేరు, మన కాలం వేరు. ఆ గదిలో నుంచి నవ్వులు వినవచ్చాయి. అది గడుసుది. నీ వనుకున్నంత అమాయకురాలు కాదు. మనము ఏమి చెప్పక్కరలేదు. పుస్తకాల్లో చదివేసి ముందే తెలుసుకుంటారు. నేను పుష్పవతి అయిన రోజు భయపడి చచ్చాను. నెత్తి నోరు కొట్టుకుని లబలబలాడి పోయాను. మా అమ్మ నా నోరు నొక్కి కొబ్బరిముక్క బెల్లం పెట్టింది. నా ఈడుదే మా పెద్దమావయ్య కూతురు. జరగరానిదేదో జరిగిందని ఆ తప్పుకు వాళ్ళ నాన్న ఏ శిక్ష వేస్తాడోనని భయంతో ఆత్మహత్య చేసుకోబోయింది. అంతపిచ్చికాలం మనది. పడుకో శ్యామలా! బాగా అలసి పోయావు. పొద్దుటే లేవకు, ఆ పనులేవో నేను చూచుకుంటాను” సులభ ఆపులించి కళ్ళు మూసుకుంది.

భార్యాభర్తల బంధం ఈ ఒక్కనాటిది కాదు. ఎన్నో జన్మల బంధం. అందుకే ఒక్క రోజులో పాలుపంచదారలా ఒకరిలో ఒకరు కరిగి పోతారు. బెల్లంలో జీలకర్ర అతుక్కుపోయినట్లు భార్య భర్తను హత్తుకు పోతుంది. ఈ పండుగ రోజులా నందన జీవితమంతా గడిచిపోవాలి. ఆమె గర్భం ఫలించాలి. తోబుట్టువులేని సూర్యచంద్రకు వారు తోడుగా నిలవాలని భగవంతుని కోరుకుంటూ నిద్రలోకి జారిపోయింది.

స్తోత్రగీతాలతో పడకమీదనుంచి లేచింది. పాలేరును లేపి వేడినీళ్ళకు పొయ్యి వెలిగించమనిచెప్పి కొత్తదంపతుల అభ్యంగనస్నానాలకు యేర్పాట్లు చేయసాగింది.

నందన గది తలుపులు మెల్లిగా తెరుచుకున్నాయి. అందరి కళ్ళు

తన మీదనే వున్నాయని గ్రహించి, అడుగులు తడబడుతుండగా ఎలాగ శ్యామల పిన్ని దగ్గరకు వచ్చింది.

అందరి కంటె ఎక్కువగ ఆశగా నందన రాకకు ఎదురుచూసి చాకలి "మంగ" ముఖం ముడుచుకు పోయింది. సంతోషంగా లేద "ఏమిటీ అమ్మాయిగారు! ఎర్రాసి సీర కట్టిందీ?" అమ్మాయిగారు పట్టుచీ కట్టుకుంటారు అది తనకు వస్తుందని ఆశ పడింది. దంపతులు విడిచిన బట్ట చాకలికిచ్చేయటం ఇంటి ఆచారం.

నందన గడుసు తనానికి గట్టి తనానికి సులభ, శ్యామలలు నవ్వు కున్నారు.

ఫాన్ గాలి సరిపోటల్లేదని ఆ రోజే ప్రయాణం కట్టాడు హ చరణ్.

నిముషం కూడ నడుం వాల్చక ఒక పని వెంట ఒకటి చేసుకుపోతు ఒకరి పనిలోకి మరొకరు సాయం పోతూ నందన ప్రయాణానికి సిద్ధ చేశారు సులభ, శ్యామలలు. పెట్టిపోతల్లో ఎవ్వరికి తక్కువ చేయలేదు

నందన హుషారుగా హరిచరణ్‌తో బొంబాయివెళ్ళింది. హరిచర బ్రాంచి ఆఫీసు బొంబాయిలో వుంది. కొత్తకాపురం అక్కడే ప్రార భించారు.

నందన వచ్చిన వేళా విశేషం- ఆ సంవత్సరం వ్యాపారంలో బాగ లాభాలు వచ్చాయి.

నందన వెళ్ళిన ఏడో నెలకి ఏడో నెల గర్భంతో తిరిగి వచ్చింది నాగరికత నేర్చుకున్న నందన కట్టు బొట్టు తీరు మారిపోయింది. బొ క్రిందకి చీర, చేతులులేని జాకెట్, పెదాలకు రంగు, సన్నని కనుబొమ్మల నందనకు అవన్నీ బాగా అమరాయి. ఆమె అందాన్ని ద్విగుణీకృత చేశాయి.

నాజూగ్గా అతి నాగరికంగా వున్న కూతుర్ని చూసి సులభ విస్తు పోయింది.

రామచంద్ర ఆ మార్పును గుర్తించనట్లే వున్నాడు. "నందూ



ఏమిటే ఈ వేషం? అయ్యో! జుట్టు కూడ కత్తిరించినట్లు వున్నావ్?" కళ్ళు పెద్దవి చేసి చూసింది సులభ.

తల్లిమాటలకు నందన ఫక్కుమని నవ్వింది. తెల్లటి నుదుటిపై చందమామలా కుంకుమబొట్టు- కళ్ళనిండా కాటుక, మెడలో మంగళ సూత్రపు దండతో పాటు గుల్లలు-పగడాలు పచ్చలు, ముత్యాలసరాలు. వాటి పైన జిగినీ గొలుసు, చేతులనిండా గాజులు, ధర్మవరం చీర, ఇంట్లో ఈ వేళప్పుడు అలావున్న తల్లిని అక్కడివాళ్ళు చూస్తే వేషం అనుకుంటారు, నందన నవ్వుతూ వుంది.

"తల్లివవుతున్నావ్! ఇంకా ఆ నవ్వేంటి?" అని మందలింపుగా "వెంట్రుకల సంస్కరించుకోవటం మంచిదికాదు" అంది. సులభ మాటలు విని శ్యామల అందుకుంది "అల్లుడికి ఇష్టమైంది. పట్నంలో వుంటున్నారు. అక్కడ సొసైటి వాళ్ళలా అలంకరించుకుంది. వాళ్ళలాగా లేకపోతే అల్లుడికి చిన్నతనంగా వుండదూ! అసలే దక్షిణాది వారంటే పడదట అక్కడి వారికి" అంటూ నందనను సమర్థించింది.

నందన ప్రేమగా కృతజ్ఞతగా పిన్ని వైపు చూసింది.

* * *

నందనకు హరిచరణ్ నుంచి వుత్తరాలు కంటె టెలిగ్రాంలే ఎక్కువగా వచ్చేవి. ముందు టెలిగ్రాంలను చూసి ఇంటిల్లి పాది హడలి పోయేవారు. అల్లుడిగారి టెలిగ్రాంలకు అలవాటు పడినా, 'టెలిగ్రాం' అన్నప్పుడల్లా మనస్సు కలుక్కుమంటుంది.

"ఈ టెలిగ్రాంలను చూస్తూంటే గుండెల్లో నొప్పివచ్చేలాగ వుంది. చక్కగా ప్రేమలేఖలు వ్రాసుకోకూడదూ?" అని సులభ సలహా ఇచ్చింది.

"హరికి కూర్చుని వుత్తరాలు వ్రాసే తీరిక వుండొద్దూ? ఒక వేళ వున్నా, ఉత్తరాలు వ్రాసే అలవాటు లేదు" అని నందన చెప్తుతుండగా పోస్టుమాన్ కవరు ఇచ్చిపోయాడు.

"విదేశీ ఉత్తరం ఎక్కడనుంచీ?"

4 ]

"కవరు అలా వుంది కాని వ్రాసింది మీఅల్లుడే!" ఉత్తరం గబగ
చదివింది. చదువుతూ వుద్రేకపడినట్లు కనిపించింది. భర్త ప్రేమ, విరహ
కంటే ఎక్కువగ ఆకర్షించిన వార్త- కపూర్ పెద్ద ఎత్తులో పార్టీఇస్తున
దనేది, "వీలు చూసుకుని బయలుదేరిరా. నీవు వచ్చాకనే పార్టీ డేట్
యిస్తాడట" అని వ్రాశాడు.

కపూర్ పార్టీలంటే ఫేమస్. అతనిచ్చే పార్టీలు ఎవ్వరూ మిస్కా
అంత బాగుంటాయి. సాయంకాలం మొదలైన పార్టీ ఉదయానికి గా
పూర్తి కాదు,

"అమ్మా! నన్ను రమ్మని వ్రాశారు ప్రయాణానికి యేర్పా
చేయి" రాణిలా చెపుతుంటే ముక్కుమీద వేలు వేసుకోకుండా వుండలే
పోయింది సులభ.

"నందూ ఇదేమి రామాయణమే తల్లీ! పురుడు పోసుకోటా
వచ్చావు. సుఖంగా పురుడు పోసుకుని, ఐదోనెలలో వెళదువుగాని. ఇప్పు
రావటానికి వీలులేదని అల్లుడికి ఈ రోజే వ్రాసేయి. వట్టి మనిషి అ
కున్నాడా ఉత్తరం రాగానే పరుగెత్తి పోవటానికి!"

"ఇంత అర్జంటుగా రమ్మన్న కారణం ఏమిటో!" నవ్వును గా
కుంటూ శ్యామల నెమ్మదిగా అడిగింది.

"హరి స్నేహితుడు కపూర్ పార్టీ ఇస్తున్నాడు పిన్నీ, నను
తప్పకరమ్మని వ్రాశారు వెళ్ళకతప్పదు."

నందన చెప్పిన కారణం విని చోద్యంగా చూశారు.

"మీ ఆయన స్నేహితుడు పార్టీ ఇస్తున్నాడని గర్భంతో వున
దానివి అంతదూరం వెళ్లాలా? అయినా రమ్మని మీ ఆయన ఎలా వ్రాశాడ
నీ తగుదునమ్మా అని వెళ్ళానికి తయ్యారయ్యావు. మీ నాన్నగారికి చెప
చూడు." అంది సులభ. నందన పరుగులాంటి నడకతో నాన్నగారి దగ్గర
వెళ్ళింది. తండ్రి కూతుళ్ళమాటలు క్రిందికి వినవస్తున్నాయి. పెద్ద స్వర
నందన మాటలే పెద్దగా వినిపిస్తున్నాయి.

నందన ఒక్కతే తిరుగు ప్రయాణమై పోతుంటే బాధగా బెంగగ
ఉంది.



"ఆ పార్టీలు అవి అయిపోయాకపురుడుకు ఇంటికిరా" అని శ్యామల చెప్పింది.

"రాను పిన్నీ! అక్కడ మంచి ఆసుపత్రులు ఉన్నాయి. స్పెషలిష్టులు ఉన్నారు. మంచి నర్సింగ్‌హోమ్‌లో చేరిపోతాను. మీకు టెలిగ్రాం ఇస్తాను. మీరే రండి! బొంబాయి చూసినట్లుఉంటుంది. తమ్ముడ్ని సెలవలకు పంపండి"

"నందనా! మాకు టెలిగ్రాంలు ఇవ్వకు. నీకు పుణ్యం వుంటుంది. వారం ముందుగాఉత్తరంవ్రాయి. పిన్నిని సూరీడుని పంపుతాను. జాగ్రత్తగా వుండు." వెళ్ళేంతవరకు జాగ్రత్తలు చెప్పుతునే వున్నారు.

ఫాషన్‌గ ఉన్న అక్కయ్యను, బాంబేకుపోతున్న అక్కయ్యను-స్నేహితులకు గర్వంగా చూపించేవాడు సూర్యచంద్ర.

* * *

"నందనకు సుఖప్రసవమైంది. కొడుకు పుట్టాడు" అన్న టెలిగ్రాం చూసుకుని శ్యామల అదరా బదరా బయలుదేరి వెళ్ళింది. నందన మంచం మీద పట్టుమని పదిరోజులు కూడా లేదు. స్నానం అయిన వెంటనే పార్టీలు, షికార్లు మొదలైనాయి. పిల్లవాడి పనులన్నీ శ్యామల చూచుకునేది.

ఐదోనెల పిల్లవాడ్ని ఎత్తుకుని రైలుదిగిన శ్యామలనుచూసి సులభకు మాటలే కరువైనవి. పిల్లవాడ్ని, శ్యామలను చూస్తూ వుండిపోయింది.

"ఏంటక్కా! అలా చూస్తున్నావ్? పిల్లవాడ్ని నందన పెంచలేదు. అల్లుడు పనుల్లో ఆ వూరు ఈ వూరని ఎప్పుడూ తిరుగుతుంటారు, పిల్లవాడ్ని పెట్టుకుని ఒక్కతె ఎలా వుంటుంది? భర్తతో తిరగాలంటే చంటి పిల్లాడితో కుదురుతుందా? అన్నీ ఆలోచించే పిల్లవాడ్ని నాతో పంపేసింది" అంటూ మనవడ్ని అందించింది.

ఎవరి బిడ్డల్ని వారు పెంచుకోవటంలో వున్న తృప్తి ఆనందం వాళ్ళకెలా తెలుస్తాయి?

ఆరోగ్యంగా వున్నా తల్లి పాలతో పెరిగే బిడ్డల దారే వేరు. "దానికెంత మంది వున్నారని? పనేమి వుందని పెంచలేక పంపేసింది?" కూతురి మనస్తత్వం అర్థం చేసుకోలేక పోయింది సులభ.

నందన కొడుకును ఎలా పెంచాలో! ఏమేమి పెట్టాలో డాక్టరు వ
హాలు వ్రాస్తుంటే నవ్వాలో. తిట్టాలో తెలిసేది కాదు.

శరత్‌కి రెండో సంవత్సరం పూర్తి అవుతుండగా టెలిగ్రాం వచ్చిం
"బాబుకి చెల్లి పుట్టిందని."

సులభ, శ్యామల ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు.

"శ్యామలా! ఇది కూడా నాగరికతా లక్షణమా? దానికో పుట్టిన
వుందని, అమ్మా, నాన్న, పిన్ని వున్నారన్నసంగతి జ్ఞాపకమే లేనట్లుంది
నిట్టూర్చింది సులభ.

"వారివి అంతా ఇంగ్లీషు పద్దతులు. తల్లి అయినా, తండ్రి నై
ఇబ్బంది పెట్టటం ఇష్టం వుండదు."

"మనం ఇంగ్లీషు వాళ్ళం కాదుగా, పోకుండా వుండలేము"
మాట విన్నదే తడవుగా ప్రయాణానికి సిద్ధం అయ్యింది. "శ్యామలా! నీ
రాకూడదూ?"

"నీవు బావగారు వెళ్ళిరండి. పాపాయిని ఇస్తానంటే తీసుకురండి
"ఏమిటీ? దాని కూతుర్ని కూడా ఇచ్చేస్తుందా? అది పిల్లల్ని పెం
డం తెలుసుకునేది ఎప్పుడు? శ్యామలా! నీవు మనస్సు గట్టిచేసుకో! ఎవ
పిల్లలు వాళ్ళ తల్లి తండ్రి దగ్గర పెరగటమే వుత్తమము. బాబును తీసు
వెళ్ళి నందుకు ఇచ్చేస్తాను. పిల్లలు తల్లి దండ్రులు దూర దూరంగా వుం
రేపు మమకారాలు ఎలా వస్తాయి?"

పెంచిన ప్రేమ పీకుతున్నా మరి సులభతో వాదించలేదు. సుల
ఒకసారి నిర్ణయం తీసుకుంటే దానిని కాదనే ధైర్యం ఆ ఇంట్లో ఎవ్వరి
లేదు.

బొంబాయివెళ్ళిన సులభ నందన తీరుతెన్నులు చూసి మందలించిం
"బాబును నీవు పెంచక తప్పదు. రేపు వాడికి ఇంగ్లీషు చదువు
లేకపోతే బాధపడేది నీవే!"

"అమ్మా! నాన్న ఇంగ్లీష్ మాష్టారు కదా! మన సూర్యచంద్ర
వచ్చిన ఇంగ్లీష్ హరికి రాదు. సూరి రాసిన వుత్తరాలు చూసి అదరిపోతు
టారు." అని నవ్వి, "ఆపరేషన్ చేయించుకుంటాను" అన్న నందన



కోప పడింది సులభ. "నాకు నీవు వొక్కదానివి. శ్యామలకు ఒక్కడే! నా
చిన్న వరిదికి ఎందరో? అందరిని, ఆ పిల్లల్ని చూడాలని పిస్తుంది. రవి
చంద్ర పదే పదే జ్ఞాపకం వస్తున్నాడు. పిచ్చిదాని మాటలు మన్నించి
శ్రీరామచంద్రుడిలా పరోమాటైన పలుకక వెళ్ళిపోయాడు." మరిదిని
తలచుకుంటూ దుఃఖపడతూ "నందూ! మాకుపిల్లల్ని పెంచే వోపిక, శక్తి
వున్నాయి. పిల్లలు కావాలని అనుకున్నాము- కలిగారా? భగవంతుడు నీకు
ఇస్తున్నాడు. వద్దనకు. పటుత్వం పోతుందని అనుకోకు. పిల్లలే తల్లికి
యవ్వనం, అందం.

నీ కష్ట సుఖాల్లో భాగం పంచుకోవటానికి నీకు తోడుగా తోబుట్టు
వులు లేరే అని దుఃఖపడే దాన్ని. సూర్యచంద్ర పుట్టాక ఆ దిగులు తీరి
పోయింది.

భగవంతుని దయవల్ల నీకు కానుపు కష్టం కాదు. నీవు ఎంత
మందిని కంటావో కను- మేము పెంచుకుంటాం" అని పాపని ఎత్తుకుని
శరత్ వైపు చూసింది. తల్లిని రెండుసార్లు చూసి వుంటాడు. కాని వచ్చిన
వెంటనే తల్లికి అంటుకుపోయాడు. రక్త స్పర్శ.... "మీరు వెళ్ళి రండి!
శరత్ ఇక్కడే వుంటాడు. అంతగా బెంగ పెట్టుకుంటే నేను తెచ్చి వదుల
తాను" అంతకుముందు అత్తగారి మాటలు విన్న హరిచరణ్ అన్నాడు.
పాపాయి శ్రుతకీర్తిని తెచ్చి శ్యామల వొడిలో వుంచింది సులభ.

* o *

ఆకాశం నిర్మానుష్య వీధిలా వుంది.

సంధ్యలో పొడిచినచుక్క ఆకాశంలోని నీలాన్ని తనలో ఇముడ్చు
కుని మిలమిల మెరిసిపోతూ చంద్రునికోసం నిరీక్షిస్తున్నది.

ఆశిశిర రాత్రిలో, ఎండుటాకులు చిరుగాలి తాకిడికి అల్లల్లాడుతూ
రాలిపోతున్నాయి.

ఆ నిశి రాత్రి ప్రకృతి అంతా మత్తులో మునిగిపోయింది. నందన
మాత్రం మేల్కొని వుంది.

ఎండుటాకుల గలగలలు, తన గాజుల చిరుశబ్దాలని భ్రమింప చేస్తు
న్నాయి.

తన మెడలో వత్తుకుంటున్నది మంగళ సూత్రాలా అనుకుని స
రించుకో బోయింది. గలీబు పట్టీని.

ఈ రోజు రాని చంద్రుడు రేపు కాకపోయినా మరునాడు వస్తాడు
కాని తన హరిచరణ్ మళ్ళీ వస్తాడా? తను సుమంగళి అవుతుంద
నందన పడకమీద నుంచి లేచి అద్దంలో తన ప్రతిబింబాన్ని చూస
కుంది. మోడువారి కొమ్మలు కొట్టేసిన వృక్షంలా వికృతంగా వుంది
సంస్కారం లేని జుట్టుతో నల్లగా, కళ్ళు వుబ్బి తెల్ల చీరలో ప్రేతాత్మల
భయం గొలుపుతుంది. కెవ్వునకేక పెట్టి ముఖాన్ని రెండు చేతుల్లో దా
కుంది.

ఆ గదిలో నందన అనుభవిస్తున్న నరక యాతనను చూసి ఓదార్చే
ధైర్యం ఆ ఇంట్లో ఎవ్వరికి లేదు.

ఆ రోజు వచ్చిన టెలిగ్రాంను యదాలాపంగా నవ్వుకుంటూ విప్
చూసిన రామచంద్రుడు, "రామా! రామా!" అంటూ తలమీద చేతులు పెట్ట
కుని కుప్పలా కూలిపోయాడు.

మోటార్ సైకిల్ ప్రమాదంలో హరిచరణ్ చనిపోయాడన్న వా
వారిని పిచ్చివాళ్ళని చేసింది. అంతమంది ఉన్న ఆ యిల్లు నిర్మానుష్యంగ
భ్రమింప చేస్తుంది.

కళ్ళెత్తి ఒకరినొకరు చూచుకోటానికి భయపడ్డారు. ఆ ఇంటి చీక
మూలల్లో నీడల్లా నిలిచిపోయారు.

* * *

వసంత రాత్రి పైగా వెన్నెల. పూలు యవ్వనంతో విచ్చుకున్నాయ
యవ్వనపు తావులతో మలయమారుతం బరువెక్కిపోతుంది.

యవ్వనాన్ని నిద్రలేపే శక్తి వసంతానికి వుంది. మదన తాపాని
తట్టుకోలేకనే శివుడు మూడో కన్ను తెరిచాడు. రాముడంతటి సౌమ్యమూ
సీత విరహంతో బాధ పడ్డాడు. మరి.... సామాన్యమైన మనిషి బాధ వే
చెప్పాలా!

మెత్తటి పరుపుపై పడుకున్న నందన ఆ చల్లనివేళ ఆదమరచి నిద్ర



పోలేకపోయింది. వికసించిన పుష్పంలా యవ్వనం కోరిక తుమ్మెదలా
తనను తొలిచి వేస్తుంది.

హరిచరణ్ లేని జీవితం ఎంతో బాధాకరంగా, అతను లేకపోతే
బ్రతుకగలనా అన్నట్లుగా అతను పోయిన కొత్తలో అనిపించింది.
నిద్రలో తలనొప్పితో మెలుకువ వచ్చినట్లు ఆ దిగులు నిద్రను భంగం కలి
గించేది. కాలమహిమ, క్రూర చేసిన గాయం కాలమే మరిపింప జేసింది.

హరిచరణ్ లేని జీవితానికి అలవాటుపడింది. ఈ జీవితం నిస్సారంగ
వుప్పులేని కూరలా మింగుడు పడటంలేదు. జరిగిపోయిన ఆనందమైన బ్రతుకు
కావాలనిపిస్తుంది. రాత్రంతా నడిచే పార్టీలు, డాన్సులు ఆ బ్రతుకు తనకు
వుండదా?

ఆలోచనలతో నందన ఆరాటపడి పోయేది. పిల్లల ఏడ్పు చిరా
కును కలిగించేది. తనను చుట్టుకున్న ఈ బంధాలను తెంచుకుని ఆకాశంలోకి
ఎగిరి పోవాలని ఏవో దూరతీరాలకు ఇంతకు ముందు చూడని లోకాలకు
వెళ్ళాలనిపించేది.

మెల్లమెల్లగా ఈర్ష్య, అసహనం, కోపంలాంటి దయ్యాలు నందనలో
చేరాయి. చివరికి అమ్మనాన్నలు ఒక గదిలో వుంటే సహించలేక
పోయేది.

భర్త, పిల్లలతో కళకళలాడుతూ నిండుగా తిరుగుతున్న ఏ స్త్రీని
చూసిన "ఈవిడ ఆడంబరమంతా అతను వున్నంతవరకే! ఆ భర్తకాస్త
టికెట్ తన్నేస్తే? ఆమె గతి అధోగతి. అంతమంది పిల్లలతో ఏ ఆధారం
లేకుండా ఎలా బ్రతుకుతుంది? ఆ ఇంట్లో పిల్లలు తిని తాగుతూ సందడిగా
ఉన్నారు. వాళ్ళ నాన్న లేకపోతే ఆ ఇల్లు ఆ ఇంటావిడ ఎలా వుంటారో"

నందన ఆలోచనలు అలాసాగి పోయేవి.

ఒంటరితనం బాధించకుండా దుర్మార్గపు ఆలోచనలతో మనసు కలత
బారకుండ పుస్తకాలను చదవసాగింది.

లైబ్రరీ నుంచి ఇంగ్లీష్ నావల్స్ సూర్యచంద్రతో, తెప్పించుకునేది.
ఎక్కడ పుస్తకం కనిపించినా తెచ్చుకునిచదివేది. ఇరుగు, పొరుగు వాళ్ళతో
కలసి సినిమాలకి వెళ్తూ ఏవేవో వ్యాపకాలు పెట్టుకునేది.

ఒక్కొక్కసారి నందన ప్రవర్తన సులభకు కష్టం కలిగించేది వుండేది. పలుమార్లు సినిమాకి, తాంబూలంలాంటివి సేవించటం ఇష్ట వుండేవి కాదు. కాని నందనను మందలించలేకపోయేది.

ఒకరోజు నుదుట తిలకం దిద్దిన నందనను చూసి చకితురాలైంది నందన దిండు క్రింద మల్లెలు చూసి విస్తుపోయింది.

ఒకరోజు ఒకకొత్త కోడలు వచ్చి పేరంటానికి పిలుస్తూ నందన కుంకుమ దిద్దింది తెలియక. నందన వారించకపోగా చిరునవ్వుతో పెట్టించు కుంది.

"నందూ! కొత్త అమ్మాయికి తెలియకపోతే చెప్పాలి." అని సుల చెప్పలేక చెప్పింది.

పసుపు కుంకుమలకు నోచుకోని కూతురి ఖర్మకు దుఃఖిస్తూ లోని వెళ్ళిపోయింది.

"అమ్మ చాదస్తానికి అర్థంలేదు." అనుకుంటూ నుదుటిపై ఎర్ర కుంకుమబొట్టును చూస్తుండిపోయింది. బొట్టుకాటుక మొగుడుతో వచ్చిన కాదుగా- భర్త పోగానే తుడిచివేయటానికి; పుట్టినప్పటి నుంచి కళ్యా ప్రదమైన బొట్టులెట్టుతారు.

విదేశీయులు భర్తపోయినా, విడాకులు ఇచ్చినా తిరిగి 'మిస్' గ చెలామణి అవుతారు.

మంచం మీద కూర్చుని దిండు క్రింద తడిమింది. తను చదు కుంటూ వుంచిన ఇంగ్లీష్ నవల కోసం. తనుంచిన హెరాల్డ్ రాబిన్స్ పు కానికి బదులు రామాయణం ఉంది. నందన నొసలు పైకి లేపింది ప్రశ్నా ర్థకంగా. "ఇక్కడి పుస్తకాలు ఎవరు తీశారు?" బాబుకు అన్నం తి పిస్తున్న శ్యామల పిన్నిని అడిగింది.

"ఇందాక నాన్నగారు వచ్చారు. ఏవో కాయితాలు పట్టుకొచ్చారు నీ సంతకం కావాలని. ఒకవేళ వారు తీసుకు పోయారేమో?"

ఆ మాటతో దిండు పూర్తిగా తొలగించి చూసింది. ఇన్సూరెన్సు కాగితాలు వున్నాయి. వాటిని చూడగానే గుండె ఝల్లుమంది. మరణం ఎంత భయంకరమైన శాపమో? ఒకరి చావుతో ఎందరి జీవితాలు తారుమారు అవు



తాయి? హరిచరణ్ నవ్వు-గుర్తుకువచ్చింది. ఒక్క తాగుడుగుణం తప్పించి అన్నీ మంచి గుణాలే! ఆ త్రాగుడే అతని పాలిట మృత్యుదేవత అయింది

చిన్నవయస్సులోనే మధువుకు బానిస అయ్యాడు. తాగటం మొదలు పెట్టితే రాత్రి ఏదో పగలు ఏదో తెలియదు. అందుకే ఎప్పుడు అతనివెంట వుండటానికి ప్రయత్నించేది. తాగి ఏ అమ్మాయి దగ్గరవుంటాడోనని అంటి పెట్టుకు తిరిగేది.

ఆ రోజు ఫ్రెండు ఇంటికి వెళ్ళాడు. చాల రోజుల తర్వాత మళ్ళీ తాగాడు. ఆ ఫ్రెండు వద్దు అంటున్నా, "ఇంకా తెలివిలోనేవున్నా బ్రదర్?" అంటూ మోటార్ సైకిల్ మీద వచ్చాడు. ఆసుపత్రిలో తెలివివచ్చిన ఆ నిముషంలో తన చెయ్యిపట్టుకుని, "సా ...రి ....సారీ....నందూ" అన్నాడు చివరిసారిగా. నందనను హరిచరణ్ జ్ఞాపకాలు మరొక్కసారి బాధించాయి.

అలాగే మంచంపై పడి వెక్కివెక్కి ఏడ్చింది. నందన ఏడుపు ఆ ఇంటివారిని కరిగించి వేసింది. ఆ రోజునుంచి నందన ఏమిచేసినా ఎలా ప్రవర్తించినా మాటలతోనేకాదు, చూపులతోనేకాదు, చివరికి వారి భావాలలో కూడా నందనను ఏమి అనలేదు.

*　　o　　*

నందనదైవ ధ్యానంలోమనశ్శాంతినిపొందాలనిపలురకాలుగాపరుగెత్తె మనస్సుకు కళ్లెం వేయాలని పాపపు చింతనను పారద్రోలాలని నిశ్చయించు కుని తన గదిలో ఒక మూల మందిరాన్ని నిర్మించుకుంది. ధ్యానానికి సరి పోయే విధంగా శాస్త్రోక్తంగా ఆసనాన్ని తయారుచేసుకుంది. వేకువనే లేచి స్నానాదులు ముగించి పద్మాసనం వేసుకుని ఇష్ట దైవాన్ని స్మరిస్తూ కళ్ళు మూసుకునేది.

ఆకాసేపు కూడా మనస్సుకు శాంతి దొరికేదికాదు. నిరాశ నిస్పృహ లతో మనస్సు-శరీరం బలహీనమైపోయేవి. భక్తి భావం అలవరచుకోటానికి రామాయణం,భారతగ్రంథాలుముందేసుకుని చదవను ప్రారంభించింది. భారతం తెలియని భారతీయుడు ఉండడు. భారతం అనగానే పాండవులు ఐదుగురు

ద్రౌపదిభర్తలని ఇట్టేతెలిసిపోతుంది! అనినందన మెల్లగా నవ్వుకుంది. ఇ రామాయణం గురించి వేరే చెప్పనవసరము లేదు. రామాయణం విననివాడు రామాలయం లేని వూరు లేదేమో! రామాయణంపుట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు ఆ గ్రంథాన్ని ఎందరో రచిస్తూ-తర్కిస్తూ రచిస్తూనే వున్నారు. వా ఆలోచనలు ఎటుపోతే అట్లా నిర్వచిస్తూ వాఖ్యానిస్తూ రచిస్తూ వస్తున్నారు రాస్తున్నారు, రాస్తున్నారు! ఎందరు ఏ విధంగా వ్రాసిన రామాయణాన్ని అందలి పాత్రలను మార్చలేరుగా! ఎందుకీ వృధా ప్రయాస? ఛూయింగ్ గమ్‌లా సాగదీయకపోతే మరో కొత్త పుస్తకాలను ఎందుకు వ్రాసుకో కూడదు? మరో ఉత్తమ గ్రంథాలను సృష్టించుకోవచ్చు కదా?.... అని అనిపించకపోదు.

నందన భగవంతుని గురించి చదివింది. ఆయనకు ఇష్టమైనప్పుడు మరలా సృష్టి ప్రారంభించి మనుష్యులను నాటకరంగం పైకి వదులుతాడు నందనకు ఎంత ఆలోచించినా సృష్టిరహస్యం బోధపడలేదు. దైవోపహతుల జీవితాలు దుఃఖభాజమగుటకు కారణం ఏమిటి? పూర్వజన్మసుకృతమంటారు మంటారు. ఆ జన్మలో ఏం చేశామో తెలియదు. తెలియని తప్పుకు మరో జన్మలో శిక్ష అనుభవించడం న్యాయమా? అంతకుముందు జన్మలో చేసిన తప్పేమిటి? తిరిగి ఆ తప్పే చేయవచ్చుకదా? ఆలోచించగా నందనకు దేవుడు ఎత్తిన అవతారాలను తలచుకునేకొలది ఆశ్చర్యం, ఆశ్చర్యంతోపాటు నవ్వు వచ్చింది.

వేకువ ఝామున నందన గదిలోనుంచి నవ్వు వినిపించగా మరొక్క మారు ఆ ఇంట్లో వాళ్ళు ఉలిక్కిపడ్డారు. సులభ భయంతో బిగుసుకు పోయింది.

శ్యామల పరుగునవచ్చి నందనముందు నిలిచింది. ఆ నిర్భాగ్యురాలను చూడగా శ్యామల హృదయం తరుక్కుపోయింది. దురదృష్ట వంతురాలను ఆర్తిగా హృదయానికి చేర్చుకుంది.

భగవంతుని సన్నిధిలో దొరకని శాంతి, ఓర్పు, శ్యామల పిన్ని ఒడిలో దొరికినట్లనిపించగా అలాగే ఒదిగిపోయింది.

* * *



నందనను బాగా అర్థం చేసుకుంది సూర్యచంద్ర ఒక్కడే. మారు తున్న కాలంతో పురోగమిస్తున్న స్త్రీ పాత కట్టుబాటల్లో కట్టుబడి ఉండలేక కొత్త పద్ధతులను వదలుకోలేక పాత కొత్త కలయికల్లో కొట్టుమిట్టాడుతున్న స్త్రీని అర్థం చేసుకున్నాడు.

'యవ్వనం, శక్తి, తెలివి, చదువువున్న 'నందన' అక్క నాలుగు గోడల మధ్య వృద్ధాంగనల ఉండిపోకూడదు. ఆమె జీవితం నిస్సారంగా వ్యర్థమైపోకూడదు. ఆమె జీవితాన్ని సార్థకం చేసుకోవాలి. పదిమందికి ఉపయోగపడాలి.

అక్క మామూలుగా తిరగాలంటే ఈ పరిసరాల నుంచి తప్పు కోవాలి.' అని సూర్యచంద్ర నందన గురించి ఆలోచిస్తున్న సమయంలో బి. ఎస్సి. నర్సింగ్ ప్రకటన కనబడింది.

ఎవ్వరితోను సంప్రతించక అప్లికేషన్ ఫారములుతెప్పించి నందనకు ఇచ్చాడు.

ఆ ఫారమ్స్ చూసిన నందన కళ్ళు మిలమిల మెరిశాయి. తనాశించిన గుంపులో కలిసిపోటానికి దారిచేసిన తమ్ముడు సూర్యచంద్ర చెంపలు ఆప్యా యంగా నిమిరింది.

సులభకు ఇష్టంలేకపోయిన భర్త మౌనం అంగీకారమని తలచి వూరుకుండిపోయింది.

సూర్యచంద్ర సారథ్యం వహించి నందనను వైజాగ్ కింగ్‌జార్జ్ హాస్పిటల్‌లో బి.ఎస్సి నర్సింగ్‌లో చేర్చించి వచ్చాడు.

ఆ రోజు నుంచే అనుకోకుండా ఆ ఇంటిబాధ్యతలు తన భుజాలపై కెత్తుకున్నాడు సూర్యచంద్ర.

* * *

మానవసేవయే మాధవసేవ. ముక్తికి ఎన్నో మార్గాలు. నందన మంచి మార్గాన్నే ఎంచుకుందని తృప్తి పడుతున్న సమయంలో నందన దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది.

"ట్రైనింగ్ పూర్తి అయింది. ఫస్ట్‌క్లాసులో పాస్ అయ్యాను. మరో శుభవార్త. నాకు శుభప్రదమైనది, సంతోషమైనది. మరి మీరెలా స్వీకరిస్తారో,

నేను వూహించలేకున్నాను. అందుకే ధైర్యంచేసి మీ ముందుకు రాలే పోతున్నాను. నేను మళ్ళీ పెళ్ళిచేసుకున్నాను- సింహాచలం కొండప అతను డాక్టరు. నా సంగతి తెలుసు. ఇష్టంతో ప్రేమించిపెళ్ళిచేసుకున్నా అతడంటే నాకు ప్రేమవుంది. విధిగా బ్రహ్మచర్యము పవిత్రం పాటించలేక, మానసికవ్యభిచారానికి గురయ్యేకంటే ధర్మబద్ధమైన వివాహ ఉత్తమమైనది. అట్టి వివాహము శాస్త్రీయ నిషిద్ధమని మీరు చెప్పలేరు కద అందుకే ధైర్యం చేశాను —మన సాంప్రదాయానికి విరుద్ధమైనా ఈ కాలం ఇది విచిత్రమయిన విషయము కాదు. అందుకే మనస్ఫూర్తిగా ఈ వివా నికి ఇష్టపడ్డాను. అతని కులం ఏమిటో నాకు తెలియదు. అడగలేదు. అత అడగలేదు. అడగటం అనాగరికత. అతని హృదయం మంచిది. వా సుగ్రీవులకున్నంత విశాలమయినహృదయం ఉంది. వేదకాలంలోనే కులా లేవని యజ్ఞాలు చేస్తే అందరూ యాజకులేనని మీరు పిల్లలకి చెప్పుతుం విన్నాను.

మేము త్వరలో అమెరికాకు వెళుతున్నాము. మీరుక్షమించి ఉత్తర వ్రాస్తే వస్తాము.....

ఇట్లు, నందన."

నందన ప్రత్యేకంగా సూర్యచంద్రకి కాలేజీ అడ్రస్‌కు ఉత్తర వ్రాసింది.

"ప్రియబంధూ! తమ్ముడూ! సూర్యచంద్రా! ఈ అక్కను అర్థంచేసు అసహ్యించుకోకు. ఇద్దరు బిడ్డల తల్లి మళ్ళీ పెళ్ళి చేసుకుందేమిటి అ ఆశ్చర్యపోతున్నావా! యవ్వనంలో వున్న స్త్రీ సహజమైన వాంఛలను అణ వేసుకుని ఏకాంతంలో గడపలేదు. ఎన్నో టెంప్‌టేషన్స్- మరెన్నో అనర్థాలు. నా మనస్సును మధ్య పెట్టుకుని ఒక ధ్యానం చేయలేకపోయా మళ్ళీ పెళ్ళి చేసుకోవడం నేరం కాదు. అంటె పెళ్ళి చేసుకున్నాను.

తమ్ముడూ నాకు పిల్లలున్నారని సుధాకర్‌కి చెప్పలేదు. చెప్పితే నన్ను స్వీకరించినట్లే నా పిల్లలను కాని.... కన్నబిడ్డల్లా ఆదరిస్తారని అనుకోను పైగా వారు నా దగ్గర వుంటే ఈర్ష్య కలుగవచ్చు అది సహజము. మాన నైజము.



రంగతల్లి వెంకాయమ్మ రెండో పెళ్ళి చేసుకుంది. అది తల్లిని విడిచి వుండలేదు. కాని దానిని చేసుకున్నవాడు రంగని పంపించేయాలనిచూశాడు. మనింట్లో పనికి పెట్టాడు. అది ఎప్పుడైనా ఇంటికి వెళ్తే ఏదో సాకుతో దాన్ని కొట్టి తిరిగి వెంటనే మనింటికి తరిమేసేవాడు.

ఆ తల్లి కూతుళ్ళు చాటుగ ఏడ్చుకునేవాళ్ళు. ఆ సంఘటన గుర్తుకు వచ్చి పిల్లలను పిలిపించుకోలేకపోతున్నాను.

సూర్యచంద్రా! నీవు 'మామ'వి తండ్రి తర్వాత తండ్రి అంతటి వాడివి నీకు వాళ్ళని అప్పగిస్తున్నాను.

మీ దగ్గర వారికేమీ కొదువ వుండదు. అని నాకు తెలుసు. అందుకే ఏ చింతా లేకుండా కొత్త జీవితంలోకి ప్రవేశిస్తున్నాను.

చిన్నవాడివైనా నీ ఆశీస్సులు కోరుతున్నాను...." నందన తన హృదయాన్ని విప్పి తమ్ముడి ముందు వుంచింది.

* * *

ఆ రాత్రి పిల్లల ప్రక్క పడుకున్న శ్యామల పాదాలను సులభ ముద్దు పెట్టుకుంటుంటే నోట మాట రాక చూస్తుండిపోయింది.

"శ్యామల! నీవు నా బంధువని నా సోదరివని నిన్ను చూస్తుంటే గర్వంతో నా హృదయం పొంగిపోతుంది.

చెల్లీ! నీకు మరో జన్మ లేదు. బ్రహ్మచారులవలె స్వర్గాన్ని పొందు తావు. చిన్న దానివైనా నీకు మ్రొక్కుతున్నాను. నా ఇంటిని ఎప్పుడో నీ బంగారు చేతుల్లో వుంచాను. ఈ పసివాళ్ళు తల్లి వదలేసిన అనాథలు- అనురాగపూరితమైన నీ చేతుల్లో వుంచుతున్నాను. వారిని స్వీకరించు. వారిని పెంచే శక్తి నాకు లేదు...." భారంగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

* * *

నందన పిల్లలు శరత్‌చంద్ర, శ్రుతకీర్తిలను సూర్యచంద్ర సందిట్లోకి తీసుకున్నాడు. నూనూగు మీసాలు వచ్చేటప్పటికి సూర్యచంద్ర ఇద్దరు బిడ్డలకి తండ్రి అయాడు.

సూర్యచంద్రకు తండ్రి ప్రేమ తెలుసు. ఆ ప్రేమ చవిచూసిన తనకు పదేపదే ఆ ప్రేమ అనురాగం గుర్తుకువచ్చి అవి కావాలనిపించేవి.

నాన్న వున్నప్పుడు ఎంత ధైర్యంగా నిర్భయంగ వుండేవాడు. చనిపో
నాన్న తన కోసం వస్తాడూ, కనుపిస్తాడని పిచ్చిగా తిరిగేవాడు. ఊరి బయ
వెళ్ళేవాడు. ఆ సమయంలో పెద్దనాన్న తనను అక్కువ చేర్చుకున్నా
ఆయన స్పర్శ హృదయ స్పందన తనకు సేద తీర్చాయి. అందుకే శర
కీర్తులను బాగా అర్థం చేసుకోగలిగాడు. వారికి తండ్రి కాగలిగాడు.

ఆ రోజు వారి స్కూలుకి వెళ్ళి కీర్తిని ఎత్తుకున్నాడు. శరత్ చె
పట్టుకుని కబుర్లు చెప్పుతుంటూ ఇంటిదారి పట్టారు. వున్నట్టుండి శ
"మామయ్యకు మీసాలు వుంటే బాగుంటుంది కదూ కీర్తి!" సీరియస్
అన్నాడు. సూర్యచంద్ర పెద్దగా నవ్వాడు. వాళ్ళ మామయ్య పెద్దగా, గ
రంగా నాన్నలా వుండాలి అని మీసాలుంటే అలా కనుపిస్తాడని అనుకు
న్నారు. వాళ్ళ తెలివి వూహలకి నవ్వు- ఆశ్చర్యం కలిగాయి. ఆల్రై
అలాగే అంటూ మీసాలు సాంక్షన్ చేశాడు.

ఆ కోర మీసాలను చూస్తే దీప్తికి కోపం. "ఛీ! ఛీ! పాడు మీస
పెంచకు బావా!" అని బ్రతిమాలేది.

"వాళ్ళకి సాంక్షన్ చేశాను. ఇష్టమున్నా లేకపోయిన నీవు భరిం
తప్పదు!...."

ఆ పిల్లల కోసం సూర్యచంద్ర ఏమైనా చేస్తాడు అని తెలుసుకు
ఆమె భావి జీవితానికి వారు ప్రతి బంధకాలుగా కనుపించారు. "పాం
చాక్కా నలిపేస్తున్నా పట్టించుకోడు. కందకు లేని దురద కత్తి పీటకున్న
ఆ తల్లి కనిపారేసిపోయింది. తన సుఖం తాను చూచుకుంది...." లో
విసుక్కునేది.

"మీ 'మమ్మి' అని దీప్తిని చూపించి ఆటలు పట్టించేవాడు.

"నన్ను మింగేసేలా వున్నారు. వీళ్ళకి తల్లినా నేను!" భయ
చూసేది.

సూర్యచంద్ర పెద్దగా నవ్వేవాడు.

సంసారం పెరిగింది. ఖర్చులు ఎక్కువైనవి. పెద్దనాన్న మెత్త
పోయాడు. తను ఇంకా విద్యార్థి దశలోనే వున్నాడు. బాధ్యతలు తెలియ
పట్టించుకునే వయస్సు లేదు.



పౌలాఃమీద రాబడి తగ్గిపోయింది. కౌలుకు తీసుకున్నవాళ పెద్దనాన్న మంచితనాన్ని అలుసుగా తీసుకున్నారు- యే సంవత్సరానికా సంవత్సరం ఇవ్వవలసింది ఎగవేస్తూ వట్టి చేతులు చూపించసాగారు. ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ప్రారంభమైనవి. ఎన్నో అవసరాలు మానుకోవలసి వచ్చింది.

ఈ పరిసరాలు ఈ వాతావరణంలో పిల్లలు పెరిగితే ఎలా ఎదుగుతారు! మానసికంగా ఆరోగ్యంగా పెరగాలి.

విశాల భావాలతో వారు పెరగాలి. ఈ రోజు కాకపోయినా రేపైనా వారి తల్లి గురించి వింటారు. ఆ విషయాన్ని వారు ఏ విధంగ స్వీకరించేది వారు పెరిగే వాతావరణం పై ఆధారపడివుంటుంది. వారి భావాలపై మనస్సు దెబ్బ తగలకూడదు. ఈ నాగరికతా ప్రపంచంలో స్త్రీ ఎంతగ పురోగమించిందో వారు గ్రహించే వాతావరణంలో వారుండాలి. సంకుచిత మనుష్యుల మధ్య పల్లె వాతావరణంలో వారుండకూడదు.

స్త్రీ మళ్ళీ మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చు అది తప్పు కాదు పాపం కాదు అని తెలుసుకోవాలి. తల్లి రెండో పెళ్ళి చేసుకోవడం నేరం కాదు. సిగ్గుతో తలదించుకోనవసరము లేదు. అని తెలుసుకుని పెరగాలి.

కన్నతల్లిపై ద్వేషం, అసహ్యం వారు పెంచుకోకూడదు. అలా పెరగాలంటే ఫారన్ కల్చర్, ఇంగ్లీష్ భాష, పలురకాల మనుషులున్న స్కూల్లో వారిని వుంచాలి.

అలాటి బోర్డింగ్ స్కూల్లో వుంచాలంటే చాలా ఖర్చు అవుతుంది.

"అన్నిటికి డబ్బు కావాలి." అనుకుంటూ సూర్యచంద్ర చేతులు పిసుక్కునే వాడు.

తను గెజిటెడ్ ఆఫీసర్ కావాలి! మంచి హోదాలో పిల్లల్ని పెంచాలి. మంచి స్కూల్లో చదివించాలి! ఎలా!

ధనమే మూలము జగతికి! ధనమే మూలము సర్వ ధర్మములకు అని తెలిసి ఆ ధనం సంపాదించటానికి ఎన్నో ఆలోచించాడు.

డ్రైవర్ అహమ్మద్ కువైట్‌కి వెళ్ళి ఇంటికి వేలు, వేలు పంపిస్తున్నాడని తెలిసి తనూ డ్రైవింగ్ నేర్చుకున్నాడు.

పాస్‌పోర్టు తయారు చేసుకుంటున్న సమయంలో "సిరి" తన
వెదుక్కుంటూ వచ్చింది.

అనుకోని విధంగా శ్రీమంతుడయినాడు.

చిన్నాన్న రవిచంద్ర జ్ఞాపకమే లేదు ఊహకు కూడ అంద
చిన్నాన్న తన ఆస్తికి వారసుడ్ని చేసిపోయాడు. మంచి డాక్టరు మం
పేరు, ధనమూ సంపాదించుకున్నాడు.

"అప్పుడే నూరేళ్ళు నిండిపోయాయా రవిచంద్రా!" అంటూ సు
పెద్దగా కేక పెట్టింది.

పరిధి వస్తాడని తనను వోదార్చి అతని పిల్లల్ని తెచ్చి వొడి
వుంచుతాడని, సూర్యచంద్రకి తమ్ముళ్ళను, చెల్లెండ్రను తెస్తాడని ఎన్నో
వూహించింది అంతవరకు.

అల్లుడు అర్ధాంతరంగా వెళ్ళిపోయాడు. విధవ కూతురు మళ్ళీ పె
చేసుకుని దేశం వదలి పోయింది. అది చచ్చిందో బ్రతికిందో తెలియ
మానసికంగా నలిగిపోయింది సులభ. రవిచంద్ర మరణవార్త విని తట్టు
లేకపోయింది.

వూరు కాని వూరు తన వాళ్ళు దగ్గర లేరు. ఎలాటి చావు వచ్చిం
తనవలనే అలా జరిగింది. తనే తరిమేసింది. లేకుంటే తన కళ్ళ ము
వుండేవాడు. సులభ ప్రాణం విలవిలలాడింది. ఆ దిగులుతో మంచం పట్టి
సులభ.

సులభ మనస్సు దేనికి తట్టుకోలేకపోయింది. దేవుని మీద నమ్మక
పోగొట్టుకున్న జీవి ఎంతకాలం వుండగలదు. బయటకు వెళ్ళినభర్త రావ
కాస్త ఆలస్యమయినా, ఆడుకోటానికి పిల్లలు బయటికి వెళ్ళినా, ఎప్పు
ఏ వార్త వినవలసి వస్తుందోనని వణకిపోతుండేది.

"కాసేపు ఆడి విశ్రమించే ఈ జీవితరంగంలో మనిషికి మని
మధ్య ఇంత అనుబంధం, అనురాగాలు దేనికి వుంచినట్లు. ఈ దుఃఖజీవుల
ఎందుకు సృష్టించినట్లు" భయంతో- పిరికితనంతో అలసిపోయి ఈ లో
నుంచి వెళ్ళిపోయింది సులభ.

అర్ధాంగి సుఖంలోను, దుఃఖంలోను భాగంపంచుకుంది. కష్టా



నష్టాలు వోర్పుగ భరించి సంసారంచేసింది. తనఅనురాగాన్ని, ఆగ్రహాన్ని రెండు సమానంగా స్వీకరించింది. తను తిట్టితే ముఖం ముడుచుకోలేదు. చేతులు చాపినప్పుడు చేతుల్లోకి వచ్చేది. అలాటి ధర్మపత్ని తనను వదలి వెళ్ళిపోతే విరక్తుడై రామచంద్రుడు, భగవంతుని లీలలకు నవ్వుకున్నాడు. తనకంటె చిన్నదయిన భార్య తన ధర్మాన్ని నెరవేర్చి వెళ్ళిపోయింది. అలాగే భగవంతుడు తనకు ప్రసాదించిన జీవితాన్ని భరించి తనపని తను నెరవేర్చి భగవంతుని పిలుపు వచ్చినప్పుడు తాను వెళ్ళిపోతాడు....!! రామచంద్రుడు దేవునిని ధ్యానిస్తూ కళ్ళు మూసుకున్నాడు.

* * *

ఉదయాద్రి చాటునుంచి చంద్రుడు ఎంతకీ రాకుంటే యామిని మణి దీపాలను వెంట బెట్టుకొచ్చి గగనాన నిలిపింది.

చంద్రుకి సమీపాన నిలిచే వీనస్ నక్షత్రం నిండు యవ్వనంతో మత్తెక్కినట్లు నీలంగ మిలమిలమెరిసిపోతుంది. ధవళమైన కాంతి కంటిలో గుచ్చుకున్నట్లయింది సూర్యచంద్రకి.

మింట మెరిసే కొంటె చుక్కల్ని చూస్తుంటే నార్లవారి కన్నెలు జ్ఞాపకానికి వచ్చాయి.

కవులు చెప్పే కన్నెలైతే కన్ను గీటుటే తెన్నువాటికి వెక్కిరింతలే వెలుగువాటికి అని నవ్వుకున్నాడు.

ఎఱ్ఱని మందమైన కాంతితో మినుకు మినుకు మంటూ బాల్యంపీడని చిట్టిపొట్టి నక్షత్రాలు ఎంతో దూరం నుంచి భూదేవిని చూడటానికి తాపత్రయ పడుతున్నాయి.

కేసుంభీ వర్ణముతోవున్న వృద్ధతారలు అక్కడక్కడ మసక మసకగా కనుపిస్తున్నాయి.

ఆకాశంలో వెలిగే ఆ చుక్కలు బాలలో- కన్నెలో వృద్ధాంగనలో ఆయా వర్ణంను బట్టి అంచనా వేస్తున్నాడు సూర్యచంద్ర. చిన్నప్పుడు నక్షత్రాలను లెక్క పెడుతూ నిద్రపోయేవాడు. వాటినుంచి వచ్చే వెలుగు -

రంగును బట్టి అవి ఏ దశలో వున్నాయో పెద్దనాన్న చెప్పినప్పటినుం
లెక్కపెట్టటం మాని, చూస్తూ నిద్రలోకి జారిపోయేవాడు.

దీప్తి ప్రేమలో పడిన తర్వాత నక్షత్రాలను గమనించటం మా
దీప్తిని తలుచుకుంటూ అల్లరిగ పోతున్న మేఘాలతో దీప్తికి ప్రేమ సం
శాలు పంపేవాడు. దీప్తి తనను కాదని మరొకడిని పెళ్ళి చేసుకున్న రో
నుంచి మళ్ళీ నక్షత్రాలను గమనిస్తున్నాడు.

ఈ రోజు లేచిన దగ్గరనుంచి దీప్తి జ్ఞాపకాలు బాధిస్తున్నా
ఎందుకో!

కొత్తలో దుఃఖంతోపాటు దీప్తిని హత్య చేయాలన్నంత కో
కలిగేది.

ప్రియురాలు కనుక బ్రతికిపోయింది. భార్య అయి మోసంచేసి వుం
నిజంగ తను హంతకుడే అయేవాడు. ఆలోచనల్లోనే హత్యచేసి కసి తీ
కునేవాడు.

ఆ సమయంలో "దీప్తి" అందుబాటులో వుంటే నిజంగా హ
చేసేవాడేమో! అప్పుడు తెలిసివచ్చింది. హంతకుడిగా మారటానికి కొన్ని
క్షణాలు చాలు అని— మగవాడు అనుమానించిన భార్యను ఎందుకు చం
తాడో! ఆ సమయంలో ఆ మగవాడి మనసు ఎలా కాలిపోతుందో తెలిసిం

అంతవరకు అందమైన సుకుమారి "డెస్టిమోన"ను వొథెల్లో ఎ
చంపగలిగాడా!

తనను చంపనున్న భర్తను చూసి ఏడ్వదు, భయపడదు- అల్ల
చేయదు. కాని చంపవద్దు అని బ్రతిమాలుకుంటుంది. 'ఈ రాత్రికి బ్రతు
నివ్వు- రేపు చంపుదురు.' అని మృదువుగ మెల్లిగా అడుగుతుంది.

ఆ సౌందర్యవతిని ఎంతగానో ప్రేమిస్తాడు వొథెల్లో 'ఐ లవ్
జంటిల్ డెస్టిమోనా' అని అంటాడు. మరొకరిని మోసం చేయకుండా
అందాన్ని చంపవలసిందే అనుకుంటాడు.

ఆ దృశ్యాన్ని క్లాసులో మాష్టారు వర్ణించి చెప్తుతుంటే క్లాసం
మూగబోయింది.



వొథెల్లో రాక్షసుడు. ప్రేమించి పెళ్ళాడిన భార్యను చంపుకున్న
కిరాతకుడు." అని విద్యార్థులు తిట్టుకున్నారు.

ఆ కథ జరిగినా జరగకపోయినా "షేక్స్పియర్" మాత్రం ప్రేమిం
చిన భార్య మోసం చేస్తే మగవాడి మనస్సు ఏ విధంగా వుంటుంది. భార్యను
చంపటానికి వెనుదీయని మగవాడి మనస్తత్వాన్ని బాగా చిత్రించాడు.

మల్లెపువ్వులా వుండే దీప్తి ఇప్పుడెలా వుందో! ఎంతమంది పిల్లలో?
ఇప్పుడు ఎదురైతే తను తట్టుకో గలడా! అందానికి తగిన శోభను కూర్చే
ప్రేమగల మనస్సు వుందని భ్రమించాడు. తనను తన పిల్లలను కాదని
సిరిని వెతుక్కుంటూ వెళ్ళిపోయింది. దీప్తికి కావలసింది తను కాదు డబ్బు!
అది ఆమె అసలు స్వరూపం తెలిసి వచ్చింది. మరొక్క సంవత్సరం ఆగి
వుంటే దీప్తి నిజస్వరూపం తెలిసేదీ కాదు. ఆమెది నిజమైన ప్రేమని
గుడ్డిగా జీవితాంతం గడిపేవాడు.

అమ్మ చెప్పినట్లు అన్ని మనమంచికే జరుగుతాయి అని తలచాడు.

సూర్యచంద్ర ఆలోచనలకు పెద్దనాన్న గురక అంతరాయం కలిగిం
చింది.

చంద్రుడు ఎప్పుడు వచ్చాడో గమనించనే లేదు వెన్నెలో మంచు
దిగి వస్తూంది

సూర్యచంద్ర మెల్లిగా లేచి పలుచని దుప్పటిని పెద్దనాన్నకు కప్పి
వచ్చి పడుకున్నాడు.

ఆ చల్లని రేయిలో నిద్రలోకి ఎప్పుడు జారిపోయాడో సూర్య
చంద్రకి గుర్తే లేదు.

## 2

సూర్యుడు ఇంకా రాలేదు.

రాత్రి పణ్య పీధిలా వున్న ఊడిపీధి ఏ పాపం ఎరుగని అమాయకు
డిలాగ నిర్మలంగా వుంది.

రాత్రి అల్లరి చిల్లరగా తిరిగిన మబ్బులు లేవు. రెచెల్వాలా కను
గీటుతూ సైగ చేసిన నక్షత్రాలు లేవు. పైన తారలతో క్రింద కలువల
సరసాలాడుతూ నీలాల నింగిలో తిరిగిన చంద్రుడు లేడు.

రాత్రి అంత శోభతో వెలిగిన ఆకాశం సంధ్యలో నిరాడంబరం
ఏకాకిగా వుంది.

"పూజ" తనున్న గదిని ఒకసారి కలయ చూసింది. బల్లమీద
ఉంచిన సూట్‌కేస్ దాని ప్రక్కన ఎయిర్ బాగ్, మంచంపై పరచి
హోల్డాలు కట్టటానికి సిద్దంగా ఉంది.

స్నానాదులు ముగించుకునివచ్చి బెడ్ కట్టెస్తే ప్రయాణానికి సిద్ధం
వున్నట్లే. ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్ళిపోవచ్చు.

ప్రయాణం దగ్గర పడే కొలది బెంగగా వుంది పూజకు. తెలియ
చోటుకు, పరిచయములేని మనుష్యల మధ్యకు పోవాలంటే ఎవ్వరికయి
బెంగగా ఉంటుంది. అక్కడి వాళ్ళు ఎలా వుంటారో? తనను ఎలా స్వీ
రిస్తారో! వాళ్ళకి తను బరువు కాదా! చుట్టరికము, స్నేహంలేని తెలియ
వారి దగ్గరకు తను వెళ్ళాలి.

ఆ ఇంటి పరిస్థితులు, వాతావరణం వూహకు కూడ అందట
"ఈ 'అనాధ' బ్రతుకు ఎన్నాళ్ళు" పూజ కళ్ళల్లో నీళ్ళు సుడులు
గాయి.

'పూజ' కిటికీ చువ్వలు పట్టుకుని అలా బయటికి చూస్తూ నిలుచు

ఇంకా ఈ కన్నీళ్ళు ఎక్కడ వున్నాయో! పిలవకపోయినా హృ
యం కాస్త స్పందించినా నేనున్నానంటూ వస్తాయి.

ఏడ్వటానికి ఇష్టం వుండదు. మాటిమాటికి ఏడ్చే స్వభావము కా
ఏడుపు పిరికి వాళ్ళ లక్షణం అనుకునేది ఒకప్పుడు. కాని జీవితానికి భ
పడి తను ఏడ్వటల్లేదు.

ప్రియాతి ప్రియమైన అమ్మ,నాన్నలను ఒక్కరోజే పోగొట్టుకున
నిర్భాగ్యురాలు. వారికి శాశ్వతంగా దూరమై దిగులుతో ఏడుస్తుంది. అందు
ఆ కన్నీళ్ళు. పూజ తడైన చెంపలను తుడుచుకుంది.

కోడి రెక్కల చాటున తిరుగుతూ పురుగులు ఏరుకుని తింటున



కోడిపిల్లను చూసి, "తల్లికడుపు వెచ్చదనంలో పడుకున్న కాకి పిల్లనయినా కాకపోతినే!" అనుకుంది. అన్నిటి కంటె వుత్తమమయిన మానవజన్మ తల్లి తండ్రులు లేకపోతే నికృష్టమే అవుతుంది.

దానికి బదులు ఏచెట్టుగానో, పక్షిగానో పుట్టినమేలు.

నిన్నా, మొన్నటి వరకు పూజ అంత అదృష్టవంతురాలు లేదు.

"పూజా! పుణ్యం చేసుకుని పుట్టావు. చక్కని అమ్మ, మంచి నాన్న, అందుకే నీకుఅంత అందంవచ్చింది." అని స్నేహితులు అనేవారు.

ఇప్పుడా అదృష్టంలేని అందానికి విలువలేదు.

అందమే మూలము సిరులకు అని అనలేదు. చివరికి ముక్తికి కూడ ధనమే మూలమని అన్నారు.

గాయిత్రి, అంకుల్ రంగనాధ్‌తో అంటుంటే వినింది. రంగనాధ్ వరుసకు మామయ్య అవుతాడు పూజకు. బంధుత్వంతో వచ్చిన వరుసకాదు. కేవలం స్నేహంతో కలసిన బంధుత్వం వారిది.

పూజ నాన్న, రంగనాధ్‌లు కుటుంబస్నేహితులు. ఫామిలీ ఫ్రెండ్స్.

బంధుత్వంలో నిష్ఠూరాలు ఉంటాయి. నిందలకు, నిష్టూరాలకు అవకాశం లేని స్నేహం వారిది.

పూజ నాన్న స్నేహానికి ప్రాణమిచ్చే మనిషి. అవసరానికి ఆదుకునే స్నేహితుడు.

పూజ అమ్మా, నాన్న కారు యాక్సిడెంటులో చనిపోగా పదహారేళ్ళ పూజకు వారే దిక్కు అయ్యారు. పూజకు ఆస్తిపాస్తులులేవు. పైగా ఆడపిల్ల. ఆ బరువు మనకెందుకని స్వంత బంధువులు ఎవ్వరికి వారు మనకెందుకని దూరంగా తప్పుకున్నారు.

స్నేహితుడైన రంగనాధ్ తప్పుకోలేకపోయాడు. పూజకుగార్డియన్‌గా నిలిచి చేయవలసినవన్నీ చేశాడు. అవి, ఇవి పోగా వచ్చినడబ్బు ఇరవై వేలు బాంకులోవేసి, బాంకు పుస్తకము పూజకు ఇచ్చాడు.

"మగపిల్లవాడా-ఏదోతిని, ఎక్కడోపడుకుంటాడనిసరిపెట్టుకోడానికి! ఆడపిల్ల బాధ్యత తీసుకోవటం తేలికైన పని కాదు. ఆ అమ్మాయి బాధ్యత తీసుకునే ముందు బాగా ఆలోచించండి! ఈ రోజు ఆశ్రయమిచ్చి చదువు

సంధ్యల బాధ్యత పైనవేసుకుంటే రేపు పెళ్ళి బాధ్యత కూడా తలపై
తుంది. ఆడపిల్లల పెళ్ళి అనేది నేడొక మహాయజ్ఞమువంటిది. వరాన్వే
కట్నకానుకలు, వివాహము, లాంఛనాలు- ఇలాంటి వాటికి ఎంత ఖర
తుందో మీరు ఆలోచించారా?" అని చెప్పడం తాను విన్నది.

"గాయత్రీ! అతనివల్ల నేనెంతో సహాయం పొందాను. ఈ
అతని కూతురు కష్టాల్లో వుంటే ఆదుకోవటం స్నేహితుడిగా నా
కాదూ? ఉన్నడబ్బుతో చదువు కొనసాగిస్తుంది. డిగ్రీ సంపాదించి
ఉద్యోగం చేస్తూ తన బ్రతుకు తాను బ్రతుకుతుంది. ఇక పెళ్ళి
మంటావా? ఆ విషయంలో భగవంతుడే తోడ్పడతాడు."

మగవాడు అంకుల్‌కున్న జాలి ఆంటికి లేదు. తాను ఒకరికి
కాకూడదను కుంది. ఇంట్లో ఉంటున్నందుకు అద్దె ఇవ్వలేకపోయినా,
న్నందుకు నెలకు వందరూపాయలుఇస్తున్నది. "వద్దు! మీ అంకుల్‌కి తె
పూరుకోరు" అంటూనే డబ్బు తీసుకునేది ఆంటీ. ఒకరికి ఇబ్బంది
కూడదని, తన స్థితిని గమనించుకుని, వారి మన స్తత్వాలను బట్టి,
విషయంలోనూ జాగ్రతగా మెలిగేది. పూజప్రవర్తన గాయిత్రికి అశ్చ
గొలిపేది. ప్రేమకంటే గౌరవంకలిగేది. అలాగే ఏ ఒడుదుడుకులు లే
రోజులు గడుస్తున్నాయి. బి.ఏ. పరీక్షలు వ్రాసింది. డిగ్రీ వస్తుంది.
ఎం. ఏ పూర్తి చేయడమా లేక చదువుకు స్వస్తి పలికి ఏదైనా ఉద్యో
చూసుకోవడమా అని ఆలోచించే సమయంలో అనుకోని ప్రయ
తగిలింది.

గాయిత్రి వాళ్ళకు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. అమ్మా
సుమిత్ర భర్త ఆర్మీలో డాక్టరుగావున్నారు. అబ్బాయి గిరిధర్ అమెరిక
చదువుపూర్తి చేసుకుని వస్తున్నాడు. అతన్ని రిసీవ్ చేసుకోవడానికి బొ
యికి వెళుతున్నారు. బొంబాయిలో సుమిత్ర వుంది. కాబట్టిఅందరూ అక
కలవాలని నిర్ణయించుకున్నారు.

రంగనాథ్ ఇన్సూరెన్స్ మేనేజరుగా రిటైర్ అయ్యారు.
చదువులు, ఇంటిఖర్చులు గడుపుకుని పొదుపుగా కూడబెట్టుకున్న డబ
ఇల్లు పొలము సంపాదించారు. కూతురుకు పెళ్ళి చేసి ఒక బాధ్యత



వేర్చుకున్నారు. ఇక కొడుకుకు తగిన సంబంధం చూసి ఇంటి కోడలును
తెచ్చుకోవాలని ఆ ప్రయత్నాల్లో వున్నారు. గాయత్రికి వెంట లక్షలు తీసుకు
వచ్చే కోడలు కావాలని ఆశ. ఈ విషయంలో ఇంట్లో పూజ వునికి ఆమెకు
మరొక భయాన్ని కల్పించింది. పూజ సహజంగా అందమైన అమ్మాయి
గిరిధర్ ఆమెను చూసి ఆమె అందచందాలకు ఆకర్షితుడై మోహించి పెళ్ళి
చేసుకుంటానంటాడేమోనని గాయత్రి మనస్సులో భయపడసాగింది. అందు
వల్ల గిరిధర్ పెళ్ళి జరిగేవరకూ పూజ అతని ఎదుట పడకుండా చూచే
యేర్పాట్లను ఆలోచించసాగింది. గిరిధర్ ఇంట్లో వుండినన్నాళ్ళు పూజను
ఎక్కడికయినా పంపించివేయాలని ఆలోచించి, స్నేహితురాలు శ్యామలకు
ఉత్తరం వ్రాసింది- కొన్నిరోజులపాటు పూజను తమ దగ్గర వుంచుకోమని.
ఉత్తరంలో పూజ వివరాలు క్లుప్తంగా వ్రాసింది. 'అమ్మాయిని పంపించ'
మని తిరుగుటపాలో ఉత్తరం వచ్చింది శ్యామల వద్ద నుండి. ఫలితంగా
పూజకు అనుకోని ప్రయాణం తగిలింది.

* * *

టిఫిన్‌ప్లేటు ముందుంచుకున్నదేకాని తినబుద్ధి కావటంలేదు. ఎవరో
తెలియని వారి మధ్యకు, ఎరుగని పరిసరాలకు వెళ్లాలంటే మనసులో ఏదో
దిగులుగా వుంది. పరధ్యానంగా తిని, కాఫీసేవిస్తున్న పూజకు కారు హారన్
వినిపించింది.

"పూజా! కారు వచ్చింది-బయలుదేరు. ఆలస్యం చేయటం సూర్య
చంద్రకు నచ్చదు. ఎప్పుడొచ్చినా పరుగుల మీదుంటాడు త్వరగా రా."
గాయత్రి వంటగదిలో నుండి పిలుస్తూనే బయటకు వెళ్ళింది.

అసలే దిగులుగా వున్న పూజ మనసుకు ఆంటీ మాటలు మరింత
ఆవేదనను కలిగించాయి. ఏదో గొప్ప భారాన్ని తలపై మోస్తున్నట్టు,తనను
త్వరగా వదిలించుకోవాలన్నట్టు ప్రవర్తిస్తుంది. కాని తన బాధ ఎవరితో
చెప్పుకోగలదు? అలాగే కళ్ళుమూసుకుంది ఒక్క నిముషం! మూసుకున్న
కళ్ళకు తండ్రికనిపించాడు. నవ్వుతూ ఓదార్పు పలుకులతో మనస్థైర్యాన్ని
కలిగిస్తున్నాడు.

"పూజా! హుషారు తెచ్చుకో! క్రొత్త స్థలం క్రొత్త మనుష్యులను

చూడు!వివిధ మనస్తత్వాలను చదువు, పరిచయాలు, అనుభవాలు జీవిత పాఠాలు.మరచిపోయేవి కొన్ని! మరపురానివి మరికొన్ని! చివరకు మిగి ఎన్ని? కమాన్....గో అహెడ్ ...." అంటూ మనసు హెచ్చరించింది.

సూట్ కేస్ చేత బట్టుకుంది. భుజాన ఏర్ బ్యాగ్ వేసుకుని మ చేత్తో హోల్డాల్ పట్టుకుని గేటు బయట కారు దగ్గరకు నడచింది. డ్రై సామాను అందుకుని డిక్కీలో వుంచాడు. ఏర్ బ్యాగ్ భుజాన్నే వుంచుకు

"సూర్యచంద్రకు పని వున్నందువల్ల రాలేదట! కారు పంపించా శ్యామలను గుర్తుచేసినట్టు చెప్పు పూజా!" అంటీ చెప్పింది.

"అలాగే! అంకుల్ కు నేను వెళ్ళినట్టు చెప్పండి." బదులు చెప్పి

"శ్యామల చాలా మంచిది. నిన్ను కూతురులా చూసుకుంటుంది. క్షేమ సమాచారాల గురించి అంకుల్ కి ఉత్తరం వ్రాయి. మీ అంకు నేను చెబుతాలే. వెళ్ళి కూర్చో-డ్రైవర్ త్వరగా వెళ్లాలంటున్నాడు."

"అలాగే. వస్తాను ఆంటీ!" డ్రైవర్ కంటె ఆమే తొందర ప తున్నట్టు గ్రహించి వీడ్కోలు చెప్పింది!

తన ప్రవర్తన నెరిగినా బాధను, కోపాన్ని వ్యక్తంచేయలేని పూ మనసులోనే మెచ్చుకుంటూ సాగనంపింది గాయత్రి.

డ్రైవర్ ఏదో ఆలోచిస్తూ తనలోతానునవ్వుకుంటు న్నాడులా ఉ ముఖం ప్రసన్నంగా ఉంది. తన ఒకర్తె కోసం కారు పంపించారంటే న కం కుదరటంలేదు. మరో పని మీదే వచ్చివుండాలి. అనుకుంటూ డ్రైవ గమనించసాగింది.

"హలో డ్రైవర్. మీ పేరు?" అని ప్రశ్నించింది.

కొద్దిగా ఆశ్చర్యపడ్డట్టు అగుపించాడు. సాధారణంగా పెద్ద బంగ లోంచి వచ్చేవారు, గొప్పింటి వాళ్ళు ఠీవిగా వెనుక సీట్లో కూర్చుని పోనీవోయ్' అన్నట్టు చూస్తారు. లేదా 'ఏయ్‌డ్రైవర్' అంటారు. మరి తెలిసిన మరికొందరు 'మిస్టర్ డ్రైవర్'అని పిలుస్తారు. కాని ఈ అమ్మా బహువచనం వాడుతుంటే కాస్తా ఆశ్చర్యపడ్డాడు.

"కబీర్."

"నైస్‌నేమ్. కబీర్ ఆ కిళ్ళీ షాపు దగ్గర ఆపు"



హోటల్ ప్రక్కన ఉన్న షాపు ముందు ఆపాడు కారును.

"నైస్ డ్రైవింగ్" అని మెచ్చుకుంటూ కారు దిగింది.

క్రొత్త మ్యాగజైన్స్, దినపత్రిక తీసుకుని, చిల్లరకు క్యాడ్‌బరీస్ చాక్‌లెట్స్ ఇవ్వమంది. మేగజైన్స్‌తో పాటు న్యూస్ పేపరు కొంటుంటే కబీర్‌కి ఆశ్చర్యం వేసింది. కారు దిగి బోనెట్ దగ్గర నిలుచున్నాడు. పూజ తిరిగి వచ్చి డోర్ తీసి ముందు సీట్లో కూర్చున్నది. డ్రైవర్ సీట్లో కూర్చున్నాక చాక్‌లెట్స్ వున్న చేతిని ముందుకు చాపింది. చిరునవ్వుతో చూసి ఒకటి తీసుకుని "థ్యాంక్స్" అన్నాడు. తాను ఒకటి తీసుకుంది.

"కబీర్ భాయ్! స్ట్రెయిట్‌గా వెళ్ళిపోతున్నామా? లేక మరింకేదైనా పని వుందా?" పేపర్‌లో హెడ్‌లైన్స్ చూస్తూ యధాలాపంగా అడిగింది తాను వెళ్ళుతున్న ఇంటిలోని వ్యక్తుల విషయాలు తెలుసుకోవాలని కుతూహల పడుతున్నది. తెలుసుకుంటే ఎవరి పట్ల ఎలా ప్రవర్తించాలో నిర్ణయించుకోవచ్చు. గాయత్రి ఆంటీ ఒక్క శ్యామల గురించే ఎప్పుడూ మాట్లాడేది. తక్కినవారి విషయాలు ఎప్పుడు ప్రస్తావించలేదు. తాను అడుగనూ లేదు. సభ్యత అడ్డు వచ్చింది, అడగటానికి. కాని ఒక విషయం తెలుసుకుంది.

శ్యామల కొడుకు సూర్యచంద్ర స్త్రీ ద్వేషి. స్త్రీలను దగ్గరకు చేరనివ్వడు. చేరినా- అసహ్యించుకుంటాడు.

"చందన్ అపార్ట్‌మెంట్‌లో పిల్లలు వున్నారు. వాళ్ళని తీసుకుని పోవడమే" సమాధానమిచ్చాడు కబీర్.

"పిల్లలా?" ఎవరి పిల్లలన్నట్టు ప్రశ్నార్థకంగా చూసింది పూజ కబీర్ కేసి!

కాన్వెంట్‌నుండి కీర్తి, పబ్లిక్ స్కూలునుండి శరత్ వచ్చేసి అబీడ్స్‌లో వున్న తమ అపార్ట్‌మెంటుకు వచ్చేశారు.

ఏదో ఒక పనిమీద సూర్యచంద్ర తరచుగా హైద్రాబాదు రావలసి వుంటుంది. బిజినెస్‌కు సంబంధించిన వ్యక్తులు బొంబాయి, ఢిల్లీ నుండి వచ్చి

వెళ్ళుతుంటారు. ఒక్కొక్కసారి రోజుల తరబడి అక్కడే వుండిపోవల వస్తుంది. అందువల్ల హోటల్లో వుండటం కష్టంగా వుంటుందని ఆలోచిం ఒక అపార్ట్‌మెంట్ తీసుకున్నాడు. అది వారి గెస్ట్‌హౌస్ అయ్యింది. వీ నంతవరకు శరత్‌ను, కీర్తిని బంధువుల ఇళ్ళకు పంపేవారు కాదు.

ఒకసారి కారులో కూర్చున్న శరత్, కీర్తిలను చూసి గాయత్రి "నందన పిల్లలు కదూ? బాగా ఎదిగిపోయారు. ముచ్చటగా వున్నా ఇలాంటి బిడ్డలను వదిలేసి వెళ్ళిపోయింది. మనస్సెలా వొప్పిందో! మొగు కావలసి వచ్చాడు...."

కీర్తికి అర్థం కాలేదు. కాని శరత్ ఆమె మాటల సారాంశం అ కాకపోయినా అప్రియంగా వున్నాయి.

'నందన'- ఆ పేరు సుపరిచితమనిపించింది. "అమ్మ" లీలగా కం వచ్చేది. ఏ కష్టం, లోటు లేదు. కాని ఆ చిన్ని జీవితంలో ఏదో యని వెలితి. గాయత్రిమాటలు ఆ చిన్న బుర్రలో తెలియని ప్రశ్నలే తలెత్తాయి.

శరత్ సీరియస్‌గా ముఖం పెట్టడం గమనించి కాస్తదూరం వె "వాట్ మిస్టర్?" డ్రైవ్ చేస్తూ సూర్యచంద్ర పలుకరించాడు.

"నందన ఎక్కడికి వెళ్ళింది మామయ్యా?" అని అడిగాడు.

అనుకోని ప్రశ్నను విని సడన్‌గా బ్రేక్ వేశాడు సూర్యచంద్ర. పార చూసేసరికి శరత్ ముఖం చిన్నబుచ్చుకున్నాడు.

గాయత్రి పిన్నిని, ఆమె నోటి దురుసును లోలోపల తిట్టుకున్నా సూర్యచంద్ర.

"మై సన్! ఆ ఫూలిష్ ఆడవాళ్ళ మాటల సంగతి పట్టించుకో అని చెప్ప, వాళ్ళ నాన్న చనిపోతే ఆ దుఃఖాన్ని భరించలేక అమ్మ వెళ్ళిందని, అక్కడ పనిచేస్తూ తన దుఃఖాన్ని మరచిపోవడానికి ప్రయ స్తున్నదని క్లుప్తంగా చెప్ప ఆ విషయాలకు, ఆలోచనలకు ప్రాము నివ్వవద్దని, బాగా చదివి ప్రయోజకులు కావాలని చెప్పాడు.

కీర్తి శ్యామలను అమ్మగా భావించి, నాన్న చనిపోయాడని పెట్టుకుంది.



ఆ రోజునుండి అలాంటి మాటలు పిల్లలముందు ఎవరు ప్రస్తావించ కుండా జాగ్రత్త పడేవాడు సూర్యచంద్ర.

అందుకే కబీర్‌తో "పిల్లలను ఆ ఇంటికి తీసుకు వెళ్ళకు. ఆ 'లేడీ'ని ముందు ఎక్కించుకుని అపార్ట్‌మెంట్‌కు వెళ్ళి పిల్లలను తీసుకుని నేరుగా వచ్చేయి" అని చెప్పాడు.

చందన్ అపార్ట్‌మెంట్స్ ఆవరణలో వున్న మొదటి బిల్డింగ్‌ముందు కారు ఆపాడు కబీర్.

అపార్ట్‌మెంట్ కేసి చూస్తున్న పూజను "రండి" అని పిలిచి లోప లకు దారితీశాడు కబీర్! ముందుగది చాలా విశాలంగా వుంది. ఎదురుగా మోనాలీసా చిరుదరహాసంతో దయగా జాలిగా చూస్తూ వున్నది. ఆ ఫోటో నలాగే చూస్తూ నిలుచుంది పూజ.

"కబీర్ వచ్చావా? మేము రెడీ!" చిన్న మృదు మధుర స్వరంవిని తెరతొలగించి చూసింది పూజ.

డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చున్న ఇద్దరు పిల్లలను చూడగానే కీర్తి, శరత్‌లనుకుంది. తెల్లగా, బొద్దుగా శుభ్రంగా వున్నారు.

అపరిచితమైన "లేడీ"ని కుతుహలంగా చూడసాగారు.

చిరునవ్వుతో పూజ తనను పరిచయం చేసుకుంటు పలుకరించింది. "హలో- నా పేరు పూజ! హాలిడేస్ మీతో గడపడానికి మీ ఇంటికి వస్తు న్నాను" అంటూ చేయి చాపింది.

అప్రయత్నంగా కీర్తి, పూజ చేతి నందుకుంది. చిన్నగా వత్తి వదలి శరత్‌కి అందించింది. సిగ్గుగా నవ్వుతూ చేతి నందుకుని "గ్లాడ్ టు మీట్ యూ" అన్నాడు.

"ఏం చదువుతున్నారు?" ప్రశ్నించింది.

"ఫస్ట్ క్లాస్!" గొప్పగా చెప్పింది కీర్తి.

"ఫోర్త్ అయిపోయింది. ఫిఫ్త్‌కు వెళ్ళాలండి!" ఇంగ్లీష్‌లో చెప్పాడు శరత్.

"అప్పుడే ఫిఫ్త్ క్లాసా?" నవ్వుతూ అడిగి కీర్తి ప్రక్కన కూర్చుంది.

"ఫస్ట్ క్లాసులో డబుల్ ప్రమోషన్ వచ్చింది." గర్వంగా చెప్పిం
కీర్తి.

"వెరీగుడ్!" మెచ్చుకుంది పూజ.

ఇంతలో కబీర్ ముఖం కడిగి, చేతులు తుడుచుకుంటు వచ్చి శర ప్రక్కన కూర్చుంటూ, "సత్యం! కాఫీ ఇస్తావా?" అంటూ వంటగది వై చూస్తూ అడిగాడు.

సత్యం రెండు గాజుప్లేట్లు పట్టుకువచ్చి ఒకటి కబీర్ ముందు మ కటి పూజ ముందు వుంచి వెళ్ళాడు.

"సత్యం చాలా మంచివాడు. కాఫీ అడిగితే టిఫిన్ కూడా పె తున్నాడు" అంటూ కన్నులెగుర వేశాడు.

రెండు పూరి, ఇడ్లీ చట్నీ తెచ్చి వడ్డించాడు. పూజ పూరి తీసివే ఇడ్లీ మాత్రమే తీసుకున్నది.

కబీర్ టిఫిన్ తింటూ, పిల్లలను తొందరచేయసాగాడు. ఎంత త్వర తింటే అంత త్వరగా వెళ్ళిపోతామని చెబుతున్నాడు. త్వరగా తినేసి, ఇష్ట లేకపోయినా పాలు త్రాగేశారు. సత్యం తయారుచేసిన కాఫీని పూజ కబీర్ కు ఇచ్చాడు. కాఫీ చాలా బాగుంది థ్యాంక్స్ చెప్పింది సత్యానికి.

సంతోషంగా "థ్యాంక్స్" అన్నాడు సత్యం.

"థ్యాంక్స్ కాదు ప్లెషర్ అని చెప్పాలి." శరత్ సర్ది చెప్పాడు.

"ప్లెషర్ అని పలకడానికి రాక, థ్యాంక్స్ అంటాను చినబాబు!" బ్రతిమాలుతున్న కంఠంతో పలికేవాడు సత్యం.

పూజ పెద్దగా నవ్వింది. నవ్వుతూ అందరూ కారు దగ్గరకు నడి సత్యం పిల్లల సామానులు తెచ్చి డిక్కీలో పెట్టాడు.

"కబీర్! పప్పు బియ్యం నిండుకున్నాయి ఇంట్లో. బాబుగారికి చెప్ వెళ్ళే ముందు సత్యం చెప్పాడు.

సత్యం ఆ ప్లాట్ కేర్ టేకరేగాక వంటవాడు కూడానని గ్రహించి సత్యానికి 'టా-టా' చెప్పుతుండగా కారు బయలుదేరింది.

* * *

ఆ రోజు ఆదివారం. బజారు వీధులు దాదాపు నిర్మానుష్య



న్నాయి. కారు రాజబాటపై నిరాటంకంగా రాజధానిని దాటింది. కారు మెత్తగ రోడ్డు మీద పరుగెత్తిపోతుంది.

పూజ చాలా రోజుల తర్వాత మళ్ళీ ఇలా ప్రయాణం చేస్తుంది. తనూ నాన్న ఒకవైపు అమ్మను వుడికిస్తూ కబుర్లాడుతూ ప్రయాణం చేసే వాళ్ళు. అలాటి రోజులు తను మళ్ళీ చూస్తుందా!

కబీర్ టోపిలాగి శరత్ పెట్టుకున్నాడు. స్టీరింగ్ ఇవ్వమని గొడవ చేస్తున్నాడు.

"స్టీరింగ్ ఇవ్వవద్దని అయ్యగారి ఆర్డర్," అని కబీర్ మెల్లిగా చెప్పినా, 'ఇవ్వను' అన్న అర్థం స్పష్టం చేశాడు.

శరత్ గొడవ చేయలేదు. కీర్తి పూజతెచ్చిన మాగజైన్స్ సీరియస్‌గా చూస్తుంది. ఆ అమ్మాయికి పుస్తకాలు చదివే అలవాటు వుందని పూజ గ్రహించింది.

* * *

ఊరు అంతదూరం వుందనగా కారురోడ్డుదిగి పంచలింగాల బాట పైకి వచ్చింది. చుట్టుప్రక్క పొలాలలో ఎండ పంటకొచ్చినట్లుంది. ఎండ పూవులు అందుకో చూద్దాం అంటూ వెనక్కి వెనక్కి జరుగుతున్నాయి. మట్టిబాటపై గుంటలు ఎక్కువగ వున్నాయి. కారు కప్పలా గెంతుతుంది.

"కబీర్ భాయ్! రాజబాటను వదలి ఇటు పోతున్నాం ఎందుకు?" అడిగింది పూజ.

"మన ఇంటి బాట ఇదే! తుంగభద్రానదికి అటువైపున వున్నాం."

కీర్తి శరత్‌లు లేపినట్లు లేచారు. గమ్యస్థానం చేరువయ్యేకొలది మనస్సు పురకలు వేస్తుంది. కూర్చున్నచోట ఉండలేకపోతున్నారు.

విశాలమైన ఎత్తయిన ప్రదేశంలో క్రమబద్ధంగా కట్టినఇండ్లు, మరో ప్రక్క పెద్ద పెద్ద కట్టడాలు—పొగగొట్టాలు, పెద్ద ఇండస్ట్రీ ఉన్నట్లు చెప్పకనే చెప్పుతున్నాయి.

"పేపర్ మిల్" అని కబీర్ చెప్పాడు.

వూరొచ్చింది. బాటదిగి ఇంటివైపుకు పోతుండగా హరన్ సైరన్‌లా

కొట్టుతూ గవర్నర్‌కారు పోతున్నట్లుగ పోనిచ్చాడు. ఆ వేళలో గ్ర సద్దుమణిగి వుంది.

మిద్దె ఇంటి నుంచి బయటికి వచ్చిన అతను నవ్వుతూ చెయ్యి బొటనవ్రేలు చూపించాడు.

విమానం వెళ్లేముందు, దిగేముందు ఒ.కె. అంటూ బొటన చూపించినట్లు చూపిస్తుంటే శరత్-కీర్తులు ఆనందంగా కేకలు పెట్టారు

"కారు ఆగి ఆగకముందే తలుపు తెరుచుకుని వెళ్ళి ఆ వ చుట్టేశారు. వారిద్దరిని రెండుచేతులతో చుట్టేసి హత్తుకుని కీర్తినిభుజం కూర్చోపెట్టుకున్నాడు.

వారినే చూస్తూ, "అతనువాళ్ళ నాన్నగారా?"అని కబీర్‌ను అడి

కబీర్ పెద్దగా నవ్వాడు. "నాన్న కాదు. నాన్న తర్వాత నన్న వాడు—మేనమామ ది గ్రేట్ సూర్యచంద్ర."

'నాన్నగారా' అని అడగటం సూర్యచంద్ర విని కారులోకి చూ

పూజ మెల్లిగా దిగింది. సూర్యచంద్రను భయంకరంగా ఊహి కుంది. మధ్యాహ్నం సూర్యుడిలా కరకరమని ఉంటాడనుకుని అనవ దిగులు పడ్డాను అనుకుంది.

పిల్లలతో తానొక పిల్లాడై ఆనందంగా నవ్వుతున్న సూర్య ఉదయిస్తున్న సూర్యుడిలా ఉన్నాడు. కోరమీసాలతో కోడెద్దులా వు మీసాలున్న సూర్యచంద్రను చూస్తే చెప్పలేని అనుభూతి కలిగింది.

చెయ్యి ముందుకు చాచి, "నేను పూజను" అంది.

అబ్బాయిలా వున్న అమ్మాయిని తమాషాగా చూశాడు. చెయ్యి కోలేదు. అంతలో శరత్ చెయ్యి అందుకుని ముందుకులాగి పూజ చే ఉంచాడు. సూర్యచంద్ర హాండ్‌ను షేక్ చేశాడు.

అతను నమ్మదగిన వాడే అనుకుంటూ తేలిగ్గా వూపిరి పీల్చుకు ద్వారానికి అవతల నిల్చున్న శ్యామలమ్మ. "లోపలికి రారా!" అ పలకరించింది.

సూర్యచంద్ర భుజంపైనున్న కీర్తి కోతిలా ఎగిరింది.

శరత్ సూర్యచంద్రను వదలి "అమ్మా!" అంటూ పరుగె



శ్యామలమ్మ శరత్‌ను ఎత్తుకోబోయింది. ఎత్తలేకవంగిపోయినా ప్రయత్నం మీద చంకలోకి ఎత్తుకుంది. అందరూ ముద్దు చేస్తుంటే శరత్‌కు ఇష్టంగా వుంది కాని, పూజ కొత్తమ్మాయి, ఇబ్బందిగా సిగ్గుగాను ఉంది.

శ్యామలమ్మ నవ్వు ముఖంతో యధాలాపంగా కారుదగ్గర నిలుచున్న పూజను చూచింది.

తలమీద మంకీ కాప్. సగం ముఖాన్ని ఆక్రమించుకున్న కళ్లద్దాలు- ముక్కు మీదకు జారుతున్నాయి. బెల్‌పాంట్, పొడుగు చేతుల చొక్కా, మొదలేదో చివరేదో తెలియని జడలు_రెండు కనుపించాయి కాబట్టిఅమ్మాయి అని గ్రహించింది.

అమ్మ ముఖకవళికలు గమనించిన సూర్యచంద్రకు నవ్వాగలేదు. 'పాపం అమ్మ!' అనుకున్నాడు.

అమ్మ పెదనాన్నలు చెప్పకపోయినా, 'తను పెళ్ళి చేసుకోలేదే' అన్న బాధ ఉంది.

"మీ గాయత్రి సోదరి పంపిన అతిధి అమ్మా!"

"ఈ పిల్లాడు....పిల్ల గాయిత్రి పంపిన అమ్మాయా?" గాయత్రి వర్ణించిన దాన్నిబట్టి ఏ రంభో వూర్వశో అనుకుంది. ఈ పిల్ల గుణగణాలు చదివి ఉబ్బిపోయింది. గాయత్రి మెచ్చిందంటే అమ్మాయి నిజంగ అపూర్వ మయినదే అయివుండాలనుకుంది. ఏదో ఆశ తళుక్కుమంది.

సూర్యచంద్ర అనన్యచిత్తుడే అయినా ప్రేమించే హృదయం ఉంది. దానిని స్పందింపజేసే అమ్మాయి రాకపోతుందా? అనుకుంది.

తనను తన వేషాన్ని వింతగా చూస్తూంటే నవ్వువచ్చింది. నవ్వేస్తూ "నమస్కారం అత్తయ్యా" అంది పూజ.

'ఓరి నాయనో!' అన్నట్లుగా కబీర్ సూర్యచంద్ర వైపు చూశాడు. 'చచ్చాం!' అన్నట్లుగా పిల్లలతో అక్కడ నుంచి పరుగెత్తి పోయినట్లు పోయాడు సూర్యచంద్ర.

అమ్మాయి వేషం ఎలావున్నా, ఆస్వరం తీయగా, నవ్వు అందంగా వుంది.

"పూజా! రామ్మా!" అంటూ చెయ్యిపట్టుకుని లోపలికి తీ
.పోయింది శ్యామలమ్మ.

పూజను డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చొబెట్టి చల్లటి నీళ్ళిచ్చి,
బూరెలు వెన్నముద్ద ఉంచిన ప్లేటు ముందు వుంచింది.

శ్యామలమ్మ కాఫీ కలుపుతూ పూజ విషయాలుఅడుగుతూ, అ
నాన్నలను ఒకసారే పోగొట్టుకున్నందుకు సానుభూతి చూపిస్తూ గా
క్షేమాలు అడిగి తెలుసుకుంది.

అంతలో కబీర్ వచ్చి కూర్చుని, "పిన్నీ! నీకు అబ్బాయి
కొంటె కోడలు ఉన్నట్లు నాకు తెలీదే?" అన్నాడు.

"సూర్యచంద్ర, కబీర్‌లాంటి కొడుకులున్న అత్తయ్యకు కోడ
తక్కువ నాయనా!" అంది అద్దాలు సరిచేసుకుంటూ.

"అంత పెద్ద అద్దాలు పెట్టావ్ తల్లీ, సైటా! తలనొప్పా?"

"అదికాదు నాయనా! మెల్ల వుంది!"

పనిపిల్ల రంగ చటుక్కున తలెత్తి చూచింది. మెల్లచూపులో స
షం వుంది. పూజ కిలకిల నవ్వింది. కబీర్ నవ్వాడు. శ్యామలమ్మా
లేకుండా నవ్వింది.

అటువచ్చిన సూర్యచంద్ర శ్యామలమ్మ నవ్వటం చూశా
'ఎన్నాళ్ళయింది అమ్మ నవ్వను చూచి' అని తలచాడు.

కీర్తి ఇంకా సూర్యచంద్ర భుజాలపై సవారీ చేస్తుంది.

"కీర్తి నీకు మంచి నరవాహనం దొరికిందే!" అని. "ఎవ్వరికి
నరవాహనం వుందీ?" అంటూ పూజ కబీర్ వైపు చూసింది.

"తల్లీ నన్ను ప్రశ్నించకు! పిన్ని పెట్టిన సజ్జబూరెలు ప్రశాంత
తిననిస్తావా?"

"నరవాహనం అంటే ఏమిటి పూజా!" కీర్తి అక్కడ స
అడిగింది.

"ఇప్పుడు నీవు ఎక్కావుకదూ! దానినే మాన్ వెహికల్ అంటా
కాఫీ సిప్ చేస్తూ అంది.

"అదెవ్వరికి వుంది?" శరత్ పూజ దగ్గరకు వచ్చి చిల్చున్నాడు.



"మీ మామయ్యని అడుగు!" అని ఇంగ్లీష్‌లో అంది.

మామయ్యకు తెలియనిదంటూ వుండదని శరత్ నమ్మకం. సూర్య
చంద్రవైపు నమ్మకంగా చూశాడు.

సూర్యచంద్ర బుర్ర పనిచెయ్యలేదు. అమ్మకు తెలిసి వుంటుంది. అని
అమ్మవైపు చూశాడు. శ్యామలమ్మ వారివైపు చూడటల్లేదు. కాని గోడమీద
వినాయకుడి కేలండర్ కనుపించింది.

"నరవాహనం వినాయకుడికి వుంది." గబుక్కున కీర్తిని టేబుల్‌పై
కూర్చోబెట్టాడు సూర్యచంద్ర.

నోటి నిండుగా వెన్నెముద్ద వుంచుకున్న కబీర్, తలెత్తి వినాయకుడ్ని
చూచి "అక్కడ ఎలుకవుందే!" అనుమానంగా అన్నాడు.

వారిద్దరిని కళ్ళద్దాలపై నుంచి చూస్తూ కిసుక్కుమని నవ్వింది పూజ.
శ్యామలమ్మ నవ్వు కూడా వినిపించి ఆశ్చర్యంగ చూశాడు సూర్యచంద్ర.

పూజ నవ్వుతూ, "మీకు కారుంది. ప్రక్కింటి పుల్లయ్యకు సైకి
లుంది. రంగవాళ్ళకి రెండెడ్ల బండి వుంది! అలాగే దేవతలకి వాహనా
లున్నాయి. గణపతి ఎలుక మీద ఎక్కి పోతాడు ...కుబేరుడు మనిషి మీద
ఎక్కి సవారి చేస్తాడు" అని శరత్ అనుమానం తీర్చింది.

కీర్తి కళ్ళు పెద్దవి చేసింది. "ఎలుక ఎంత వుంటుంది! గణపతి
ఎలుకమీద ఎలా కూర్చుంటాడు?"

"ఎలుకను పట్టుకుని కబీర్‌ని డ్రైవ్ చేయమందాం" అని పూజ
అంది.

ప్లేట్లోని బూరెలు తీసుకుని, "వెళ్ళొస్తాను పిన్నీ" అని పోతున్న
కబీర్‌ని చూచి సూర్యచంద్ర నవ్వకుండా వుండలేకపోయాడు.

నిండు స్వరాన నవ్వుతున్న కొడుకును పరిసరాలు మరచి చూచింది
శ్యామలమ్మ.

* * *

సంధ్య చిక్కపడుతూండగా పూజకు మెలుకువ వచ్చింది. హైదరా

8 ]

బాద్‌లో తన గదిలో వున్నాననుకుంది. ఆ గది కొత్తగా ఉంది. తనెక్క
వుందో అర్థం కాలేదు మొదట....

ద్వారంలోనిల్చున్న రంగని పోల్చుకోలేకపోయింది. నిద్రలో 
పడి, కాళ్ళు-చేతులను కూడదీసుకుంటుండగా రంగ గదిలోకి వచ్చి 
వేసింది. స్నేహపూర్వకంగా నవ్వింది.

పూజ పైకి లేస్తూ మెల్లకన్ను పెట్టి రంగవైపు నేరుగా చూసి 
మీద కొట్టుకుని, కన్నులార్పి తర్వాత మామూలుగ చూచింది.

రంగ ఆనందంతో ఆ చర్యను గమనించింది.

"లేచారా! శ్యామలమ్మ చూసిరమ్మన్నారు! ఏం కావాలి?"

"ఏమి వద్దు! థాంక్స్!" మంచంమీద నుంచి దిగింది.

"నీ పని అయిపోయిందా? తీరిగ్గా వున్నావా?"

"అయ్! బల్లమీద కంచాలు-గ్లాసులు పెట్టాలి"

"పెట్టేసిరా"

రంగ తలూపి వెళ్ళింది. గదిలోనుంచి పోర్టికోలోకి వచ్చింది.

ఆ మేడకు ముందు-వెనుక పోర్టికో వుంది. క్రిందనుంచి పైకి ప్ర
కర్టెన్ తీగలు పందిర్లు వేశాయి. మనీప్లాంటుతీగలు పచ్చతోరణాలు కట్టా
వివిధరకాల క్రోటన్ తొట్టెలు చక్కగా వరుసగ అమర్చివున్నాయి. 
ముందు -వెనుక విశాలమైన ఆవరణం లేదు అందుకే పెద్ద చెట్లు ఏమీ
అనుకుంది పూజ.

గేటుకు సన్నజాజి తీగెలు అర్చికట్టాయి. అటు ఇటు బోగన్‌విల్ల
గొడుగులు పట్టాయి.

స్థలంలేక వున్న చోటునే గుమ్మటంలా పెరిగింది మం
భవంతిలా వున్న ఆ ఇంట్లో మరే వృక్షాలులేవుకాని ఆ భవంతికి ఆను
వున్న పెంకుటిల్లు ఏపుగా పెరిగిన వృక్షాల్లో కప్పబడి వుంది. రోడ్డు
నుంచి చూస్తేనే ఆ ఇల్లు కనిపిస్తుంది. కాస్త వెనక్కి వెళ్ళి చూస్తే పె
అంతా కనుపిస్తుంది. ఆ ఇంట్లో వాళ్ళ మాటలు స్పష్టంగా వినిపిస్తున్నా

ఏమేమి ఫలవృక్షాలు వున్నాయో- మసక వెలుతురులో కనిపిం
ల్లేదు. ఆ పరిసరాలను చూస్తూ ముందుకు వచ్చింది. ముందున్న హాలు



సోఫాలు, కుర్చీలు ఉన్నాయి. ముందు వరండాలో అక్కడక్కడ కుర్చీలు
టీపాయ్‌లు వున్నాయి.

పశ్చిమాకాశాన ఇంకా పగటి వెలుతురు అంటుకుని వుంది.

కాస్త దూరంలో తుంగభద్ర సేదతీరుతుంది. అవతల కర్నూల్
టవును-అప్పుడప్పుడే దీపాలను వెలిగిస్తూ వుంది. దగ్గరలో మాటలు విని
పించి అటు తిరిగింది పూజ.

ప్రక్క మిద్దింటిపై వున్న కీర్తి, శరత్‌లు ఒక వృద్ధునితో ఇద్దరూ
ఒకేసారి మాట్లాడుతున్నారు. అతని మంచాన్నితొక్కేస్తున్నారు. మంచాన్ని
ఆటస్థలంగా మార్చి ఆయన్ని ఆటవస్తువుగా చేసి ఆడుతున్నా, ఆ వృద్ధుడు
నవ్వుతున్నాడు. ఇద్దరి మాటలు వింటానికి ప్రయత్నిస్తున్నాడు.

అప్పుడే మల్లెపువ్వులాంటి దుస్తుల్లో నవనవలాడుతున్న యువకుడు
సూర్యచంద్ర వచ్చి మంచానికి దగ్గరగా కుర్చీ వేసుకుని కూర్చున్నాడు.

నిశ్చింతగా ఆడుకుంటున్న పిల్లలను చూస్తే పూజ హృదయం
మూలిగింది.

కీర్తి, శరత్‌లను చూస్తుంటే గడిచిపోయిన మంచికాలం జ్ఞాపకం
రాసాగింది. అప్పుడు దిగులు అంటేఏమిటో తెలియదు. ఆకలి అంటే అసలే
తెలియదు.

ఇప్పుడు సాయంత్రం అవుతుంటే దిగులు, కాలేజీ నుంచి ఇంటికి
వస్తూంటే గుబులు. ఒంటరిగా తన గదిలోకి వెళ్ళితే దుఃఖం పైకి వుబికి
వస్తుంది. అప్పటికి అన్నిటికి అలవాటు పడింది. అమ్మా, నాన్న లేరను
కుంటే గుండె పిండేసినంత బాధగా వుంటుంది. కాలం ఆ నొప్పిని మాని
పించేసినా వారు లేనిలోటు ప్రతిక్షణం తెలుస్తూనే వుంది. మరలా తనకు
కావలసిన వారి మధ్య తన ప్రాణ సమానులైనవారి మధ్య వుండేదెప్పుడు?
తన ఇల్లు- భర్త- పిల్లలు వున్నప్పుడు! ఆ ఆలోచన కొత్తగా వింతగా
ఉంది.

రంగ వచ్చి పూజ ప్రక్కన నిలుచున్నది. అప్పుడే ఆ మేడ పైకి
కబీర్ వచ్చాడు. "కబీర్ ఇక్కడే వుంటాడా?" అని రంగని అడిగింది.

పల్లెటూరి పిల్లను ఒక్క ప్రశ్న వేస్తేచాలు, వినాలేగాని వారి
హాసం చెప్పేస్తుందని పూజకు తెలుసు.

కబీర్ ఆ ఊరి పురోహితుని కొడుకు. వృద్ధాప్యంలో పుట్టినం
కబీర్‌ను చాలా ముద్దుగా పెంచారు. వేదపారాయణుడైన ఆ పురోహి
కొడుక్కినోరు తిరగలేదు. పైగా అపశృతి ఉందని గ్రహించి ఇంగ్లీష్
వించారు. ఛో ఛో అని లంటాలు పడితే ఇంటర్‌దాక వచ్చి ఆ పైన క
న్నాడు. 'పండిత పుత్రుడు ఉంత' అన్న సామెతకు సాక్షంగా నిలిచా

పూజారిగారికి పూర్వపు వోపిక, సత్తువ లేవు. ఇంట్లో ఆర్థిక ఇ
దులు చూచి లేని సత్తువ పుంజుకున్నా, పౌరోహిత్యం చేయించుకునేవా
తక్కువై పోయారు. పండుగలు-పర్వదినాల్లో ఎవ్వరికివాళ్లే భగవంతునికి
నమస్కారం పడేసి గడిపేసుకుంటున్నారు. శాస్త్రయుక్తంగ పూజ
పూజలు చేయించే వోపిక, తీరుబడి ఎవ్వరికి వుందికాలంలో. సంధ్యావ
నాలు ఎవ్వరు చేస్తున్నారు?

ఆ రోజుల్లో ఒక్కడే చేయలేక బావమరదిని పిలిపించుకున్నా
వుపవాసాలతో- పూజ పునస్కారాలతో, వళ్ళు క్షీణించి పోయింది. కా
మాట్లాడితే ఆయాసం.

కబీర్ అసలుపేరు సుబ్బశాస్త్రి. ఆరోక్లాసులో 'కబీర్' అని
మార్చుకున్నాడు. పదోక్లాసులో పలక, పోగులు తీసేసి, ఫ్రెండ్స్
రించారని చెప్పాడు. వాళ్ళను తిట్టి ప్రియకుమారునికి అభ్యంగన స్నా
చేయించి పరమాన్నం పెట్టింది తల్లి.

పులిహోర, పరమాన్నాలు చేసి పెట్టే తాహతులేక కొడుకుని వె
బెట్టుకుని వచ్చి రామచంద్రగారితో "ఇకమావల్ల కాదు. మా ఇంట ఇ
బ్రహ్మణీకం వంటబట్టలేదు. ఇక మీ ఇష్టం. వాడికో దారిచూపించండి" అ
పైపంచ దులుపుకుని వెళ్ళారు పూజారి.

కబీర్‌ను సూర్యచంద్రకు వప్పజెప్పారు. కబీర్ కారుతో ఆడుతూం
కారు చెడిపేస్తాడని డ్రైవింగ్, మెకానికల్ పని నేర్పించాడు.

డ్రైవర్, పర్సనల్ సెక్రటరీ, వంటవాడు, స్నేహితుడు అ
కబీరే ఆ రోజు నుంచి సూర్యచంద్రకు.



ప్రక్క మిద్దె మీద ఉన్న సూర్యచంద్ర కీర్తిని ఎత్తుకుంటే- కబీర్ శరత్‌ను వుప్పు మూటగా వీపు మీద ఎక్కించుకున్నాడు. అందరూ క్రిందికి వెళ్తుంటే, "ఓలమ్మో! మంచేపోయాను అన్నం వడ్డించారు రండి" అని పిలిచింది రంగ.

ఆ ఇంటివారు ఆనందంగా కలుసుకుని ఆప్యాయతలు పంచుకుంటూరు వారి మధ్యన తను ఇమడలేదు. దుఃఖభారంతో మనస్సు కృంగిపోయింది.

"రంగా! భోజనం చేయాలని లేదు. నేను పడుకున్నానని చెప్పు!" అని రంగను పంపి గదిలోకి వెళ్ళింది.

అటు వెళ్ళిన రంగ ఇటు తిరిగి వచ్చింది, మజ్జిగ, అరటిపండ్లు తీసుకుని.

"వట్టి కడుపుతో పడుకోకూడదు" అరటిపండ్లు, మజ్జిగ ఇచ్చింది.

పాపం! తనకు మెల్ల వుందని దానిని మోసం చేశానే అని నొచ్చుకుంది. ఎదుటి వాళ్ళకికూడ తనలాగే ఏదో లోపం వుందనుకుంటే అదోరకమైన తృప్తి ఓదార్పు కలుగుతుంది.

రంగకి ఎడమ కంటిలో మెల్ల అయినా కన్నులు బాగానే వున్నాయి. ఆ పిల్లకు కొన్ని చిట్కాలు నేర్పాలనుకుంది.

"రంగా! మెల్ల వుంటే అదృష్టమంటారు. నీకు మంచి మొగుడు దొరుకుతాడు. నీవు నేరుగా చూడకు- అలా చూస్తే మెల్ల బాగా కనుపిస్తుంది అబ్బాయిలు కనిపించినపుడు కళ్ళు కాస్త వాల్చి చూడు" అంటూ నవ్వుతూ చెప్పింది.

రంగ కోలెడు సంతోషపడింది.

"రంగా! ఆ తాతగారు ఎవరు!" యధాలాపంగా అడిగింది.

"ఆరా! సూర్యచంద్రగారి పెదనాన్నగారు- రామచంద్రగారు ..." అలా చెప్తుతూ ఆ ఇంటి పూర్వపు కథంతా చెప్పింది.

ఒకరి ఇంటి విషయాలు పనిమనిషి ద్వారా వినడం సభ్యత కాదని తెలుసు. కాని తెలుసుకోక తప్పదు. ఏ విషయాలు తెలియక ఏదైనా మాట తెలిసి తెలియక అనవచ్చు. ఇక్కడ ఎన్నిరోజులు వుండాలో? గాయత్రి ఇంటి ఎప్పుడు పిలుస్తుందో? అందాక ఇక్కడ వుండక తప్పదు. అందుకే

ఈ ఇంటి విషయాలు తెలుసుకోక తప్పదు. అని తనను తాను సమర్థిం
కుంటూ ఒక్కొక్కటిగా అన్ని విషయాలు చెప్పించుకుంది. అది చెప్ప
దానిని బట్టి మరికొంత వూహించింది.

అంతలో కీర్తి, శరత్‌లు పరుగెత్తుకుని వచ్చారు.

"పూజా! భోజనానికి ఎందుకు రాలేదు? పాయసం ఎంత బాగుంది
నీ భాగం కబీర్ వేసుకున్నాడు."

కీర్తి మాటలు నవ్వును తెప్పించాయి.

"గుడ్ నైట్ పూజా! ఈ రోజు బాగా నిద్రపో! మామయ్య
ఎక్కడికయినా తీసుకుని పోతారట. స్వీట్ డ్రీమ్స్" వచ్చినంత హ
వుడిగా వెళ్ళిపోయారు.

ట్రే పట్టుకుని వెళుతున్న రంగతో, "రంగా! నీ వెక్కడ పడు
టావు? ఇక్కడ పడుకుంటావా?" అని అడిగింది.

"ప్రక్కగదిలోనే పిల్లలు వున్నారు. భయమా? వస్తాలే!"
చెప్పి వెళ్ళింది.

*  *  *

పడుకున్నదే కాని పూజకు నిద్ర పట్టలేదు. కొత్త స్థలము
వేదనగా వుంది. ఒంటరితనం ఎంత దుర్భరమయినదో? అందుకే మ
సంఘజీవి అయ్యాడు. మనిషే కాదు, పశుపక్ష్యాదులు కూడా ఒంట
వుండవు. జంటగానో, గుంపుగానో వుంటాయి. ప్రపంచములో తను ఏ
నన్న తలంపు బాధగా వుంది. ఒంటరిగా ఈ జీవితాన్ని తను గడప
ఈ దుఃఖములోనే అలుపు వచ్చింది. ఇక జీవిత పోరాటాన్ని ఎలా సాగి
గలదు? పడకమీద అసహనముగా అటు ఇటు పొర్లింది. గదినుంచి
టకు వచ్చింది. రాత్రి యామిని మత్తు మందు చల్లినట్టు ప్రకృతి అ
నిశ్శబ్దంగా నిద్రపోతున్నట్లుంది.

"అందమయిన అమ్మాయి చిక్కినా అందమే" అన్నట్లు
పోయిన కృష్ణపక్ష చంద్రుడు రాత్రికే అందాన్నిస్తున్నాడు.

ఆ రాత్రిలోని అందాలు ఏవి కనిపించలేదు. ఆ చీకటిలోన



అమ్మ, నాన్న దిగి వస్తారేమోయని కళ్ళు చించుకుని ఆకాశం వైపు చూచింది.

"ఒక్కసారి.... ఒక్కసారి కనుపించరూ? ఈ దుఃఖపూరితను మీకు చూద్దామని లేదా? దేవుడ్ని ఒక్కసారి అడిగిరండి! మీ ప్రేమంతా ఏమైంది? కొత్తస్థలం. కొత్త వారి దగ్గర ఎలా వుండను?"

పూజకు దుఃఖమాగలేదు. వెక్కి వెక్కి ఏడుస్తున్నట్లు తనకే తెలియదు. ఆ దుఃఖము పూజను వూపేస్తుంది.

తన ముందు మోకాళ్ళమీద కూర్చుని, "పూజా! పూజా! ఎందుకు ఏడుస్తున్నావ్?" అని అడిగేదాక తను ఏడుస్తుందని తనకే తెలియదు. ఎదుటి వ్యక్తిని చూచి ఏడుపు దిగ మ్రింగేసింది. అయోమయంగా చూస్తుండిపోయింది.

ముఖాన్ని దగ్గరగా తెచ్చి ఆర్తిగా చూస్తు, "పూజా ఎందుకు ఏడుస్తున్నావు? నొప్పిగా వుంగా? సూర్యచంద్ర మావయ్యను పిలవనా!" అని అడుగుతున్నాడు శరత్‌చంద్ర.

ముఖాన్ని తుడుచుకుంటూ, "ఐ యామ్ సారీ! నిన్ను డిస్టర్బ్ చేశానా?"

'లేదు' అన్నట్లు తలూపి, "ఎందుకో మెలుకువ వచ్చింది. లేచాను నీ ఏడుపు వినిపించింది. నేనెంత వర్రీ అయ్యానో తెలుసా? నీకు కడుపు నొప్పి వచ్చిందేమో అనుకున్నాను.... పూజా ఎందుకు ఏడుస్తున్నావు?" జెంటిల్‌మాన్‌లా అడిగాడు శరత్.

"మా అమ్మ, నాన్న జ్ఞాపకం వచ్చారు."

"ఎక్కడ వున్నారు!"

"లేరు చనిపోయారు"

"అయ్యో పాపం!" అనుకుంటు అప్రయత్నంగా పూజకు దగ్గరిగా జరిగి ఆనుకొని కూర్చున్నాడు.

పూజ దుఃఖం తగ్గించాలన్న ప్రయత్నముతో శరత్ "పూజా! నాకు అమ్మ, నాన్న లేరు. నాకు వాళ్ళు కావాలనిపిస్తుంది. మరి నేను ఏడుస్తున్నానా?"

"నీకు అమ్మ వుంది" అని గబుక్కున నాలుక కరుచుకుంది పూ
"మా అమ్మ చచ్చిపోయినా బాగుండేది. ఎవరయినా పిల్లల్ని వ
లేసి వెళ్ళిపోతారా? మా అమ్మ రాక్షసి. మంచిది కాదు. నా కెంత అవ
నంగా వుంటుందో తెలుసా? నన్ను చూసి సర్వెంట్స్ వాళ్ళంతా గుసగు
లాడుకుంటారు. నాకు అంతా తెలుసు."

ఆ క్షణంలో పూజ తన దుఃఖాన్ని మరచిపోయింది. స్వతహా
దయగల పూజ, ఆ చిన్న హృదయంలో దాచుకున్న దుఃఖాన్ని తగ్గిం
అను కుంది. "ఎవ్వరికి చెప్పుకోలేక ఎన్నాళ్ళనుంచి ఆ రహస్యం మో
న్నాడో" అని తలుస్తూ, "శరత్! ప్రపంచములో చావు ఎంత భయం
మయినదో తెలుసా! చచ్చిపోయిన వారిని చూడాలన్న చూడలేము.

మీ అమ్మ ఎక్కడో ఒక దగ్గిర బ్రతికున్నందుకు సంతోషించా
మీ అమ్మ నిన్ను చూడాలని ఎంత తపించిపోతుందో నీకేమి తెలుసు?"

"మీ అమ్మ మంచిది కాదు. బాడ్ వుమెన్. మా నాన్న చనిపో
మరొకనితో మమ్మల్ని వద్దు అనుకుని వెళ్ళిపోయింది. ఆమె తల్లి కాదు
తీవ్రముగా వచ్చిన ఆ మాటలు విని అబ్బురపడింది. అమ్మమీద ద్వేష
పెంచుకున్నాడని అర్ధమయింది.

" మీ అమ్మ బాడ్ కాదు. ఏ తప్పు చేయలేదు. మళ్ళీ పెళ్ళి చేసు
వటం తప్పు కాదు శరత్! విధవ వివాహాలు మంచివని ప్రోత్సహించా
ఆ స్త్రీలకు న్యాయము చేయాలని పాటు పడ్డారు- వీరేశలింగం పంతు
మొదలగు మహానుభావులు.

మళ్ళీ పెళ్ళి చేసుకోవటం తప్పయితే వాళ్ళంతా ఎందుకు పా
పడుతారు చెప్పు? అప్పుడు మీ అమ్మ చిన్నది. నా అంత వుండి వుంటు
చాలా అందమయినదట. బహుశా నీలాగే వుండి వుంటుంది. చ
పోతే ఏడుస్తూ వుంటే చదువుకోమని పంపారు. శరత్! నీవు చి
వాడివి. నీకు తెలియదు. మగవాళ్ళు మంచివాళ్ళు కారు. ఒంటరి ఆడది
పిస్తే బ్రతకనియ్యరు. పాడు చేస్తారు. ఏడిపిస్తారు. అందునా భర్త లేని
అంటే మరీ లోకువ. ఆ బాధలన్నీ పడలేక, మంచిగా బ్రతకాలనే మ
పెళ్ళి చేసుకుంది ......"



"నేను, కీర్తి వున్నాంగా! మమ్మల్ని వదలి వెళ్ళి పోతుందా?"

"మిమ్మల్ని అనాధ శరణాలయంలో వదిలిందా? లేక గాయత్రి ఆంటి వారంటి వారి దగ్గర వదిలిందా? అమ్మకన్న మిన్నగా చూచుకునే వాళ్ళు వున్నారన్న ధైర్యంతోనే వెళ్ళింది. మీరు పుట్టిన దగ్గరనుంచి ఇక్కడే పెరిగారు. మీ తాతయ్య, అమ్మమ్మలు - అందరి కంటె మిన్న అయిన మీ మామయ్య సూర్యచంద్ర వున్నాడు. క్షేమముగా కోటలో యువ రాజులా పెరుగుతారని మీ అమ్మకు తెలుసు.

"ఎవ్వరు లేకపోతే గాలికి వదలి మీ అమ్మ కాదు ఏ అమ్మా పోదు. నీవుపెద్దవాడవవుతావు అప్పుడు మీ అమ్మ మీ దగ్గరే వుంటుంది. నీకు ఇంకా చెల్లాయి, తమ్ముళ్ళు వుండి వుంటారు.

"శరత్! నీ వెంత అదృష్టవంతుడివి. ఇందరి ప్రేమతో అపురూపంగా పెరుగుతున్నావు. నేను చూడు అర్ఫన్. నాకెవ్వరూ లేరు. అమ్మ నాన్న లేని ఈ లోకం చూచి బిత్తరపోయాను. భయపడి పోయాను. ఎక్కడికో వెళ్ళిపోవాలని వుంటుంది. నా సంతోషం నా దుఃఖం పంచుకోను ఎవరు న్నారు చెప్పు? అందరికి భారమై పోతున్నాను. గాయత్రి ఆంటి నన్ను వది లించుకోవాలనుకుంది. నా భవిష్యత్తు ఏమిటో, నేను వూహించలేకున్నాను. నాకు ఎప్పుడు పరిచయంలేని వాళ్ళ దగ్గరకు వెతుక్కుంటు వచ్చాను. వాళ్ళకు భారమయి పోతానేమో? నా వునికి వారికి ఇష్టం వుండదేమో? నా మనసును నా వ్యక్తిత్వాన్ని దాచుకుని వారికెలా ఇష్టమో అలా నడచుకో వాలి. వారికిష్టమయితే నవ్వాలి. వారికి కోపమొస్తే తప్పు కోవాలి. చూశావా చూశావా! నా జీవితం ఎంత దుర్లభమో! అందుకే చచ్చిపోవాలనిపిస్తుంది కూడా" అంటూ చేతుల్లో ముఖాన్ని దాచుకుంది పూజ.

శరత్‌కి వాళ్ళ అమ్మ మంచిదని చెప్పగానే వళ్ళంతా ఆనందంతో నిండిపోయింది. ఇంతవరకు ఎవరు చూచినా అమ్మను విమర్శిస్తూ, తిట్టుతూ తనపై జాలి చూపుతుంటే బాధగా వుండేది. అమ్మ లేదు అని తేలిగ్గా చెప్పు కునేవాడు. తన ఫ్రెండ్స్‌కు ఎక్కడ తెలుస్తుందోనని సిగ్గుతో భయపడుతూ

పిరికివాడులా వుండేవాడు. చిన్నవాడయినా, అమ్మ, నాన్న ప్రసక్తిరాకు[illegible] తప్పుకునేవాడు. అర్ధమయినా అర్ధము కానట్లు వుండేవాడు.

ఇప్పుడు పూజ మాటలతో అవన్నీ తుడిచిపెట్టుకుని పోయా[illegible] అప్పుడే అమ్మమీద వూహాల అల్లిక ప్రారంభమయింది. అమ్మా వా[illegible] తలచుకుంటూ, "కొత్త చెల్లెలు, తమ్ముడు ఎలా వుంటారో? వాళ్ళ[illegible] తనను అన్నా అని పిలుస్తారా?...." చకచకమని సాగిపోతున్న ఆలోచ[illegible] కట్టి పెద్దవాడిలా పూజ తలపై చెయ్యివేసి, "పూజా! ఇక నీవు ఏడవకూ[illegible] నీకు నేనున్నాను పూజా! నీవు ఇక ఎక్కడకి పోవద్దు మా దగ్గరే వుంట[illegible] నీకేం కావాలన్నా నన్ను అడుగు. నీకు ఇస్తాను. ఈ రోజు నుంచి [illegible] ద్దరం ఒకటే" పూజ చెయ్యి పట్టుకుని చేతిలో చెయ్యి వేశాడు.

పూజ కళ్ళు విప్పారించి ఆ చిన్నవాడి వైపుచూసి సన్నగా నవ్వి[illegible] నైట్ డ్రస్ పైజామా, జుబ్బాలో వున్నాడు. తల చెదరింది. జుట్టు ను[illegible] మీదినుంచి కంటిమీద పడుతుంది. అప్రయత్నంగా దగ్గరకు తీసుకుంది.[illegible] క్రొత్త అనుబంధముతో బంధింపబడినట్లు అలా వుండిపోయారు ఇద్ద[illegible]

* * *

రాత్రి లోకంపై చీకటనే మత్తు జల్లింది. ఆ మత్తులో ప్రకృతి [illegible] తీరుతుంటే, రాత్రి మాత్రం కునుకుతీయక అలా కాచుకునే వుంది. మ[illegible] విశ్రాంతి తీసుకున్న పగలు మేల్కొంటు రాత్రినిచూచి సన్నగా నవ్వి[illegible] ఆ నవ్వును చూచే తూర్పు తెల్లబడిందను కున్నాడు సూర్యచంద్ర.

పెదనాన్న వైపు చూశాడు. ఆయన కదలకుండా పడుకున్నా[illegible] కబీర్ రాత్రి సుష్టుగ భోంచేసి, ఇక్కడే పడుకున్నాడు — దిండు, దు[illegible] లేని మంచంమీద, తేమ గాలికి, కాస్త ముడుచుకుని పడుకున్నాడు. [illegible] దగ్గర మడచియున్న దుప్పటిని కబీరుకు కప్పి ఈ మిద్దెమీద నుంచి ఆ[illegible] పైకి దుకాడు. పెదనాన్న గబుక్కున తలెత్తి చూశాడు. ఆ చర్య అ[illegible] ఆమోదం కాదన్నట్లుగా తల అడ్డంగా వూపాడు. కొంటె పనిచేసి [illegible] పదిన పిల్లవాడిలా సిగ్గుగా నవ్వుతూ సెల్యూట్ చేసి కీర్తి, శరత్ ఉన్న[illegible] వైపు వెళ్ళాడు.

ఆ మేడ గంభీరంగా, గర్వంగా తలెత్తుకుని నిల్చుంది. ఆ భ[illegible]



అత్యాధునిక నవ యువకుడిలా నవనవలాడుతుంది. ఈ మిద్దె పురాతనమైన పద్ధతిలో లోగిలి, విశాలమయిన అరుగులు, పెద్ద తలుపులతో వుంటుంది. ఆ ఇంటినే కొత్త పద్ధతిలో కట్టుతానంటే పెదనాన్నే కాదు అమ్మ కూడ వప్పుకోలేదు. ప్రక్కనున్న జాగాలో కట్టమన్నారు. సూర్యచంద్ర ప్లాన్సు ప్రకారము ఇల్లు చుట్టూ తోట రాదు. కాని పెద్దవాళ్ళ మాటకాదని ఏ పనీ చేయడు. వప్పించడానికి ప్రయత్నము చేయలేదు. వున్న స్థలములోనే తనకు కావలసిన విధముగా మలుచుకొన్నాడు.

వింగ్ రూం, డ్రాయింగ్ రూం, ఆఫీస్ రూం, బెడ్ రూం, స్టోర్ రూం, పైన డ్రాయింగ్ రూం, రీడింగ్ అండ్ లైబ్రరీ రూం, గెస్ట్ రూమ్స్ అన్నిటికీ అటాచ్‌డ్ బాత్ రూమ్స్. ఒక చిన్న వంటగది ప్లస్ డైనింగ్ హాల్ అన్ని సౌకర్యములతో ఆహ్లాదముగా వుంటుంది. స్నేహితులు బంధువులు వస్తే అక్కడే దిగుతారు. బంధువులయితే భోజనానికి ఈ ఇంటికి వస్తారు.

సూర్యచంద్ర స్నేహితులు, వ్యాపారస్థులు, భాగస్థులు, పనుల మీద వచ్చినవారి భోజనాలు అక్కడే. ఆ ఇంటిని చూచుకోవడానికి, రకరకాల వంటలు చేయుటానికి ఒకడు ప్రత్యేకంగా వున్నాడు.

వేసవి కాలములో రాకపోకలు ఎక్కువగా వుంటాయి. పిల్లలు వచ్చినా అక్కడే వుంటారు. వాళ్ళను అంతా ఇంగ్లీష్ పద్ధతిలోనే పెంచుతున్నాడు సూర్యచంద్ర.

తొలి సంజెవేళ అవుతుంది. పూజకు వేళ అయింది అనుకుంటూ పడకపై నుండి లేచాడు రామచంద్రగారు.

సూర్యచంద్ర పిట్టగోడ మీదనుంచి ఇటు దూకీ దూకటముతోనే పెదనాన్న చూశారే అనుకుంటూ వెళ్తూ, పూజ ఉన్న గది ముందు రంగ మొద్దులాగా వెల్లికిలా పడుకొని మొద్దు నిద్ర పోవటం చూశాడు.

దేవుడు మనిషి కిచ్చిన వరం నిద్ర. సుఖదుఃఖాలు, కష్టనష్టాలు మరచి, బాహ్యస్మృతిని మరచిపోతాడు స్తుతింప దగినవాడు దేవుడు అని తలుపు బార్ల తెరచియుంచిన గదిలోకి అడుగుపెట్టాడు.

కీర్తి, శరత్‌ల రెండు మంచాలు అతికించి యున్నాయి.

"కాగల కార్యము గంధర్వులే తీర్చినట్లయింది." కీర్తి దగ్గర ప
కుంటే శరత్‌కి కోపము వస్తుంది. శరత్ ప్రక్కలో తననుచూస్తే జీరంగి
అరుస్తుంది కీర్తి. ఆడపిల్లకు ఈర్ష్య అసూయలు ఒకపాలు ఎక్కువే! ఇ
మధ్య అలా పడుకున్నాడో లేదో ఫట్‌మని ఒక కాలు వచ్చి పైనపడిం
అంతలోనే టప్‌మని మరొకరి చెయ్యి ముఖముమీద పడింది. ముఖము
పడిన చెయ్యి పట్టుకున్నాడు. చిన్న చెయ్యి పువ్వులా మెత్తగా నులి వెచ్చ
వుంది. నోటికి దగ్గరగా వున్న ఆ చేతిని ముద్దు పెట్టుకున్నాడు.

ఆ చిన్న స్పర్శకు మెలుకువ వచ్చింది. ఆ చేతిని మెల్లిగా
లించింది.

ఆ మెత్తని చేతికి చెంప గరకుగా తగిలింది అలా అలా తడుము
వచ్చిన చేయి పెదవులపై సడన్‌బ్రేక్ వేసినట్లు ఆగిపోయి, మరుక్షణ
అతిమెల్లగా మృదువుగా మూతిపై తిరుగుతూ మీసాలను తడుముచున్న
చెయ్యి వడిసి మీసాలను గుప్పెట్లో గట్టిగా పట్టుకుంది. వడిసి పట్టుకో
ములో సూర్యచంద్రకు చురుక్కుమన్న నొప్పి కలిగింది. వోర్చుకున్నా
కాని ఆ మీసాలను పట్టుకున్న చెయ్యి పట్టు సడల లేదు. మై గాడ్! కీ
శరత్‌లు ఎప్పుడు అలా చేయలేదు. తన స్పర్శ తగలగానే కడుపులో
దూరి నిద్రపోతారు ఆనందముగా. ఈ చర్య కొత్తగా వుంది.

"రేయ్ కీర్తీ!" అని పిలుస్తూ గట్టిగా చేయి పట్టుకొని తి
చూశాడు.

తన కళ్ళు చూస్తున్నాయి గాని గుర్తించటము లేదు క్షణము.
తర్వాత నులి వెచ్చని వెలుగులో పూజ కళ్ళు విప్పారించుకుని చిత్రం
చూస్తుంది.

ఆ చూపు మామూలు స్థితిలో వుండి చూస్తున్నట్లు లేదు. "
పిల్లకు గాలి సోకలేదు కదా?" అని అనుకున్నాడు.

పై పెదవిపై కలుగుతున్న నొప్పిని మరచి పూజనే దీర్ఘం
చూస్తుండిపోయాడు.

"పూజ ఇక్కడకెలా వచ్చిందీ?" అనుకొంటూ.

రాత్రి శరత్ పూజకు ధైర్యం చెప్పాడు. నీవు ఇక ఏడవకూడ



నేను చూచుకుంటాను. నీకు నేనున్నానంటూ చేతిలో చెయ్యి వేస్తున్న
శరత్‌ను చూచి నవ్వుకుంది.ఎప్పటి అనుబంధమో యీవిచిత్ర పరిస్థితులలో
ఒకరికొకరు దగ్గరయి స్నేహితుల్లా, రక్తపు బంధువుల్లా కలసిపోయారు. ఆ
చిన్న స్నేహితున్ని చూస్తే నిజంగానే ధైర్యం కలిగింది. బ్రతుకుమీద ఆశ
కలిగింది. పూజ చెయ్యి పట్టుకొని ఆ గదినుండి వారి గదిలోకి తీసుకెళ్ళాడు
యధాలాపంగా.

"నీకు భయమేసి ఏడుస్తావేమో! మా దగ్గరే పడుకో" అంటూ
మంచం పట్టుకున్నాడు. ఇద్దరు కలిసి కీర్తి మంచానికి ఆనించి వేశారు.
మధ్యలో పడుకుంది పూజ. తల దిండు కంటగానే శరత్ కళ్ళు మూతలు
పడ్డాయి.

కీర్తి పైపైకి వస్తూంటే తలగడ కీర్తికి తనకుమధ్య అడ్డుపుంచింది.
తను ఎప్పుడు నిద్రపోయిందో పూజకే తెలియదు.

పూజకూడా గీతల పైజామా, లాల్చి వేసుకుని వుంది. దిండు ప్రక్క
వున్న కీర్తి సూర్యచంద్రని గమనించనేలేదు.

కళ్ళు విప్పారించి ఒకరినొకరుచూచుకుంటున్న సమయములో శరత్
నవ్వు వినిపించి బాహ్య స్మృతిలోకి వచ్చారు.

శరత్ ఎగిరెగిరి నవ్వుతున్నాడు.

పూజ నిద్రలో మామయ్య మీసాలు పట్టు కోవటము, లాగటము,
బిత్తరపోయిన సూర్యచంద్ర ముఖము ఆ రోజు చూచి కడుపుబ్బనవ్వాడు.

సూర్యచంద్ర కోపం తెచ్చుకొని పూజ చేతిమీద కొట్టాడు. గబు
క్కున చెయ్యి వదలి తనను తాను సంబాళించుకుంది. జరిగిన పనికి తనకూ
నవ్వు వచ్చింది. ఈ గలభాకి కీర్తి మేలుకొని పూజమీదనుంచి దూకి సూర్య
చంద్ర మీదకు వచ్చింది.

ఏమి జరిగిందో శరత్ నవ్వుతూ కీర్తికి విశదీకరించాడు ఇంగ్లీష్‌లో.
శరత్ తెలుగుభాష కంటే ఇంగ్లీషు భాష త్వరగా వచ్చేస్తుంది.

శ్యామలమ్మతో ఇతరులతో ఊరి వారితో చక్కగా తెలుగుభాషలో
మాట్లాడుతాడు.

"పూజ ఎలా పట్టుకుంది? ఇలానా?" అంటూ సూర్యచంద్ర మీ పట్టుకుంది కీర్తి.

"కాదు ఇలా" అంటూ ముందుకు వచ్చాడు శరత్.

ఇంకా మంచముమీద అలాగేయున్న పూజ, "అలా కాదు అంటు చెయ్యి చాపిపట్టుకోబోయింది.

"అయ్య బాబోయ్" అంటూ గబుక్కున లేచి పరుగెత్తి పో సూర్యచంద్ర.

పిల్లలు గోలగోలగా అరుస్తు మంచముమీద పడిపోయి నవ్వా ప్రొద్దున్నే అలా గమ్మత్ జరగటం పిల్లలకు తమాషాగా

*　　　　*　　　　*

అప్పుడే యవ్వన ప్రాంగణములోనికి అడుగుపెట్టిన పిల్లాడిలా మిన్ను తెలియనట్లు పదిగంటలకే సూర్యుడు మిడిసి మిడిసి పడుతు

గబగబ మేడ మెట్లెక్కిన పూజ పిట్టగోడ కానుకొని అలు కుంటున్నట్లు నిలుచుని చుట్టూ పరికించి చూసింది.

కుటీరపు వరండాలో ఈజీచైర్‌లో పడుకొని ఆలోచనలో వృద్ధుని చూసింది వృద్ధుడయినా అతని శరీరము ముడుతలు పడినట్లు శరీర ఛాయ తగ్గలేదు. ఫేడవుట్ కాలేదు. పశ్చిమాకాశాన చేరిన లాగున్నాడు. ఏదో ఆలోచనలో వున్నట్లు కళ్ళు మూసుకొని వు

వరండాకు చివర గోడకు ఆనుకొని ఒక అమ్మాయి, ఇద్దరు యిలు దూరం దూరంగా కూర్చుని చదువుకుంటున్నారు. పుస్తకాలు వున్నాయి. కాని వాళ్ళందరూ పూజ వైపు చూస్తున్నారు. తననే చూస్తున్నారనిపించిందో లేక పిల్లలు ఏకాగ్రతతో చదవటము లేదనిపిం కాని మొత్తానికి కళ్ళు తెరచాడు. పూజను చూశాడు. పలుకరింపుగా శరత్ కీర్తుల కొత్త ఫ్రెండు ఈ అమ్మాయి కాబోలు అనుకుని.

ఆ పలుకరింపు కొరకు ఎదురుచూస్తున్నట్లు కదలి ముందు తన వైపే చూస్తున్న పిల్లలను "హాయ్! సీతాలక్ష్మి!" అంటూ చింది

బెత్తెడు పైటను సర్దుకుంటూ, "నా పేరు వెంకటలక్ష్మి!" అ



అమ్మాయి. "ఏదో ఒక లక్ష్మివి. చదువుకో దిక్కులు చూడకుండా" అంటూ రామచంద్ర ఎదురుగా వచ్చి నిల్చుంది. తేరి చూచిన మీదట ముక్కు మీద వున్న కళ్ళజోడును నెత్తిమీద పెట్టుకొని నవ్వుతూ నమస్కారం చేస్తూ, "పూజ"ను అంది.

పొడుగు చేతుల చొక్కా వదులుగా వుంది. బెల్‌బాటమ్, మడచి కట్టిన రెండు జడలు.

ఆ వేషంలో వున్న అమ్మాయి వయస్సు చెప్పటం కష్టము. టీనేజ్ గర్ల్ అనుకోవాలి.

"పూజ! పూజ!" ఆ పేరుకు అలవాటు పడుతున్నట్లుగా తనలో తాను పలుక్కొని, "కీర్తి, శరత్‌ల కొత్త స్నేహితురాలివి కదూ? కూర్చో!" అంటూ ఆ ప్రక్కనేయున్న కుర్చీ చూపించారు.

"ఏం చదువుతున్నావు?"

"రెండక్షరాలు"

"అహ!" సన్నని నవ్వు మొలచింది ఆయన పెదవులపై.

"తర్వాత ఏం చేస్తావ్?"

"జి. వొ. కె."

చిన్నపిల్ల గడుసుపిల్లె అనుకున్నాడు.

"జి. వొ. కె. అంటే ఏమిటి?" అంటూ అక్కడ కూర్చున్న పిల్లలు గుసగుసలాడుతున్నారు.

"జి. వొ. కె. అంటే ఏమిటి మాష్టారు?" పైకి లేచి చేతులు కట్టుకొని అడిగాడు ఒక కుర్రాడు.

అమాత్రము తెలియదా? అని ఎగతాళిగా చూస్తోందొక పిల్ల. సన్నగ రివటలా వుంది. పొడుగు ముక్కు, పెద్ద నోరు, చిన్న కళ్ళు కాటుకరేఖలు దిద్దింది. ఆ చూచే విధంలోనే తెలుస్తుంది. ఆ పిల్లకు గర్వం వుందని.

"వెంకటలక్ష్మికి తెలిసినట్లుంది అడుగు" అంది పూజ.

వెంకటలక్ష్మి గబుక్కున చూపు మరల్చుకుంది.

కొంతమందికి తెలియకపోయినా తెలిసినట్లు నటిస్తారు. ధైర్యముగా ఎదుటివైపు చూస్తారు అన్నరు తెలిసినట్లు.

మాష్టరయిన పెదనాన్నకు నవ్వు వచ్చింది. నవ్వుతో పెదాలు కున్నాయి. ఎప్పుడూ సీరియస్‌గా ఆలోచిస్తూనో లేదా ధ్యానంలోనో పెదనాన్న నిశ్శబ్దంగా నవ్వుతూంటే, చూచి సూర్యచంద్ర అక్కడే ని పోయాడు.

"మాష్టారు దగ్గర ఏమి నేర్చుకుంటున్నారు?" ఇన్‌స్పెక్షన్‌కు డి.ఇ.ఓగారి లాగా ప్రశ్నిస్తుంటే, "ఇంగ్లీష్" అన్నాడు గాభరాగా

"ఐసీ" తెలుగు వచ్చేసిందేమిటి, ఇంగ్లీష్ నేర్చుకుంటున్నా బుచ్చిబాబు ఒక సీస పద్యము చెప్పు।"

"వాడికి ఒకటో అరో పద్యము తెలుసుకాని సీస పద్యమంటే వచ్చింది."

"వెంకటలక్ష్మి నీ కొచ్చా?"

"వచ్చు కాని నీవు చెప్పే సీస పద్యం రాదు" అంటూ మూతి వంకరలు తిప్పింది.

"అయితే రాసుకో!" మేక తోకకు తోక మేకకు -తోక- తోక" గబగబా చెబుతూంటే పెదనాన్న ఈసారి పెదాలే కాదు నో విప్పి నవ్వుతూవుంటే సూర్యచంద్ర ఆనందము పట్టలేకపోయాడు.

వంటగదిలో ప్రొద్దున జరిగిన దానికి ఇంత అంత చేసి శరత్ తూవుంటే అంతా పెళ్ళుమని నవ్వారు. ఇక్కడ పెదనాన్న కూడ న పండిస్తూన్న పూజ వైపు చూశాడు.

సూర్యచంద్రను చూచిన పిల్లలు "గుడ్ మార్నింగ్ సా అన్నారు.

తలమీద పెట్టుకున్న అద్దాలు తిరిగి సరిగ్గా పెట్టుకుంటూ, " నేనా మీ తెలుగు మాష్టారు?" అంది పూజ.

తెల్లని జుబ్బా, పైజామా తొడుక్కున్న సూర్యచంద్రను అ నుంచి చూస్తూ.

వెంకటలక్ష్మి పైట సర్దుకుంటూ కులుకుతూ నవ్వింది.

అబ్బాయిలు నవ్వారు. సూర్యచంద్ర నవ్వాడు.

"బ్రహ్మచారి నవ్వుతున్నాడు ఫర్వాలేదు" అనుకుంటూ పూజ



రోనుంచి లేచి పిల్లలు కూర్చున్న చాపమీదుగా వచ్చి వెంకటలక్ష్మి ప్రక్కన కూర్చుంది.

సూర్యచంద్ర పెదనాన్నతో ఆఫీసు విషయాలు మాట్లాడుతున్నాడు. "సాయంకాలం బోర్డు మీటింగ్ వుంది. మరి మీరు రాగలరా?" అని సూర్యచంద్ర అడుగుతున్నాడు.

అంతలో సుడిగాలిలా కొట్టుకువచ్చారు కీర్తి, శరత్‌లు. వాళ్ళవెనుక కబీర్ వున్నాడు.

కీర్తి, శరత్‌లు వస్తూనే సూర్యచంద్రవద్దకు వెళ్ళి, "మన ప్రొగ్రాం ఏమిటి? ఈ రోజు ఎక్కడికి తీసుకుపోతున్నావు?" అంటూ అడిగారు.

"ఈ రోజు మీ మామయ్యకు బోలెడంత పని వుంది. ఇంట్లోనే ఆడుకోండి. సాయంకాలము టవున్ కెల్దాం" అని వాళ్ళకు నచ్చ చెప్పి మెట్లు దిగి పోతూ ఆగి ఇంకా పూజ దగ్గరే కూర్చున్న కబీర్‌ను పిలిచాడు.

పూజ రామచంద్ర వైపు చూచింది. ఆయన అప్పుడే పూజ వయిపు చూశారు సాలోచనగా.

అందరూ వెళ్ళిపోయారు. పూజ ఇంకా అక్కడే కూర్చుంది. పూజ కళ్ళద్దాలుపైకి వచ్చాయి.

"పూజా!" అంటూ పిలిచి తన ప్రక్కన కూచోమన్నాడు.

సూర్యచంద్ర ఖాళీ చేసిన కుర్చీలో కూర్చుంది.

తలపైనున్న అద్దాలు తీసుకుని కళ్ళముందు వుంచుకుని అటు ఇటూ చూస్తూ "ఎవ్వరికోసం ఈ అద్దాలు?" అన్నాడు.

"మీరు చాల తెలివిగలవాళ్ళు తాతగారూ।"

పూజను తమాషాగా చూచి "థాంక్స్।" అన్నారు.

తిరిగి అద్దాలు తీసుకొని జేబులో పెట్టుకుంది.

"ఫన్నీ గర్ల్" అంటూ నవ్వారు.

"దెన్ యు ఆర్ ఆల్ సో మై ఫ్రెండ్।" అంటూ చెయ్యిచాపింది.

ఆప్యాయంగా పూజ చెయ్యి పట్టుకొని వూపాడు రామచంద్ర.

* * *

ప్రొద్దు ఏట వాలింది. ఎండ ఎండబారింది. ప్రొద్దున వెళ్ళిన సూర్య చంద్ర భోజనానికి కూడ రాలేదు. సాయంకాలము టవున్‌కి అంటే కర్నూ లుకు తీసుకెళతానన్నాడు, మరి ఇంత వరకూ రాలేదు. "ఇంకేం వెళతాం" అని అనుకుంది పూజ. కాని నమ్మకంగా వున్నారు కీర్తి,శరత్‌లు.స్నానా చేశారు చకచకాగా డ్రస్ చేసుకున్నారు.

పూజ బెల్ పాంట్ చీజ్ కాటన్ షర్టు వేసుకుంది. ఎప్పుడు పి స్తుందా అని ఎదురుచూస్తూ పోర్టికోలో కూర్చున్నారు.

అంతలో తాతగారు రమ్మంటున్నారని రంగ కబురు తెచ్చింది.

పూజ అటోకరు ఇటోకరు చెయ్యిపట్టుకుని నడిచారు.

ఆ ఇంటి ముందు కారు రెడీగా వుంది. శ్యామలమ్మకు చెప్పి కా దగ్గరకు పరిగెత్తారు. అప్పటికే వెనుకసీట్లో తాతగారు కూర్చున్నాడు.

ప్రొద్దున కావి రంగు పంచలో వున్నారు. ఇప్పుడు ఆయన వే ధారణ పూర్తిగా మారిపోయింది. గ్లాస్కోపంచె మల్లు జుబ్బా, పైన సరి వున్న కండువాలో నిండుగా వున్నారు.

"తాతగారు చాల ట్రీమ్‌గా వున్నారు" అంటూ పలుకరించి ఆయ ప్రక్కన కూర్చుంది. ఈ కారు డ్రయివరుకూడ వేరే, కారు నేరుగా తుం భద్రగట్టు దగ్గరకు వెళ్ళి ఆగింది.

తుంగభద్ర ఆవలిగట్టుకు పోవటానికి పేపర్ మిల్లువాళ్ళ లాం తయారుగా వుంది. ఒడ్డున అరిగెలు హార్బర్‌లో లంగర్లు క్రిందికి దిం ఆగిన ఓడల్లా వున్నాయి. గ్రామస్థులు అరిగెలలో పోతున్నారు. తట్ట వున్న దానిలో చివరిగా అనుకొని గుండ్రంగా కూర్చున్నారు. పదేళ్ళ వాడు గడ వేస్తూ నడుపుతున్నాడు.

పూజ తమాషాగా వున్న అరిగెలను చూస్తూంటే వెదురుతో అ తట్టలకు బర్రె చర్మంవేసికుట్టారని,ఒక్కొక్కటి వెయ్యిరూపాయలు ఖ చేస్తుందని తాతగారు చెప్పారు.

తన ప్రక్కన నిలుచుకొని తను అడగకపోయినా ఆ సంగతిచె



తాత గారి వయిపు కృతజ్ఞతగా చూస్తూ భుజాన్ని అనుకున్నట్లుగా వచ్చి నిలుచుంది.

అప్రయత్నంగానే పూజ భుజంపై చెయ్యి వేసి నడుస్తూ వెళ్ళి లాంచి ఎక్కారు.

తాతగార్కి లాంచీ నడిపే వాళ్ళు,అరిగేలు నడిపే వాళ్ళు దండాలు పెట్టారు.

లాంచీలోకాక అరిగెలో పోవాలని వుంది పూజకు. కాని అడగలేక పోయింది తాత గారిని. అందులో ఎక్కి కూచోవటము ఆయనకు కష్టం. పైగా వారి దుస్తులు నలిగిపోతాయి.

పూజ ఇష్టాన్ని గ్రహించి కూడా ప్రోత్సహించ లేదు. అలా ఎక్కారో లేదో ఇలా వచ్చేసింది ఆవలి ఒడ్డు. కీర్తి,శరత్‌లు ఆగి ఆగక ముందే దూకి, మెట్లెక్కి పోయారు. తాతగారి చెయ్యి పట్టుకొని లాంచీ నుంచి దిగింది. ఎత్తుగా వున్న మెట్లు ఎక్కేటప్పుడు తన భుజం ఆసరాగా ఇచ్చింది. ఏవో కబుర్లు చెప్పుకుంటూ ఎక్కిపోయారు. అప్పుడే కబీరుకారు తెచ్చి గబగబ ఎదురొచ్చాడు.

కాస్త ఆలస్యమైందంటు కారణంచెబుతున్నా, తాతగారువినిపించుకో లేదు. ఆయన చెబుతున్న మాటలు ఆపలేదు.

ఊర్లో బస్టాండు దాటుకొని కొండారెడ్డి బురుజుమీదుగా పోయారు. నడిబొడ్డులో చార్‌మినార్‌లా నిలిచిన ఆ బురుజు ఒక నవాబు తన విజయా నికి గుర్తుగా కట్టాడు.

సూర్యచంద్ర ఆఫీసులో వున్నట్లు చెప్పాడు కబీర్.

"పెదనాన్నగారిని ఆఫీసులో వదిలి, మిమ్మల్ని సినిమాలో వదల మన్నాడు" అంటూ తను కొన్న టిక్కెట్లు జేబులో నుంచి తీసి చూపిం చాడు.

సినిమా అనగానే పిల్లలు మరింతగా సంతోషించారు.

* * *

ఆ రోజుకు పూజ వచ్చి పది రోజులయింది. తూర్పు తెల్లబడింది

పశ్చిమాకాశాన ఇంకా నిలిచిన చంద్రుడుని చూచి "సూర్యుడు సూర్యుడు" అని చూపించి, "ఎంత బాగున్నాడు" అని అంది కీర్తి.

పూజ నవ్వుతూ, సూర్యుడిగా వున్న చంద్రుడు ఇంకా ఇంటి పోలేదు. ఏ భార్య ఇంటికి పోవాలో అని ఆలోచిస్తున్నాడు" అని అంది.

ఆ రోజునించి వారి దగ్గరే పడుకుంటుంది. మూడు మంచాలు ఒక దగ్గరే వేయించాడు సూర్యచంద్ర.

ఫాన్ గాలి వేడిగా వుంటే ఆ మంచాలు కాస్తా గది నుండి బయటి పట్టుకున్నారు. మంచుతో తడిసిన పరకలువల్లగా హాయి గొలుపుతున్నాయి.

మనస్సుకూడా సంతోషంగానేయుంది. ప్రొద్దుట లేస్తూంటె ఇది వరకులా దిగులు లేదు. చెరో ప్రక్క వున్న కీర్తి, శరత్‌లు మనస్సు పూరట కలిగిస్తున్నారు. సొంత తోబుట్టువులుగా తోడుగా ప్రేమగా చూ కుంటున్నారు.

"పూజ,పూజ" అంటూ క్షణంకూడా వదలకుండా వెంట తిరు తున్నారు. తనకు పెట్టకుండా ఏది తినటం లేదు. తోబుట్టువులు లేకపోవట ఎంత కొరతో తెలిసివచ్చింది.

కీర్తి, శరత్‌లు ఒకరినొకరు ఎంతో తోడుగా స్నేహంగా ఉంటారు చెల్లెల్ని కనిపెట్టుకొనే వుంటాడు శరత్. అప్పుడప్పుడు ఆటల్లో ఉడికించి నిజంగా ఏడుపుముఖం పెట్టితేనే సహించలేనట్టు వెంటనే ప్రేమగా మాట్లా డుతూ అడిగింది ఇచ్చేస్తాడు. ఆ అన్నా- చెల్లెళ్ళ ప్రేమ తన నెం ముచ్చట గొలుపుతూంది.

పూజ పెద్దవాళ్ళ ప్రేమకు పాత్రురాలయింది. ఆ ఇంటిలో ఒ వ్యక్తిగా కలసిపోయింది పూజ రాక ఆ ఇంటిలోవారికి సంతోషదాయకంగా వుంది.

బ్రహ్మచారి, స్త్రీద్వేషి_ సూర్యచంద్ర అంటే మొదట్లో భయం వుండేది. ఏ క్షణాన విసుక్కుంటాడో, ఏ సాకుతో బొమ్మంటాడోన మనసు పీకుతుండేది. అతనికి ఆమడ దూరంలో వుండేది. అతని వైపు చూడడానికి కూడా ఇష్టము వుండేది కాదు.

ఆ ఇంటివారిని, ఆ ఇంటిచరిత్ర తెలుసుకొని మెల్లిగా నిట్టూర్చి…



"ఆ ఇంటివారు సహృదయులే కాదు, మంచి వారుకూడా. దేవుని మీద భయభక్తులు కలవారని తెలుసుకుంది. మనస్సులో ఇప్పుడే చింతాలేదు.తనకే …దా రాదు. ఏ మగవాడి తీక్షణ చూపులు కూడా తనను చేరవు. తను నిశ్చింయగా పడుకోవచ్చు. కీర్తి శరత్‌లా ఆడుకోవచ్చు. రేపటి గురించి, చింతలేని పక్షిలా తనూ వుండవచ్చు"అని తెలుసుకుంది.

ఇలా నిశ్చయంగా జీవించి చాల కాలమయింది. ఎవరినయినా నిష్పక్షపాతంగా ప్రేమించగల శ్యామలమ్మ దగ్గర మరోసారి అమ్మప్రేమ దొరికింది. తాతగారికి తనంటే ఇష్టం. అదిచాలు!

సూర్యచంద్ర ఆ పెద్దవాళ్ళని కాదని ఏ పని చేయడు. స్త్రీ ద్వేషి అయినా అతని ముందు ఒక స్త్రీ నిశ్చింతగా తిరుగగలదు. చూపులలోగాని, మనస్సులోగాని ఒక ఆడదాన్ని మలిన పరచడని సూక్ష్మగ్రాహి అయిన పూజ గ్రహించింది. అతనంటే గౌరవం కలిగింది.

స్వతహాగా అల్లరిపిల్ల అయిన పూజకు సూర్యచంద్రను వుడికించాలనిపించేది. బావను మరదలు ఆటపట్టించినట్లు పట్టించాలనుకొనేది. సూర్యచంద్ర వునికినే పట్టించుకోనట్లు వదిలేస్తే బాగుంటుందనిపిస్తుంది.

అలా వెల్లకిలా పడుకొని ఆకాశంలోకి చూస్తూ ఆలోచిస్తున్న పూజ ప్రక్కన చేరారు కీర్తి, శరత్‌లు. వాళ్ళ కళ్ళు చురుగ్గా వున్నాయి. ముఖం సంతోషంగా విప్పారింది. పెదవులు కొంటెగా నవ్వుతున్నాయి. వాళ్ళ చేతుల్లో మామిడికాయలు, జామకాయలు వున్నాయి.

మెల్లిగా తన దిండు క్రిందనుంచి తనుకోసివుంచిన మునక్కాడలు, కరివేపాకు తీసి చూపించింది.

"పూజా! యు ఆర్ గ్రేట్" అంటూ అరిచాడు శరత్.

శరత్ చేతికి ఒక మునక్కాడ, కీర్తి చేతికి ఒక మునక్కాడ ఇచ్చి తను ఒకటి పట్టుకొని కత్తిలాగా ఝళిపించింది. ముగ్గురూకలిపి కత్తియుద్ధం చేయసాగారు. శరత్ హుషారుగా మంచం మీదనుంచి క్రిందికి "హేయ్" అని దుకాడు.

కీర్తి, శరత్‌లు ఒక ప్రక్కన చేరారు. వారిద్దరితో తన మునక్కాడను కలుపుతుంది.

మంచంమీద మోకాళ్ళపై కూర్చొని క్రింద నిలుచున్న హోరాహోరీగా పోరాడుతున్న సమయంలో, తన మునక్కాడ పోయింది. అది విసిరేసి ఓడిపోయినట్లు చేతులు పైకెత్తింది. శరత్ కొడను పూజ గుండెలపై పెట్టాడు. పూజ వెనక్కి పడిపోయింది.

వాళ్ళ మధ్య జరిగిన యుద్ధములో వాళ్ళు పెట్టిన కేకలకు, అరు నవ్వులకు ఆ ప్రదేశము మారు మ్రోగిపోయింది. "అప్పుడే తెల్లవారి అన్నట్లుగా సూర్యచంద్రలేచి ఆ యుద్ధ దృశ్యాన్ని తిలకించాడు. నాన్నను పిలిచి చూపించాడు.

"బాబోయ్! రౌడిపిల్ల" అన్నాడు.

పెద్దనాన్న నవ్వుకుంటూ వెళ్ళాడు.

* *

కీర్తి శరత్‌లకు అన్నీ వున్నాయి. దేనికి కొరత లేదు. ఆడింది ఆట, పాడింది పాట. అయినా వారికి తృప్తిలేదు, శాంతిలేదు, ఏదో కావాలి? మరేదో కావాలి. దాహం తీరని పాంథుడిలా వారెందుకు అలా వుంటారో పూజకు తెలిసింది. వారికిఅమ్మకావాలి, వారికి తృప్తి.

ఇప్పుడు పూజతో మనస్సు విప్పి ఏ మాటైనా చెప్పుకుంటారు ముగ్గురూ ఎన్నో విషయాలు. మాట్లాడుకుంటారు.

"శరత్! నాతో పోల్చుకుంటే మీరెంతో అదృష్టవంతులు. అందరూ వున్నారు. నాకు చూడు అమ్మా, నాన్న, తోబుట్టువులు లేరు. నేను ఇక్కడ నుంచి ఎక్కడికి వెళ్ళాలి? గాయత్రి ఆంటీకి వుండటం ఇష్టం లేదు. ఇష్టంలేని వారి ఇంటికి పోవాలంటే ఎంత వుంటుందో తెలుసా?"

పూజకు అమ్మలేదు. వారి అమ్మ బ్రతికే వుంది.

"పూజా! అమ్మని ఒకసారి చూడాలనిపిస్తుంది." పూజవడిలో పోయి ఆశగా చూస్తూ అన్నాడు శరత్.

"మీ అమ్మ తప్పక వస్తుంది-మిమ్మల్ని చూస్తానికి. మీకు కొత్త వస్తువులు, బొమ్మలు తెస్తుంది."



"మాకేం వద్దు! అమ్మవస్తే చాలు!" చిన్నగొంతుతో పలికింది కీర్తి.

ఆ చిన్నారి ముద్దు ముఖాన్ని చూస్తూ కరిగిపోయి తెలియని వేశంలో "నేనే మీ అమ్మని అనుకోండి" అంది.

"నీవు మా అమ్మవికాదు పూజా! నీవే మా అమ్మవైతే మమ్మల్ని వదలి వెళ్ళిపోవు. ఎన్ని కష్టాలు వచ్చినా మా దగ్గరే వుంటావు. పెళ్ళి చేసుకోవు" అన్నాడు.

శరత్ మాటలకి మనస్సు కదిలిపోయి కళ్ళల్లో నీరు వుబికివచ్చింది. ప్రయత్నంగా చేతులు చాపింది. ఆ చేతుల్లోకి ఇద్దరూ వచ్చి పూజకు కరుపోయారు.

* o *

ఆ సాయంకాలం వెంకటలక్ష్మి పూజను, కీర్తి, శరత్‌లను ఇంటికి దుకు వచ్చింది. ఎంతో మర్యాద చేసింది. వారికెంత ఆస్తి వుందో పూజకు చెప్పింది. పాత బంగారం ఎంత వుందో చెప్తూ "నా పెళ్ళినాటికి కొత్త డిజైన్లు వస్తే ఆ ఫాషన్‌లో చేయించుకుంటాను" అంది.

"డాక్టరు చదవవా?"

"మంచి సంబంధం వస్తే చదువు ఎందుకు?"

"మంచి సంబంధం అంటే మా సూర్యచంద్ర లాంటివారు."

"అరే! నీకెలా తెలుసు?" అన్నట్లుగా చూసి సిగ్గుగా నవ్వింది.

"బైదిబై - కట్నం ఎంతలో వున్నారు."

"యూభైవేలు- నాకిష్టమైతే ఎంతయినా సరే!"

సూర్యచంద్ర అయితే ఎంతయినా ఇచ్చి కొనుక్కుంటుందన్నమాట! పూజ వుల వేసి కన్నులు ఎగురవేసింది. సూర్యచంద్రపై చాల ప్రేమలో వుందన్నమాట!

అంతలో కారు హారన్ వినిపించింది. రోడ్డుకు ఆవైపున కారు వుంది. కీర్తి, శరత్‌లు 'హాయ్' అంటూ పరుగెత్తారు. సూర్యచంద్రను ఏ వేళలో చూచినా వారికి ఇష్టమే. వారికి అత్యంత ప్రేమ పాత్రుడు.

వెంకటలక్ష్మి పూజ భుజంపై చేయివేసి కారుదాక వచ్చింది.

"వెంకటలక్ష్మి! మా గురువు కోపంగా చూస్తున్నాడు. వెళ్ళొస్తా! మీ

ఇల్లు బాగుంది. మీ పొలం బాగుంది. మీ టిఫిన్ బాగుంది. నీవు దా… థ్యాంక్స్!" అని చెప్పి వచ్చి వెనుక సీట్లో కూర్చుంది పూజ.

వెంకటలక్ష్మి పైట సర్దుకుంటూ సూర్యచంద్రనే చూస్తుంది.

"కప్పుకునేటంతగా నా కక్కడ ఏమి కనిపించలేదు" సూర్య… వినపడేలా అంది పూజ.

"మైగాడ్!" అనుకుంటూ అద్దంలోనుంచి పూజను చూశాడు.

వెంకటలక్ష్మి కనపడేవరకు చెయ్యి వూపింది పూజ.

* * *

పూజ హోల్డాల్లో కనుపించిన ఎనిడ్ బ్లిటన్ పుస్తకం కోసం … శరత్‌లు "నా కంటే, నాకు" అని తగవులు వేసుకుంటూ లాక్కు…న్నారు.

ఎనిడ్ బ్లిటన్ పుస్తకాలు పిల్లలందరికీ ఇష్టమే! ఆ వయస్సులో … ఇష్టంగా తనూ చదివింది.

ఎనిడ్ బ్లిటన్ టీచర్. అందుకే పిల్లల మనస్తత్వాన్ని అం… అర్థం చేసుకుని వ్రాయ గలిగింది.

షుమారు 400 పుస్తకాలు ప్రచురించినదని విని ఆశ్చర్యపో… ప్రపంచంలో అందరి బాలల మనస్సును ఆకట్టుకున్న ఆ రచయిత్రి … రాలు. పది సంవత్సరాల క్రితమే చనిపోయినదని విని ఎంతో దుఃఖి… స్వంతవాళ్ళు పోయినట్లు బాధ పడింది.

"లేడీస్ ఫస్ట్ మై బాయ్" అంటూ ఆ పుస్తకం కీర్తికిచ్చింది. … బుంగమూతి పెట్టి అలిగినట్లు వుంటే "శరత్ నా దగ్గర 60 పుస్తకాలున్నా… జాగ్రత్తగా దాచాను. అవన్నీ నీకే!"

"పూజా! ఎక్కడ వున్నాయ్?"

"హైదరాబాదులో నా గదిలో చెక్క పెట్టెలో వున్నాయి. ఇటు… రయినా వస్తూంటే పంపమని ఆంటీకి వ్రాద్దాము."

"ఓ.కె" అంటూ వెళ్ళి శరత్ బల్లపై వున్న నోట్ బుక్‌లో బొమ్మ వేసి దాని క్రింద కీర్తి అని వ్రాసి, పూజకు చూపించాడు.

వారిద్దరు నవ్వుకోవటం చూచి కీర్తి ఆ పుస్తకాన్ని లాక్కొని…



కోపంతో ఆ పుస్తకాన్ని చింపేసింది. చింపుతూ — "నీవు గాడిదవు" అని తిడుతున్న సమయంలో సూర్యచంద్ర లోపలికి వచ్చాడు.

చెల్లాచెదరయిన కాయితాలను చూశాడు.

"కీర్తికి అంత కోపం తెచ్చిన విషయమేమిటి?" అంటూ చింపుతున్న పుస్తకాన్ని తీసుకుని కీర్తిని ఎత్తుకున్నాడు.

"నేను పిల్లి నంట."

"నీవు పిల్లివి కాదురా- పులి పిల్లవి! పాపం! పుస్తకం ఏమి చేసింది? నీవు చింపేసిన ఈ కాయితాల వెనుక ఎంత కథ వుందో తెలుసా?

"నీవు చింపిన కాయితాన్ని కర్రనుండి ఎలా తయ్యారు చేస్తారో- పేపర్ మిల్‌కి వెళ్ళి చూడు" అని కీర్తి నుదుటిపై ముద్దు పెట్టుకున్నాడు.

సంధ్య చిక్కపడుతుండగా లైట్‌లు వెలిగాయి. దూరాన లైట్ల కాంతిలో పేపర్ మిల్ అలకాపురిలా వెలిగిపోతుంది.

భోజనాలకి అందరూ కూర్చున్నారు. కబీర్ కూడా వచ్చి కలుసుకున్నాడు. పెదనాన్న రాత్రిళ్ళు భోజనం చేయకపోయినా, పిల్లలతో గడపాలని క్రిందికి దిగి వస్తున్నారు.

శరత్ మామయ్య గొప్ప తనాన్ని గురించి కబుర్లు చెప్తుంటే వూకొట్టుతున్న పూజ, "స్విజర్‌లాండ్ చూశావా మీ మామయ్య?" అని అడిగింది.

"ఆ! ఆ దేశం చాలా శుభ్రంగా వుంటుందట. ఆ దేశ శుభ్రతను భరించలేక మన ఇండియన్ ఇంగ్లడ్‌కు వెళ్ళి తేలిగ్గా గాలి పీల్చుకున్నాడట!" అన్నాడు శరత్.

"సలిల నిధిని చూశారా?"

"మామయ్యా! సలిల నిధిని చూశారుగా?" మామయ్య చూసేవుంటా రన్న నమ్మకంతో అడిగాడు శరత్.

నోటిదాక వెళ్ళిన చెయ్యి ఆగిపోగా ఆశ్చర్యంగా పూజ వైపు చూశాడు సూర్యచంద్ర.

రోజా రంగులో వున్న నాలుక ఆ ప్రక్కనుంచి ఈ ప్రక్క త్రిప్పుతూ కూర వడ్డించుకుంటుంది పూజ.

"సలిల నిధి ఏ ఖండంలో వుంది?" కబీర్ సాంబారన్నం జుర్రుకు అన్నాడు.

శరత్ ఇంకా సూర్యచంద్ర వైపు చూస్తున్నాడు. సూర్యచం పూజపై అకారణమయిన కోపం వచ్చింది.

"పిల్లలు ఇదివరకు క్షణం కూడా వదలి వుండేవారు కాదు.

"మామయ్యా! మామయ్యా!" అంటూ వెంబడి తిరిగేవారు. ఇప్ప ఈ రాక్షసితోనే వుంటున్నారు. తనే వారిని వెతుక్కుంటూ పో వస్తుంది. పొలాలు- తోటల వెంట తిప్పుతుంది. పైగా తనంటే లేదు. తననే ఆటలు పట్టిస్తుంది." చుర చుర మంటుంది కోపం.

పెదనాన్న వైపు చూశాడు సూర్యచంద్ర. ఆయన ముఖం నవ్వు విచ్చుకుంది. పూజ కూడా పెదనాన్న వైపు చూసింది- చెప్పద్దు అన్న

"పూజా! మా బాస్ చూసినట్లు లేదు." అన్నాడు జుర్రుతూ

"తెలుస్తూనే వుంది గురూ! నీవు అలా జుర్రటం ఆపుచేస్తావా"

పెదనాన్న అతిహాసం చేశారు. ఇన్నాళ్ళు అలా శబ్దం తింటున్న కబీర్‌కి ఎవ్వరూ చెప్పలేకపోయారు. పెరుగన్నం జుర్రుతు కాఫీ గుటుక్కు- గుటుక్కుమని తాగుతున్నా, "అలా చేయకూడదు" ముఖాన్నే చెప్పలేకపోయారు.

"అలాగే" అంటూ ప్లేటు ఎత్తి పట్టుకున్నాడు.

"మామయ్యా! సలిల నిధి...."

"ఆ తాటకిచూసిందేమో అడుగు!" కచ్చగా అన్నాడు సూర్యచం

పూజ సన్నగా నవ్వింది. "సలిలనిధి కబీర్‌కూడ చూశాడు" అ

"నేనా?" ఆనందపడిపోతూ అడిగాడు కబీర్.

"సలిలనిధి అంటే సముద్రం!"

ఆనందంగా అందరూ నవ్వుతుంటే సూర్యచంద్ర కినుకగా నాన్న వైపు చూశాడు.

మగవాళ్ళందరూ భోజనం ముగించిలేచారు. వెన్నముద్ద తెచ్చి



గిన్నెలో వేస్తూ "తాటికి అన్నందుకు కోపం తెచ్చుకోకు పూజా! ఇంత వరకూ ఎవ్వరు ఆటలు పట్టించలేదువాణ్ణి." అంది శ్యామలమ్మ.

"తాటకి అంటే నాకేం కోపంలేదు. పైగా సంతోషం. అసలు తాటకి చాలా అందగత్తె...." నోరంతా విప్పి హాయిగా నవ్వుతూ అలా ద్వారం వైపు చూసింది. ద్వారంలో సూర్యచంద్ర నిలబడి వున్నాడు. అతని కళ్ళు మెరుస్తున్నాయి.

'రాక్షసి' అన్నందుకు సారీ చెప్పటానికి వచ్చాడు. ఇప్పుడు ఆ అవసరం లేకపోయింది.

ఆ రోజునుంచి సూర్యచంద్ర అందరితోపాటు పూజచెప్పే జోక్స్‌కు నవ్వుతూ ఫ్రీగా వుంటూ పూజ సమక్షంలో రిలాక్స్ అవుతున్నాడు.

కబీర్‌ని తమాషా చేసినా, వుడికించినా ఏమి అనుకోడు. అన్నిటికీ ఆనందిస్తున్నాడు. ఇలాటి వ్యక్తి చాలా సులభంగా నిశ్చింతగా జీవితాన్ని గడిపేస్తాడు అని అనుకుంది పూజ.

పిల్లలతో తను మాటిమాటికీ వెంటబడిపోక సమయాను కూలంగా తప్పించుకునేది. ఆ సమయాల్లో శ్యామలమ్మతో గడిపేది. వంట చేస్తూంటే అవసరమైనపుడు పని అందుకుంటూ శ్యామలమ్మ చెప్పే మాటలు వింటూ గాయత్రి ఆంటీ విషయాలు చెప్పుతూ నవ్వించేది.

రంగాకి తలదువ్వకోవటం, కాటుక, బొట్టు-ఫాషన్‌గా పెట్టుకోవటం- నేర్పింది. చీరకట్టుకోవటం పైటలేసుకోవటం నేర్పింది.

*        *        *

పెళ్ళిళ్ళ సీజను. ఎక్కడో ఒక చోటనుంచి మంగళ వాయిద్యాలు వినవస్తూనే వున్నాయి. ఎవ్వరో ఒకరు శుభలేఖలు ఇచ్చి స్వయంగా ఆహ్వానించి వెళుతున్నారు.

"పూజా! మనకి కూడ పెళ్ళిళ్ళు జరిగితేబాగుంటుంది కదూ?" బ్రేవ్ మరి తేనుస్తూ లోపలికి వచ్చిన కబీర్, "కీర్తి! నీ కెలాటి పెళ్ళి కొడుకు కావాలి?" అన్నాడు.

క్షణం ఆలోచించి, "మామయ్య"లాంటి పెళ్ళికొడుకు కావాలి!" ముద్దు ముద్దుగా చెప్పింది.

శ్యామలమ్మ లోలెడంత సంతోషపడుతూ, "నా బంగారు తల్లి అంటూ బుగ్గలు నిమిరి ముద్దుపెటుకుంది.

"ఛ! ఛ! నేనలాంటి వాడిని పెళ్ళి చేసుకోను." పూజ అంది.

"మా బాస్‌కి ఏమి వంక వుంది. నాకు తెలియక అడుగుతా అన్నాడు కబీర్.

"పెట్టాలేగాని ఆ శ్రీరామ చంద్రుడికే ఉన్నాయి. ఇక మీ సంగతోలెక్క!"

"అంత కంటే మంచి మొగుడు నీకు దొరుకుతాడా కావాలన్నా జిల్లమీద దరువు వేస్తూ అన్నాడు కబీర్.

"కోపిష్టి-దుర్వాస మహర్షి! గుర్రుమంటూ వుంటారు. అ మాట విని పెళ్ళిచేసుకుంటే బాగుపడతారు. కొన్నిరోజులు పోతే ఆ వె లక్ష్మి కూడ దొరకదని చెప్పు!" పూజ మాటలకు శ్యామలమ్మ మనసా నవ్వుకుంటుంది.

సూర్యచంద్ర ఎప్పుడు వచ్చాడోగాని ద్వారబంధాన్ని పట్టు నేరుగా పూజను చూస్తున్నాడు.

అలా చూస్తున్న సూర్యచంద్రను చూస్తే నిజంగానే భయం వే పూజకు.

"పూజా! భోజనం ముగించిరా!" అని చెప్పి వెళ్లాడు.

పూజకు సూర్యచంద్ర గదికి వెళుతూంటే ప్రిన్సిపాల్ గదికి వె న్నట్లనిపించింది.

బెరుకుగా కర్టెన్ తొలగించుకుని మెల్లిగా తొంగిచూచింది.

"కమాన్" మాష్టారిలా పిలిచాడు సూర్యచంద్ర.

లోపలికి వెళ్ళింది. ఆగది చల్లగా వుంది. గదిని సగం ఆక్ర కున్న మంచం.ఆదుప్పట్లు-మెత్తటి దిండ్లు చూసానికే గొప్పగా వుంది.

గది గోడలు-కర్టెన్లు నీలంగా వున్నాయి. ఆకాశం కరిగి ఆ గ పడిందా! అన్నట్లుగా నీలంగా కంటికి చల్లగా ఉంది. గోడవారగా పొ సోఫాలు, కుర్చీలు, ఖరీదైన కార్పెట్ కాలికి మెత్తగా తగులుతుంది.



సోఫాలో కూర్చుని వున్నాడు సూర్యచంద్ర. చేతిలో నవల ఉంది. సోఫాకు ఆనుకుని నిల్చున్న పూజను చూశాడు.

ఎర్రటి డైనమ్ పాంటు, మోచేతుల వరకు మడిచిన తెల్లచొక్కా టక్ చేసింది. పొట్టి జడలు, ముఖాన్ని ఆక్రమించుకున్న గుడ్లగూబ కళ్ళు లాంటి కళ్ళద్దాలు.

పూజ నిలుచున్న తీరు చూస్తూంటే నవ్వు వస్తుంది. ఆ అమ్మాయి మీద అంతకు ముందున్న కోపం ఎగిరి పోయింది. కోపంతెచ్చుకుందామన్నా రావటంలేదు.

"ఈ బఫూన్ వేషం ఫాషనా? నీ వయస్సెంత!" ఇంగ్లీష్‌లో అడిగాడు.

"ఇందుకా పిలిచింది!"

"కాదు. నన్ను తిట్టినందుకు తందామని!"

"నేను తిట్టానా? ఎప్పుడు!"

"కోపిష్టి-దుర్వాసుడు అని తిట్టలేదూ?"

"తిట్టడంకాదు నా అభిప్రాయం...."

"ఓహో! అలాగా చిన్నా-పెద్దాలేదు. నన్ను పేరుపెట్టి పిలుస్తావేం? నీ మేనర్స్ మర్చిపోతున్నావ్."

"పబ్లిక్ ఫిగర్‌కి ప్రత్యేకమైన గౌరవం వుండదు. దేవుడ్ని-వారు-వీరు అని గౌరవిస్తామా?"

పూజ ప్లేటు మార్చి దేవుడితో పోల్చేసింది.

"వెంకటలక్ష్మి అంటున్నావ్ ఏమిటి?"

"ఆఁ అదికాదు మామయ్యా!

"మామయ్యా!" కళ్ళు పెద్దవి చేసి చూశాడు.

"అదే పెద్దా-చిన్న లేదు-పేరు పెట్టి పిలవొద్దన్నారుగా. భయపడకండి-నా వయస్సు పన్నెండే" అంటూ ముందుకు వచ్చి ఎదురుగా సోఫాలో కూర్చుంది.

"సూర్యచంద్రా! సారీ మామయ్యా! నన్ను చూసి మీరేం భయపడకండి. వెంకటలక్ష్మిలా ప్రేమించను. పెళ్ళిచేసుకోమన్నా చేసుకోను ప్రామిస్!

నాకూ పెళ్ళంటే ఇష్టంలేదు. మగవాళ్ళంటే అసహ్యం. కనుక మనిద్దు స్నేహితులం. మీకేం డేంజర్ లేదు నా నుంచి. నన్ను కీర్తి, శరత్‌లా అను కోండి. నేను ఇక్కడ సంతోషంగా వున్నాను. నన్ను ఇక్కడ నుం పంపేయకండి!"

పూజ గబగబా మనస్సులో మాట చెప్పేసింది.

పూజ మాటలకు ఆశ్చర్యపోయి సోఫాకి అతుక్కుపోయిన్న కూర్చున్నాడు. 'మైగాడ్' అన్నట్లు చూస్తున్నాడు.

"నేను నిన్ను పంపించేస్తానని ఎందుకు అనుకున్నావ్?"

"మిమ్మల్ని చూస్తే అలా అనిపించింది"

"అల్లరి చేయక బుద్ధిగా వుండు." ఇంకేమి చెప్పాలో తెలియక అల అని పొమ్మన్నట్లుగా తలవూపాడు.

"థాంక్ యూ" అని వచ్చేసింది.

గది బయట కీర్తి, శరత్‌లు కాచుకుని వున్నారు.

"మామయ్య తిట్టారా?" ఒక్కసారే అడిగాడు.

"లేదు!"

"మామయ్య బంగారు. ఏమీ అనరు!" అని కీర్తి అంది.

"పూజా! నీవు ఎప్పుడు మా దగ్గరే వుండాలి. ఎక్కడికి పో డదు." శరత్ పూజ చెయ్యి పట్టుకున్నాడు. వారిద్దరి భుజాలపై చెయ్యే పోతున్న పూజను సూర్యచంద్ర సాలోచనగా చూశాడు.

*    *    *

పన్నెండు గంటలైంది.

సరిగ్గా ఆ సమయంలో ప్రక్కింటి పరశురాముడు భోజనాని కూర్చుంటాడు.

శాస్త్రోక్తంగా అన్ని వడ్డించుకుని, పడుచుపెళ్ళాం వింజామర విసురుతూంటే 45 నిముషాల్లో తిని బ్రేవ్‌మనితేన్చి చెయ్యికడుక్కుంటాడు.

అతని ఎంగిలి పళ్ళెంలో మిగిలిన పదార్థాలు పెట్టుకుని మంగ తాయారు భోజనం కానిస్తుంది.

తనకు తెలియకుండా మరింకేమి దాచుకుందో, నెయ్యి ఎక్కు



వేసుకుంటుందేమో, వుప్పుకారం-కొవ్వు పదార్థాలు తక్కువ తింటే మంచి దని చెప్పుతూ దగ్గరే కూచుంటాడు పరశురాముడు.

ఆ సమయం కొరకే పూజవాళ్ళు కనిపెట్టుకుని వుంటారు. తీరిగ్గా ఆ ప్రక్కకు వెళ్ళి కావలసిన కాయలు కోసుకుని వస్తూంది. పిల్లలని కాపలా పెట్టి, ప్రహరి మీదుగ చెట్టుఎక్కి ఆ చెట్టునుంచి, వారిపెరడులోకి దిగి ఏ చెట్టు కాయలుకావాలో ఆ చెట్టు ఎక్కి కాయలు కోసుకుని వస్తుంది.

ఎప్పటిలా కాయలు కోసుకుని ప్రహరి దగ్గరి చెట్టు ఎక్కేటప్పుడు ఒక కుక్క వచ్చి ఎగిరి పూజపాంటు పట్టుకుంది. ఒక్క నిముషం బిత్తర పోయింది పూజ.

కీర్తి శరత్‌లు బిగుసుకుపోయి నిలుచున్నారు.

కుక్క "కుయ్—కుయ్" మంటుంది. లోపల వాళ్ళు వస్తారే మోనని చూచింది. ఎవ్వరూ రాలేదు. లోపలనుంచి కొత్త కంఠాలు వినిపిస్తు న్నాయి.

పరశురాముడి కొడుకు - కోడలు వచ్చారనీ, వారికి ఈ కుక్కపిల్ల వుందనీ పూజకు తెలియదు.

"ఈ ఇంటికి చుట్టాలు ఎప్పుడు వచ్చారు?" అనుకుంటూ కాలు విది లించింది. ఆ కుక్క పట్టు విడువలేదు. పైకెత్తితే పాంటుతో పాటు లేస్తుంది.

పూజ మరోక్షణం వృథా చేయక జేబులో కాయలు చొక్కా లోప లికి వేసుకుని పాంటు విప్పి జార్చేసింది.

కుక్క దొంగని పట్టుకున్నంత సంతోషంగా పాంటును ఈడ్చుకు పోతుంటే పాంటులేని పూజ కోతిలా గోడ ఎక్కి పిట్టగోడమీదనుంచి ఇవ తలకి వచ్చేసింది.

"అమ్మయ్య!" గుండెమీద చెయ్యి వేసుకుని శరత్, కీర్తుల కోసం చూచింది. దరిదాపుల్లో లేరు.

గదిలోకి పరుగెత్తి తలుపులు మూసి ఇటు తిరిగింది. అంతే! శిలా ప్రతిమయిపోయింది.

జేబుల్లో చేతులు పెట్టుకుని నిప్పులు గ్రక్కుతూ చూస్తున్నా సూర్యచంద్ర.

మోకాళ్ళకిపైన షర్టు నలిగిపోయింది. కాళ్ళు గీచుకుపోయి ఎర్ర చారలు పడ్డాయి.

కోపంగా ముందుకు వస్తున్న సూర్యచంద్రను చూచి అప్రయత్న ముగా చిన్న కేక వేసి పక్కకు జరిగింది. జరగడంలో అడ్డంవున్న మం పై తూలి పడిపోయింది.

పూజ అనుకున్నట్లు సూర్యచంద్ర కొట్టలేదు. కాని గట్టిగా కా పట్టుకుని గీచుకుపోయిన దగ్గర చూస్తున్నాడు. పాదంపై కుక్క పంటి గా చూసి పంటి బిగువున తిట్టాడు. తిడుతూ అయొడిన్ సీసా దూది తె మోకాళ్ళపై కూర్చుని శుభ్రంచేసి అయొడిన్ అద్దాడు.

మంట పుడుతున్నా నోరు మెదప లేదు. భయపడి, వూపిరి బిగ అలాగే పడుకుంది.

"పూజా! దొంగతనం చేస్తూ పట్టుబడితే మా వూర్లో ఏం చేస్తా తెలుసా? చెట్టుకు కట్టేసి చావగొట్టుతారు. జాగ్రత్త! మరోసారి చేస్తూ కంటబడితే ఆ శాస్తే జరుగుతుంది. జ్ఞాపకం పెట్టుకో!"

ఒకటి-రెండు-మూడు నిముషాల తర్వాత కళ్ళు విప్పి చూచి సూర్యచంద్ర వెళ్ళిపోయాడు.

బాత్‌రూంలోకి వెళ్ళి ముఖం కడుక్కుని పాంటు వేసుకుని ప దిండులో ముఖం దూర్చి పడుకుంది.

సూర్యచంద్రను చూచి పారిపోయిన కీర్తి, శరత్‌లు కుందేళ్ళ మెత్తగా వచ్చి పక్కన చేరారు.

"ఏడుస్తుందా?" చిన్న కంఠంతో అంది కీర్తి. "మామ కొట్టాడా?"

"నీవేగా మామిడికాయలు తినాలని వుందని చెప్పావ్!" శరత్,కీ పైన కోపం చేసుకున్నాడు.

పూజ తలపై చెయ్యి వేసి, "పూజా!" అని పిలిదుచా.

వారి చర్యకు నవ్వు వచ్చి నవ్వేస్తూ వెల్లకిలా పడుకుంది.



కీర్తి, శరత్‌లు సంతోషంగా పూజపై పడ్డారు. "పూజా! ఆ కుక్క నిన్ను పట్టుకుంటే ఎంత భయం వేసిందని? గన్ వుంటే కాల్చేసేవాడిని."

"పాపం! అది చిన్న బొచ్చు కుక్క, నల్లటి గోళీలాంటి కళ్ళతో పైకి వస్తూంటే నవ్వు వచ్చింది."

"పూజా! నీవు చాలా క్లెవర్‌పని చేశావు. పాంటు విప్పేసి తప్పించు కున్నావు. స్పై మూవీ చూస్తున్నట్లుంది."

పూజ వైపు హీరో వర్‌షిప్‌లో చూస్తూ అన్నాడు.

పూజ చిటికె వేస్తూ, "అల్‌షేషన్నే మచ్చిక చేశా, ఈ బొచ్చు కుక్క ఒక లెక్కా!" అంది వారిని మరీ హుషార్ చేస్తూ.

అంతలో రంగ "పూజా! పూజమ్మా! ఇది మీ లాగేనా?" అంటూ పాంటును పట్టుకొచ్చింది.

పిల్లలకి సైగ చేసింది. "ఏదీ ఇదా? ఆ గోడమీద ఆరవేశాను అటు పడిందా?"

కీర్తి నోరు మూసుకుని నవ్వుతూ "కుయ్-కుయ్" మంది కుక్క పిల్లాగ.

"అరె! మాయదారి కుక్క- బంగారం లాంటి లాగును చింపేసింది గదా!" రంగ బాధ పడిపోతూ, "భోజనానికి శ్యామలమ్మగారు రమ్మంటు న్నారు" అని చెప్పి వెళ్ళింది.

భోజనాల దగ్గర సూర్యచంద్ర వుంటాడని బెరుకుగా వచ్చింది.

భోజనం ముగించి పోతున్న సూర్యచంద్ర "శరత్! భోజనం చేసిరా నిన్ను హైదరాబాదు తీసుకు వెళతాను" అంటూ వెళ్ళాడు.

"అమ్మమ్మా! దేనికి?"

"మీ అల్లరి ఎక్కువైందట" అంది శ్యామలమ్మ.

"కీర్తి! నీవు పోతావా" అడిగింది పూజ.

"వుహూ! నీ దగ్గరే వుంటా" అంది కీర్తి.

శరత్ పూజ వైపు చూశాడు.

"వెళ్ళిరా! నీవు వచ్చే వరకూ మేము రెస్ట్ తీసుకుంటాం" అ
పూజ.

రాత్రి పదకొండు గంటలు దాటి వుంటుంది. అంతవరకు అంజ
దేవి పరిష్వంగనంలో ఇహపరలోకాలు మరచిన వాయుదేవుడు మత్తు
కళ్ళు తెరిచాడు.

గాలి లేక చెట్లు-చేమలు స్థంభించిపోయాయి. నిద్రపట్టని మనుష్యు
తిట్టుకుంటున్నారు. విసుక్కుంటున్నారు. అవి విన్నట్లుంది, అంజనాదే
బిగి కౌగిలి సడలించింది.

పుట్టలు - కొండలు - కోనల్ని పరామర్శించుకుంటూ భువికి ది
వచ్చాడు వాయుదేవుడు.

భూదేవి చల్లబడింది. ప్రకృతి సేదతీరింది. రాత్రి మత్తులో మునిగిం

ఆ సమయాన సూర్యచంద్ర హైదరాబాదునుంచి వచ్చి నేరుగా త
గదికి వెళ్లాడు.

గది చల్లగా వుంది. డిమ్‌లైటు వెలుగులో తన పడకపై ఎవ్వ
పడుకుని వుండటం చూశాడు.

ఒక ప్రక్క కీర్తి- నోట్లో వేలుపెట్టుకుని నిశ్చింతంగా నిద్రపోతు
ఆ ముఖం ప్రశాంతంగా, నిర్మలంగా వుంది.

మరో ప్రక్క అంతే ప్రశాంతంగా నిర్మలంగ చల్లని గదిలో
నిద్ర పోతుంది పూజ.

పూజ తను తలచినట్లు చిన్నపిల్ల కాదు. ఈ పూజ కొత్తగా వి
యవ్వనంలో వున్న పరిపూర్ణ యువతి తనను తన వాళ్ళను మోసం చేసి
వచ్చి దగాకోరు. ఎంత అమాయకంగా నిద్రపోతుంది! నల్లని వెంట్రు
దిండు మీద పరచుకుని వున్నాయి.

ఎత్తయిన వక్షం ఉచ్ఛ్వ నిశ్వాసాలతో పైకి క్రిందకి కదులుతూ

చొక్కా బటన్ పెట్టుకోలేదు మెడ మీద నుంచి క్రిందికి వెన్నె
పరచినట్లుంది.

లుంగీ కట్టింది. కాళ్ళమీద గీచుకుపోయినగాట్లు కనుపిస్తున్నాయి.

మగవాడైన సూర్యచంద్ర చూపులు ఆ అందాలను స్పర్శిస్తున్నా



చీకట్లో స్త్రీని చూస్తున్నాడు. అందమైన యువతిని చూస్తున్నాడు. వింతయిన
భావం జరజరమని శరీరమంతా ప్రాకుతుంది. రక్తం వేడిగా వురకలు
వేస్తుంది. గుండెవేగంగా కొట్టుకుంటుంది.

తనను భావనకు లోనుచేసిన పూజమీద కోపం రగులుకుంది. పళ్ళు
బిగువున తిట్టుతూ చెయ్యి పట్టుకుని పైకిలేపాడు రఫ్‌గా.

కలతలేని నిద్రలోవున్న పూజకళ్ళు విప్పింది. ఆ కనుదోయి నిద్రా
భారంతో కెంపుల్లా వున్నాయి. వింతగా చూస్తున్నాయి. చూస్తున్న దానిని
గుర్తించేస్థితిలో లేదు. తల వాలి పోతున్నది.

పూజ ఆ రోజు సూర్యచంద్ర వెళ్ళిపోయాడు కదా అని వూపిరి
పీల్చుకుంది. ఇష్టంగా తలస్నానం చేసింది. చిక్కుతీసి తల దువ్వుకుంది.

పైకి కనపడకుండ బిగించి కట్టుకున్న, బాడీని వదులుచేసి ఫ్రీగా
హాయిగా పడుకుంది.

ఇంట్లో, ఇంటి ప్రక్క ఎవ్వరూలేరు. యవ్వనాన్ని అందాన్ని దాచు
కునే అవసరం లేదు.

ఈ రెండ్రోజులైనా స్వేచ్ఛగా వుండామని తలచింది. అకస్మాత్తుగా
నడిరేయి వూడిపడతాడని వూహించని పూజ, భయం లేకుండా కీర్తితో
ఎయిర్‌కండిషన్ వేసుకుని సూర్యచంద్ర పడకపైన కంటినిండుగా నిద్ర
పోయింది.

ఇంకా నిద్రమత్తులో వున్న పూజ జబ్బ గట్టిగా పట్టుకొని, బరబర
మని లాక్కుపోయి సోఫాలో విసిరేసినట్లుగా కూర్చోపెట్టాడు.

సూర్యచంద్రను గుర్తించి దిమ్మెర పోయినట్లు చూచింది.

"నిద్రపోతున్న అమ్మాయిని అకస్మాత్తుగా లేపాను. ఇంతకఠినంగా
ప్రవర్తించాను" అనుకుంటూ కాస్త మెత్తబడ్డాడు.

"పూజా." ఆ స్వరం కఠినంగా వుంది. "ఎందుకు ఇలా చేశావు?"
అన్నాడు.

అప్పుడు తనెక్కడ ఉందో గుర్తుకు వచ్చింది.

ఎయిర్ కండిషన్ గదిలో పడుకుందామని కీర్తి అంది. పడుకునే
దాక వూరుకోలేదు.

చాడీలు చెప్పే గుణం లేని పూజ చుట్టూ చూస్తూ "సారీ! మీర వస్తారని అనుకోలేదు. కాసేపు పడుకుని వెళదాం అనుకున్నాం. ఎప్పుడ నిద్రపోయామో తెలియదు. రియల్లీ సారీ" అతను జబ్బ పట్టుకున్న దగ్గ నొప్పిగా వుంటే నిమురుకుంటూ పైకిలేచింది.

"కూర్చో! నీవు నాకు చెప్పవలసింది చాలా వుంది."

కూర్చుని అర్థం కానట్లు చూచింది. నిద్రాభారంతో మత్తుగా వున్న కళ్ళల్లో మరే భావమూ లేదు.

పూజ చూపుల్లో దాగిన చిలిపితనం తప్పితే మరే భావం చూడలే పోయాడు సూర్యచంద్ర.

పూజను తిట్టుకున్నాడు. ఎన్నో వూహించాడు. తను చిత్రించు కున్నట్లు లేదు. తనకు తెలిసిన చిలిపి పూజ ఎదురుగా వుంది.

నిజానిజాలు తెలిసేదాక తనకు నిద్రపట్టదు.

"రంగనాథ్ అంకుల్ ఇంటికి వెళ్ళి పూజ పుస్తకాలుతెచ్చుకుంటాను" అని శరత్ తొందర చేశాడు.

ఇంట్లో గాయత్రి అంటీలేదు. అంకుల్ వున్నారు. వారిని చూస్తూ రంగనాధ్‌గారు ఎంతో మర్యాద చేశారు.

పూజ క్షేమసమాచారాలు అడుగుతూ "పూజను బాగా చూడుకోండి" అని కోరారు.

"పూజే మమ్మల్ని చూసుకుంటుంది" అని నవ్వాడు సూర్యచంద్ర

అక్కడ వున్నంతసేపూ పూజగురించి పూజ తలిదండ్రుల గురించి చెప్పుతూనే వున్నారు రంగనాథ్.

వింటూ "ఏవో పుస్తకాలు వున్నాయట- శరత్‌ని తీసుకోమ చెప్పింది" అన్నాడు.

వారిని పూజగదికి తీసుకుని వెళ్ళారు. ఆ గదిలో ఎక్కడి వస్తువు అక్కడ సర్ది, శుభ్రంగా పెట్టెలమీద పుస్తకాల మీద దుప్పట్లు కప్పివుం

చెక్కపెట్టె చూపించి, "ఇదే పుస్తకాల పెట్టె" అని చెప్పారు.

ఆ పెట్టెలోని పుస్తకాలు చూచి శరత్ సంతోషంగా కేకలు పెట్టా



"ఈ పుస్తకాలన్నీ నావే! నన్ను తీసుకోమంది!" అంటూ పెట్టెలోకి తల దూర్చాడు. ఎనిడ్‌బ్లిటన్ పుస్తకాలేకాక మరెన్నో పుస్తకాలు వున్నాయి.

శరత్ పుస్తకాలు చూడటంలో నిమగ్నమైపోయాడు.

సూర్యచంద్ర అటు ఇటు చూస్తూ బల్లమీదవున్న ఫోటోను చూశాడు. బికినీ డ్రెస్‌లో ఆరోగ్యంగా, అందంగావున్న అమ్మాయి నవ్వుతూ వుంది. ఆ ఫోటో క్రింద 'స్వీట్ సిక్స్‌టీన్' అని వ్రాసి ఉంది.

"అంకుల్! ఈ అమ్మాయి ఎవ్వరూ!"

"అదేమిటి! మన పూజ! గుర్తుపట్టలేదా? ఇంటర్‌లో వున్నప్పుడు వాళ్ళ నాన్న తీసిన చివరి ఫోటో! ఈ ఫోటోకి ప్రైజు కూడా వచ్చింది"

సూర్యచంద్ర భృకుటి ముడుచుకుంది.

ఫోటోలో అమ్మాయి ప్రపంచంలోని ఆనందాన్ని తన స్వంతం చేసుకున్నంత హాయిగ నవ్వుతుంది. కళ్ళు కూడా నవ్వుతున్నాయి.

"పూజ అద్దాలు వాడుతుందా?"

"అద్దాలా? నాకు తెలిసినంత వరకు ఏ సైటు లేదు. ఆరోగ్యంగా వుంటుంది. తలనొప్పి అని కూడా ఎప్పుడు చెప్పలేదు. మంచిపిల్ల. అందాని కంటె అందమైన మనస్సు కలది. నాకోడలిగా చేసుకుందాం అనుకున్నాను. కాని గాయిత్రి పడనీయలేదు సూర్యచంద్రా!...." అంటూ ఏదో చెప్పబోయి అతను మౌనంగా వుండటంతో అప్పటికి ఆపేశాడు.

"పంధొనిమిది సంవత్సరాల అమ్మాయి తనను మోసం చేసింది" అనుకున్నాడు సూర్యచంద్ర. పనులు ముగించుకుని వెంటనే తిరుగు ప్రయాణమైనాడు.

* * *

పూజ తనవైపు తీక్షణంగా చూస్తున్న సూర్యచంద్రను చూసి, "మీకు నేను దేనికి ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి? నేను చేసిన నేరం ఏమిటి? నా తప్పంతా అనాధను కావటమే! ఒక్క రోజే అమ్మ,నాన్నను పోగొట్టు కున్న నిర్భాగ్యురాలను. రంగనాధ్ అంకుల్ దయతలచి వారింట్లో చోటు ఇచ్చారు. అంకుల్ చేరదీస్తే గాయత్రి ఆంటీ నన్ను వదిలించుకోవాలను కుంది. బొంబేవెళ్ళాలన్న నెపంతో నన్ను ఇక్కడికి పంపింది.

"నాకు నా గదిని వదలి కొత్తవారి దగ్గరకు, కొత్తప్రదేశానికి గ డం ఇష్టంలేదు. పైగా భయంవేసింది. 'ఇక్కడివారు ఎలా వుంటా నన్ను ఎలా చూస్తారో?' అని కుమిలిపోయాను. మరెక్కడికైనా పోదామనిపించింది. వెళ్ళినా రక్షణ వుంటుందా? మగవారు నన్ను ప్ర నిస్తారా? మగవాళ్ళందరూ మంచివాళ్ళుకాదని తెలుసు. ఈ కొద్దికాలం నా తల బొప్పి కట్టింది.

"బొంబాయి నుంచి వచ్చిన ఆంటీ అల్లుడుగారు నాతో చను వుండాలని చూసేవారు. ఏదో సాకుతో నా గదికి వచ్చేవారు. నన్ను చేస్తాడు అనే భయంకంటే గాయత్రి ఆంటీ ఏమనుకుంటుందోనని హ పోయేదాన్ని. నా గురించి ఆ భార్యభర్తలు తగువులు వేసుకుంటా అపోహలకు దారితీస్తుందేమోనని వారున్నంతసేపు ఆందోళనగా ఉండే

చీకటిపడేవరకూ అక్కడా, ఇక్కడా గడిపేసేదాన్ని. ఒకరో నా గది తలుపులు వేసుకోవటంమరిచాను. చదువుకుంటూ ఎప్పుడో కన్ను మూశానో తెలియదు. ఒక రాత్రివేళ అతను నా గదికివచ్చాడు. మంచం కూర్చుని పైకి వంగుతున్న సమయంలో మెలుకువ వచ్చి అతి సమీ ఆ మగవాడి ముఖం చూసి పిచ్చిగా కేకలు వేసాను. నా కేకలకి అత భయంవేసి, 'సారీ....సారీ? నీవా? నా భార్య అనుకున్నాను' అంటూ బడుతూ వెళ్ళిపోయాడు. భర్త ఎక్కడవున్నాడో, ఎవ్వరితో ఎలా మాట్లా తున్నాడో ఏవి పట్టించుకోదు అతని భార్య.

"దానికి పూర్తిగా వ్యతిరేకం గాయత్రి ఆంటీ. తండ్రిలాంటి అం పైన అనుమానం. నా గదిలోకి ఏదైన పనిమీద అంకుల్‌వస్తే, వెన తనూ వస్తుంది. నా దగ్గర కూర్చోవటం కూడా సహించేదికాదు. అయిష్ట వెంటనే కనబరచేది. అంకుల్ ప్రేమలో ఏ కల్మషములేదు. ఆంటీ సూచనలు ఆయనకు అర్థం అయ్యేవి కావు. ఆయన ధోరణి ఆయనదే. నాకు అవమానంగా వుండేది. నేను పుట్టడం వారు చూశారు. అలాటి ఆ విధంగా చూస్తే మరి ఇతరులు సంగతి వేరే చెప్పాలా?

"ఆంటీనన్ను ఇక్కడికిపంపింది. ఇక్కడ నా స్థితి ఎలా ఉంట



హించింది. లోలోన సంతోషించి వుంటుంది. ఎప్పుడూ మీ సంగతే చెప్పేది—మీకు ఆడవాళ్ళంటే పడదనీ, ఆమడ దూరం వుంచుతారనీ.

"నన్ను మీరు ప్రేమించే అవకాశంలేదని ధైర్యంగా వుంది. మీ విషయాలు విని, విని, ఆమె వర్ణించే విధం చూసి మీరెంతో భయంకరమైన వాళ్ళనీ, దుర్వాసమహర్షి వంటివారని అభిప్రాయం ఏర్పడింది. మిమ్మల్ని భయంకరంగా వర్ణించింది. అందుకే మీరంటేనే అయిష్టత.

"కొత్త వూరికి వస్తూ నా వయస్సును, శరీరాన్ని దాచుకున్నాను. కొత్తగా నన్ను చూడక, శరత్-కీర్తిలలాగే నన్ను చూస్తున్నారు అందరూ. అమ్మగారు, తాతగార్ల ప్రేమను పొందగలిగాను. నా వునికి వారిని ఏ విశంగాను బాధించలేదు. నాకు పెట్టే అన్నంవారికి భారంకాలేదు. నన్నూ వారిలో ఒకరిగా చేర్చుకున్నారు. ఇక మిగిలింది_మీరు. అందుకే నా నుంచి మీకేమి కష్టంరాదని చెప్పాను. మీనుంచినాకే ఆపదారాదని తెలుసు. అందుకే నిర్భయంగా వుంటున్నాను.

"ఇకపోతే పిల్లల ప్రేమతో తిరిగి నా బ్రతుకు చిగురించింది. సంతోషంగ వుంటున్నాను. ఆ సంతోషంతో ఆదమరచి నిద్రపోయాను. అది నేను చేసినది తప్పే అయితే క్షమించండి! కాని నన్ను ఇక్కడ నుంచి పంపేయకండి. ఎక్కువ రోజులు వుండను. ఏదైనా ఉద్యోగం చూసుకుని వెళ్ళిపోతాను" గడగడా మాట్లాడుతూ పూజ సూర్యచంద్రను చూచింది. అతని ముఖంలో ఏ భావమూ కనపడలేదు. కాస్తకూడా తనపట్ల జాలి కన బడలేదు.

అతనితో మాట్లాడటం వృధా అనుకుని చివ్వున పైకి లేచింది. "నాకు తెలుసు మీరు సెల్ఫిష్ బ్రూట్ అండ్ కన్‌సీట్ అని. ప్రపంచములో వున్న ఆడవాళ్ళందరూ మిమ్మల్ని చూడగానే ప్రేమించి పెళ్ళిచేసుకోవాలని అనుకుంటారని మీరు అనుకుంటున్నారు. భ్రమలో వున్నారు. ఐ హేట్ యూ" అని పూజ పరిగెత్తిపోయింది.

సూర్యచంద్ర బిత్తరపోయాడు. పూజ అలా అంటుందని అనుకో లేదు. పూజ వెళ్ళిన వైపే చూస్తూండిపోయాడు.

ఆ చీకట్లో పరుగున వచ్చిన పూజ శ్యామలమ్మ దగ్గర పరుకు "ఎవరూ! పూజా! ఏమిటీ?" పూజ వైపుకు తిరిగింది.

"అత్తయ్యా! మీ సూర్యచంద్రను తిట్టి వచ్చాను".

శ్యామలమ్మ చిన్నగా నవ్వటం చీకట్లో పూజ చూడలేదు.

"నన్ను ఇక్కడనుంచి పంపించివేస్తారా?"

చీకట్లో తెల్లతెల్లగా కనుపిస్తున్న పూజ చెంపలు పుణుకుతూ,

"నిన్ను గాయత్రి నా దగ్గరకు పంపింది. నిన్ను ఇక్కడ ను ఎవ్వరూ పంపేయరు."

"నాకు తెలుసు అత్తయ్యా! నీవు మంచిదానివి!" శ్యామల చెయ్యి పట్టుకుని ముద్దు పెట్టుకుంది.

ఆ చెయ్యిని అలాగే పట్టుకొని నిద్రపోయింది.

*　　　*　　　*

ఆఫీసు ప్యూను కర్నూలు నుంచి 'టపా' తెచ్చాడు. అందులో వుత్తరం చూసి సూర్యచంద్ర హడావుడిగా పాలేరును, రంగని పిలిచా గెస్ట్‌రూమ్స్‌ని శుభ్రం చేయమని చెప్పాడు.

పెదనాన్న దగ్గరకు వెళ్ళి "రామస్వామిగారుఫ్యామిలీతో వస్తున్నా ప్రొద్దున అరుగంటలకి తిరుపతిలో బయలుదేరుతున్నట్లుగా వ్రాశా అన్నాడు.

"ఇక్కడికి వచ్చేటప్పటికి భోజనవేళ మించిపోతుంది. సాయంకా నికి ఫలహారాలు తయారుచేసి వుంచితే సరిపోతుంది."

పెదనాన్న, సూర్యచంద్ర వచ్చే అతిథులగురించి మాట్లాడుకుం డగా శరత్ వచ్చి "మామయ్యా! మనింటికి ఎవ్వరు వస్తున్నారు?"

"రామస్వామిగారని...."

"వారికి పిల్లలు వున్నారా!"

"ఓ...."

వారికి జతగా ఇంకా పిల్లలు వస్తున్నారన్న కబురు కీర్తి, పూజ అందించాలని పరుగెత్తబోతుంటే, "మిష్టర్! సారీ! చిన్నపిల్లలు కా పెద్దవాళ్ళు!" సూర్యచంద్ర నవ్వాడు—

N588



విన్నది పూజకు చెప్పాలని వుంది. పోతుంటే "హల్లో గార్డియన్ శరా!" అని పిలిచి ఎదురుగా కూర్చోమని చెప్పాడు.

పెదనాన్న ప్రశ్నార్థకంగా చూశారు. సూర్యచంద్ర నవ్వాపుకుంటూ సీరియస్‌గా ముఖం పెట్టి "మనవాడు పూజకు గార్డియన్! పెద్ద వాడయి పోయాడు."

"పూజకు గార్డియన్నా?"

"పాపం! రంగనాథ్ అంకుల్ని హడలగొట్టేశాడు. సమయానికి గాయత్రి ఆంటీ లేదు గాని అతను అనుకున్నది ఆమెకు చెప్పేవాడట! ఇక మీదట పూజ బాధ్యత అంతా అతనిదేనట! తనే గార్డియన్ అట" చెడామడా ఇంగ్లీషులో చెప్పేశాడు. "అలాగే బాబూ! అలాగే బాబూ!" అని ఆయన పెత్తాన్ని ఈయనకి ఇచ్చేశారు."

మామయ్య తనమీద ఫిర్యాదు చేస్తూంటే తలవంచుకోలేదు. తాతయ్య ఏదయినా అంటే పూజ అసహాయతను తెలిపి తనను తాను సమర్థించుకోటానికి రెడీగా వున్నాడు. నిటారుగా కూర్చుని, జంకక నేరుగా చూస్తున్న మనవడ్ని చూశాడు.

పబ్లిక్ స్కూల్లో చదివిన నిర్భయత, ఇంగ్లీష్ చదువు నేర్పిన బోర్డ్ లెస్- ఇండిపెండెంట్ నేచర్ కించిత్ ఆశ్చర్యం కలిగింది.

అయినా మనవడ్ని అభినందించకుండా వుండలేకపోయాడు. "ఆల్ రైట్ మై బాయ్! ఐ అప్రిషియేట్ యువర్ కాజ్!" భుజంమీద తట్టాడు.

శరత్ కన్నులు చురుగ్గా చూశాయి మామయ్య వైపు.

"నా దగ్గర ఒక ఉద్యోగం వుంది నీ వార్డ్ చేస్తుందా?"

"ఏం ఉద్యోగం? జీతం ఎంత?" ఉత్సాహంగా అడిగాడు.

ఈ కాలం పిల్లల అతి తెలివికి తాతగారు అబ్బురపడ్డారు.

"హవుస్ కీపర్! నా గెస్టులు వస్తారు. వారిని చూచుకోవాలి."

శరత్ ముఖం అప్రసన్నంగా వుండటం గుర్తించి,

"హవుస్ కీపర్ అనే కంటే సెక్రటరీ? పర్సనల్ సెక్రటరీ అంటే బాగుంటుందేమో!" అని సజెషన్ చేశారు పెదనాన్న.

"అలాగే సెక్రటరీ వుద్యోగం జీతం మూడొందలు."

"అలాగే!"

"పూజా! పూజా!" అంటూ అక్కడనుంచే పిలుచుకుంటూ … గత్తి పోతూంటే, "మెల్లగా మెల్లగా" అని హెచ్చరిస్తూ ఒకరిని … ఒకరు నవ్వుకున్నారు.

ఆ రోజునుంచే పనిలో చేరవలసిందని అపాయింట్‌మెంట్ ఆర్డ… పంపాడు సూర్యచంద్ర.

"ఉద్యోగం వచ్చింది కదా టవునుకు వెళ్ళినపుడు "ఐస్‌క్రీ… తిన్నంత తినిపిస్తాను." అని కీర్తి, శరత్‌లకు పూజ చెప్పింది.

సెలవల్లో మీరు పార్ట్ టైం జాబ్ చేయండి నా అసిస్టెంట్స్‌గా … నేను జీతం ఇస్తాను. మూడొందల్లో చెరొక వంద మీది" అని చెప్పి…

వారి సంతోషానికి పట్టపగ్గాలు లేకపోయాయి.

* * *

గెస్ట్ రూములన్నీ శుభ్రం చేయించారు. 'రంగ'ని ఆ తయ్యారు … యం చేయమనిపంపి తక్కిన పనులన్నీ ఆడుతూ పాడుతూ చేశారు. గదు… సర్ది, బెడ్ షీట్లు, గలీబులు మార్చారు. బాత్ రూముల్లో టవల్స్-సో… పెట్టారు. అందంగా కంటికి ఇంపుగా పోష్ హోటల్‌లా సర్దేశారు.

చల్లని పానీయాలతో ఫ్రిజ్ నింపారు. సాయంకాలం అల్పాహా… రాత్రి భోజనాలకి ఏమేమి చేయాలో వంటవానికి చెప్పారు. వచ్చే గెస్ట్… రిసీవ్ చేసుకోడానికి తయారయ్యారు.

తెల్లని డ్రిల్ పాంటు, 'టీ' షర్ట్, తలమీద టోపీ- అచ్చం క్రికె… ప్లేయర్‌లా తయారై, ఫ్యాక్టరీకి ఇవతల కారు వుంచి, కబీర్‌తో తుంగ… దాటి అతిధుల కొరకు కాచుకుని వున్నాడు సూర్యచంద్ర.

రామస్వామిగారు తెలుగువాడు. కాని అతని వ్యాపారాలన్నీ … సులోనే వున్నాయి. ఇక్కడ సూర్యచంద్ర వ్యాపారాలలో చాలా భాగ… ఆయనవే. రామస్వామి వ్యాపార దక్షత గలవాడు. సహృదయుడు. స్నే… శీలి. "వ్యాపారంలో వచ్చిన లాభం ఇది" అని ఇస్తే అది తీసుకుంటా… సూర్యచంద్ర అంటే అంత నమ్మకం వుంది.



ఆయన సంవత్సరమంతా వ్యాపారాల్లో, కంట్రాక్టు పనుల్లో మునిగి పోయినా, ఎండాకాలం-పిల్లలకి సెలవలు ఇచ్చినపుడు, ఆ రెండునెలలు తీరుబడిగా వారితో గడుపుతాడు. కొత్త ప్రదేశాలు చూస్తారు. తప్పనిసరిగా తిరుపతికి వస్తారు. అలాగే ఈసారి కూడ తిరుపతికి వచ్చి అటు నుంచి ఇటు బయలుదేరారు.

సూర్యచంద్ర మద్రాసుకువెళ్ళి వారి ఆతిధ్యం తీసుకున్నప్పుడల్లా "మా ఇంటికి రండి, మీ ఋణం తీర్చుకోనివ్వండి. పైగా చూసే దేవస్థానాలు చాలా వున్నాయి" అని చెప్పుతూ వచ్చాడు.

శ్రీశైలం చూసిందే కాని, ఈసారి అహోబిలం చూపిస్తానని ఆశ పెట్టాడు.

అంతకంటే ముఖ్యమైన పని రామస్వామి భార్య కామాక్షమ్మ పెట్టుకుంది.

సిగరెట్ కూడా ముట్టని సూర్యచంద్ర అంటే చాలా ఇష్టం కామాక్షమ్మకి. సూర్యచంద్ర బాక్‌గ్రౌండ్ చూసి అది కూడా నచ్చితే అప్పుడు అడుగుదామని అనుకుంది.

గారాబాల కూతురు సులక్షణను ఎవ్వరయినా కళ్ళకు అద్దుకుని చేసుకుంటారు. తను ఇవ్వాలేగాని ఎగిరి గంతెయ్యరు! అందం, అందానికి మించిన ఆస్తి- అంతస్తూ-చదువు-సంస్కారం వున్నాయి.

సూర్యచంద్ర గుణం, నడవడి, వ్యక్తిత్వం నచ్చాయి. తన కూతురు ఆ వూళ్ళో పల్లెల్లో వుండదు. వుండనివ్వదు. వుండే అవసరంలేదు.

అత్తగారిల్లు అన్న తర్వాత ఎప్పుడో ఒక్కసారైనా వెళ్ళక తప్పదు "ఆ ఒక్క రోజైనా నా బిడ్డ వుండగలదా?"

ఆ పరిసరాలు చూడటానికి అనే కంటే ఇన్‌స్పెక్షన్‌కు వస్తుంది.

సూర్యచంద్ర 'ఫ్యాక్టరీ జీపు'ను రమ్మని ఫోన్ చేశాడు. జీపు రాలేదు. మెట్లపైన నిలుచుని నీళ్ళ వైపు చూస్తున్నాడు సూర్యచంద్ర.

అమ్మలక్కలు కొంత దూరంలో చాకిరేవు పెట్టారు. పిల్లలు స్నానం చేస్తున్నారు. గట్టు ప్రక్కన బడ్డీ అంగడి వుంది. పేపర్ మిల్స్

వర్కర్స్ వాహనాలు షెడ్‌లో వున్నాయి. లాంచి అటు ఇటు ష... చేస్తుంది. గ్రామస్థులు "అరిగెల్లో" పోతున్నారు.

ఏ పని చేస్తున్నా, ఏది చూసినా, నీళ్ళలో చూసినా పూజ క... పిస్తుంది.

మందరాల్లా వున్న నిద్ర కళ్ళతో "సెల్ఫిష్....కన్‌సీట్" అ... తిట్టిందే పదే పదే జ్ఞాపకం వస్తూంది. "ఎంత ధైర్యం? చెంప పగులగొట్ట... అనిపించింది. అల్లరి పిల్లలో ఎంత పొగరు? ఆ పొగరు అణచాలి!" అ... కుంటూ సూర్యచంద్ర అక్కడనుంచి కదలాడు.

సూర్యచంద్ర జీపు రానందుకు విసుక్కుంటూ బాటమీదకు వచ్చా...

ఎక్కడో హారన్ వినిపించింది. ఎదురుగా నడక సాగించాడు.

* * *

కారు హారన్ విని రంగ, పాలేరు, వంటవాడు పరుగెత్తుకు వ... ఇంటి ముందు నిలిచారు.

కారు రావడం, తలుపులు తెరుచుకోవడం పూజ వినింది.

"పూజా! వాళ్ళు వచ్చినట్లున్నారు" శరత్ అన్నాడు.

కూల్ డ్రింక్స్ సిద్ధంచేసి బయలు దేరుతున్న పూజకు కళ్ళ... అందించాడు.

"ఇప్పుడు వీటితో పని లేదు!" నవ్వుతూ అంది.

"ఏం?"

"ఇప్పుడు నాకేం భయం లేదు. నీవు వున్నావు. అప్పుడు నాకెవ... లేరు. మగవాళ్ళని చూసి భయపడేదాన్ని. రంగనాథ్ అంకుల్‌మీద ... నమ్మకం నీ మీద వుందిరా! నీవు నా కొడుకువి, నీలో మా నాన్నని చూ... కోగలుగుతున్నాను...." పూజ గొంతు గాద్గదికమై పోయింది సన్నని ... పొర కంటికి అడ్డు వచ్చింది.

పూజ చెప్పినట్లు శరత్‌కూడా తన మనోభావాలు చెప్పాలని ... "నీ అమ్మని, స్నేహితుడిని" అని ఇంకా. ఇంకా ఏమేమో చెప్పా... వుంది. భాషలో పెట్టను చాతకాలేదు ఆ చిన్నవాడికి.

పూజ నడుం చుట్టూ చేతులు వేసి తలెత్తి పూజ వైపు చూశా...



తలమీద ముద్దు పెట్టుకుని, పాపిడి సరిగాలేదని దువ్వెన తీసుకుని, తల దువ్వుతుంటే మక్కువగా పూజ వైపు చూశాడు.

కారులో నుంచి దిగిన అతిధులు పైన డ్రాయింగు రూంలోకి వచ్చి కూర్చున్నారు.

పూజ, ప్రక్కన శరత్-వారిముఖాలు నవ్వుతూ విప్పారి వున్నాయి.

సూర్యచంద్ర వారిద్దరిని గమనించాడు.

కీర్తి, సూర్యచంద్ర చెయ్యిపట్టుకుని వచ్చిన వారిని సుంద్రటికళ్ళతో చూస్తున్నది. రోజారంగు, చేతుల్లేని గౌనులో గులాబి బాలలా బొద్దుగా ముద్దుగా వుంది.

బెల్‌బాటమ్ పాంటు, బ్రూస్‌లీ బనీనులో శుభ్రంగా వున్నాడు శరత్.

పూజ తన మామూలు దుస్తులు-బెల్‌బాటమ్, ఛీజ్‌కాటన్ షర్టు ముందు ముడేసింది. పాంట్‌కు-షర్టుకు మధ్య వెన్నెల కిరణం సోకినట్లు పొట్టభాగం కనుపిస్తూవుంది. పొడుగాటి జడలు-ఒకటి ముందుకు మరొకటి వెనుకకు వున్నాయి.

పూజ వెనకాలే వచ్చినవంటవాడు-తెల్లని దుస్తుల్లోమెరిసిపోతున్నాడు తలమీద టోపీ కూడా వుంది.

ఇల్లు, తనవాళ్ళు, పనివాళ్ళు-కళగా తన కళ్ళకే కొత్తగా కనుపిస్తున్నారు.

కామక్షమ్మకు ఆ సెట్టింగు బాగా నచ్చింది. తృప్తిగా, ధీమాగా, హుందాగా సోఫాలో కూర్చుంది. సోఫా నిండి పోయింది.

ముఖం కళగావుంది. రవ్వలకమ్మలు, ముక్కుపుడుక మెరుస్తున్నాయి. మెడలో మంగళసూత్రపు గొలుసు, నల్లపూసల చైను మాత్రమేవున్నా, చేతులకు గాజులమలారంలా బంగారుగాజులు మధ్య రాళ్ళగాజులు నిండుగా వున్నాయి. ఎడమ చేతికి బంగారం బెల్టువున్న గడియారం గాజుల మధ్య వుంది. కంజీవరం పట్టుచీరలో నిండుగా, డబ్బున్నవాళ్ళకి లక్ష్మి ఇచ్చేకళ-అదొకరకమైన ఆకర్షణగా కామాక్షమ్మలో బాగా కనుపిస్తున్నాయి.

పొడుగాటి సోఫాలో కూర్చున్న రామస్వామిగారు నల్లగా ఉన్నారు. బట్టతల, కాళ్ళు చేతులు సన్నగావున్నా, బొజ్జపైకి తన్నుకొచ్చింది. వదులు

పాంటు, వదులు షర్టు. ఫ్రెంచి మీసాలు. అలాటి మీసాలు ఈ కాలంలో అరుదు. మెడలో గొలుసు వుంది. చేతివేలికి పెద్ద డైమండ్ ఉంగరం ఉంది. సోఫాలో వెనక్కివాలి సోఫాపైన చేతులువేసి వ్రేళ్ళతో దరువు వేస్తూ గదిని పరీక్షగా చూస్తున్నాడు. గోడలమీదవున్న పెయింటింగ్స్ చూచి సూర్యచంద్రకి మంచి టేస్ట్‌ఉందని అనుకున్నాడు.

ఆతని ముఖంలోనూ లక్ష్మీకళ వుంది. నవ్వితే బాగానే వున్నాడు. రామస్వామిగారి ప్రక్కన స్టెప్‌కటింగ్ క్రాఫ్, పొడుగ్గా, లావుగా తెల్లగా ఉన్న అబ్బాయి కూర్చున్నాడు. అతను వేసుకున్న రంగురంగుల పాంటు, షర్టు బాగా నిలిగిపోయి ఉన్నాయి.

కామాక్షమ్మ పోలికలు కనుపిస్తున్నాయి అతనిలో. కాలుమీద కాలు వేసుకుని సోఫాను ఆనుకుని కూర్చున్నాడు. చేతిలో ఛేజ్‌నవల వుంది. పేరు కార్తీక్. ఫైనల్‌యియర్ ఇంజనీరింగ్.

ఆ యువకుని ఆనుకుని కూర్చున్నఅమ్మాయి చామఛాయలో సన్నగా ఉంది. సన్నని ఆ అమ్మాయికి పెద్ద పెద్దకళ్ళు, పొడుగాటి పెద్దముక్కు, పెద్దనోరు-నల్లగాఉన్నా అదోరకమైనఆకర్షణ, వయస్సు ఇచ్చిన అందంతో బాగానేవుంది. రెపరెపలాడుతున్న ఆర్గండిచీరలో ఉంది. చీర అందంగా పొందికగా కట్టింది. అంత దూరం ప్రయాణంచేసినా మనిషిగాని, చీరగాని నలగలేదు. హేండ్‌బాగ్‌లో నుంచి హెరాల్డ్ రాబిన్స్ నవల తొంగి చూస్తున్నది. ఆమె పేరు కళ్యాణి.

కుర్చీలో కూర్చున్న అమ్మాయి సులక్షణ. పొడుగ్గా బొద్దుగా, తెల్లగా ఉంది. షెల్వార్ కమీజ్ వేసుకుంది, చున్నీ మెడకు చుట్టుకునిఉంది. రేగినజుట్టు కాస్త రాగివర్ణంలో వుంది. చిన్నని గుండ్రని కొప్పు పెట్టింది. విశాలమయిన నుదురు. బొట్టులేదు. ట్వీజ్ చేసిన కనుబొమ్మలు పైకి లేచి సన్నగా వంపుతిరిగి వున్నాయి. కళ్ళు తేరుగా వున్నాయి. చిన్నముక్కు, నిండైన పెదాలు. ఆలసిపోయినట్లున్న ఆ ముఖం ఆరోగ్యంగా వుంది. బెత్తెడు వెడల్పున్నలాకెట్‌కి పొడుగాటి చైన్. కుడిచేతి నిండా సన్నని బంగారు గాజులు డజను వున్నాయి. నల్ల స్ట్రాప్‌వున్న ఎలక్ట్రానిక్ వాచ్ ఎడమచేతికి వుంది. వేలికి బంగారు వుంగరం.



పూజ వారిని పరీక్షగా చూస్తుంటే సూర్యచంద్ర పరిచయం చేశాడు "పూజ...." అని పూజ వైపు చూశాడు.

"సెక్రటరీని" అని పూర్తి చేసింది.

"నా నెప్యూ, నానీస్" అంటూ కీర్తిని, శరత్‌ను చూపించాడు.

"అంటే మీకు సిస్టర్ వుందా? నాకు తెలియదే!" ఆసక్తిగా ముందుకు వంగి కామాక్షమ్మ అడిగింది.

"ఆడబిడ్డ వుందన్నమాట!" అప్రియమయిన మాట విన్నట్లుంది ఆమె ముఖం.

కార్తిక్ తీరిగ్గా, నిర్భయంగా పూజ వైపు చూస్తున్నాడు. పూజ వంట వానిచేత చల్లటి నీళ్ళు, కూల్ డ్రింక్స్ ఇప్పించింది. సూర్యచంద్రకు, శరత్ కీర్తిలకు తనే ఇచ్చింది.

సూర్యుడు సంధ్య వొడిలో చేరిపోయాడు. ఆకాశం ఆరంజిరంగులో పట్టపగలుగా ఉంది

గ్లాసులు పట్టుకుని కార్తీక్, కళ్యాణి లేచి బాల్కనీలోకి వచ్చారు. కాస్త కాస్త తాగుతూ సంధ్యారాగాన్ని చూస్తున్నారు. "ఫాంటాస్టిక్!" అంటూ కార్తిక్ తన ఆనందాన్ని వెల్లబుచ్చాడు.

బాల్కనీలో చోటే లేనట్లు ఒకరి కొకరు తగుల్తూ నిల్చున్నారు.

కళ్యాణి వాళ్ళకి ఏమవుతుందో? బంధువా- స్నేహితురాలా? సులక్షణతో కంటే కార్తీక్‌తో ఎక్కువ చనువుగా వుంది.

వారికి ఏర్పాటు చేసిన గదులు చూపించి సామాను పెట్టిస్తూంటే, "అమ్మాయ్, సెక్రటరీ...." అని కామాక్షమ్మ పిలిస్తే పూజ నవ్వుతూ అంది. నా పేరు పూజ. నేను చేసే ఉద్యోగం పేరు సెక్రటరీ; అది సూర్యచంద్రగారి సెక్రటరీని. మీరు పేరుతోనే పిలవండి నా కభ్యంతరం లేదు."

పూజను, పూజ మాటలను లెక్క చేయనట్లు "మంచి కాఫీ దొరుకుతుందా?" అంది. అలసిపోయి మంచంపై (ఏనుగు వెళ్ళకిలా పడుకున్నట్లు) పడుకుంది.

"మంచి కాఫీ కేం ఖర్మ! బ్రహ్మాండమైన కాఫీయే దొరుకుతుంది. లైటా స్ట్రాంగా?" అడిగింది.

"స్ట్రాంగ్ ఇదిగో రాత్రికి ఏమున్నా, ఏమి లేకపోయినా, మా పాపకి, బాబుకి చక్కటి పాలు కావాలి."

"ఆవు పాలా? గేదె పాలా? " పూజ సీరియస్‌గా అడుగుతుంటే శరత్‌కి నవ్వు వచ్చింది. 'హి.... హి హి' అన్నాడు.

"ఆంటీకి ఏమి కావాలో నోట్ చేసుకో!" అని శరత్‌కి చెప్పి సులక్షణ గదిలోకి వచ్చింది.

సులక్షణ బాత్‌రూంలోకి పోతూ తనకు 'టీ' కావాలని చెప్పింది. స్నేహ పూర్వకంగా నవ్వింది.

"కార్తిక్, కళ్యాణి ఏమి తీసుకుంటారు? బైది బై కళ్యాణి మీకే మవుతుంది?.... వూరికే తెలుసుకుందామని."

"మాకేం కాదు. మా ఇంటి దగ్గరే వాళ్ళ ఇల్లు కూడా. కార్తిక్, రో... అన్నయ్యా! అంటే తెలుసుగా?" భుజాలు ఎగురవేస్తూ బాత్‌రూంలో... వెళ్ళింది.

"వాళ్ళ అమ్మకి వున్న డబ్బు, గర్వం, బడాయి- ఇంకా పిల్లకి రాలేదు." అని పూజ అనుకుంటూ వంటవానికోసం వెళ్ళింది. ఒక్కొక్కరు లేజీగా లేచి స్నానాలు ముగించి వచ్చేటప్పటికి డాబా ఆరుబయట నీళ్ళ... కుర్చీలు వేయించింది. టీపాయ్‌ల మీద వేడి, వేడి జీడిపప్పు పకోడి, ఉప్మా సాసర్లు వుంచారు. కావలసినవారు తీసుకున్నారు.

రామస్వామిగారు "చాలా బాగున్నాయి ప్రిపరేషన్స్" అని మెచ్చుకుంటూ, మెచ్చుకుంటూ తింటుంటే, కామాక్షమ్మ రెండోసారి ఉప్మా సాసరు అందుకుంటూ భర్త వైపు కొరకొర చూసింది. అదేమీ చూడని రామస్వామిగారు తిన్నంతసేపు పొగుడుతూనే వున్నారు.

"సర్! మీ బుక్‌ని కిడ్‌నాప్ చేసుకొని పోయే ప్రమాదం వుంది" అని కార్తిక్ అంటే....

"అది చేసింది వెంకన్న కాదు- అమ్మమ్మ చేసింది" అని శరత్ ముందుకు వచ్చి చెప్పబోతే పూజ వారించింది.

"అలా అనుకొని సంతోషించని. ఏదో ఒకటి మాట్లాడాలి కద...



మాట్లాడని. అన్నీ విను. గమ్మత్‌గా వుంటాయి!" మెల్లిగా చెప్పింది. శరత్ నవ్వుతూ తలూపాడు.

"కార్తిక్, కాఫీ చప్పరించి, "కాఫీ- ఫాంటాస్టిక్! ఆవు పాలా? గేదె పాలా?" అని అడిగాడు.

"దున్నపోతు పాలు! "పూజ సీరియస్‌గా అంది.

"ఐ సీ!" అన్నాడు నిజం అనుకుని కార్తిక్.

సూర్యచంద్ర నవ్వాపుకుంటూ పూజ వైపు చూశాడు.

* * *

దీపారాధన చేసి వస్తున్న శ్యామలమ్మను చూచింది పూజ. ఆమె శరీరంపై ఒక్క ఆభరణం కూడా లేదు.

బోసిగా వుంది అలవాటైపోయి ఆ బోసితనం తెలియదుగాని, కామాక్షమ్మని చూసిన కళ్ళకి ఆ బోసితనం కొట్ట వచ్చినట్లు కనిపిస్తుంది.

స్నానంచేసి వుతికిన చీర కట్టింది. అది ఇస్త్రీ చీర కాదు. దినమంతా ఇంట్లో పనితో కాస్త నలిగి పోయింది.

"అత్తయ్యా! ఇక్కడికి మన అతిధులు కామాక్షమ్మ వాళ్ళు వస్తున్నారు. మీరు చీర మార్చాలి. జరీ అంచు చీర కట్టాలి." పూజ తొందర చేసింది.

"నేనెలా వుంటే నేం?" అని శ్యామలమ్మ తప్పించుకో చూసినా, పూజ వదలలేదు. "త్వరగా రావాలి. మీకో సంగతి చెప్పాలి!" సస్పెన్స్‌లో పెట్టి పంపింది.

పూజ చెప్పినట్లే వెంకటగిరి జరీచీర కట్టుకొని వచ్చింది. తనమెడలో వున్న ఒంటి పేట గొలుసు తీసి శ్యామలమ్మ మెడలో గబుక్కునవేసింది. జేబులోనుంచి జత బంగారు గాజులు తీసి (తనవే) శ్యామలమ్మ చేతికి తొడిగి, "ఎంత బాగున్నారో! ఈ చిన్న వస్తువుల అంత కళ వచ్చింది" అంటూ బుగ్గపై ముద్దు పెట్టుకుంది.

పూజ ముద్దుకు పులకరించి పోయింది. సూరీడు కొడుకు కాపటాన

పన్నెండేళ్ళకే వడినుండి దూరం అయ్యాడు. పూజ కూతురు లేని లో
తీర్చుతుంది! అనుకుంటూ,

"చాలా-ఇంకేమయినా చేయాలా? ఎందుకు ఈహంగామా? వాళ్ళొ
నా అందచందాలు చూస్తారా?"

"అత్తయ్యా! వాళ్ళెవరనుకున్నావ్? లక్షాధికారులు! చాలా గొ
వియ్యాలవారు!"

శ్యామలమ్మ ప్రశ్నార్థకంగా చూచింది.

"రంగా! అటకమీదఉన్న ఇత్తడి, కంచు, వెండి, బంగారు పాత్ర
తీసి ఈ వంటశాలను అలంకరించు. క్విక్-క్విక్!" అని రంగాకి చె
"అత్తయ్యా! కామాక్షమ్మ జాలీ ట్రిప్పుకు రాలేదు. అనుంగుతనయు
డికు పెళ్ళి చేయదలచి ఇటు వేంచేసెన్! స్వయంగా నాచెవులతో విన్నా
కామాక్షమ్మ మొగుడుతో అంది.

ఆయన "ఏదో జాలీగా గడపటానికి వచ్చాం. అప్పుడే అడిగేయ
అబ్బాయి మనస్సు పూర్తిగా తెలుసుకోకుండా, తొందర పడకు!" అన్నా

"అబ్బా గవర్నరా? ప్రైంమినిష్టరా? కోరిపిల్లని ఇస్తానుఅంటే
టానికి ఎన్ని గుండెలు? నా కూతురు అల్లాటప్పా అనుకున్నారా? ప
లక్షలు-ఐదులక్షలు తెస్తుంటే వద్దంటారా? కళ్ళకి అద్దుకుని చేసుకుంటా
అసలు నాకు నచ్చాలికదా? అబ్బాయి అందం, గుణం మాకు నచ్చా
ఒక్కడే కొడుకు! అతని ఆస్తిఎంత ఉంటుందీ...." అంటూంటే....

"వేరేవాళ్ళ మాటలు వినడంమంచి లక్షణంకాదని అప్పుడు గు
వచ్చి వచ్చేశాను అత్తయ్యా! విన్నారుగా-మన సూరీడురేటు పాట
పోతుంది. వెంకటలక్ష్మి రెండు పలికింది అత్తయ్యా! ఒకరినికన్నా లక్ష
విలువచేసే కొడుకుని కన్నారత్తయ్యా! అదృష్టమంటే మీదే! ఇ
ఫాంటాస్టిక్‌గా ఉండవలసింది మీరు, తాతగారు, ఈ ఇల్లు...." అం
చుట్టూ చూస్తూ పులిని చూసినట్లు టక్కుమని ఆగిపోయింది.

భృకుటి ముడిచి సీరియస్‌గా చూస్తున్న సూర్యచంద్రను చ
గతుక్కుమంది.

ఆ చూపులకేగాని శక్తివుంటే శలభంలా మాడిపోయేదేమో!



"ఛీ, ఛీ! వెనకా ముందు చూచుకుని మాట్లాడాలి పూజా! నోటికి
వస్తే అంత వాగేస్తావ్! అంటూ పూజ తనను తాను తిట్టుకుంది. మెల్లిగా
శ్యామలమ్మ వెనక్కి వెళ్ళి నిలుచుంది.

"అమ్మా! వాళ్ళకి ఇవ్వాళ ఇక్కడే భోజనం పెడదాం" అని చెప్పి
మరోమాట చెప్పకుండా వెళ్ళిపోయాడు సూర్యచంద్ర.

* o *

ఆ ఇంటినుంచి ఈ ఇంటికి వచ్చి, భోజనాలు బల్లపై పెట్టే ఏర్పాట్లు
చూసుకోసాగాడు సూర్యచంద్ర.

ఇంటి ముందు అరుగులమీద పరుపులు పరచి దిండ్లు పెట్టాడు.
సూర్యచంద్ర వారికి దారిచూపుతూ ముందు నడుస్తున్నాడు. అతని ప్రక్కన
పిలక్షణ మాక్సీ వేసుకుంది.

వారి వెనక రామస్వామి, కామాక్షమ్మ, వారి ప్రక్కన పనివాడు,
"జాగ్రత్త-జాగ్రత్త!" అని హెచ్చరిస్తున్నాడు.

అందరి కంటె వెనక, మెల్లిగా నడుస్తూ, అంతకంటే మెల్లిగాకబుర్లు
చెప్పుకుంటూ కార్తీక్, కళ్యాణి వచ్చారు.

దశమిపె న్నెల విరగబూసింది.

దిండ్లకు ఆనుకుని ఫాంటాస్టిక్ కార్తీక్ కూర్చున్నాడు.

సూర్యచంద్ర వెళ్ళి పెదనాన్నను తీసుకువచ్చాడు. పరిచయాలు,
నమస్కారాలు జరిగాయి.

రామస్వామిగారు సంభాషణ ఇంగ్లీష్‌లో ప్రారంభించారు. రామ
చంద్రగారి హై ఇంగ్లీషకు తట్టుకోలేక అరవ తెలుగులోకి దిగారు.

రామచంద్రగారు-గ్లాస్కో పంచె, పట్టు జుబ్బా, వ్రేళ్ళకి వుంగరాలు
చేతి కర్రతో జమీందారులా వున్నారు.

పెదనాన్నగారి ఆడంబర వేషంచూచి చకితుడైనాడు. సూర్యచంద్ర
"ఇది కూడ పూజ పనే" అనుకున్నాడు.

శ్యామలమ్మ మెల్లగా వచ్చి కామాక్షమ్మ ప్రక్కన కూర్చుంది.
శ్యామలకి పాతరోజులు జ్ఞాపకం వచ్చాయి. ఇలాగే ఎందరో బంధువులు,
స్నేహితులతో కళకళలాడు తుండేది.

అప్పుడు మగవారు అరుగుమీద వుంటే, ఆడవారు వెనుక హాల్లో వంటగదిలోనో చేరేవారు. ఇప్పుడు అందరూ ఒక దగ్గరే కలసి కట్టుగా వుంటున్నారు. ఈ ఆచారం బాగానే ఉందనిపించింది.

శ్యామలమ్మవారిని పలుకరించి ఒకటి రెండు మాటలుఆడి, ప ఉన్నదంటూ లోనికి వెళ్ళింది.

ఎనిమిది గంటలకి భోజనానికి రమ్మని పిలుపువచ్చింది.

సూర్యచంద్ర యధాలాపంగా ఇంట్లోకి వెళ్ళాడు. లోపలఆవరణలో వెన్నెలనే పట్టుకుని నేసిన గుడ్డను పరిచారా అన్నంత తెల్లగా వున్న గుడ్డ టేబుల్‌పై పరచి ఉన్నాయి. వెండిగిన్నెల్లో పదార్థాలుసర్దిఉన్నాయి. టేబుల్ మధ్యన అలంకారంగా కాండిల్స్ వెలిగించి ఉన్నాయి. వడ్డింపు జరిగే ఎలక్ట్రిక్‌లైట్లు ఆర్పేసింది పూజ.

వెన్నెల్లో భోజనాలు! కమ్మనిచెయ్యి, గడ్డపెరుగు, రుచిగల ప దార్థాలు-అన్నీ ఫాంటాస్టిక్‌గా ఉన్నాయి.

టేప్ నుంచి చిట్టిబాబుగారి వీణానాదం వీనుల విందుచేస్తుంది.

అతిధుల మనస్సులు ఆనందంగా ఉన్నాయి. కామాక్షమ్మ బాగా భోజనం చేసింది. తాంబూలసేవన జరుగుతూంది. శ్యామలమ్మ భుజంపై నిద్రపోతున్న కీర్తిని చూచి, కామాక్షమ్మకు చటుక్కున గుర్తుకు వచ్చింది.

"మీ అమ్మాయి- సూర్యచంద్ర అక్కగారు ఏరీ? కనుపించరేం!" అటు ఇటు చూస్తూ అడిగింది.

శ్యామలమ్మకు వెంటనే మాటరాలేదు. అటువచ్చిన రంగాచేతికి కీర్తిని ఇస్తూ పడుకోబెట్టమని చెప్పింది.

స్టూలుమీద కూర్చున్న శరత్ "మా మమ్మీ స్టేట్స్‌లో వుంది" అని ఇంగ్లీషులో చెప్పాడు.

ఆ ప్రశ్నవెంట మరో ప్రశ్నవస్తుందని తెలుసు. అప్పటికే బిగదీసి నిల్చుండిపోయింది శ్యామలమ్మ. సంభాషణ మార్చుదామని అనుకుంటూ ఉండగానే కామాక్షమ్మ అడగనే అడిగింది—

"ఏం చేస్తుంటారు?"

"మా స్టెప్ ఫాదర్ డాక్టర్!" ఎంతో తేలిగ్గా చెప్పాడు శరత్.



శరత్ ప్రక్కనే వున్న పూజ శరత్ భుజంపైచెయ్యి వేసింది. 'శభాష్!" అన్నట్లుగ.

సూర్యచంద్ర ఆశ్చర్యంగా చూశాడు. ఇన్ని విషయాలు శరత్‌కిఎలా తెలుసు తెలిసి, మామూలు విషయంలా చెపుతూంటే ఆశ్చర్యానందాలు కలిగాయి.

రామచంద్రగారు చూపులతోనే తన కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఇన్ని సంవత్సరాలు, ధైర్యం చేసి పిల్లలకు చెప్పలేక దాచారు. దాచాలని భ్రమించారు. పిరికిగా ఆ విషయాన్నుంచి పారిపో చూశారు. చిరుదరహాసంతో పూజ వైపు చూసి, చిరునవ్వు ముఖంతో తలుపుతూ వారి దగ్గర సెలవు తీసుకున్నారు. ఆయన వెంట నడుస్తున్న రామస్వామిగారు అభినందిస్తూ వెళ్ళారు. పూజ ఆడవాళ్ళకి బొట్టు పెట్టింది. రంగా తాంబూలం ఇచ్చింది.

* * *

అందరూ పడకలను ఆశ్రయించారు. శరత్ పడుకున్నాక దిండుతీసుకుని, నవల పట్టుకుని మెట్లు దిగి వస్తూంటే, తన గదిలోకి వెళ్తున్న సూర్యచంద్ర పూజను చూసి, "పూజా!" అని పిలిచాడు.

అలసిపోయిన పూజకు కళ్ళనిండా నిద్ర ఉంది. పసుపు పైజామా, పసుపు చారల చొక్కా వేసుకుంది.

"దుర్వాస మహర్షి పిలుస్తున్నాడు. ఏం తిట్టుతాడో?" అనుకుంటూ వెనకలే గదిలోకి వెళ్ళింది. పూజ చేతిలోని పుస్తకం చూశాడు. హెరాల్డ్ రాబిన్స్ నవల. అది చూడగానే నొసలు పైకి లేచింది. లాక్కొని మూలకు విసిరి కొట్టాడు.

"ఈ పుస్తకాలు చిన్నపిల్లలుచదవకూడదు! మరోసారి ఈపుస్తకం పట్టుకోవద్దు!"

పూజ నిద్రకళ్ళలో కొంటెతనం తళుక్కుమంది. "నాకు 19 సంవత్సరాలు" అని ఇంగ్లీష్‌లో అంది

సూర్యచంద్ర నవ్వుతూ. "పన్నెండు సంవత్సరాలని మొన్ననే నీవు చెప్పినట్లు గుర్తు." గబుక్కున పూజ చెయ్యి అందుకుని ముద్దు పెట్టుకుని,

"పూజా! నీ చేతిలో ఏదో మాయ వుంది. ఈ రోజు నేను కూడ సంతో షంగ ఉన్నాను. నీ జీతం ఎక్కువచేశాను. ఈ రోజు నుంచి ఐదువందలు"

పూజకు ఎగిరి గంతులువేయాలనిపించింది. "గెస్టులు పోగానే నా వుద్యోగం కూడా పోతుందా?" ఆత్రంగా అడిగింది.

"పర్మినెంట్ జాబ్. నీకు ఇష్టం ఉన్నంతవరకూ చేయవచ్చు."

"థాంక్యూ బాస్!" అంది. చంకలో దిండు చూచి "ఎక్కడికి" అన్నాడు.

"అత్తయ్యదగ్గర పడుకోటానికి వెళుతున్నాను. తన మంచం గెస్టు లకు వేసింది. ఒక మంచంపై శరత్, కీర్తులు పడుకున్నారు."

"కూర్చో ఇప్పుడే వస్తా" బయటికి వెళ్ళాడు.

గది చల్లగా, హాయిగా ఉంది. మనస్సు ఆనందంగా ఉంది. శరీరం అలసిపోయింది. తనకు తెలియకుండానే కళ్ళు మూతలు పడ్డాయి. సోఫాలో వొరిగిపోయింది.

బయటకు వెళ్ళిన సూర్యచంద్ర కీర్తి, శరత్‌లను భుజాన వేసుకు వచ్చేటప్పటికి పూజ గాఢ నిద్రలో వుంది.

"వారిద్దరినీ విశాలమైన పడకపై పడుకోబెట్టి పూజదగ్గరకు వచ్చాడు. పూజ ఆదమరచి నిద్రపోతుంది. లేపను మనస్సురాక నిద్రాభంగం కల కుండా నెమ్మదిగా రెండు చేతులమీద ఎత్తుకుని కీర్తి ప్రక్కన పడు బెట్టాడు.

పిల్లలు ఎయిర్‌కండిషన్ గదిలో పడుకోవాలంటేఇష్టపడతారు. చి ప్పుడే ఈలగ్జరీస్‌కు అలవాటు పడితే కష్టం. స్కూల్సు, హాస్టల్సు ఎయిర్ కండిషన్స్ ఎక్కడ వుంటాయి? పైగా ఎదిగే శరీరాలు- అ వాతావరణాలను సరిగ్గా భరించే శక్తి వోర్పు వుండాలి. ప్రకృతిలో అ రుచి చూడాలి. అందుకే వారి గదిని ఎయిర్ కండిషన్ చేయించలేదు.

ఈ చల్లని గదిలో పడుకుంటాననే ఆ రోజు పూజ 'సెల్ఫిష్'గా తించింది. ఎప్పుడో, గెస్టులు వున్నరోజు ఈ గదిలో ఉంటాడు. మరీ దైన గెస్టులు, వ్యాపారంలో ముఖ్యమైనవాళ్ళు వస్తే ఈ గది ఇవ్వ జరుగుతుంది.



"తనెప్పుడు పెదనాన్న దగ్గర పడుకుంటానని - పూజకేం తెలుసు" అనుకుంటూ పూజ దిండు తీసుకుని పెదనాన్న దగ్గరికి వెళ్ళాడు.

* * *

నాష్తా చేస్తూ "ఈ రోజు మన ప్రోగ్రాంఏమిటి?" అని రామస్వామి గారు అడిగారు.

"ఎండ ముదరకముందుపే 42 కోట్ల విలువ చేసే పేపర్‌మిల్ చూసి వద్దాం. సాయంకాలం టవున్‌కి వెళదాం."

"ఏ సినిమాలు ఆడుతున్నాయి?" సినిమా పిచ్చి వున్న సులక్షణ అడిగింది.

సూర్యచంద్ర ఒకప్పుడు పిక్చర్ రిలీజ్ అయిన రోజే వెళ్ళేవాడు. ఇప్పుడు ఆ ధ్యాసే లేదు. వూళ్ళో ఏఏ మూవీస్ ఆడుతున్నాయో తెలియదు.

"హిందీ కావాలంటే నేతాజీలో, ఇంగ్లీష్ కావాలంటే మార్నింగ్ షో వెరైటీలో-కొత్త రిలీజ్ తెలుగు సినిమా ఏది కావాలన్నా దొరుకుతుంది" అని పూజ చెప్పింది.

మద్రాస్ నుంచి వచ్చారు కదా, అనుకున్నట్లే తెలుగు పిక్చర్‌కి పోదాం అనుకున్నారు.

పేపర్‌మిల్ చూడటానికే ఎంతో జాగ్రత్తగా, ఖరీదుగా ముస్తాబు అయ్యారు. సులక్షణ కెంపులసెట్‌లో మెరిసిపోతుంది. మెత్తగా జారిపో తున్న చీర, చేతులులేని బ్లవుజ్, తల నున్నగా దువ్వి, చిన్నముడి వేసింది. భారీ శరీరానికి ఆ కొప్పు చిన్నదిగా వుంది. చెవులు పొడుగ్గా పెద్దవిగా వున్నాయి. "ఆ చెవుల మీదుగా దువ్వుకుని పోని వేసుకుంటే బాగా నప్పు తుందని" పూజ అనుకుంది. కాని సలహా ఇచ్చేంత చనువు లేదు.

కళ్యాణి వదులుగా జడ అల్లింది. లేపాక్షి ప్రింట్ చీర చక్కగా కుచ్చిపోసి కట్టుకుంది. వంపు సొంపులన్నీ కొట్ట వచ్చేలా అమరినట్లు, చీర కట్టడంలో ఆమెకు ఆమె సాటి అనిపించుకుంది. చెవులకు చేతి గాజులంత రింగులు. మెడలో గొలుసు, చేతులకు రెండుగాజులు. రిస్టు వాచీ సింపుల్‌గా కాలేజీ గర్ల్‌లాగ వుంది.

కార్తిక్ వదులుగావున్న పాంటులో, రంగులబనీన్‌లో, ఎత్తుబూట్స్‌లో మరీ పొడుగ్గా వున్నాడు.

బెనారస్ ప్రింట్‌లా వున్న వెంకటగిరి జరీ చీర కట్టింది కామాక్షమ్మ. నార కంటే జరీ ఎక్కువగ కనిపిస్తుంది. ఆ చీరలో హుందాగా ఫారిన్ సెంటులో ఘుమ-ఘుమ లాడుతూ వచ్చింది.

సూర్యచంద్ర టెరికాటన్ పాంటు, షర్ట్‌లో సింపుల్‌గా, ఆరోగ్యంగా, ఫ్రెష్‌గా వున్నాడు.

కారుల్లో ఎక్కి కదలిపోతున్న సమయంలో వెంకటలక్ష్మి పుస్తకాలు పట్టుకుని ఎదురొచ్చింది. పూజ కారు ఆపి, "వస్తావా వెంకటలక్ష్మి? పేపర్ మిల్ చూడటానికి వెడుతున్నాం" అని ఆహ్వానించింది.

వెంకటలక్ష్మి జవాబు చెప్పకముందే కబీరు తలుపు తెరిచాడు. వెనుక సీట్లో కార్తిక్, కళ్యాణి వున్నారు. కళ్యాణి జరిగింది. వెంకటలక్ష్మి ఎక్కింది. వారికి పరిచయం చేసింది వెంకటలక్ష్మిని. "హలో! హలో!" అన్నారు. వెంకటలక్ష్మి కొత్త వారిముందు బిడియంగా కూర్చుంది. కళ్యాణి కార్తిక్ భుజంపై వాలిపోయింది.

కళ్యాణి కారెక్టర్ బాగా అర్థం చేసుకుంది పూజ. లోకుల కన్నీళ్ళు తుడవటానికి ఇలాటివాళ్ళు రాఖీలు కట్టి అన్నయ్యలని వరుస కలుపుతుంటారు. 'అన్నయ్యా-అన్నయ్యా' అంటూ వెంట తిరుగుతారు. ప్రేమికుల్లా ప్రవర్తించేవాళ్ళు, చూసేవాళ్ళకి అన్నా చెల్లెలు!

ఈ గొప్ప అన్నయ్య-చీరలు. ఇంకా ఏవేవో ఆ చెల్లికి ప్రజెంట్ చేస్తాడు. అన్నయ ఇచ్చేవన్నీ తీసుకోవడంలో తప్పులేదు. ఫ్రీగా తిరుగుతారు.

ఇలాగే పూజకు తెలిసిన 'సుధ'-రాఖీ అన్నయ్య వెంటతిరిగి కడుపు తెచ్చుకుని పెళ్ళి చేసుకుంది. 'అలాటి రకం కాదుగదా!' అని పూజ అనుకుంది.

లక్షలులేని అమ్మాయిని కోడలుగావచ్చినా తెచ్చుకోదు కామాక్షమ్మ.

* * *



రాయలసీమకు గర్వకారణమైన 42 కోట్ల విలువ చేసే పేపరు మిల్లు చేరుకున్నారు.

ప్రాజెక్టు మేనేజరుదగ్గర పర్మిషన్ తీసుకొని వుండటంవలన సెక్యూరిటీ గార్డ్స్ కారులను చూచి ముందుకు పోనిచ్చారు.

కార్లు నేరుగా ఆఫీసు బిల్డింగు ముందు ఆగాయి. ప్రాజెక్టు మేనేజరు సూర్యచంద్రను చూస్తూనే, "హలో!" అంటూ లేచి షేక్‌హాండ్ ఇచ్చి, వచ్చిన వారికి కుర్చీలు చూపించాడు. రామస్వామిగారు షేర్స్ విషయం ఏజన్సీ విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రాజెక్టు మేనేజర్ అసిస్టెంటును పిలిచి వారికి మిల్ అంతా చూపించమన్నాడు.

ఇంజనీర్ వెంట వుండి ఒక్కొక్క విభాగం చూపిస్తూ అక్కడ జరిగేపని విశదీకరిస్తుంటే అంతా ఇంట్రస్టుగా విన్నారు.

ఆయన ఎక్కడికి తీసుకువెళితే అక్కడికి వోపిగ్గా వెళ్ళారు. కామాక్షమ్మ తన భారమైన శరీరాన్ని మోసుకుపోతూంది. అన్నీ విపులంగా ఇంట్రస్టుగా చూస్తూంటే పూజకు ఆశ్చర్యమేసింది.

కార్తిక్, కళ్యాణిని నడిపించుకుపోతే, మరోసారి కళ్యాణి కార్తిక్‌ని నడిపిస్తుంది. కళ్యాణి కూడా ఇంజనీర్ స్టూడెంటని అప్పుడే తెలిసింది.

సూర్యచంద్ర తన వెంట నడుస్తూ అప్పుడప్పుడు వచ్చి భుజానికో, చేతికో తగులుతూన్న సులక్షణను జాగ్రత్తగా వెంటబెట్టుకుని తిరిగాడు. ఇంజనీర్ చెప్పింది అర్థం కాకపోతే సూర్యచంద్ర విశదీకరిస్తూ వచ్చాడు.

వెంకటలక్ష్మి చూపులన్నీ సూర్యచంద్రమీద వున్నాయి. అతను సులక్షణతో ఇష్టంగ మాట్లాడుతున్నాడు. ధారాళంగా మాట్లాడుతున్నాడు. అంత తరచుగ నవ్వటం ఇదే మొదటిసారి.

పూజ దగ్గరేవుండి సులక్షణ విషయాలు అడిగింది వెంకటలక్ష్మి.

పూజ ఏ విషయమూ దాచలేదు. కామాక్షమ్మగారి ఆలోచన, వారిచ్చే ఐదులక్షల కట్నం గురించి చెప్పింది.

వెంకటలక్ష్మి ఈర్ష్యతో మండిపోయింది. తన సుందరస్వప్నం చెదిరిపోయింది.

సూర్యచంద్రను తన ప్రక్కను, పడకలో, అన్నిటిని వూహించుకుని ఎన్నో పగటికలలు, రాత్రికలలు కనేది. తన నవలా నాయకుడితో ఎన్నో కథలు వూహించుకుంది. అవి మధురంగానూ, కాలక్షేపంగాను వుండేవి. మధ్యలో ఈ శుర్పణఖ వచ్చింది. దీని ముక్కు-చెవులు ఎవ్వరయినా కోస్తే బాగుండును.

తనని సులక్షణతో పోల్చుకుంది. 'డబ్బుమాట దేవుడికి ఎరుక. ముందు దానికి వున్నంత రొమ్ములు తనకులేవు' అని బోరున ఏడుస్తూ పైట సరిచేసుకుంది.

పేపర్‌మిల్ అంతా తిరిగి అలసిపోయి తిరిగి ఆఫీసుకు వచ్చారు. వారిచ్చిన కూల్‌డ్రింక్స్ తీసుకుని ప్రాజెక్టు మేనేజర్‌కు థాంక్స్ చెప్పి సెలవు తీసుకున్నారు.

* * *

తెలతెల వారుతుండగా రెండుకార్లు, ఒక జీపు వచ్చి ఇంటి ముందు చేరాయి.

మధ్యాహ్న భోజనాలకి పులిహోర, పెరుగన్నం, బిసిబిళ్ళబాత్, పెరుగుగారెలు, పండ్లు, బిస్కత్తులు మొదలైనవి చక్కగా పాత్రల్లో, కారియర్స్‌లోకి సర్ది బుట్టల్లో నింపుకుని 'జీపు' లోకి ఎక్కించారు.

కావలసిన సరంజామా, ప్లేట్లు, గ్లాసులు, కాఫీఫ్లాస్కులు, నీళ్ళ సంచులు, కార్పెట్లు, దిండ్లు-దుప్పట్లు కట్టుకుని డ్రైవరు, పనివాడు, రంగ ఎక్కి ముందుగా అహోబిలం ప్రయాణమై పోయారు.

పూజ మేలుకొలుపు పాడగా-పాడగా లేచి తయ్యారయ్యారు మిగిలిన అందరూ.

శరత్, కీర్తి వారి బాగ్స్ పట్టుకుని అందరికంటె ముందు కారెక్కి పోయి హారన్ కొట్టసాగారు.

సూర్యచంద్ర నవ్వుతూ, "లేడీస్ తయ్యారు కావాలికదా! వోపిక పట్టండి." అని చెప్పుతుండగా ఒక్కొక్కరు అవులిస్తూ వచ్చారు.



పెదనాన్నగారికి చెప్పిపోటానికి మెట్లెక్కుతుండగా రామచంద్రగారు క్రిందికి దిగి వస్తూ ఎదురైనారు.

నవ్వుతూ "ఆ పోకిరి పిల్ల పూజ వచ్చేంత వరకు ప్రాణం తోడేసింది" అంటూ సూర్యచంద్రకి చెయ్యి అందిచ్చాడు.

"దేవస్థానానికి ఒకరు ఆహ్వానించకపోయినా రావాలని, దేవుడు వుండేది ఒక్క దేవస్థానంలో కాదు, ప్రతి మంచి మనిషిలో వుంటారని తెలుసు" అంటూ వేరే ప్రయోజనాల గురించి లెక్చర్ ఇచ్చింది అని తనలో తను నవ్వుకుంటూ "రాకపోతే నీకేదో ఐదులక్షలు నష్టం వస్తుందని బెదిరించి వెళ్ళింది!"

"వ్హాట్!?" ప్రశ్నార్థకంగా పెదనాన్న వైపు చూశాడు.

వారిద్దరు కారు దగ్గరకు వస్తుండగా, ఇంటికి తాళాలువేసి ప్లాస్టిక్ బుట్టపట్టుకుని శ్యామలమ్మ గుమ్మం దాటింది.

ఆమె ప్రక్కనే తెగ మాట్లాడుతూ, నవ్వుతూ భుజాన ఎయిర్ బాగ్‌తో పూజ వస్తూంటే పెదనాన్నే కాదు, సూర్యచంద్ర కూడా ఆశ్చర్య ఆనందాలతో చూశాడు.

"యూ బ్లడీ బిచ్!" అని పూజను తిట్టుకోకుండావుండలేకపోయాడు అమ్మకి కూడా ఏదో చెప్పి మాయచేసి తెస్తుందని అనుకున్నాడు.

ఈ మార్పు హర్షించదగినదే! ఇన్ని సంవత్సరాలు- అమ్మ ఈ పురాణపురుషుడు ఇల్లుదాటి ఎక్కడికి పోలేదు. ఇంటినుంచి కదిలించి ఎక్కడికైనా తిప్పుకుని రావాలని తట్టనేలేదు.

మెరిసే కళ్ళతో అమ్మవైపు చూశాడు. శ్యామలమ్మను చూసి పిల్లలు "అమ్మా. ఇక్కడా-ఇక్కడా!" అంటూ పిలిచారు.

పూజ సూర్యచంద్రను చూసి "గుడ్ మార్నింగ్ బాస్!" అంది.

పూజ జబ్బ పట్టుకుని ప్రక్కకు తీసుకువెళ్ళి "నీ జీతం మరోవంద పెరిగింది" అన్నాడు.

"థాంక్యూ బాస్!" అంటూ చెయ్యి నుదుటి మీదకు తాకించి సలామ్ చేసింది.

రామస్వామి ఫామిలీ అంతా ఒక కారులో-డ్రైవింగ్ సూర్యచంద్ర.

మరోకారులో కబీర్ డ్రైవర్, తాతగారి ఫామిలీ కూర్చోగా కార్లు కదిలాయి.

వెంకటలక్ష్మి ఇంటికి చేరువ అవుతుండగా "కబీర్! హారన్‌కొట్టు. వెంకటలక్ష్మి వస్తానని చెప్పింది" అంది పూజ.

హారన్ వినిపించగానే వెంకటలక్ష్మి ప్రత్యక్షమైంది. శ్యామలమ్మ ప్రక్కన వచ్చి కూర్చున్నది.

ప్రాతఃకాలంలో ప్రయాణం ఆహ్లాదంగా వుంది. మనస్సు వుల్లాసంగాను వుంది.

కొంగలు బారులు తీరి నీటి గుంటలను వెతుక్కుంటూ పోతున్నాయి కారుపోయే వేగానికి చల్లనిగాలి వచ్చి చెంపలను కాస్త చురుగ్గానే మీటి పోతున్నది.

మాటల్లో ఆళ్ళగడ్డ నుంచి 15 మైళ్ళు ప్రయాణం చేసి అహోబిలం చేరుకున్నారు.

"సూర్యుడి వేడి కడుపు లోకి వెళ్ళినట్లు వేడి వేడిగా వుందేమిటీ!" అని సులక్షణ అంది.

సూర్యచంద్ర నవ్వుతూ అన్నాడు "ముందు దైవదర్శనం చేసుకున్నాక క్షుద్బాధ తీరుతుంది."

కొబ్బరికాయ, వుదొత్తులు పూలు వున్న తట్టలు తీసుకున్నారు.

పాదరక్షలు వదలి దేవాలయంలోకి వెళ్ళారు. దేవాలయం చల్లగా వుంది.

ఇరుప్రక్కల విశాలమయిన మంటపాలు వున్నాయి. స్తంభాలపైన చెక్కిన శిల్పాలు దక్షిణాది దేవాలయాలను గుర్తుకు తెచ్చేవిగా వున్నాయి.

స్తంభాల చాటునుంచి కోతులు పొంచి చూస్తున్నాయి. బాగా బలసిన కోతి ఒకటి కామాక్షమ్మ పైకి దూకింది. కామాక్షమ్మ కెవ్వుమని అరుస్తూ చేతిలో వున్న తట్టను జారవిడిచింది. కోతికి కొబ్బరికాయ దొరికింది. తేరుకున్న రామస్వామి కోతి వెంటబడ్డారు. పిల్లలు పెద్దలు కిలకిలమన్నారు.

పరుగెత్తి పోతున్న కోతి చటుక్కుమని ఆగి గుర్రుమంటూ ముందుకు దూకింది. రామస్వామి వెనక్కి పరుగెట్టారు.



పూజ కడుపు పట్టుకుని నవ్వు భారానికి వంగిపోయింది.

సూర్యచంద్ర వెళ్ళి మరో తట్ట తీసుకొచ్చాడు.

గర్భాలయం ప్రవేశించారు. పూజారి తెర తొలగించాడు. శంఖు చక్రాలు ధరించిన నరసింహస్వామి మూల విగ్రహాన్ని, ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి, గోదావరి, ఉత్సవర్ణను కళ్ళారా చూచారు. ఎక్కడెక్కడి గోత్రం పేరు పేరునా పూజ చేశారు పూజారి.

శిష్య పూజారి, బెల్లం వాసన చీమలకే తెలిసినట్లు రామస్వామిగారి దగ్గర డబ్బు వాసన కొట్టిందేమో, ఆయన వెంట నడిచి వచ్చాడు. ప్రక్కన వున్న హనుమంత వాహనం, చంద్రప్రభ, సూర్యప్రభ, అశ్వవాహనం, గరుడ వాహనాలు చూపిస్తూ, క్షేత్ర మహాత్మ్యాలను ఏకరువు పెట్టసాగాడు.

శిష్య పూజారి ఒకటి తర్వాత ఒకటి చెప్తూనే వున్నాడు. రామస్వామిగారు 'వూఁ కొట్టు' తునే వున్నారు.

సూర్యచంద్ర జేబులో నుంచి ఐదు రూపాయల నోటు తీసి శిష్య పూజారికి ఇచ్చి నమస్కారం చేశాడు.

స్థల పురాణం వినటంలో నిమగ్నమయిన రామస్వామి చేతిలో వుంది కొబ్బరి చిప్పను లాక్కుపోయి అతనిముందే తినసాగింది కోతి.

ఈసారి సూర్యచంద్ర నవ్వు ఆపుకోలేకపోయాడు. అందరి ముఖాలు తీర్థయాత్రకు వచ్చినట్లున్నాయి. శ్యామలమ్మ, రామచంద్రలు మాత్రం భక్తి భావంలో వారి శరీరమంతా వ్యాపించగా గంభీరంగా మౌనముద్ర దాల్చారు.

ఆకలిగా వున్నారు. అంటిపళ్ళు కొబ్బరి పలుకులు తినసాగారు. ఆ ఆహారానికే నీరసము వచ్చినట్టు సులక్షణ, సూర్యచంద్రను పట్టుకుని నడిచింది.

"ఇక ఎంతో దూరం లేదు అప్పర్ అహోబిలం పదండి - పదండి" అంటూ వాహనాల దగ్గరకు వెళ్ళాడు సూర్యచంద్ర పిలవకుండానే అందరు వెంట వచ్చి కూర్చున్నారు.

చుట్టూ చిక్కని అడవి. ఆ అడవిని చీల్చుకుంటూ వెళ్ళిన బాటపై

కారు మెత్తగా పోతుంటే ఆ వన సౌందర్యానికి ముగ్ధులై మౌనంగా చూస్తూ ఆస్వాదిస్తున్నారు.

రకరకాల పుష్ప భరితమయిన వృక్షాలు తళుక్కుమంటున్నాయి. ఏమయినా జంతువులు కనిపిస్తాయేమోనని పిల్లలు కళ్ళు విప్పుకొని వున్నారు.

అడవిలోకి రాగానే "పూజ" హృదయము ఆనందంతోనూ, దుః తోనూ నిండిపోయింది.

"డాడీ! డాడీ!" అంటుంది హృదయం. కళ్ళు మూసుకుని అ వెనక్కి వాలింది. కను కొనుకుల్లో తడి చెంపల మీదకు జారింది.

చిన్న చిన్న సెలయేళ్ళు గలగలమంటూ బాటను దాటుతున్నా అక్కడి వనాన్ని లక్ష్మీవనం అంటారు.

దేవాలయం సమీపిస్తుండగా ఆ ప్రకృతి సౌందర్యానికి నిజంగా మూగబోయి చూశారు. అంత అద్భుతంగ వుంది. మోరలెత్తి చూసేటం గిరులు. ఆ గిరులను కౌగలించుకుని వుంది వనదేవత. కొండల నడు నరసింహస్వామి దేవాలయం కన్నుల పండుగ చేస్తున్నది.

ఇలాటి ప్రకృతి దృశ్యాలు ఇంగ్లీష్ సినిమాలల్లో 'అబ్బో! అబ్బో!' అంటూ నోరు తెరుచుకుని చూస్తారు. వాటి నన్నిటిని తల దన్నే విధం వుందీ ఇక్కడి ప్రకృతి కన్య.

గుడికి చేరుకునే మెట్లు ఎక్కలేక కామాక్షమ్మ ఆయాసపడు భర్త చేతిని ఆశ్రయించింది. ఆ బరువుకు ఆయన కృంగిపోతూ పాటు పైకి లాక్కుంటున్నారు.

పెదనాన్నకు భుజాన్ని ఇచ్చి తొందర చూపక మెట్టు మెట్టు ఆగుతూ, ఏవో కబుర్లు చెప్పుతున్నాడు సూర్యచంద్ర.

దేవాలయానికి ముందు రాజబాటలా విశాలమైన ప్రదేశం సిమెంటు వుంది.

ఎత్తయిన వృక్షాలు, ఆ వృక్షాలు నీడన కార్పెట్లు పరచి ఆ పదార్థాల పాత్రలను, బుట్టలను వుంచి డ్రైవర్, పాలేరు, మరో పని కోతులకు కాపలా కాస్తూ వాటిని బెదరగొట్టుతున్నారు



ఆ బుట్టల్ని చూడగానే అప్పటివరకు నిద్రాణమై వున్న ఆకలి కర మంటూ పైకి వచ్చింది. కార్పెట్ల మీదకు వచ్చి కూర్చున్నారు.

శ్యామలమ్మ కాళ్ళు, చేతులు కడుక్కుని వచ్చి టిఫిన్‌కి చేసిన ంగలి, వడ, పూరి ప్లేట్లల్లోకి పెట్టుతూ వుంటే సూర్యచంద్ర ఒక్కొక్క అందిచ్చాడు.

"ఈ చక్కని ప్రదేశంలో చికెన్ కర్రీవుంటే బాగుండేది" అన్నాడు జన ప్రియుడైన కార్తిక్.

"దేవుడి దగ్గరకు వచ్చాం అని కూడా లేదు." అని కామాక్షమ్మ దలిస్తుంటే.

"అడవికి వచ్చి చికెన్ అంటారా? అడవి పందో, ఎద్దో, బర్రో లవి అనుకుంటారు గాని?" అని పూజ అంటూ శ్యామలమ్మ ముఖం సి నవ్వింది.

"నరసింహస్వామి ఏమి తిని వుంటారో తెలుసా? చెంచులక్ష్మి, అతి కరమైన నెమలి మాంసం, మెత్తని కుందేలు మాంసం, తేనెలో కలిపిపెట్టి టుంది" అని చెప్పింది.

"అవునవును నెమలి మాంసం చాలా బాగుంటుందని విన్నాను నాన్న ఫారెస్ట్ ఆఫీసర్ కదా! అవన్నీ రుచి చూసి వుంటుంది."

"ఫారెస్ట్ ఆఫీసరా? నాకు వేట అంటే చాలా ఇష్టం వేటాడనిస్తారా?" కార్తిక్ ఇంట్రస్టుగా అడిగాడు.

"వేటాడే వాళ్ళను వేటాడి పట్టుకుని శ్రీకృష్ణజన్మస్థానానికి పంపి రు. సారీ! మా నాన్న లేరు చనిపోయారు." ప్లేట్లోకి చూస్తూ అంది.

అంతలో శరత్ వచ్చి, "పూజా! రాం లడ్డు తెచ్చావా?" అన్నాడు బాగ్ చూపింది. బాగ్‌లోవున్న బాక్స్ తీసి అందులోవున్న కోడి డ్డు తీసుకున్నాడు.

"శరత్! నాకో రాం లడ్డు!" కబీర్ కేక పెట్టాడు.

విచిత్రంగా, సందేహంగా చూస్తున్న కార్తిక్‌ను చూసి, నవ్వుతూ, రికో లడ్డు ఇవ్వు శరత్!" అని పూజ చెప్పింది.

అందరూ ఆకలి తీర్చుతుంటున్నారు. కొ స్త దూరంగా కూర్చున్న వెంకటలక్ష్మి దగ్గరకు వెళ్ళి పూజ కూర్చుంది.

వెంకటలక్ష్మి చూపులు సూర్యచంద్రపైన లేవు. కళ్యాణి ఛాతీపై వున్నాయి. కళ్యాణి సన్నగా రివటలా వున్నా రొమ్ములు కంటికి వస్తు గుచ్చుకున్నట్లుగా, ఎత్తుగా నిండుగా వున్నాయి.

తనకు వున్నంత డబ్బు-రంగు లేక పోతేనేం? మగవాడిని ఇట్టే ఆ రించగల వక్ష సంపద వుంది. కళ్యాణి అదృష్టానికి వెంకటలక్ష్మి ఈర్ష్య పడుతూ పైట సర్దుకొంటుంటే,

"అదంతా స్వంతం అనుకోకు వెంకటలక్ష్మి! పాడ్‌బ్రా వేసుకుంటే నీకు కనిపిస్తాయి." అని పూజ చెప్పింది.

"హైదరాబాదు వెళ్ళినపుడు కొనుక్కో—!" అంది.

వెంకటలక్ష్మి ఆశ్చర్యంగా చూచింది. "యా! నీవు రోజూ కొన్ని బ్రెస్ట్ ఎక్సర్ సైజ్ చేయి. ఫలితం వుంటుంది." వడ తింటూ అతి మామూలుగా చెప్పింది. అక్కడ (వారి వెనక) నిలుచున్న సూర్యచంద్ర ఆ మాటలు విని, "మైగాడ్! మైగాడ్!" అనుకుంటూ తినటం మరిచిపోయాడు.

ఆకలి తీరిన తర్వాత ఎక్కడ కూర్చున్న వాళ్ళు అక్కడే వాలి పోయారు. ఎవ్వరికి దేవున్ని దర్శిద్దామన్న తొందర, భక్తిభావము లేనట్లే వుంది.

తొందరపడుతున్న అమ్మని చూచి, "పూజారి ఇంకా రాలేదు. గుడి తలుపులు తెరవలేదు. ఆయన దిగువ అహోబిలం నుంచి రావాలి అమ్మా!" సూర్యచంద్ర శ్యామలమ్మకు చెప్పాడు.

కళ్యాణి, కార్తిక్‌లు ఒకరి తర్వాత ఒకరు లేచి ఎదురుగా వున్న మంటపం వైపు వెళ్ళారు.

కీర్తి, శరత్‌లు చైనీస్ చక్కర్ ఆడుకుంటున్నారు.

అప్పుడే వచ్చి కల్వర్ట్‌పై కూచుని సేద తీరుతున్నఫారినర్స్ వైపు నడిచింది పూజ.

అక్కడ కూర్చున్న అబ్బాయి, అమ్మాయి దూరానికి ఇద్దరూ అబ్బాయిల్లాగే వున్నారు. ఎండకి కందిపోయి వున్నారు. అయిష్ట తీస్తూనే



చుట్టూ ఆనందంగా పరవశంతో చూస్తూ మాట్లాడుకుంటున్నారు.

పూజను చూసి స్నేహ పూర్వకంగా నవ్వారు. పూజ కూడ చిరు నవ్వుతో చూస్తూ వారికి ఎదురుగా వచ్చి కూర్చుంది.

"ఎక్కడ నుంచి రావడం?" ఇంగ్లీష్‌లో పలుకరించింది.

"కాలిఫోర్నియా!"

"ఏం పనిమీద వచ్చారు?"

"జస్ట్ ఇండియా చూడటానికి."

"ఎలా వుంది!"

"అచ్ఛా హై!"

వారి హిందీ మాటకు నవ్వొకుంది.

వారి భుజాన రెండు సంచులు ఉన్నాయి. వాటితో వారు ప్రపంచ యాత్ర చేసి రాగలరు. ఎక్కడా చోటు లేక పోతే ఏ చెట్టు క్రిందనో ప్లాట్ ఫామ్ మీదనో ఆ పొడుగాటి సంచిలోకి దూరి పడుకుని కాలక్షేపం చేసే రకాలు.

"కాలిఫోర్నియాలో ఎక్కడ వుంటారు?"

"లాస్ ఎంజల్స్!" నవ్వుతూనే చెప్పింది అమ్మాయి.

"నా పేరు పూజ"

"సుసాన్!" అని ఆ అమ్మాయి తన పేరు చెప్పి, బొటన వ్రేలు అబ్బాయి వైపు చూపిస్తూ, "రిచార్డ్" అంది.

తెల్లని పీచుజుట్టును "పోనీ"గా కట్టింది. కళ్ళు బ్రౌన్‌గా వున్నాయి అబ్బాయి కళ్ళు నీలంగా వున్నాయి. ఆ నీలం కళ్ళల్లోకి చూస్తుంటే కొత్తగా వుంది.

డిస్నిలాండ్, హాలివుడ్! గురించి చెప్పమని ఆసక్తిగా అడిగింది. అబ్బాయి పెదాలు మడిచి తమాషాగా నవ్వాడు. ముందు ఈ స్థలం గురించి చెప్పమన్నాడు.

"కొన్ని వేల సంవత్సరాల క్రితం హిరణ్యకశిపుడనే రాక్షసరాజు

వుండేవాడని...." అతని గురించి, ప్రహ్లాదుడి గురించి నరసింహ అవతా
గురించి టూకీగా చెప్పింది.

"దుష్ట శిక్షణ-శిష్ట రక్షణ"కు దేవుడు అలా అవతారాలు ఎత్తా
చెప్పింది. ఆ మాటలు వారికి అర్థం కాలేదు.

"దుష్టులను శిక్షించి, ప్రజలను కాపాడిన వారిని దేవుడిగా
వారి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు జరుపుతారు" అని విశదీకరించింది.

"ఐసీ! మాకు దేవుడు ఒకడే 'ఓన్లీ వన్ గాడ్ యెహోవా'
ఇంతమంది దేవుళ్ళా?" నవ్వుతూ అడిగారు. వారి నవ్వులో ఎగతాళి ఉంది.

ఆ దాపుల్లోనే చెట్టు క్రింద విశ్రమిస్తున్న రామచంద్ర - సూర్య
చంద్రలు గాలిలో తేలివస్తున్న వారి సంభాషణ వింటున్నారు.

చక్కని ఇంగ్లీష్ - ధారాళంగా వినసొంపుగా పూజ మాట్లాడే విధం
వింటున్నారు.

"దేవుడు ఒక్కడే! మీకు మాకు ఈ సృష్టి కంతా ఒక్కడే! దేశా
భాషలు వేరు. అందుకే దేవుడికి అన్ని పేర్లు వచ్చాయి. బైబిల్ వ్రాసి
ప్రవక్తది హెబ్రూ భాష. ఆ భాషలో యెహోవా అంటారు. దేవు
చెప్పిన మాటలు దేవుడి గురించి వ్రాసిన ప్రవక్తలు వారిది ఏభాష అయితే
భాషలో వ్రాశారు. ముస్లిం భాషలో 'అల్లా' అంటారు. మా భాషలో 'నా
యణా!' అంటాయి. ఏ పేరు పెట్టి పిలిచినా అర్థం ఒక్కటే!

"ఈ సృష్టికి ముందు ప్రపంచమంతా జలరాశిగా వుండింది కదా!
జలరాశిమీద దేవుడు శయనించాడు కదా? దేవుని ఆత్మ జలముమీద అల్లా
డుతూ వున్నట్లు బైబిల్‌లో వుంది కదా?

"ఈ జలానికి మరియొక పేరు నారములు. నారములు నివాస
మగుటచే అతనికి "నారాయణు"డని పేరు వచ్చింది మా భాషలో.

"ఇప్పుడు చెప్పండి మీ దేవుడు, మా దేవుడు వేరా?"

"ఇంతమంది దేవుళ్ళు మాకు లేరు."

"మాకు త్రీక్రోర్స్ దేవతలున్నారని చెప్తుతారు. పార్ ఇన్‌స్టె
దేశం ఉంది. ఆ దేశాన్ని ఒక్క పి. యమ్. పాలించలేడు కదా? దీప్యూటీ
ప్రైమ్ మినిష్టర్లు, ప్రెసిడెంట్, ఆయా శాఖలను నిర్వహించటా



మంత్రులు, ఉపమంత్రులు. యం.యల్.ఏ.లు గవర్నమెంటు ఉద్యోగులు-
ఇలా ఎంతమంది చేతులమీదుగానో ఒక దేశం నడుస్తుంది. వారందరినీ
మేము గౌరవిస్తున్నాం, మన్నిస్తున్నాం. అలాగే సృష్టి శక్తులకు భయపడి
మానవుడు వాటిని పూజించటం నేర్చుకున్నాడు. అలా మాకు ఇంత
మంది దేవుళ్ళయ్యారు." అని చెప్పి పూజ తియ్యగా నవ్వింది.

కళ్ళు మూసుకుని పూజ మాటలనే వింటున్న రామచంద్రగారి పెద
వులపై సన్నని చిరుదరహాసము నడయాడింది.

'పిట్ట కొంచెం కూత ఘనం' అని సూర్యచంద్ర అనుకున్నాడు.

ఫారినర్స్ ఇద్దరూ చాలా సంతోషించారు. ఇంకా ఎన్నో అడిగారు.
సిగరెట్టు పొగ ముక్కుల్లోనుంచి వదులుతూ వారి సంతృప్తిని వెల్లడిం
చారు.

పూజ శ్యామలమ్మ దగ్గరకు వెళ్ళి వారికి ఏమైన పెట్టమని అడిగింది
మిగిలివున్న కిచిడీ, పూరి కూర ఆకుల్లో పెట్టి ఇచ్చింది.

"మా అల్పాహారాన్ని రుచి చూడండి!" అంటూ వారికి ఇచ్చింది.

"థాంక్యూ! థాంక్యూ!" తీసుకుని తిన్నారు.

ఆకు పట్టుకుని సుసాన్ అటు వెళ్ళగా, "సుసాన్ నీకే మవుతుంది-
వైఫా?" అని అడిగింది.

"ఫ్రండ్!" అన్నాడు.

ఆ ఫ్రండ్స్ ఆడ - మగ కలసి దేశాలను చూడటానికి స్వదేశాన్ని
వదిలి వచ్చారు. ఒక దగ్గర తిని, పడుకుని- రేపు వారి దేశానికి వెళ్ళి ఎవరు
ఎవర్ని పెళ్ళి చేసుకుంటారో?

ఏకాంతంలో ఒక అమ్మాయి ఒక అబ్బాయి దగ్గర కాసేపు వుంటే
అమ్మాయి చెడిపోయిందంటారు. పెళ్ళి కావడం కష్టం. 'మన ఆచారాలకు,
వీటికి ఎంత వ్యత్యాసముంది? వుంటే ఇలా వుండాలి! అలా కళ్యాణి,
శ్రీకళ్లా దొంక తిరుగుడు వ్యవహారం బాగుండదు.' అని పూజ అను
కుంది.

పూజారి వచ్చాడు. పూజకు సిద్ధం చేశాడు. బడలిక తీర్చుకుని
అందరూ కలసి దేవాలయంలోకి ప్రవేశించే ముందు వెనకవైపుకు వెళ్ళి

భవనాశిని తీర్థంలో కాళ్ళు- చేతులు శుభ్రపరచుకుని వచ్చారు.

అక్కడ యాత్రికులు కొంతమంది స్నానాలు చేస్తున్నారు. భవనాశి జలపాతముగా క్రిందికి ప్రవహిస్తుంది. హిరణ్యకశిపుని సంహరించిన తర్వాత రక్తసిక్తములైన చేతులను ఈ నిర్ఝరినిలో కడుగుకున్నాడట.

ఇక్కడవున్న మూర్తియే ప్రధానమూర్తిగా ప్రసిద్ధి కెక్కింది. నరసింహమూర్తి విగ్రహం చిన్నదిగా రాయి చీలిన గుహలో ఉంది.

దేవాలయం విశాలంగా అనేక మండపాలతో అలంకరింబడి వుంది. రాళ్ళను కుళాయిలుగా ఆ కాలంలో ఉపయోగించిన విధము ఆశ్చర్యం కలిగిస్తుంది.

దేవాలయంలో ఒక సొరంగం ఉంది. అందులోకి ఎవ్వరూ పోకుండా జాగ్రత్తగా మూయబడి ఉంది. ఆ సొరంగంలోకి వెళ్ళిన శివపల్లవ జీయరు మరి తిరిగి రాలేదు. స్వామిలో ఐక్యమయి పోయినట్లు చెప్పుకుంటారు.

అమ్మవారిని కూడా దర్శించుకుని వచ్చి మండపంలో కూర్చున్నారు. సుసాన్, రిచ్చెర్డ్స్ పూజను వదలకుండా అంటి పెట్టుకుని తిరిగారు.

మండపంలో కూర్చున్నాక వారి అడ్రస్ తీసుకుంది. తన అడ్రస్ వారికిచ్చింది. లెటర్స్ వ్రాస్తామన్నారు.

"అక్కడికి రావాలని వుంది. వస్తే ఉద్యోగం దొరుకుతుందా?" అని అక్కడి విషయాలు అడిగింది.

"తైపు వచ్చి వుంటే ఉద్యోగం సులభంగా దొరుకుతుంది. వస్తే తప్పక సహాయం చేస్తాం" అని ప్రామిస్ చేశాడు రిచ్చార్డ్.

తనకు ఇండియా, ఇండియన్ గర్ల్స్ ఇష్టమని చెప్పాడు. ఇక్కడి వారి కట్టుబాట్లు, తల్లిదండ్రుల వెనుక తిరుగుతున్న పిల్లల్ని చూస్తుంటే ఆశ్చర్యంగా వుందని చెప్పాడు.

సుసాన్ తన 17వ సంవత్సరం నుంచే స్వతంత్రంగా బ్రతుకుతుంది. తను సంపాదించి దాచుకున్న డబ్బుతోనే దేశ యాత్ర చేస్తున్న ఆ పిల్ల వయస్సు ఇరవైరెండు అని తెలుసుకుని ఆశ్చర్యపోయింది పూజ.



తనకు ఆ దేశాలు చూడాలని, ఉద్యోగం చేయాలని, డబ్బు సంపాదించాలని ఉందని పూజ చెప్పింది.

"మీవాళ్ళు పంపిస్తారా?" అని సందేహంగా అడిగాడు. తను ఆర్ఫన్ అని, తన జీవితం తనదేనని చెపుతూ, "అదో! బ్యూటిఫుల్ లయన్‌లా వున్నారే-ఆయన దగ్గర సెక్రటరీగా వున్నాను" అని సూర్యచంద్రను చూపింది.

"రెండు నెలల్లో మేము వెళ్ళిపోతాం. కావాలంటే నేనే స్పాన్సర్ చేస్తాను" రిచ్చార్డ్ అంటూ పూజ చెయ్యి అందుకున్నాడు. వారిద్దరిని ప్రసన్నవదనంతో చూస్తున్నది సుసాన్.

పూజ పరుగెత్తుకు వెళ్ళి, "తాతగారూ! వారిద్దరిని లంచ్‌కి ఆహ్వానిద్దామా?" అని అడిగింది.

"ఈ మాత్రానికి నన్ను అడగాలా? నీ ఇష్టం తల్లీ!" అన్నాడు.

"థాంక్స్!" అని, "అత్తయ్యా! మనకి ఇద్దరు గెస్టులు!" అంటూ శ్యామలమ్మ దగ్గరకు వచ్చి కూర్చుంది.

ప్రేమగా పూజ తల నిమురుతూ, "పూజా! అల్లరిపిల్లవనుకున్నాను కాని ఇన్ని మాటలు ఎక్కడ నేర్చుకున్నావ్? చక్కగా దొరసానిలా ఇంగ్లీష్ మాట్లాడేస్తున్నావ్!" అంది.

"దొరికిన పుస్తకం చెత్త అయినా-చదివితే మీకు తెలుస్తాయి ఈ కబుర్లు! పుస్తకాలు మంచి స్నేహితులు అత్తయ్యా!" అంది.

భోజనాలు సుష్టుగా తిని చెట్లక్రింద, తలా ఒకదిండు తల క్రింద పెట్టుకుని నిద్రకుపక్రమించారు.

ఆ కొత్త స్నేహితులు పరిచయమై కొన్ని గంటలే అయినా వారు వెళ్ళిపోతూంటే దిగులు వేసింది.

ఎంతో ఆప్తులైనవారు వెళ్ళిపోతున్నంత బాధగా వుంది. వారు ఆ విధంగానే బాధపడుతూంటే పూజ వారివెంట కొంతదూరం నడిచింది.

* * *

రాయిమీద కూర్చుని చెట్టుకు ఆనుకుని లోయలోకి చూస్తూ తాపీగా సిగరెట్టు పొగ వదులుతూన్న పూజను చూసి సూర్యచంద్ర చకితుడై

వెంటనే తేరుకుని కెమెరాను క్లిక్ చేశాడు. పొగ వదులుతూ ఆనందిస్తుంది. ఆ రౌడీపిల్లను చూచి కోపమూ - నవ్వు సమానంగా కలిగాయి. అడుగుల చప్పుడు విని ఇటు తిరిగింది పూజ.

"పూజా! భయం - భక్తి లేదు. అడ్డగాడిదలా తయారైనావు. నీవు పూర్తిగా స్పాయిల్ అయ్యావు. ఇంకా ఏమేమి అలవాట్లు వున్నాయో నా సెక్రటరీకి తెలుసుకోవచ్చా!" నడుంమీద చేతులుంచుకుని సీరియస్‌గా అడుగుతున్న సూర్యచంద్రను చూసి కిలకిల నవ్వింది.

ఆ నవ్వులో కుత్రిమం లేదు. అతి సహజంగా, హాయిగా నవ్వుతుంది.

"ఇలాటి పని మరొకసారి చేస్తే డిస్మిస్ చేస్తాను." పూజ చేతిలో సిగరెట్ అర్పి లోయలోకి విసిరేసింది.

(సిగరెట్, బీడిల్లాంటివి ఆర్పక విసిరేస్తే ఆ చిన్న చిరు మంట ఇంత అంతై వనాన్ని దహించి వేస్తుంది.)

"బాస్! బాస్! ఇంకెప్పుడు కాల్చను. మీమీద వొట్టు." జేబులోవున్న సిగరెట్ పెట్టె ఇస్తూ "నేనెందుకు తాగానో తెలుసా! చిన్నప్పుడు మా అమ్మ ఒకకథ చెప్పింది. ఒకరోజు ఒక మంగలివాడు దిగులుగా పోతుంటే ఎఱసంజలో ఇంటి ముందున్న ఓ తల్లి-కూతుళ్ళు ఆ మంగలిని చూసి "ఏం రావన్నా! అలా వున్నావు?" అంటూ పలుకరించారు.

"ఏం చెప్పను! ఈరోజు బేరాలే తగల్లేదు. కానీకి రెండు గుండ్లు చేస్తానన్న ఎవ్వరూ చేయించుకోలేదు." అంటూ తన బాధను చెప్పుకున్నాడు.

ఆ తల్లికూతుళ్ళు ఒకరి ముఖం వొకరు చూసుకున్నారు. కానీకి రెండు గుండ్లే!! చౌక బేరం. వదలకూడదు! అని కానీఇచ్చి ఇద్దరూ గుండ్లు కొట్టించుకున్నారు........"

ఆ కథవింటూ సూర్యచంద్ర అతిహాసం చేశాడు. గొంతులోనుంచి నిండుగ వచ్చిన ఆ మగాడి నవ్వు వింటానికి బాగుంది. మీసాల క్రింద పెదాలు ఎర్రగా అందంగా వున్నాయి.

అతన్ని చూస్తూచెప్పసాగింది. "చౌకబేరాన్ని పోగొట్టుకోలేక కానీకి రెండు గుండ్లు చేయించుకున్నట్లు, నేను వూరకొచ్చిన ఫారిన్‌సిగర్స్ రుచి



చూస్తున్నా...." అని నవ్వుకుంటూ అప్రయత్నంగ ఒకరి చెయ్యి ఒకరు పట్టుకుని వస్తుంటే, రామచంద్ర, శ్యామలమ్మ ఆ ఇద్దర్నీ చూశారు.

సూర్యచంద్రలో వస్తున్న మార్పు వారిద్దరికి ఆనందాన్ని కలిగించింది.

శ్యామలమ్మ స్టవ్‌మీద బజ్జీలు - పకోడీలు చేస్తుంది.

కామాక్షమ్మ ఇంకా గుర్రుపెట్టి నిద్రపోతుంది. తక్కిన వాళ్ళు వేడి వేడిగా తింటున్నారు. రామచంద్రగారు మాత్రం మజ్జిగ తాగుతున్నారు.

కబీర్ శ్యామలమ్మ దగ్గర కూర్చుని, "ఏన్నీ! పాయసం చేయటం లేదా!" అని అడుగుతున్నాడు.

"పూజా! ఎక్కడికి వెళ్ళావ్? ఎంతకీరాకుంటే భయం వేసింది?" అని శ్యామలమ్మ అడిగింది.

"ఇక్కడ పులులు, ఎలుగుబంట్లు వుంటాయట. కనిపించాయా?" అని కీర్తి అడిగింది.

"కనుపిస్తాయనే చూశాను. అంతలో బాస్ వచ్చారు" అంటూ అందరిని ఒకసారి కలియ చూసింది. వెంకటలక్ష్మి, కార్తిక్ సమీపాన కూర్చుంది.

"పూజా! నీకు పామిస్టరీ తెలుసట కదా! నాకు చెప్పవా?" అంటూ చెయ్యి ముందుకు చాపింది సులక్షణ.

"బ్యూటిఫుల్ మొగుడొస్తాడు. నిన్ను ముద్దుగా చూచుకుంటాడు. సరేనా?" అంది.

అందరి ముఖాలు నవ్వుతో విచ్చుకున్నాయి. 'ఇంకా చెప్పమన్నట్లు'గా చేయి చాపే వుంది.

"చదువు అబ్బేలేదు. కాని తెలివైన దానివి. ఇద్దరూ-లేక ముగ్గురు పిల్లలు. ఫారిన్ పోతావు. ఏది సీరియస్‌గా తీసుకోవు. జాలీగా గడిపేస్తావు........"

కళ్యాణి, వెంకటలక్ష్మి లేచి పూజ దగ్గరకు వచ్చారు. కళ్యాణి చేయి

చూడకుండానే, "తారలా సుగ్రీవ్‌తో సర్దుకుపోగలవు. వాటితోనైనా గడిపేయగలవు. జీవితాన్ని నీకు అనుకూలంగా మలుచుకోగలవు. అందుకే సుఖంగా జీవించేస్తావు. ఇంతకంటే ఇంకేం కావాలి?"

సూర్యచంద్ర నవ్వును దాచుకున్నాడు.

వెంకటలక్ష్మి బిడియంగా చెయ్యి చాపింది. పూజ తన భుజంపై చెయ్యిచేసి దగ్గరగా కూర్చున్న శరత్‌తో, "శిష్యా! ఫీజు వసూలు చేయటం మరచావా?" అంది.

"కమాన్! కమాన్!" అంటూ సులక్షణ కళ్యాణీల దగ్గరకు వెళ్ళాడు.

"ఎంత?"

"మీ తాహతు. ఎంతయినా పుచ్చుకుంటాం."

సులక్షణ ఐదు ఇచ్చింది. కళ్యాణి, కార్తిక్ వైపు చూచింది. పర్సులోనుంచి ఐదురూపాయల నోటు తీసి ఇచ్చాడు.

"వెంకటలక్ష్మి! నీకు చదవాలన్న తాపత్రయం మాత్రం వుంది. డాక్టర్ అవుదామని అనుకుంటున్నావ్. ఆ గీతలు కనపడటంలేదు! ...అచ్చితంగా పెళ్ళి అవుతుంది పిల్లల్ని కంటావు ఆ చక్కనివాడే దొరుకుతాడు కాని...." అనిఅంటూ చేతిగోళ్ళు, వ్రేళ్ళుచూస్తుంది వెంకటలక్ష్మి ఆత్రంగా పూజ వైపు చూసింది.

"అతని మానాన అతన్ని బ్రతుకనీయవు. యు విల్ నాట్ మేక్ లైఫ్ ఈజీ ఫార్‌హిమ్! అతనికే మాత్రం శాంతి కావాలంటే హి విల్ హావ్ టు బి వెరీ హంబుల్ ...."

తాతగారు తలవంచుకుని నవ్వుకుంటున్నారు. వెంకటలక్ష్మికి అర్థం అయిందో లేదోగాని ముఖం ప్రసన్నంగానే వుంది.

కార్తిక్, కళ్యాణి మీదుగా వంగి చెయ్యి చాపాడు.

"శరత్! ఫీజు వసూలు చేశావా?"

కార్తిక్ ఫీజు ఇచ్చుకున్నాక కార్తిక్ హాండుషేక్ చేసి, "హారమ్‌లెస్‌చాప్. అయితే స్వార్థపరుడివి. పుట్టుకతోనే గోల్డు స్పూన్‌తో పుట్టావు. పట్టిందల్లా బంగారం. మీకు తెలియకుండానే మీరుచదివేస్తున్నారు. (డబ్బుతో



చదువుకున్నావు. డబ్బే పాస్ చేస్తుంది. అని లోన అనుకుంది) మార్కులు ఎలా వచ్చాయో మీకే తెలియదు. ప్రతి సంవత్సరం పాస్ అయిపోతున్నారు. గవర్నమెంటు ఉద్యోగం చేయరు. స్వంత ఇండస్ట్రీలో వుంటారు. కంపెనీ ఖర్చుమీద విదేశాలు తిరుగుతారు. గరల్ ఫ్రెండ్సు లెక్కలేనంత మంది. భార్య తరపున లెక్కలేనంతకట్నం వస్తుంది...." చెపుతూనే కార్తిక్ భుజం మీదుగా కామాక్షమ్మ వైపు చూచింది పూజ. ఎప్పుడు లేచిందోకాని ముఖం విప్పారించుకుంది ఆమె.

చేతులు నేల కానించి ముక్కుతూ లేచి వచ్చి పూజ దగ్గర చతికిలబడింది.

శ్యామలమ్మ సాసర్‌లో పకోడీలు పెట్టి ఇచ్చింది. 'కర్-కర్' మని శబ్దంతో ఆరగిస్తూ పూజ చెప్పేది వినసాగింది కామాక్షమ్మ.

ఆరగించిన తర్వాత ఆవిడ వస్తుందని పూజకు తెలుసు!

కార్తిక్‌కి చెప్పేసి లేస్తూంటే, "ఏయ్! పూజా!" అని పిలిచింది. శరత్ పరుగెత్తుకు వచ్చి "ఫీజు_ఫీజు" అన్నాడు.

"పిల్లాడు నక్షత్రకుడిలా పట్టుకుంటాడు" అని గొణిగింది.

"గొప్పోళ్ళకి, పెద్దోళ్ళకి డబుల్ ఫీజ్ శిష్యా!"

బొడ్డిలోనుంచి చిన్న పర్సుతీసి పదిరూపాయల నోటు వదులుకోలేక అయిష్టంగా ఇచ్చింది.

"మీకేమి చెప్పాలి! చెయ్యి చూడకపోయినా మిమ్మల్ని చూస్తే తెలుస్తుంది- లక్ష్మిని ఇంట్లో, వంట్లో కట్టేశారని. ఇద్దరు పిల్లలు. మీ భర్త మీ మాట జవదాటడు. వెన్నలాంటి శరీరం_ సారీ- మనస్సు. మీ అబ్బాయి పుట్టాక బాగా వ్యాపారంలో కలసి వచ్చింది." అని ఆ ప్రక్కనే వున్న కార్తిక్ చెయ్యి అందుకుని చూచి, "కార్తిక్ కంటె ముందు పుట్టిన పిల్లలు దక్కలేదు" వ్రేళ్ళు అటు ఇటు తిప్పి చూసి, "బ్లడ్ ప్రెషర్ వచ్చే సూచనలున్నాయి.

ఎక్సర్‌సైజు చేస్తే మంచిది. ఇంకేం జబ్బులు రావు. నూరేళ్ళు ఖాయం...."

ఆ ఒక్క మాట చాలు- ఆమె తృప్తి పడటానికి.

కామాక్షమ్మ ప్రక్కన కూర్చున్న రామస్వామిగారు కామాక్షమ్మ చేయిమీద తన చేయి వుంచాడు.

శరత్ డబ్బులు వసూలు చేశాక, "వీరందరికి చెప్పింది విన్నారు కదా! వారందరి జాతకాలే మీ చేతిలో కనుపిస్తుంది" అంటూ లేచి వెళ్ళి తాతగారి ప్రక్కన కూర్చుంది.

"మీకు ఫీజు లేదు. చూడనా?" నవ్వుతూ అంది. తాతగారు నవ్వారు.

"పూజా బాస్‌కి చెప్పు - పెళ్ళి ఎప్పుడు అవుతుందో?" కబీర్ అన్నాడు.

"నీకు మాత్రం ఈ సంవత్సరం అయిపోతుంది. లేకపోతే 35 ఏళ్ళ వరకు కాదు. త్వరపడు బ్రహ్మచారివి ముదిరిపోతావు."

కబీర్ ఆశ్చర్యంగా నోరు తెరిచాడు. తన జాతకం చూపిస్తే అలాగే చెప్పారు. అందుకే సంబంధాలు చూస్తున్నారు. పూజ సరిగ్గా అలా చెప్పగానే ఆశ్చర్యం వేసింది.

అంతకు ముందురోజు కబీర్ నాన్న తాతగారికి ఆ విషయాలు చెప్పి త్వరగా వాడిని ఒక ఇంటి వాడ్ని చేయాలని చెప్పుతుండగా వినింది. 'పాపం పిచ్చోడు!' అనుకుంటూ తాతగారిని చూసి కన్ను గీటింది.

టిఫిన్లు, కాఫీలు అయ్యాక పెద్దవాళ్ళు మరొకసారి దేవాలయంలోకి వెళ్ళారు. వాళ్ళు తిరిగి వచ్చేలోపల సామానంతా కట్టేసి కారులో ఎక్కించి కూర్చున్నారు. అక్కడ ఆ సమయంలో ఆ ప్రదేశమంతా ఎయిర్ కండిషన్ చేసినట్లుగా వుంది. చెట్లు-చేమలకు-కొండలు-కోనలకు, "టా-టా! బై బై" చెప్పుతూ తిరుగు ప్రయాణమైనారు.

* * *

సూర్యచంద్ర-తన ఉద్రేకాన్ని, ఉద్వేగాన్ని బయటికి కనపడనీయ



మామూలుగా వుండటానికి ప్రయత్నిస్తూ శ్యామలమ్మ వున్న గదిలోకి వచ్చాడు.

పూజ, శరత్, కీర్తిలు ఒకరి మీద ఒకరు పడి నవ్వుకుంటున్నారు. శ్యామలమ్మ నవ్వుతూ వారిని చూస్తుంది.

సూర్యచంద్రను చూచి, "గుడ్ మార్నింగ్ బాస్!" అంది పూజ.

పూజ మాట వినలేదు. పూజ వైపు చూడలేదు. "అమ్మా! మీ అన్నయ్య, వదినా, దీప్తి వస్తున్నారని టెలిగ్రాం ఇచ్చారు." అమ్మ వైపు చూస్తు అన్నాడు.

శ్యామలమ్మ చకితురాలై కొడుకు వైపు చూచింది. తనకు ఓ అన్నయ్య వున్నాడని బంధువులున్నారని మరచిపోయి ఎంతో కాలమయింది. ఇన్నాళ్ళకి వారికి ఎందుకు మళ్ళీ జ్ఞాపకం వచ్చింది? తన సూరీడు మళ్ళీ నవ్వుతూ కోలుకుంటున్నాడు. పెళ్ళి చేసుకునే సమయానికి దీప్తి వస్తాననట మేమిటి? సూరీడుకు దీప్తి అంటే ఎంత ఇష్టమో తనకు తెలియనిది కాదు. దీప్తిని చూస్తే సూర్యచంద్ర ఎలా మారిపోతాడో? దీప్తి రాక మంచికా? చెడుకా?"

"ఎలా వస్తుంది, ఎప్పుడు వచ్చేది తెలుపలేదు." అంటూ వెళ్ళిపోయాడు.

పిల్లలు శ్యామలమ్మ చుట్టు ముట్టారు. వచ్చే బంధువుల గురించి ఆరా తీస్తున్నారు.

ఆ సాయంత్రము చిన్నా, పెద్దా అంతా పోర్టికోలో చేరారు. ఏదో ...ంటున్నారు. సూర్యాస్తమయాన్ని తిలకిస్తున్నారు.

ఎవ్వరి మాటల్లో వారున్నారు. వెంకటలక్ష్మి ఇక్కడ పర్మినెంట్ గెస్ట్ అయింది. కార్తిక్‌కు ఇటు వైపు వెంకటలక్ష్మి, అటువైపు కళ్యాణి కూర్చున్నారు. ఆ ఇద్దరి చూపులు సూర్యచంద్రను పరీక్షిస్తూనే వుంటాయి.

కార్తిక్- తన దగ్గరకు వచ్చే ప్రతి ఆడపిల్లను ప్రేమిస్తాడు. వారి అందాన్ని పొగడుతాడు. ఎవర్నీ కాదన లేదు. చివరికి రంగ వచ్చినా నిరభ్యంతరంగా లవ్ చేస్తాడు. కాదనే స్వభావం లేదు కాని బలవతం లేదు. ముందుగా చేయి వేయడు. దూరంగా వున్న వాళ్ళని బలవంతం చేయడు,

పూజను చూస్తాడు, నవ్వుతాడు, దగ్గరకు వస్తాడు. అతడు ఏమి చేయబోతాడో వూహించవచ్చు.

'దొంగ దెబ్బ తీయడు' అని గ్రహించిన పూజ జోక్స్ వేస్తూ నవ్విస్తూ ఉడికిస్తుంది.

శరత్, కీర్తులు ఎప్పుడూ ఏదో ఒక ఆట ఆడాలి, పొడుపు కథలు చెప్పుకోవాలి. సర్దార్ జోక్స్ చెప్పుతూనో- చెప్పించుకుంటూనో వుండాలి పడుకునే దాక కాళ్ళు, చేతులు ఒక దగ్గర వుండవు.

పూజ ఏదో జోక్ చెప్పటంతో నవ్వులతో ఆ పోర్టికో దద్దరిల్లి పోయింది.

శరత్ వచ్చి పూజ మెడను కావలించుకున్నాడు.

ఆ నవ్వుల్లో ఇంటిముందు ఫియట్ కారు వచ్చి ఆగడం ఎవ్వరూ చూడలేదు. కాని కారులోనుంచి దిగిన మెరుపు తీగలాంటి అమ్మాయిని చూచి కార్తిక్ అప్రయత్నంగ 'ఈల' వేశాడు.

అందరి కళ్ళూ ఆమెపైన నిలిచాయి.

మెరుపు తీగలా కదలింది. 'ఎవ్వరీ సౌందర్య రాశి?' అని పైవాళ్ళు తనను చూస్తున్నారని ఆమెకు తెలుసు నవ్వుతూ పైకి చూచింది.

"కారులోనుంచి దిగిన ఈ క్లియోపాత్ర ఎవ్వరు?" అని కార్తిక్ కామెంట్ చేశాడు.

పూజ సూర్యచంద్ర వైపు చూచింది. నిటారుగా నిశ్చలంగా కూర్చున్నాడు. కూర్చీ చేతులను గట్టిగా పట్టుకున్నాడని అతని చేతులు చూస్తేనే తెలుస్తుంది.

పాలిపోయిన అతని ముఖంలో భావాలు చదవగలిగిన పూజ వచ్చింది దీప్తి అని గ్రహించింది.

"హాయ్! బావా!" అంటూ వయ్యారంగా చేయి వూపింది.

పూజ ఒక్క అడుగులో సూర్యచంద్ర దగ్గరకు వెళ్ళి "బాస్! దీప్తి గుర్తు పట్టలేదా?" అని హెచ్చరించింది.

తనను తాను సంభాళించుకుంటూ కష్టంమీద మామూలుగా వుండటా



కి ప్రయాసపడుతూ, యాంత్రికంగా లేచి క్రిందికి ఎదురేగి వెళ్ళాడు సూర్యచంద్ర

* * *

సుభద్ర, మొగుడ్ని తీసుకువచ్చి పోయిన బంధుత్వాన్ని ఎందుకు జ్ఞాపకం చేసుకుని వచ్చిందో, శ్యామలమ్మ గ్రహించింది. వచ్చిన దగ్గర నుండీ తనను వదలిపోక, వంటగదిలోనే మకాం వేసింది. 'నడుం నొప్పి, ఎక్కువసేపు కూర్చోలేను' అంటూ చాపమీద వంటగదిలో నడుంవాల్చింది. శ్యామలమ్మకు అసలు జ్ఞాపకం లేని విషయాలు నెమరు వేయసాగింది.

"సన్నగా పీలికలా వుండే సూరీడు ఎంతవాడై పోయాడు? అంతా మేనమామ పోలిక! ఆఫీసర్‌లా ఠీవిగా వున్నాడు, శ్యామలా! దేవుడు చిన్న చూపు చూసినా నీకు కొరత చేయలేదు. అన్నీ నీ కొడుకులో చూసుకుంటున్నావు. ఎవ్వరైనా అనుకున్నారా-'అత్తా! అత్తా!' అంటూ బెల్లంముక్క కొరకు వేధించే సూరీడు ఇంతటి ఆస్తికి వారసుడవుతాడని? అ(- ఏంచేస్తాం? దీప్తికి అదృష్టం లేదు."

"దానికేం వదినా! అల్లుడు బాగా వున్నవాళ్ళు. అమ్మాయి సంతోషంగానే వుంది. ఇంకేం కావాలి?"

"ఎవ్వరో ముక్కు మొఖం తెలియనివాడు, దూరాభారం, కలకత్తా సంబంధం-వద్దు అని మొత్తుకున్నా ఆడవారి మాటలు ఎవరు పట్టించుకుంటారు వదినా! దీప్తి చేసుకుంటానంది. ఈ కాలపు పిల్లలమాట నీకు తెలియనిదేముంది? 'అదేంటే? బావ-బావ అని వాడి వెనక తిరిగావు. దగ్గర సంబంధం వదులు కుంటామా?' అని మొత్తుకున్నా వదినా! నా మాట వినిందెవరు? మీ అన్నగారు, 'వాడికి ఉద్యోగం లేదు. ఉద్యోగం వచ్చినా ఇప్పుడప్పుడే చేసుకుంటాడా? సంసారం మోయాలా! నందన పిల్లలు వున్నారు' అని ఆయనే అన్నారు. స్వంత అన్న ఆ మాట అంటే ఇక నా మాట వినేదెవ్వరు? వదినా! సూరీడుని కాదని కలకత్తా మిలటరీ వాడ్ని చేసుకున్నందుకు బాగా అయ్యింది. దీప్తిని చేసుకోనందుకు మీరే అదృష్టవంతులు వదినా! దానికి పిల్లలు పుట్టలేదు. పుట్టుతారన్న నమ్మకం లేదు." అంటూ లేచి కూర్చున్నదల్లా తిరిగి పడుకుంది సుభద్ర.

స్వంత బిడ్డగురించి కన్నతల్లి అలా మాట్లాడుతుంటే పూజకే కాదు. శ్యామలమ్మకి ఆశ్చర్యం వేసింది. తల్లీకూతుళ్ళు అంత ప్రేమానురాగాలతో లేరని మొదటనే అనుకుంది పూజ. దీపికి ఎన్నో చీరలు, నగలు వున్నాయి అవి రెండు చేతులా పుట్టింట్లో ఇవ్వలేదనే అక్కసు సుభద్రమ్మకు.

"పెళ్ళికాని చెల్లివుంది కదా? దానికి ఓ బంగారు వస్తువు ఇద్దామని లేదు వదినా! ఇస్తే దాని ఆస్తి కరిగిపోతుందా? మొగుడు చూడవచ్చాడా! పుట్టింటికి ఎంత సాయంగా వుండాల్సింది. దాని స్వభావమే అంత. పెద్ద గుణం లేదు వదినా! మా చిన్నది దీపిక నీకు గుర్తుందా! స్వంత కూతురని చెప్పుకోవడం కాదు వదినా! బంగారపు బొమ్మలా వుంది.

గుణంలో అక్కకి పోలికలేదు. ఎంత దయ, ఎంత ప్రేమ దానికి. చుట్టాలు అంటే మరీ ప్రాణం. 'అత్తయ్యా-అత్తయ్యా' అని నిన్న ఒక్కటే కలవరిస్తుందనుకో! 'నేనూ వస్తానమ్మా' అంటూ గొడవ చేసింది. నేనే తీసుకురాలేదు వదినా! పెళ్ళి కావలసిన పిల్లను అక్కడ ఇక్కడ తిప్పటం ఇష్టం లేదు. అదృష్టం వుండాలే కాని అక్క పోగొట్టుకున్న అదృష్టం దానికి దొరక్కపోతుందా?...."

'అదీ సంగతి!' అంతా విన్న పూజ మంచినీళ్ళు పట్టుకొచ్చి సుభద్రమ్మకు ఇచ్చి ప్రక్కనే కూర్చుంది.

"నీ పేరేమిటి?"

"పూజ!"

"అదేం పేరు? అయినా వచ్చినప్పటినుంచి చూస్తున్నా - ఇదొక్క డ్రస్సేనా! పరికిణీ, వోణీ చక్కగా వేసుకోకూడదు."

"అవి లేవండి వదినగారూ! నాకున్న దుస్తులు ఇవే మరి" అని, "అత్తయ్యా చాకలిని ఒకసారి పంపమని కామాక్షమ్మగారు చెప్పారు, రంగేది?"

"వదినా! వీళ్లెవరు? చుట్టాలా, పక్కాలా? ఇక్కడ మకాంపెట్టారే! ఎన్నాళ్ళు వుంటారుట! ఆ సులక్షణ అరేబియా గుర్రంలా వుంది. ఇప్పుడే అంతలా వుంది. రేపు పిల్లలు ఎలా పుట్టుతారు?"

"అయ్యో వదినా!" పూజ శ్యామలమ్మలా మాట్లాడుతూ, "వాళ్ళ



...ధికార్లు. గొప్పోళ్ళకి పెళ్ళి ఎంతలోకి అవుతుంది? పిల్లలు ఎంతలోకి ...ట్టుతారు! ఇక్కడ పుట్టకపోతే ఫారిన్‌కి వెళ్ళుతారు. నీకు తెలుసో, తెలి...దో వదినా, సులక్షణకి ఐదులక్షల కట్నం ఇస్తారట. మన సూరీడికి ...డుగుతున్నారు..." పూజ మాటలకి శ్యామలమ్మ పక పక నవ్వింది. ...భద్రమ్మ ముఖం ఇంత చేసుకొని స్ప్రింగులా లేచి కూర్చుంది.

"ఏమిటీ! ఐదులక్షలా? సూరీడు చేసుకుంటానన్నాడా?"

"డబ్బుకోసం స్వంత చెల్లి కొడుకుని కాదని ముక్కూ మొఖం ...లియని కలకత్తా వానికిచ్చి చేయలేదూ?" అని శ్యామలమ్మ అడగదేం? ...ని పూజ అనుకుంది.

శ్యామలమ్మ మౌనంగా కూరగాయలు తరుగుతూంది.

"వదినా! నా ముఖం చూసికాదు - మీ అన్నయ్య ముఖం చూడు. ...టైర్ అయిపోతారు. సంసారానికి, పిల్లల చదువులకి పోగా మిగిలింది ...మీలేదు నీకు తెలియంది ఏముంది? అలా అని మీకు ఏమి తక్కువ ...యము. వున్నదాంట్లో ఘనంగా పెళ్ళి జరిపిస్తాం. ఒక తల్లిభారాన్ని తీర్చిన ...నివవుతావు. మరో పిల్లకి అన్నం పెట్టినట్లవుతుంది. అదీ పుణ్యమే ...దినా!" కళ్ళు అద్దుకుంది.

'నిన్నటి డాబూ, దర్పం ఏమయ్యాయి?' అనుకుంది పూజ.

బర్మా ముడికాస్త వూడిపోయింది. అలాటి మనుష్యులను చూస్తే ...సహ్యం వేస్తుంది. 'అవసరానికి ఎంత దిగజారిపోతారు?'

మళ్ళీ అందుకుంది పూజ. "వదినా! ఈ కాలం పిల్లల సంగతి నీకు ...లియందేముంది? అద్దాలనాడే పిల్లలు. గడ్డాలు వచ్చాక ఇంకా మనమాట ...ంటారా? ఆడవారి మాటలు పట్టించుకుంటారా వదినా!"

శ్యామలమ్మ నవ్వాపుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూంది.

"వదినా! ఈ పిల్లని గాయత్రి పంపిందన్నావు కదూ? గాయత్రికి ...లుసు - ఇలాంటి వాళ్ళను ఎలా వదిలించుకోవాలో! శనిగ్రహంలా పట్టు...ంటారు...." సుభద్ర కోపంగ అంది.

పూజను ఆలా అంటుంటే శ్యామలమ్మ సహించలేకపోయింది.

"పూజా" అని ఆర్తిగా పిలిచి హృదయానికి హత్తుకుంది. 'ఆమె

మాటలకు బాధపడకు పూజా' అన్నట్లు తల నిమురుతూ, "నీకు తెలయదు వదినా! చెప్పినా నీకు అర్థంగాదు. పూజను మనకు దేవుడే పంపాడని అనుకుంటున్నాం. శరత్ పెంపుడు బిడ్డ. వాడువింటే వూరుకోడు. పూజమీద ఈగవాలనీయడు."

పూజకు పనిచెప్పి అక్కడి నుండి పంపేసింది. విడ్డూరం చూస్తున్నట్లుండిపోయింది. మరొకసారి అయితే ఆ ఇద్దర్నీ ఝాడించి వదిలేది. కాని, 'ఇప్పుడు తన కాలం కాదు' అని వూరుకుండిపోయింది.

* * *

పూట పూటకు కొత్త చీరతో పాటు కొత్త విధంగా దీప్తి తన అందానికి మెరుగులు దిద్దుకొని అలంకరించుకొని వస్తుంది. ఆమె రాగానే అప్రయత్నంగా అందరి కళ్ళు ఆ వైపుకు తిరుగుతాయి. దీప్తిని చూచినప్పడల్లా కార్తీక్, విజిల్ వేస్తాడు ప్రశంసాపూర్వకంగా

అందానికి తగినంత అలంకరించుకోవడం, వంపు సొంపులు, ఎత్తు పల్లాలు కనుపించే విధంగా చీర కట్టడం, కేశాలంకరణ, ఐషేడ్, కను బొమ్మలు దిద్దుకోవటం. లిప్‌స్టిక్, గోళ్ళరంగు మార్పు చేసుకోవడం-అన్నీ బ్యూటీపార్లర్‌కి వెళ్ళి నేర్చుకుంది.

ఆమె చాకచక్యంకి భర్తే ఆశ్చర్యపోతూ వుంటాడు. భార్యనే ఎప్పటికప్పుడు- 'కొత్తగా చూస్తున్నానా?' అని అనుకునే విధంగా తయ్యారవుతుంది.

ఇప్పుడీ ప్రయత్నంలో సూర్యచంద్రకు తన అందాన్ని ప్రత్యేకంగా ప్రదర్శిస్తుంది. అతని భావాలు, స్పందన ఎలా వున్నాయో - అతని ముఖ కవళికలను బట్టి తెలుసుకోలేకపోయింది. ఏకాంతాన్ని కలిగించలేదు- ఆ ప్రయత్నమే చేయలేదు సూర్యచంద్ర. అందరితో మామూలుగా ప్రవర్తిస్తున్నాడు. కోరి తను ఏకాంతం కల్పించుకున్నా ఆ అవకాశాన్ని తీసుకోవటం లేదు.

పోనీ తనను కాదని, మరొకరిని పెళ్ళి చేసుకున్నందుకు, దూషించినా, కొట్టినా సంతోషం కలిగేది. అతనికి బాధ కలిగించాను కదా అన్న తృప్తి ఉండేది. వారిద్దరిమధ్య ఏమి జరుగనట్లు, బంధుత్వానికి లొంగి



వున్నట్లు ప్రవర్తిస్తున్నాడు. అందుకే వుక్రోషంగా వుంది దీప్తికి.

ఆ రోజు అద్దంలో తన ప్రతిబింబము చూసి తనే ఆశ్చర్యపోయింది 'ఈ అందానికి ఏ మగాడు దాసోహం అనడు? బావకు తనమీద ఎంత అనురాగం వుందో, తనంటే ఎంత తపన వుందో తనకు తెలుసు! అతని బలహీనతలేవో తనకు తెలుసు! తనిచ్చే చిరుముద్దుకే వుద్రేకపడి పోయేవాడు. ఇప్పుడు తనకెంతో అనుభవం వుంది. తన భర్త ఎంత కఠినుడో. మిలటరీ వాడు. అంతవాడినే కరగించేస్తున్న తన అందం బ్రహ్మచారి, నాగరికుడైన బావను కదలించలేదా? అతని హృదయ కవాటాలను విప్పుతాను. అతని హృదయ వీణను మీటుతాను. అతనిని కరగించి తనలో కలుపుకుంటాను. అప్పుడే ఈ అందానికి సార్థకత' అనుకుంటూ గదినుండి బయటకు వచ్చింది.

ఆ గదిముందే తచ్చాడుతున్న కార్తీక్ చేయి చాపి ఎదురేగినాడు. తియ్యని నవ్వు నవ్వింది!

కార్తీకే కాదు— రామస్వామిగారు కూడా ముగ్ధుడైపోయాడు. "అలాంటి అందగత్తెతోటి అనుభవం ఎలా వుంటుందో?" అన్న ఆలోచన రాకపోలేదు.

వారే కాదు, సూర్యచంద్ర ఆహ్వానంపై వచ్చిన బిజినెస్ పార్టనర్స్ కూడ దీప్తి వైపు ఆసక్తిగా కోరికగా చూశారు. దీప్తి వున్నంతసేపూ వారి అటెన్షన్ అంతా ఆమె పైనే.

ఫ్రెండ్స్‌ని, పార్టనర్స్‌ని— డిన్నర్స్ ఇచ్చి బాగా ఎంటర్‌టైన్ చేస్తున్నాడు సూర్యచంద్ర. అందరూ ఒక దగ్గర చేరారు కనుక వ్యాపార విషయాలు కూడా చర్చించుకుంటున్నారు. కాలాన్ని బట్టి కాలక్షేపానికే కాకుండా ఇలా సద్వినియోగం చేస్తున్న సూర్యచంద్రను అభినందించకుండా వుండలేకపోయారు. సూర్యచంద్ర ప్రతిభపై ఇంకా గురి ఏర్పడింది. అందరూ కలసి మరో పెద్ద ఇండస్ట్రీ పెట్టాలని అనుకుని సూర్యచంద్రనే అడిగారు.

అంతకుముందే ఆలోచించి పెట్టుకున్నట్లు, కర్నూలుకు నంద్యాలకు

మధ్యలో అనువైన చోటు వుందని, చిన్న పేపర్ మిల్లు పెట్ట వచ్చని చెప్పాడు.

"పేపర్ మిల్లా?" అంటూ రామస్వామిగారు కన్నులు తేల వేశారు.

"కర్నూలులో పేపర్ మిల్ విలువ 42కోట్లు. రోజుకు 140 టన్నుల పేపరు అక్కడ వస్తూంది. మనం సింపుల్‌గా 4 కోట్ల రూపాయలతో రోజుకు 30 టన్నుల పేపరు వచ్చే మిల్ పెడదాం. సెకండ్ హాండ్ మిషన్‌తో, ప్రతిభావంతులయిన ఇంజనీర్లతో ఆ పని చేయగలుగుతాము. సగం ఎటూ గవర్నమెంటు లోను ఇస్తుంది." అన్నాడు సూర్యచంద్ర.

ఆ ఆలోచన బాగున్నట్లని పించింది. మగవాళ్ళందరూ సూర్యచంద్ర ఎయిర్ కండిషన్ గదిలో చర్చించుకుంటున్నారు. పైన హాల్లో అమ్మాయిలందరు చేరారు. వెంకటలక్ష్మి, పూజ ఇచ్చిన సూచన ప్రకారం కేకు చేసుకొని వచ్చింది.

కళ్యాణి మాగజైన్స్ తిరగవేస్తూ మాటిమాటికి ద్వారం వైపు చూస్తుంది. డల్‌గా ఉంది. ఎప్పుడూ కార్తీక్‌ను అంటిపెట్టుకుని తిరిగే కళ్యాణి ఉదాసీనంగా కూర్చొని ఉంది. సులక్షణ అంతకంటే ఉదాసీనంగా డల్‌గా టీపాయి మీద కాళ్ళు చాచి కూర్చుని ఉంది. వెంకటలక్ష్మి పైట సర్దుకుంటూ వారిద్దరినీ చూస్తూంది.

కామాక్షమ్మ, సుభద్రమ్మ-ప్రత్యర్థులు-శ్యామలమ్మ దగ్గర చేరారు. పూజ బొమ్మరిల్లు చదువుతూ వుంది. వూరికే పెద్దగా నవ్వుతూ ఉంది.

కళ్యాణి ఆలోచిస్తూంది. 'దీప్తి వాళ్ళు రాకముందు చాలా బాగుంది. వాళ్ళు రావడంతో వాతావరణంలో హఠాత్తుగా మార్పు వచ్చింది. కార్తీక్ తనకు వుండనే వున్నాడు. తను అటు సూర్యచంద్రకు దగ్గరవుతూ వుండింది. ఇంతలో కార్తీక్ తనను వదిలేసి దీప్తి వెంట పడ్డాడు........"

"దీప్తి, సూర్యచంద్ర ఒకప్పుడు ప్రేమికులా? మరో మరదలు పెళ్ళికి వుందని తెలిసి, 'సూర్యచంద్ర నచ్చాడా?' అని మమ్మీ అడిగింది. 'చూద్దాంలే' అనుకుంది. ఇప్పుడు పోటీ రావడంతో సూర్యచంద్ర ఎక్కడలేని ఆశ్చర్యంగా కనిపిస్తున్నాడు. దీప్తి రానంతవరకు ఆహ్లాదంగా ఉంది. అన్నిట్లో తనదే పై చేయిగా వుండింది...." అని సులక్షణ తలుస్తుంది.



వెంకటలక్ష్మికి సులక్షణ మీద, కళ్యాణి మీద అందరి కంటే దీప్తి మీద కోపంగా వుంది. కుళ్ళుగా వుంది.

"బోరుగా వుంది కదూ?" అని సులక్షణ కళ్యాణిని అడిగింది.

"ఈ రోజు ఎక్కడికి తీసుకు పోతున్నారు? దీప్తి వచ్చింతరువాత సూర్యచంద్ర కంటికి నలుసైపోయాడు. మనం గుర్తుంటామా?" అని అంటూ కళ్యాణి, "కార్తీక్ ఏడి?" అంది.

"ఆ క్లియో పాత్ర వెంట తిరుగుతున్నాడేమో?" అంది అక్కసుగా సులక్షణ.

"ఏమిటి-క్లియో పాత్ర అంటున్నారు?" నవ్వుతూ అడిగింది దీప్తి. మెత్తగా ఎప్పుడు వచ్చిందో ఏమో! వెనుక కార్తీక్ వున్నాడు. గతుక్కుమన్నారు అమ్మాయిలు. వెంటనే తేరుకోలేకపోయారు.

"క్లియో పాత్ర మిన్నాగుచే కరిపించుకుని చావలేదు. విషం ఇచ్చి చంపబడింది అని చెప్పుకుంటున్నారు." అని పుస్తకం లోనుంచి తలెత్తకుండానే పూజ అంది. వీళ్ళే కాదు, దీప్తికూడా ఆ మాటలు విని షాక్-తినిందని అనుకుంది పూజ.

"ఎవ్వరు చరిత్రనే తారుమారు చేస్తూంది?" వారి మధ్యకు వచ్చి కూర్చుంటూ దీప్తి అంది.

"పూజే! ఏదో వాగుతుంది అర్థం పర్థం లేకుండా" కళ్యాణి కసిగా కార్తీక్ వైపు చూస్తూ అంది. కార్తీక్ కళ్యాణి కోపం ఏం లెక్కచేయకుండా వచ్చి దీప్తి ప్రక్కనే సోఫాలో కూర్చున్నాడు.

అంతలోనే మాట్లాడుకుంటూ రామస్వామి, సూర్యచంద్ర తదితరులు వచ్చి- ఆయా కుర్చీలలో కూర్చున్నారు.

రామస్వామి "వాట్ ఏ బ్యూటీ!" అంటూ దీప్తికి అటు ప్రక్కన కూర్చున్నాడు.

"దీప్తికే కాని వివాహమవకుంటే తండ్రికొడుకులు పోటీ పడేవారు" అనుకుంది పూజ.

* o *

ఆ రోజు విజయవాడ నుంచి మరో ఇండస్ట్రియలిస్ట్- ముగ్గురు

కూతుళ్ళను వెంట తీసుకుని వచ్చాడు. గెస్ట్ హౌస్‌లో దిగినట్లు ఫోన్ చేశాడు.

"రవిచంద్ర మిషన్ టూల్స్" అన్న సూర్యచంద్ర కంపెనీ ఆఫీసు గాంధీనగర్‌లో వుంది. ఆఫీస్‌లో మేనేజర్ దగ్గరనుండి, ఆఫీస్ స్వీపర్ వరకు అందరూ మగవాళ్ళే! ఒక్క ఆడపిల్లకూడా లేదు.

అతిధులను వెంట పెట్టుకుని వెళ్ళి ఆఫీసంతా చూపించాడు సూర్యచంద్ర. హెడ్ క్లర్క్‌ను, ఆయా శాఖలకు సంబంధించిన గుమస్తాలను డిప్యూటి మేనేజర్‌ను పరిచయం చేశాడు. వారి కార్ఖానా ఆదోని రోడ్డులో వుందని వర్కర్లు, వర్క్ మేనేజర్, ఇంజనీర్లు వర్క్‌స్పాట్‌లో వుంటారని చెప్పాడు. అక్కడ మిల్స్‌కు కావలసిన ఎవాపరేటర్స్, బ్లోటాంక్స్ తయారుచేస్తారని చెప్పాడు.

డ్రింక్స్ తీసుకుని తిరిగి వస్తూ వెంకట్రావుగారు దిగిన గెస్ట్‌హౌస్‌కు వెళ్ళి రాత్రికి భోజనానికి రమ్మని ఆహ్వానించి వస్తానికి వెళ్ళాడు సూర్యచంద్ర.

వెంకట్రావుగారి ముగ్గురు ఆడపిల్లలు గదిలోనుండి వరుసగా బయటకి వచ్చి స్టయిల్‌గా రెండు చేతులు జోడించి నమస్కారం చేశారు. "పెద్దది సుమిత్ర- బి.కాం., రెండవది- చిత్ర, చిన్నది- మిత్ర - ఇంటర్ సీనియర్. అదిగో గజలక్ష్మి- మా ఆవిడ" అంటూ హాస్యంగా గలగల నవ్వుతూ పరిచయం చేశాడు. పంచకట్టు ఖద్దరు చొక్కాలో వున్న వెంకట్రావ్.

"హైదరాబాదునుంచి మొదలైంది మా ప్రయాణం. కర్నూలు, ఇక్కడనుంచి తిరుపతి, తిరుపతినుండి మద్రాస్" అంటూ వారు వెళ్ళదలచుకున్న వూర్ల పేర్లతో సహా చెప్పాడు.

ఆ ముగ్గురు కూతుళ్ళు భారీ శరీరాలతో ఆనందంగా వున్నారు. మంచాలమీదనుంచిలేచి నేరుగా వచ్చినట్లున్నారు. నలిగిన చీరలు ఖరీదైనవే! ఒక చేతికి రెండు గాజులు, ఒక చేతికి వాచీ, మెడలో పొడుగాటి చైను, చెవులకు లోలకులు- పక్కా ఆంధ్ర పిల్లల్లా వున్నారు. గజలక్ష్మి సిగ్గు సిగ్గుగా భర్త చెప్పే హాస్యోక్తులకు చిరునవ్వు చిందిస్తూ వుంది.



ఆ కూతుళ్ళు చదువుతోపాటు- సంగీత, భరత నాట్య సాధన చేస్తు...రని- సుమిత్ర బొమ్మలు వేస్తుందని, సుచిత్ర రచయిత్రి అని చెప్పాడు ...రిదైనమిత్రతనకుఆఫీసుపని చేసి పెట్టుతుందనిమహాఆనందంగాచెప్పాడు.

"కొడుకులైనా కూతుళ్ళయినా వారే నాకు. నా వ్యాపారాలు వారికీ ...స్తున్నాను" అని ఆయన అంటే-

"అల్లుళ్ళనే కొడుకులనుకుంటామని" గజలక్ష్మి చెప్పింది.

వాళ్ళను ఇంటికి తీసుకొచ్చాడు సూర్యచంద్ర.

పేపరు ఏజన్సీ విషయం కనుక్కుందామని ఇటు వచ్చినట్లు చెప్పాడు ...కట్రావుగారు. ఆయన విలాసయాత్రకి వ్యాపారం జోడిస్తే గజలక్ష్మి ...తుళ్ళకు సంబంధాలు కోసం బైనాకులర్స్ పెట్టుకు వచ్చిందని తల్లులు ...హించారు.

సూర్యచంద్ర విషయం వినే వచ్చి వుంటారని సుభద్ర అనుకుంది. ...వీడు మరీ అందనంతగా ఎదిగి పోయాడే! వీడ్ని ఎలా గాలం ...యాలి?" అని ఆలోచించింది. ఎన్నో కోణాలనుంచి ఆలోచించింది. ...మ్మో! శ్యామల గడుసుది. అన్ని మాటలు నోరు నొప్పి పుట్టేంతగా ...ట్లాడినా, ప్రేమలు- ఆప్యాయతలు వొలకబోసినా పులకలేదు పలకలేదు. ...గదానిలా వుండిపోయింది. పిచ్చి పిల్ల మాట్లాడితే నవ్వుతుంది. ఇక ఆ ...నలాడు ఎర్ర కట్టెలా వున్నాడు. వాడొక సన్యాసి. ఇంతకీ అసలు వాడు ...వాడు కావాలిగాని ఆ ప్రక్క దారులతో తన కేమిటి పని? ఆ కాలంలో ...రించుకున్నా, కసురుకున్నా "అత్తా! అత్తా!" అంటూ వచ్చేవాడు సెలవు ..., దీప్తి కొరకు...." ఆలోచనల్లో వుండి దీప్తి వైపు చూసింది. దీప్తి ...ర్యచంద్రనే చూడ్డం గుర్తించింది.

"మొగుడున్న ఆడది, పరాయి వాడ్ని అలా చూస్తూందేం? ఇది నా ...పున ఇంత అందంగా ఎలా పుట్టింది? ఏ మేనకో, రంభో ఇలా పుట్టింది" ... తలుస్తూంటే చటుక్కున ఒక నీచమైన తలంపు కలిగింది.

"వాడ్ని వలలో వేసుకోగలిగింది దీప్తి ఒక్కటే! దీప్తి కోసం వాడు ...మైన చేస్తాడు...." సాలోచనగా వారిద్దరిని మార్చి మార్చి చూసింది.

* * *

వారం రోజులనుండి ఆ ఇల్లు పెళ్ళి ఇల్లులా సందడిగా వుంది. "ఏ విషయం తేల్చుకోకుండా వెళ్ళకూడదు" అని నిర్ణయించుకుంది సుభద్ర. కామాక్షమ్మకి పని పాటా లేకుండా హాయిగా పూట పూటకి రుచికరమైన ఆహారం సుఖంగా పడక దొరికిన చోట ఎంతకాలం వున్నా విసుగేయదు. పైగా "సూర్యచంద్ర పరాయివాడు కాదు" అని అప్పుడప్పుడే కదిలే ప్రయత్నంలో లేదు.

దినకర్‌కి మంచి కాలక్షేపం. కళ్యాణి, సులక్షణ, వెంకటలక్ష్మి పూజ.. వీళ్ళందరు తన కోసమే వున్నట్లుంది ఇక్కడ. పూజ చొక్కా పాంటులో ఎంతో అందం దాగివుందని పసికట్టాడు.

చొక్కా, పాంటు అని వదిలేయక, నిశితంగా చూస్తే తెలుస్తుంది అందం. అది పిచ్చెక్కించదు, మత్తెక్కించదు. చూస్తూంటే చూడాలని అని పించే బలమైన ఆకర్షణ ఆ పిల్ల దగ్గర వుంది. గలగలమని పారే సెలయేటి అందంలో కృత్రిమం లేదు. నటన లేదు. డాక్టరుకి పూజ అనాటమీ చూడాలని స్పర్శించాలనిపిస్తుంది.

గుంపులో తన నెవ్వరో చూస్తున్నారు. గమనిస్తున్నారని అనిపించింది పూజకు.

దీర్ఘంగా, తీక్షణంగా మూలనుంచి పొంచి చూసే జిత్తులమారి చిరుతపులిలా గుర్తుకు వచ్చే దినకర్‌ని గమనించింది. అతని కన్నుల్లో డేంజర్ సిగ్నల్‌ని చూసింది. అతని చూపులనుంచి తప్పుకునేది.

ఆ రోజు అందరూ కలసి మినీబస్‌లో మహానంది, శ్రీశైలం చూసి రావటానికి ప్రయాణమైనారు.

శ్యామలమ్మ, రామచంద్రగారు ఇంటి దగ్గరే నిలిచిపోయారు.

అమ్మాయిలు, అబ్బాయిలతో ఆ ప్రదేశం కళకళలాడి పోతుంది. పాటలు పాడుకుంటూ పూలలు వేసుకుంటూ బస్సులోకి ఎక్కుతున్నారు. ఒకరి కంటే మరొకరు అధికంగా డ్రస్ చేసుకుని ఆర్భాటంగా వున్నారు. భుజాన బేగ్‌లతో పూజ, శరత్ చేయి చేయి పట్టుకుని వస్తున్నారు. శ్యామలమ్మకి 'టా-టా!' చెప్పటానికి వెళ్ళిన కీర్తిని ముద్దుపెట్టుకున్న శ్యామ



..., అనుమానం వచ్చి వళ్ళంతా తడిమింది. కీర్తి వళ్ళు వేడిగా కాలిపోతోంది.

"కీర్తి! జ్వరం వచ్చిందా?" అని ఆత్రంగా అడిగింది. కీర్తి ఆమె చేతుల్లోనుండి తప్పించుకుని పరుగెత్తి పోవాలని చూచింది.

శ్యామలమ్మ వదలలేదు.

కీర్తిని ఎత్తుకుని సూర్యచంద్ర కొరకు కబురంపింది. ఎంతో హడావుడిగా వచ్చాడు.

శ్యామలమ్మ కీర్తి విషయం చెప్పింది. ధర్మా మీటరు తెచ్చి, జ్వరం చూశాడు. నూరు డిగ్రీలు ఉంది.

"అమ్మా! కీర్తిని పడుకోబెట్టు డాక్టరును పంపిస్తాను!" అని చెప్పాడు.

"మామయ్యా! నేనూ వస్తా, నేనూ వస్తా!" అని ఏడుపు అందుకుంది కీర్తి.

"పూజ, శరత్‌లు ఏమి చేస్తారో? ఏమేమీ చూస్తారో? పూజ ఏమి తమాషా చేస్తుందో? అవన్నీ తను చూడదు"— అని తలచుకుంటే ఎక్కడ లేని దుఃఖం వచ్చేస్తుంది కీర్తికి. అలా ఏడుస్తున్న కీర్తిని భుజాన వేసుకున్నాడు. గబగబా బస్సు దగ్గరకు వెళ్ళాడు. పూజను పిలిచి, "కీర్తికి జ్వరంగా వుంది. నేను చూడవలసిన పనులు చాలా ఉన్నాయి ..." సూర్యచంద్ర మాట ముగించకముందే వెనక్కి తిరిగి శరత్ కేదో చెప్పి వచ్చింది. ... "ఓ.కే. కీర్తి కమాన్" అంటూ కీర్తిని ఎత్తుకుని ఏదో చెప్పింది.

"మామయ్యా! నేను వుంటాలే. వాళ్ళని వెళ్ళ నివ్వండి" అని ఇం...లో చెప్పింది కీర్తి.

కీర్తి చేయి పట్టుకుని, పూజ పోతూంటే వెనకనుంచి శరత్ పరుగెత్తుకు వచ్చాడు. "మీ రిద్దరు లేకుంటే ఏమి ఫన్ వుంటుంది? అంటూ వాళ్ళతో ఇంట్లోకి వచ్చాడు.

కీర్తిని పడుకోబెట్టి మందు ఇచ్చారు. ఈ రోజంతా పడక మీదనే వుండాలని, రేపటికి జ్వరం పోతుందని డాక్టర్ చెప్పి వెళ్ళాడు.

శరత్ మనస్సంతా పికినిక్ మీదే వుంది. కీర్తికి జ్వరం వచ్చినందుకు మీద కినుకుగా ఉంది. కీర్తికికూడా అలాగే ఉంది మరి!

"నేను చెప్ప లేదు! అమ్మ కనుక్కుంది" అని బుంగ మూతి పెట్టింది.

గోకుల దీప్తి పనిపిల్లకు పదమూడు పద్నాలుగేళ్ళుంటాయి. దీప్తి గది అంతా సర్ది, బట్టలు పిండేసి వచ్చి పూజ వెనుక వెనుక తిరగసాగింది. గోకులకు పోలియో వచ్చి కాలు కుంటుపడింది.

"ఏయ్ కుంటి!" అనక పేరు పెట్టి మొదటిసారి పిలిచింది పూజ. అందుకే దానికి పూజ అంటే ఇష్టమయింది.

పూజ అడుగకపోయినా. దీప్తి విషయాలు అన్నీ చెప్పేస్తుంది. ఆ పూరినుంచి జనను కలకత్తాకి తీసుకుపోయారని, ఇంతప్పటినుంచి అక్కడే వున్నానని చెప్పింది

రంగాకి, గోకులకి కూడా బస్సులో మహానందికి పోలేదే అనివుంది.

"దినమంతా చాకిరీ చేసుకుని ఇంట్లోనే పడివుండమంటుంది అమ్మగారు. తనేమో రోజు బయటకు వెళ్ళి వస్తూంది. మాకూ ఊర్లు అవీ చూడాలని వుంటుంది. ఎప్పుడూ చాకిరేనా?" పెద్ద కమ్యూనిష్టులా గోకుల మాట్లాడుతుంటే నవ్వు వచ్చింది పూజకు.

రంగా గదులన్నీ వూడ్చి అక్కడ ఇక్కడా పడేసిన వస్తువులన్నీ సర్ది, "అబ్బా!" అంటూ వచ్చింది.

వీళ్ళందరినీ ఉల్లాస పరచాలనుకుంది పూజ. కీర్తి పడుకున్నగదిలో తాతగారి పంచె తెరగా కట్టి, చెప్పినప్పుడు లాగమని గోకులకు చెప్పింది. రంగను మువ్వలు తెమ్మని చెప్పింది. ఆ మువ్వలు కాళ్ళకు కట్టుకుని వచ్చి కీర్తిని "ఏ రకం డాన్సు కావాలి?" అని అడిగింది పూజ.

రంగ చేతిలో చీపురు చంకలో పెట్టుకుని, హుషారుగా- "పూజా జ్యోతిలక్ష్మి డాన్స్" అంటూ ముందుకు వచ్చింది.

పూజ కీర్తి వైపు చూసింది. నవ్వుతూ తలూపింది కీర్తి.

పూజ "ఓ.కే." అంటూ షర్టు పైకెత్తి కడుపు కనబడేలా ముడేసి జ్యోతిలక్ష్మిలా పెదాలు సెక్సీగా ముందుకు పెట్టి మోకాళ్ళు ముందుకు వంచి జర్కు ఇస్తూ "లే లే లే నా రాజా...." అంటూ పాడుతూ డాన్స్ చేసింది.



"జోతి లక్ష్మిలా- అచ్చం జోతిలక్ష్మిలా చేసింది తల్లీ!" అంటూ పూజను పట్టుకుంది రంగ. పిల్లలు పిక్నిక్ సంగతే మర్చిపోయారు.

"గోకుల- "పూజా! జయమాలిని డాన్స్" అంటూ విడియంగా అడిగింది.

జడను పోనీలాగ కట్టి, చుట్టూ తిరుగుతూ, "గుంటూరు ...ల్నాను...." అంటూ ఆ డాన్సు పూర్తిగా చేసింది.

"ముమ్ముమ్మ ముద్దంటే చేదా...." అని విజయలలితలా, జయలలితలా మరొకటి, అలా అందరు డాన్సర్లను అనుకరించి చేసింది.

డాన్స్‌తో, పాటలతో సందడి ఎక్కువైంది. హుషారెక్కి, రంగ గోకుల కూడా డాన్సు చేయటం మొదలు పెట్టేసరికి పూజకు నవ్వాగ లేదు. ...మలమ్మ ఆ పనీ, ఈ పనీ చేసుకుంటూ వస్తూ పోతూ పూజ డాన్స్‌చూసి నవ్వుతూ వుంది. "పిచ్చి పిల్ల!" అని తలుస్తూ, "పూజా! నీవు డాన్సు ...గా చేస్తున్నావు. మంచి డాన్సు చేసి చూపించు-" అంది చేతులు తుడుచుకుంటూ కీర్తి పక్కలో కూర్చుంటూ.

రామశబ్దం పాడుతూ పూర్తిగా పదిహేను నిముషాలు ఆగకుండా కూచిపూడి డాన్స్ చేసింది పూజ. చేసినంతసేపూ నిశ్శబ్దంగా చూశారు ప్రేక్షకులు.

పనివాళ్ళు, పాలేర్లు, చుట్టు ప్రక్కల వాళ్ళు వచ్చి చూస్తున్నా డాన్స్ ఆపలేదు పూజ. నవ్వుతూ, ముఖంలో అభినయం చక్కగా చూపింది.

శ్యామలమ్మ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. 'మంచి కూతుర్ని చూసుకునే అదృష్టం ఆ తల్లికి లేదు కదా?'అనుకుని, "చాలాబాగా చేశావు తల్లీ!" అని మెటికలు విరిచింది.

"అక్కడే వుండు పూజా! దిష్టి తీస్తాను." అంటూ లేచి ఆ గది నుండి ఇవతలకి వచ్చింది. కిటికీ దగ్గరనుండి కదలిపోతున్న సూర్యచంద్రని చూచింది. నోటి దగ్గర చెయ్యి పెట్టుకున్నాడు చెప్పొద్దని. ఆ తల్లీ కొడుకులు

ఒకరిని చూసి ఒకరు నవ్వుకున్నారు. ఉప్పు తెచ్చి దిష్టి తీసింది శ్యామలమ్మ.

"దిష్టా? ఈ పిల్లకా?" అన్నాడు అప్పుడే వస్తున్నట్లు సూర్యచంద్ర.

"మామయ్యా- మామయ్యా! పూజ. .." అని కీర్తి చెప్పబోతుంటే 'వద్దు' అన్నట్లుగా సైగ చేసింది పూజ. కీర్తి అయిష్టంతో వూరుకుండిపోయింది. "జ్వరం ఏమంటుంది? వెళ్ళానంటుందా?" అని వంగి చొక్కా విప్పి పొట్టపై చెయ్యి వేసి చూస్తూ "కీర్తి నేనూ చూశాలే ఆ పిల్ల డాన్స్" అన్నాడు మెల్లిగా నొసలు ఎగురవేస్తూ. కీర్తి కన్ను కొట్టింది తమాషాగా నవ్వుతూ.

అక్కడే నిల్చున్న గోకులతో, "మీ అమ్మగారు నిన్ను పిలుస్తున్నారు" అని చెప్పి

"అమ్మా! దీప్తికి కడుపులో నొప్పిగా వుందంటే సడన్‌గా డాక్టరుకు చూపించుకుని ఇలా వచ్చాను. అజీర్తిచేసి ఉంటుంది అన్నం పెట్టకమ్మా!" అన్నాడు నవ్వుతూనే.

సూర్యచంద్ర చాలా సంతోషంగా ఉన్నాడు- చిన్న పిల్లాడిలా తనలో తాను సంతోషపడిపోతూ, ఆ సంతోషాన్ని దాచుకోలేనట్లు ఎక్కువగా మాట్లాడుతూ, నవ్వుతూ వున్నాడు.

గంభీరంగా భృకుటి ముడిపడుతూ, ముడి విడుతూ, దేనినో చూస్తూ వంకరగా నవ్వుతూన్నట్లుండే సూర్యచంద్రను చూసింది కానీ, ఇలా కాలేజీ పిల్లాడిలా వుండే సూర్యచంద్రని చూడడం ఇనే మొదటసారి పూజకు

సూర్యచంద్ర నవ్వు చాలా బాగుంది. పై పెదవి కొద్దిగా తమాషాగా పైకి లేస్తుంది. పాన్ వేసుకున్న నాలుక, పెదాలు ఎర్రగా వున్నాయి. సూర్యచంద్ర కొత్తగా కనుపిస్తున్నాడు. కనులు విచ్చుకొని చూస్తోంది పూజ.

నవ్వుతూ చూశాడు పూజ వైపు. చూపులను వెంటనే తిప్పుకోలేకపోయింది. అలా చూస్తూ పట్టుబడిపోయినందుకు సిగ్గేసింది పూజకు. "సూర్యచంద్రకు అంత సంతోషం కలిగించిన విషయమేమిటో?" అనుకుంది.

* * *



మధ్యాహ్న సమయంలో పూజ తాతగారి పర్ణశాలలో చల్లదనం [కో]సం పోతూంది. ఇంతలో ప్లిమత్ కారు రావడంతో మెల్లెక్కుతున్న ...ట తగ్గి, ప్లిమత్ కారు సౌందర్యాన్ని చూస్తూ, 'ఈవేళ ఏ అతిథి ...డో సూర్యచంద్రని వెతుక్కుంటూ' అనుకుంటున్న సమయంలో కారు ...గింది. డ్రైవర్ దిగి చెట్టు క్రింద కూర్చున్న వృద్ధుని ఏదో అడుగు...న్నాడు.

గోకుల- "ఓలమ్మో! అయ్యగారి డ్రైవరు" అని భయంగా అరి...ంది. దాని భయానికి కారణం అర్థం కాలేదు.

"ఓలమ్మో! ఓరినాయనో!" అంటూంది.

పూజ- "ఏమిటి?" అంటూ మెట్లు దిగివచ్చి దాని భుజంపై చెయ్యి ...సింది.

అది- "అమ్మగారు చల్లగా వుంటుందని అయ్యగారి గదిలో పడు...న్నారు. అయ్యగారుకూడా ఆ గదిలో ఉన్నారు. కలకత్తా అయ్యగారు ...చ్చేశారు. అలాంటి స్థితిలో అమ్మగారినిచూస్తే నిలువున చీరేస్తాడు." అంది ...బరాగా.

పూజ దాని కళ్ళలోకి నేరుగా చూసింది.

"మా అమ్మగారు, మీ బాస్ ఒకగదిలో ఉన్నారు- ప్రేమించుకుంటు...న్నారు" అని చెప్పింది.

పూజ అప్రయత్నంగా వరండాలో వాలు కుర్చీలో పడుకున్న తాత...రి వైపు చూసింది. అతడు కళ్ళు మూసుకుని నిశ్చలంగా వున్నాడు. కారు ...దలి ఆ ఇంటి వైపు పోతూంది. గోకుల పరుగెత్తి పోయింది. ముందుకు ...ళ్ళి వాళ్ళుపోకముందే వారిని హెచ్చరించే టైం లేదు. మరోక్షణం వృధా ...యకుండా, ఈ మిద్దె మీది నుండి ఆ మిద్దె మీదకు ఎగిరి దూకింది. రామ...చంద్రగారు ఉలిక్కిపడ్డారు సుడిగాలిలా క్రిందికి వెళ్ళింది.

అదృష్టవశాత్తు బాత్‌రూం కిటికీ నెట్టగానే వచ్చింది. అందులోనుంచి ...రి బాత్‌రూంనుంచి పడకగది తలుపు తీసుకొని వెళ్ళి బ్రేకు వేసినట్లు ...గింది.

దీప్తి ఎదపై పైట తొలగివుంది. సూర్యచంద్ర మెడపైన చేతులు పెన వేసి పైకి లాక్కుంటూ వుంది.

సూర్యచంద్ర దీప్తిని యుద్ధంలో జయించిన వీరుడిలా చూస్తున్నాడు. అతని ముఖం ఎర్రగా కందిపోయింది. కన్నులు ఎర్రగా నిప్పు కణాల్లా ఉన్నాయి. జుట్టు చెదరి వుంది. అలాగే చూపులు పైకెత్తి పూజను చూశాడు.

అలుపులో ఎగసి ఎగసి పడుతూ ఉంది, పూజ వక్షస్థలం. పూజ చూపుల్లోని భావం చురుక్కుమని బాణంలా గుచ్చుకుంది సూర్యచంద్రకు. అప్రయత్నంగా దీప్తి చేతులను విడిపించుకుంటుండగా ఏవగింపుగా వారివైపు చూసి గబగబ వెళ్ళి చప్పుడు చేయకుండా తలుపు గడియ తీసి తలుపులు తెరచి, పరుగు పరుగున వారి మధ్యనవచ్చి కూర్చుంది. ఆ కూర్చునే హడావుడిలో సూర్యచంద్రపై పడిపోయింది. దీప్తి జేవురించిన ముఖంతో విసురుగా పైట సరి చేసుకుంటూ లేచి నిల్చుంటూ, "బావా! ఇప్పుడు నాకు తెలిసింది...." అంది రొప్పుతూ.

"నీవీ శిఖండిని ప్రేమిస్తున్నావు. అందుకే...."

అదే సమయంలో తలుపులు భళ్ళుమని తెరుచుకున్నాయి.

విశ్వరూపంలా మహవీర్- దీప్తి భర్త ద్వార బంధానికి ఆనుకుని నిలుచుని వున్నాడు.

సోఫాలో సూర్యచంద్ర, అతని మీద పడిపోతూ నిలద్రొక్కుకుంటున్న పూజ- వారిద్దరిని శపిస్తున్నట్లు చూస్తున్న దీప్తిని చూశాడు.

ఆ క్షణంలో అక్కడ ప్రత్యక్షమైన భర్తను చూసి దీప్తి భయంగా, చిన్నగా కేక వేసింది. ఆశ్చర్యంలో అలా అరచిందని అతను అనుకుని, నవ్వుతూ- "హాయ్! నిన్ను సర్‌ప్రైజ్ చేద్దామనుకున్నాను" అంటూ లోనికి అన్నాడు.

పూజ జరిగి కూర్చుంది. మహవీర్- "నేను ఈ బ్యూటిఫుల్ లేడీ హబ్బీని" అంటూ చెయ్యి చాపాడు.

అతని పళ్ళు బలిషంగా వుండి మెరుస్తున్నాయి. ఛామనఛాయలో వున్నాడు. కాని కంటి నుంచి గడ్డం వరకు వాత వేసినట్లు బలమైన గాయం గుర్తు ఆచెంపని వికారం చేసింది. నల్లటి అద్దాలు అతని కళ్ళను కప్పేశాయి.



అతని గొంతులో మృదుత్వం లేదు. చేతిలో కర్ర వుంది. ఆ కర్రలో కత్తి దాక్కుని వుంటుందని పూజ అనుకుంది. నల్లని జుత్తు, చెంపలు నెరిశాయి. ఎత్తుగా లావుగా వున్నాడు. చేతులకు దట్టమైన వెంట్రుకలున్నాయి.

సూర్యచంద్ర లేచి చెయ్యి అందిస్తూ, "సూర్యచంద్రను" అన్నాడు.

"తెలుసు నా వైఫ్‌కు హాండ్‌సమ్ బావ వున్నాడని విన్నాను." అంటూ, తననే కన్నార్పకుండా చూస్తున్న పూజను చూసి "ఈ బ్యూటీ ఎవరు?" అని అడిగాడు.

పూజ చెయ్యిచాపి పైకి లేస్తూ, "పూజ. ఆయన సెక్రటరీని" అంటూ అతను నవ్వకముందే నవ్వింది.

ఆ నవ్వు అతనిని మరపించినట్లు చూస్తూ మెత్తగా తన గుప్పెట్లో వున్న చేతిని వత్తి వదిలాడు.

అంత పెద్ద చేతిని చూడటం అదే మొదటిసారి పూజకు. సూర్యచంద్రకు ఎదురు సోఫాలో కాలు మీద కాలేసుకుని కూర్చున్నాడు. కాళ్ళకి బూట్లు నల్లగా నిగనిగ లాడుతున్నాయి పొడుగుచేతుల చొక్కా పాంట్‌లో టక్ చేసి వుంది. అంత పెద్దశరీరాకారుడికి బొజ్జ లేదు. టైకట్టుకుని అందంగా డ్రస్సు చేసుకున్నాడు. చేతికి వాచి మాత్రం వుంది. చేతులు వెనక్కి సోఫాపై చాపి కూర్చుంటే పక్షిరాజులా వున్నాడు. నల్లద్దాలు చూస్తూంటే విలన్‌లా వున్నాడు. ప్రక్కనే కూర్చున్న దీప్తి షాక్‌నుంచి తేరుకుంటూ వుంది. అక్కడినుండి బయటికి వచ్చింది పూజ. ఆ ప్రక్కనే గోడకు అంటుకు పోయివున్న గోకులను చూసింది.

పెద్దగా ఏదో అడగపోతూంటే, "హుష్" అంటూ వారించి, చెయ్యి పట్టుకుని లాక్కుపోయింది వచ్చిన అతిథికి ఏర్పాట్లు చూడాలని.

* * *

పొద్దు చల్లబడకముందే దీప్తి మహావీరులు టవున్‌కి బయలుదేరారు. "ఇప్పుడున్న కలెక్టరు నా ఫ్రెండ్. వారిని చూడాలి రాత్రి భోజనానికి రాము" అని చెప్పాడు. దీప్తి అంత హుషారుగాలేదు. వారి గదిలో వారికి వాదోపవాదాలు జరిగినట్లుంది. "దీప్తికి భర్త అంటే అనురాగానికి బదులు భయం" అని గ్రహించిన పూజ వారుపోయిన వైపు చూస్తూండిపోయింది.

అప్పుడే- "పూజమ్మా! చిన్నయ్య పిలుస్తున్నారు" అని పనివాడు వచ్చి చెప్పాడు.

సూర్యచంద్ర ఆఫీసుగదిలో బల్ల దగ్గర కూర్చుని ఏవో ఫైల్స్ చూస్తున్నాడు. పూజ వెళ్ళి ఎదురుగా బల్లకిఇవతలనిలుచుంది. వ్రాసుకుంటూ తలెత్తి చూశాడు.

"కూర్చో!" అన్నాడు.

కూర్చుంది. పూజకు ఎలా థాంక్స్ చెప్పాలో అర్థం కాలేదు. ఒక గదిలో తలుపులు వేసుకున్న వారిని ఆ స్థితిలో ఎవ్వరు చూసినా అలాగే అనుకుంటారు. అతను....దీప్తి భర్త మాసి వుంటే? మైగాడ్! ఆ పరిణామాలు వూహించలేనివి. అమ్మకి తన ముఖం ఎలా చూపగలిగేవాడు? ఎంత అల్లరి-అప్రతిష్ఠ! పెదనాన్న, తనను నమ్మిన అందరూ ఛీ అనేవాళ్ళు.

"నీవు చూసింది నిజం కాదని ఎలా చెప్పను? నీవు వూహించింది జరుగలేదని ఎలా చెప్పను?"

తనను ఇలాంటి స్థితిలో ఇరికించి, ఈ చిన్నపిల్ల ముందు అపరాధిలా తల వంచుకుని, "ఎక్స్ప్లనేషన్" ఇచ్చుకునేలా చేసిన దీప్తి మీద కోపం వచ్చింది. దీప్తిమీదే కాదు-ఆక్షణాన ఆడవారిమీదే అసహ్యం విరక్తి కలిగాయి. దీప్తి ఎంతకు తెగించింది? దీప్తితనను ఇంకా ప్రేమిస్తూందని తెలిసి, గుండెలెంత వేగంగా కొట్టుకున్నాయి! అంతకంటె ఎక్కువగా తన పొత్తు వాంఛిస్తుందని తెలిసినప్పుడు స్తంభించి పోయాడు.

"భర్తతో, అంగవికారుడితో తనకు తృప్తి లేదని, అప్పుడు కూడా ఈ అందమైన బావే గుర్తుకు వచ్చేవాడనీ, తననే వూహించుకుంటూ భర్తతో గడుపుతున్నానని" చెప్పినపుడు అసహ్యంతో పెదాలుముడుచుకున్నాడు.

"ఒక్కసారి నీ జ్ఞాపకాన్ని నా మీద ముద్రించు బావా! నీ ప్రాణం నాలో చోటు చేసుకుంటుందేమో! తల్లి నవుతానేమో! ఆ అదృష్టం నాకు యివ్వుబావా!" అంది. ఆ అందంవెనక ఎంత మోసం వుందో మొదటిసారి చూడగలిగాడు.

"నీవు తలచుకుంటే మనం జీవితాంతం కలుసుకోవచ్చు బావా! నీవు



సికను చేసుకుంటే మనం దగ్గర బంధువులమవుతాం" మత్తుగా నవ్వింది.

ఏ కాస్తో వున్న చెలిమి ఆ మాటకో చెరిగిపోయింది.

దీప్తి పమిట తొలగించింది. తన సోయగాలను ప్రదర్శించింది. అందంగా కళ్ళలో నీళ్ళు పెట్టుకుంది. తన కాళ్ళమీదవాలిపోయింది. చేతుల్లో బంధించాలనుకుంది. ఆ అపురూప సౌందర్యం తనను కదలించలేకపోయింది.

అనుభవంవున్న దీప్తి, మగవాడి బలహీనత ఎరిగిన దీప్తి-మగసిరిపై దెబ్బతీయాలని చూసింది.

తన రక్తం వురకలు వేసింది. ఆ స్థితిలో వున్నపుడే పూజచూసింది. ఏదో జరిగిందని ఇంకా జరుగుతుందని అనుకుంది.అదంతా ఈ పిల్లకు ఎలా చెప్పడం? ఎలా నమ్మించడం? పూజను నమ్మించే అవసరం తన కెందుకు? ఎందుకు?"

విచిత్రంగా గుండె కొట్టుకుంది. అకారణంగా పూజ మీద కోపం రగులుతుంది. కోపాన్ని నిగ్రహించుకుంటూ "పూజా! కీర్తి ఎలా వుంది?" అన్నాడు.

"నిద్రపోతుంది!"- "ఏమిటా అర్థం లేని ప్రశ్న" అనుకుంటూ లేచింది.

"పూజా!" నీ జీతం ఈ రోజునుంచి...." పూజను సంతోషపెట్టాలని, సంతోషంతో పూజకళ్ళు విచ్చుకుంటే చూడాలని ఎదురు చూశాడు. కాని పూజ నొసలు చిట్లించి, కోపంగా చూసింది.

"మీ జీతం మీ దగ్గరే వుంచండి" అని విసురుగా లేచిపోతూంటే,

"పూజా?" అని పిలిచాడు. తల వెనక్కు తిప్పి చూసింది. ఎంత పొగరు! ఎంత చులకనగా పోతుంది! ఈ పిల్లకి ఏం తెలుసు! ప్రేమంటే తెలుసా? ప్రేమించిన వారి కోసం తపించుతుంటారని, కాలిపోతుంటారని తెలుసా?" అని అనుకుంటూ మెల్లగా పైకి లేచి, "పూజా! ఏమన్నావ్?" అన్నాడు.

"మీ జీతం వద్దు-మీ వుద్యోగం వద్దు అన్నాను" అంది.

"వుద్యోగం వద్దా? నేనేం చేశాను నిన్ను?" జబ్బపట్టుకుని ప్రక్కకు

తిప్పుకున్నాడు. ఆ వూపులో పూజవచ్చి ఛాతికికొట్టుకుంది. మరుక్షణమే సూర్యచంద్ర చేతులు పూజను చుట్టి వేశాయి.

పూజరెండు చేతులు సూర్యచంద్ర చాతిపై వుంచి, అంటుకోకుండా దూరం చేసుకుంది. పట్టుదల హెచ్చి ఎడంచేతితో మరీ దగ్గరకు తీసుకుని, కుడిచేత్తో బుగ్గలు పట్టి పైకెత్తి అధరాలపై ముద్దుపెట్టుకున్నాడు ఆ ముద్దు ముగించి వదిలేద్దామనుకున్నాడు. కాని ఆ చిరు అధరామృతాన్ని ఒక్కసారి రుచిచూశాక అనుకున్నట్లుగా వదలలేకపోయాడు. తుమ్మెద పువ్వును మత్తు మత్తుగా తొలుస్తూ మకరందాన్ని పీలుస్తున్నట్లుగ పట్టేశాడు.

కాలం తెలియక బాగా మత్తెక్కిన వాడికి వళ్ళు తెలియనట్లు, దప్పిక గొన్నవాడికి దాహం దొరికినట్లు, మృగ తృష్ణ వెంటబడిన వానికి ఒయాసిస్సు దొరికినట్లు, సూర్యచంద్ర పూజను వదలక తపన ఆరాటాన్ని తీర్చు కుంటూ "మైగాడ్! పూజా! పూజా! మైలవ్! మై బ్యూటిఫుల్ విచ్" అంటూ పిచ్చివాడిలా ప్రేలాపిస్తున్నాడు. పూజ ఏ మాత్రం వూహించని ఈ సంఘటనకు స్తంభించిపోయింది.

అతని చేతిలో గజగజ వణికిపోసాగింది. ఓ క్షణం పట్టు సడలించి గులాబిలాంటి పూజ ముఖాన్ని కళ్ళు విప్పి చూశాడు. ఆ క్షణంలోనే పూజ విడిపించుని మెరుపులా మాయమయ్యింది.

"స్వీట్ డెవిల్" కుర్చీలో వాలిపోయాడు.

"ఏమిటి? ఈ రోజు తనకేమైంది? ఇలా ప్రవర్తించాడేమిటి? ఇదంతా దీప్తి ప్రభావం! ఇంత తేలికగా వుద్రేకం చెందాడు!"

మనస్సు శరీరం అలసిపోగా అలాగే వెనక్కువాలి కళ్ళు మూసుకున్నాడు సూర్యచంద్ర.

*  *  *

భోజనాలు ముగిసిన తరువాత, కుటుంబ సభ్యులందరూ ఒక దగ్గర చేరారు. సుభద్రమ్మ అల్లుడ్ని చూడగానే బలాన్ని పుంజుకుంది. శ్యామలమ్మను ప్రతిమాలటం తగ్గించి, సూటి పోటి మాటల్తో సాధించడం మొదలుపెట్టింది.



"శ్యామల! సూరీడుకు పెళ్ళి చేయవా? ఏ వయస్సులో ముచ్చట ఆ వయస్సులోనే తీరాలి. లేకుంటే తప్పుదారులు తొక్కే అవకాశం వుంది. డబ్బు ఎక్కువ వున్నా చెడుపే! స్నేహితుల వలన తాగుడు. ఆ తరువాత ఆడవాళ్ళ అలవాటు అవుతారు. వాడికి ఇప్పుడు కావలసింది అమ్మ కాదు, భార్య...." "ఎలా మాట్లాడుతున్నాను?" అన్నట్లుగా సుభద్రవైపు చూశాడు బదరీనాథ్.

వాళ్ళంతా బయట కుర్చీలలో కూర్చుంటే గుమ్మంలో శ్యామలమ్మ కీర్తిని జోకొట్టుతూంది, అన్నయ్య అలా మాట్లాడటం ఎబ్బెట్టుగా వుంది. రామచంద్రగారు ఎవ్వరికీ ఏమి చెప్పకుండా లేచిపోయారు.

సూర్యచంద్ర ఆ ఇంట్లో వున్నాడు. ఆ ఇంట్లోనుంచి సంగీతం, నవ్వులు వినిపిస్తున్నాయి.

సుభద్ర ముఖం చిట్లించింది. "ఎంత డబ్బుంటే ఏం? కూతుర్ని సంసారం లేకుండా పెంచింది కామాక్షమ్మ. కూతుర్ని ఇక్కడ కాపురం చేయిస్తుందా? నీ కొడుకుని అక్కడికే ఎగరేసుకు పోతుంది. మిమ్మల్ని ఆ ఛాయలకే రానివ్వదు. బాగా ఆలోచించు వదినా? దీపికకు వున్నంత ప్రేమ, అభిమానం వాళ్ళకి వస్తాయా? నీవు కొట్టినా, తిట్టినా పడివుంటుంది. తప్పుగా ప్రవర్తిస్తే మేమంతలేము సరిదిద్దటానికి నీకు, దానికి పుట్టిల్లు ఒక్కటే కదా? దీపిక కట్టుబొట్టు-నీవు చూడాలి వదినా! అది ఇల్లు కదిలి పోదు. ఎప్పుడు ఇల్లే! సినిమాకి కూడా పోదు."

సుభద్ర అన్ని విన్న శ్యామలమ్మకి విసుగు వచ్చింది. "వాడు పెళ్ళి చేసుకోవటమే మాకు కావలసింది. అంతకంటే మాకేం కోరికలులేవు. సూరీడుకు చెప్పండి! వాడి ఇష్టమే మా ఇష్టం" అని కీర్తిని భుజాన వేసుకుని లోపలికి పోయింది.

"ఇక్కడ లైన్‌క్లియర్ అయ్యింది. ఆ ముసలాడిదేముంది? ఇక సూర్యచంద్రను వప్పిస్తే చాలు! దీప్తి, అల్లుడు మాట్లాడితేవప్పుకుంటాడు" తృప్తిగా భార్య భర్తలు ఇద్దరూ ఒకరినొకరు చూసుకున్నారు.

అందరిమాటలు వింటూ, అరుగుప్రక్క నులకమంచంపై పడుకున్న పూజ ఎప్పుడు నిద్రపోయిందో తెలియదు. "పిచ్చిపిల్ల! ఎక్కడంటేఅక్కడే పడుకుంటుంది" అని శ్యామలమ్మ వచ్చి దుప్పటి కప్పి వెళ్ళింది.

చల్లటిగాలి! మబ్బులు తేలిపోతున్నాయి. సగం చందమామ మెల్లగా మబ్బుల్లోంచివస్తున్నాడు. ఆదమరచి నిద్రపోతున్న పూజకు శ్వాస బంధించినట్లయ్యింది. ఊపిరి ఆడనంతగా, గట్టిగా ఎవరో పట్టుకున్నారు. ఛాతిపై బరువుగా ఏదో పడినట్లయ్యింది.

కళ్ళు విప్పి, "తనకేం జరుగుతూంది? తనెక్కడుంది?" అనుకుంటూ చూసింది.

తన ప్రక్కలో పడుకున్న మగవాడు, తనను చుట్టేసుకున్నాడు.

పిచ్చిగా కేకలు పెట్టింది. ప్రక్కలో పడుకున్న అతను వారించే లోపలే, దయ్యాన్ని చూసినట్లు, ఆపకుండా కేకలు పెట్టింది.

చటుక్కున నోరు మూశాడు. ఊపిరి ఆడక కొట్టుకుంది. మరో నిముషం అలా వుంటే ప్రాణం పోయేది. పూజ నూరేళ్ళ జీవితం ముగిసేది.

శ్యామలమ్మపరుగునవచ్చి లైటువేసింది. పూజ వైపువంగిన వ్యక్తిని చూసి నోట మాట రాక నిలుచుండిపోయింది అంతలో బలమైన సూర్యచంద్ర చెయ్యి ఆ వ్యక్తిని పైకిలేపి అవతలకు విసిరేసింది. క్రిందపడిన అతను బంతిలాలేచి పరుగెత్తిపోవటం ఎవ్వరూ గమనించలేదు.

వెనుక శ్యామలమ్మ ఏడుపు సన్నగా వినిపించింది. "భగవాన్! నా పూజ చనిపోకూడదు. నన్ను తీసుకుపో! నా ఆయుసు తీసుకుపో! అమంచి బిడ్డకు ఇవ్వు" అంటూ దుఃఖంతో శ్యామలమ్మ అనే మాటలు సూర్యచంద్ర విన్నాడు.

"అమ్మ పూజను అంతగా ప్రేమిస్తుందా?" ఆ సితిలోకూడా ఆశ్చర్యపడుతూ, మరుక్షణం వృధా చేయకుండా ఆర్టిఫిషియల్ రెస్పిరేషన్ ఇస్తున్నట్లు, ప్రక్కలు రుద్దుతూ, నోటిలో నోరు వుంచి తన ఊపిరి ఇస్తున్నట్లు ఊపిరి వదిలాడు.

అప్పుడు ఊపిరి అందుకుంది పూజ. పెదాల రంగు మారింది, మెల్లి మెల్లగా ఊపిరితిత్తులను పిండుతూ వదలసాగాడు.



అప్పుడు గమనించాడు. పూజ చొక్కాగుండీలు ఊడిపోయి వున్నాయని, లోపల బాడీకి పెట్టిన పిన్నులు తీసి వున్నాయని. చొక్కాను సరిచేసి పూజను ఎత్తుకుని లోనికి వెళ్ళాడు. ఫాన్ గాలి తగిలేలా పడుకోబెట్టాడు. అంతలో శ్యామలమ్మ వేడివేడి పాలు తెచ్చింది. తనవడిలో వుంచుకునిపాలు నెమ్మదిగా త్రాగించింది.

గండం గడిచినందుకు భగవంతుని స్తుతిస్తూ, వందనాలుఅర్పించింది. ఆ రాత్రంతా శ్యామలమ్మ కంటి మీద కునుకులేదు.

ఉలిక్కి ఉలిక్కి పడుతూనే వుంది పూజ.

పూజ మెల్లగా తెల్లవారగట్టకు తేరుకుంది. కళ్ళు విచ్చుకున్నాయి. అవి ఎర్రగా వున్నాయి. ముఖం కందిపోయింది. బుగ్గల్లో రక్తం గడ్డ కట్టినట్లుగా ...ృగా వున్నాయి. మూతిపై గోళ్ళగాట్లు.

ఆ స్థితిలోవున్న పూజను చూసి శ్యామలమ్మ కంటనీరు ఆగలేదు.

సూర్యచంద్ర ప్రక్క కూర్చుని పూజచేయిని తనచేతుల్లోకి ఇముడ్చుకున్నాడు. పూజను హృదయానికి చేర్చుకుని భయాన్ని పోగొట్టాలనుకున్నాడు "అంతగా భయపడకు పూజా! బేలగా చూడకు. నీకు ఎవ్వరూ ...నుకోకు. మేమున్నాము" అని చెప్పాలనుకున్నాడు అతని చేతిలోనిపూజ చెయ్యి మెల్లగా కదిలింది. కాస్తా గట్టిగా పట్టుకుని, పూజ కళ్ళలోకి చూశాడు.

"ఎవరు?" అని అడిగింది.

"దినకర్" అని పళ్ళ బిగువున అన్నాడు.

అప్పుడు జ్ఞాపకం వచ్చింది అపరాధిని శిక్షించలేదని. పూజ ఏమవుతుందో అనే ఆందోళనలో అతని విషయం పూర్తిగా విస్మరించాడు. అతనిలో కోపం, అసహ్యం రగులుకొంటుండగా కదలబోయాడు.

దినకర్ బుద్ధి సరి చేయాలని లేవబోతున్న సూర్యచంద్ర చేయి, పూజ పట్టుకుంది. లేవకుండా వారిస్తున్నట్లు అప్రయత్నంగా కూర్చుండిపోయి, పూజ వైపు చూశాడు.

పూజ కళ్ళలో భీతి తొలగి, ప్రాణం నింపుకుని చూస్తున్నాయి. ఒక్కసారి సూర్యచంద్రమీసాలు స్పృశించాలనిపించింది. అతని అధరాలపై

పూజ చూపులు నిలిచాయి. ఒక్కసారిగా శరీరం ఝల్లుమంది. వింతగా థ్రిల్‌గా వుండే ఆ స్పర్శను మనస్సు వాంఛిస్తుంటే సిగ్గేసింది. తన భావాలు కనబడతాయేమోనని కళ్ళు మూసుకుంది.

కలతనిద్రలో తనను ఎవ్వరో మెత్తగా, నెమ్మదిగా అంటీ అంట నట్లు ముద్దు పెట్టుకున్నట్లనిపించింది. భయమేయలేదు- ఎంతో హాయిగా ఉంది.

*　　　　*　　　　*

పొద్దు పొడవకముందే దినకర్ ఆ ఇంటిలోనుంచి వెళ్ళిపోయాడు. పోతూ, పోతూ దీప్తికి పోతున్నట్లు మాత్రం చెప్పి, డబ్బు తీసుకున్నాడు.

"ఇంత అర్జంటుగా ఎందుకు వెళ్ళటం? వాడు చేయవలసిన రాజకీయాలు ఏమి ఉన్నాయి? ఇక్కడ ఉండి ఆ సులక్షణను బుట్టలో వేసుకో కూడదూ? ఎంతసేపూ కానీకి కొరగాని కళ్యాణి వెంట తిరుగుతున్నాడు. దీపికను తెచ్చినా బాగుండేది సూర్యచంద్ర చూసేవాడు. పడక మీద వుండి అలా ఆలోచించసాగింది సుభద్ర.

పోర్టికోలో కూర్చుని కాఫీ త్రాగుతూ, పేపరు చూస్తున్న బదరీనాద్ దగ్గరకు సూర్యచంద్రవచ్చాడు. అతనివెనకాల బదరీనాద్ ప్యూన్ వున్నాడు. ప్రయాణం చేసినట్లు బాగా నలిగిపోయి వున్నాడు.

"ఏమిటి నాగన్నా?" అన్నాడు పేపరు మడుస్తూ

"బాబుగారూ! మన చిన్నమ్మాయి...."

"ఏమైంది చిన్నమ్మాయికి?" గాభరాగా అడిగాడు.

"మన చిన్నమ్మాయి వెళ్ళిపోయి పెళ్ళిచేసుకున్నారండి!...."

అతని ముఖం పాలిపోయింది. సూర్యచంద్రను కన్నెత్తి చూడలేకపోయాడు.

"ఎంత పని చేసింది, పట్టుమని పదహారేళ్ళయిన లేవు. దానికి పెళ్ళి కావలసి వచ్చిందా? అణాకానీ వెధవని చేసుకుంది. డిగ్రీ లేదు. కులం వాడు కాదు. తన కడుపున చెడ పుట్టింది" చివ్వున లేచి భార్య దగ్గరకు వెళ్ళాడు.

అక్కడే చేతులు కట్టుకుని నిలుచున్న నాగన్నతో "ఈ సంగతి



ఎవ్వరికీ చెప్పకు. ఆఫీసు పనిమీద వచ్చానని చెప్పు" అని సూర్యచంద్ర చెప్పి, క్రింద పనివాళ్ళు వాడుకునే బాత్‌రూం చూపించి, "స్నానంచేసి వెళ్ళి టిఫిన్ తీసుకో" అని చెప్పాడు.

తలుపులు వేసుకుని సుభద్ర, బదరీనాధ్ వాదించుకున్నారు. తిట్టుకున్నారు ఒకరి మీద ఒకరు నిందలు వేసుకున్నారు.

"ఎక్కడికి వెళ్ళింది? పెళ్ళి ఎక్కడ చేసుకుంది? ఆ దరిద్రుడు మళ్ళీ ఎక్కడ దాపురించాడు? సినిమా హాల్లో పరిచయం అయ్యిందట వారికి. వాడి పేరూ, ఊరూ తెలియదే?" అని శోకాలు పెట్టింది.

ఇంతలోకి ఇంతపని చేస్తుందనుకోలేదు. చిన్నపిల్ల తెలిసో తెలియకో ప్రేమలేఖలు వ్రాసింది అనుకుని మందలించింది. "బావంత గొప్పవాణ్ణి తెచ్చి చేస్తాను" అని చెప్పి వచ్చింది. దిక్కుమాలినముండ? తిట్టుకుని, ఏడ్చి-ఏడ్చి మంచం దిగింది.

వెంటనే ప్రయాణం పెట్టింది.

"అప్పుడే ప్రయాణమా? మంత్రాలయం చూడరూ?" అని కామాక్షమ్మ అడిగింది

"గవర్నమెంటు ఉద్యోగస్తులకు అంత తీరుబాటు వుండదమ్మా. మావారి ఆఫీసరు హైదరాబాదునుంచి వస్తున్నాడట. భటుడు వార్త మోసుకు వచ్చాడు." మరో నిముషం కూడా వుండక కారులో ఎక్కి కూర్చుంది సుభద్ర.

ఆ రోజంతా పూజ గదిలోనే ఉండిపోయింది. జ్వరం వచ్చినట్లుందని మంచం పైనుండి లేవనే లేదు. బయట ఏమి జరుగుతుందో తెలియదు. ఎవరున్నారో- ఎవరు పోయారో కూడా తెలియదు.

కామాక్షమ్మ వాళ్ళకూడా మంత్రాలయంచూసుకుని అటునుంచి అటే వెళతామన్నారు. సూర్యచంద్ర శ్యామలమ్మని వారింటికి తీసుకురమ్మని మరీ మరీ చెప్పారు. ఒకటి రెండు మాటల్లో వారి ఉద్దేశం అలాఅలా బయట పెట్టారు. పోతూ పోతూ రామస్వామిగారు మాత్రం, "ఆ అమ్మాయి ఏదీ- కనపడలేదు?" అని అడిగారు.

రంగ, పూజ మంచానికి దగ్గరగా కూర్చుని, వాళ్ళు ఇచ్చిన బక్షీసను

నేలమీద వుంచి, ఆనందంగా చూచుకుంటూ వాళ్ళ సంగతులన్నీ చెప్తూంది.

ఆ సమయంలో పూజను వెతుక్కుంటూ మహావీర్ వచ్చాడు. కుర్చీ తెచ్చే లోపల పూజ మంచం మీద కూర్చుంటూ, "ఏమైంది?" అంటూ నుదుటిమీద చేయి వేశాడు. పూజ లేచి కూర్చుంది.

"పూజా! మేము వెళుతున్నాము. నీ చిన్నపిల్ల మనస్తత్వం నాకు బాగా నచ్చింది. నాకేగాని కూతురు పుడితే "పూజ" అని పేరు పెట్టుకుంటాను. నీ కెప్పుడైన అవసరం వస్తే నన్ను జ్ఞాపకం చేసుకో!" అంటూ పర్సులోనుంచి తన కార్డు తీసి ఇచ్చాడు. అందుకుని నవ్వింది.

"పూజా! కిస్ మీ" అని అడిగాడు. గాయం వున్న చెంపమీద సుతారంగా ముద్దుపెట్టింది.

"మీసాలు ఎందుకు పెట్టలేదు? మీ ముఖానికి అందంగా వుంటాయి" అంటూ దిండు క్రింద నుంచి మహావీర్ ఫోటో తీసి ఇచ్చింది.

పాస్‌ఫోర్ట్‌సైజ్ వున్న ఫోటోలు దిద్దివున్నాయి.

మహావీర్ ఆశ్చర్యంగా చూస్తూవుంటే, "నిన్న మీ పర్సులో నుంచి బయట పడింది" అని కొంటెగా నవ్వింది.

పూజ తల మీద ముద్దు పెట్టుకుని సెల్యూట్ కొట్టి వెళ్ళాడు.

అవతలి గదిలోకివెళ్ళి శ్యామలమ్మకి పాదాభివందనం చేస్తే, అప్రయత్నంగా తల మీద చెయ్యి వుంచి దీవించింది. "వెళ్ళొస్తానమ్మా!" అంటూ శలవు తీసుకున్నాడు.

* * *

రోజులు చాలా తొందరగా గడిచిపోతున్నాయి. బంధువులు స్నేహితులు వెళ్ళిపోయాక సూర్యచంద్రను ఎప్పుడోగాని ఎక్కువగా చూడలేదు పూజ. భోజనాల సమయంలో పూజతో అసలు మాట్లాడలేదు. ఆ రోజు సంఘటనను ఆ రోజేమరచి పోయినట్లున్నాడు. ఏమి ప్రాముఖ్యత లేనట్లు. కాని పూజ మరచి పోలేదు.

తనలో ఏదో మార్పు వచ్చింది. నిద్రలో కలవర పడేది. ప్రతి రోజూ కలలోకివచ్చి మనస్సును కలవర పరిచేవాడు. పూజకు చాలా సిగ్గుగా



వుంది. సూర్యచంద్రతో మునుపటిలాగ ఫ్రీగా మసలలేకపోతుంది. నేరుగా అతనివైపే చూడలేకపోతూంది.

తన బ్రతుకు మరీ అయోమయంలో పడింది. ఎన్నాళ్ళు తనిక్కడ వుండగలదు! వారి మంచి తనాన్ని అదనుగా తీసుకోకూడదు. వారి దయాదాక్షిణ్యాల మీద ఎంతకాలం వుండగలదు? పిల్లలకి సెలవులు అయిపోతే తనూ ఇక్కడనుంచి వెళ్ళిపోవలసి వుంటుంది సహజంగా. గాయత్రి ఆంటీ గాని, అంకుల్ కాని ఉత్తరం వ్రాయలేదు - బాంబేకి వెళ్ళినట్లు. ఎప్పుడు వస్తారు? తనని ఎప్పుడు పిలుస్తారు?

తలచుకుంటే ఇన్ని రోజులు వృధాగా గడిపేశానేమో అనిపించింది. "టైప్ నేర్చుకుని వుంటే కొంతైనా వచ్చి వుండేది టవున్‌లోకి వెళ్ళి టైప్ ఇన్‌స్టిట్యూట్‌లు ఎక్కడెక్కడ వున్నాయో; ఏది దగ్గరలో వుందో కనుక్కుని చేరిపోవాలి! అని నిర్ణయించుకుంది. అమెరికాకి నిజంగానే రిచ్చార్డ్ వాళ్ళ స్పాంట్‌సర్ చేసేటట్లయితే, మహావీర్ సహాయం తీసుకోవచ్చు! తర్వాత అతని ఋణం తీర్చుకోవచ్చు!" ఈ విషయాలన్నీ శరత్‌తో పెద్దవాడిలా సంప్రదించసాగింది పూజ.

తాతగారిని మంచి రోజు, మంచి టైమ్ అడిగి వెళ్ళి టైప్ ఇనిస్టిట్యూట్‌లో చేరింది అనుకున్నట్లుగానే.

ఈ మధ్య సూర్యచంద్ర ఇంటిపట్టున వుండడం లేదు. ఆఫీస్ పని మీద ఊర్లు ఎక్కువగా తిరుగుతున్నాడు సూర్యచంద్రతో పాటు కబీర్ కూడా తిరుగుతున్నాడు.

కబీర్ పెళ్ళికి ముహూర్తం పెట్టారు.

ఆ రాత్రికి వర పూజ ఉంది. పెళ్ళికొడుకు జాడ తెలియలేదు. రేపు పెళ్ళి. కబీర్ లేడు.

ఘడియ ఘడియకు వాళ్ళ ఇంటినుంచి, "కబీర్, వచ్చాడా? కబీర్ వచ్చాడా?" అని కబురు వస్తూనే వుంది.

శ్యామలమ్మ గాభరాగా వుంది. "సూరీడు పెళ్ళి చేసుకోడు. చేసుకునే వాళ్ళను చేసుకోనివ్వడు. లేకుంటే ఏమిటి? పెళ్ళి కొడుకును ఇంకా

దగ్గర వుంచుకోవాలా? ముందే పంపేయ కూడదూ?" అని అంటూనే ఉంది.

"తాతగారికి ఏమైనా కబురు వచ్చిందేమో చూడండి. ఏ వూళ్ళో వున్నాడో తెలిస్తే ఫోనులోనైనా మాట్లాడమని చెప్పండర్రా!" అని పూజను శరత్‌ను పంపింది.

చీకటి పడుతుండగా కారు వచ్చి ఆగింది." పెళ్ళికొడుకు వచ్చాడోయ్!" అంటూ పిల్లలు పరుగెత్తి వెళ్ళారు.

సూర్యచంద్ర కారులో నుంచి దిగి కీర్తిని ఎత్తుకున్నాడు.

కీర్తి అప్పటివరకు జరిగినసంగతులు గుక్కతిప్పుకోకుండా చెప్పుకుపోతూంది. డిక్కీతీస్తున్న కబీర్‌తో శ్యామలమ్మ "ఆ పనులన్నీ తర్వాత చూసుకోవచ్చు! ముందు నీవు ఇంటికి పోవయ్యా పెళ్ళికొడుకా!" అని మెత్తమెత్తగా చీవాట్లు వేసింది.

సామాను దించేస్తూ, "పిన్నీ! మీరంతా ఇంకా ఇక్కడే వున్నారే? పూజ వెళ్ళిందా?" అన్నాడు

అరుగుమీద కూర్చున్న పూజ సూర్యచంద్రను చూడకూడదనుకుంటూనే చూస్తుంది. అతన్ని చూడగానే గుండె వింతగా రగులుతుంది. అతనినవ్వు, మాటలు వినాలనిపిస్తూంది. ఎవరి మీద ఎన్నడూ కలుగని భావన! అతన్ని చూస్తే ఇష్టంగా వుంటుంది.

"దీని అర్థం ఏమిటి?"

అంతవరకూ పసిపాపలా నిద్రిస్తూన్న మనస్సు మేల్కొని, "దాని అర్థం తెలియదా? బాగా ఆలోచించు ఈ మగవాడంటే ఎందుకు ఇష్టమైందో తెలుస్తుంది. అదే....అదే.... ప్రేమ!

"మైగాడ్! ప్రేమా?" తను సూర్యచంద్రను ప్రేమిస్తుందా? హృదయం వికసించింది. వింతగా స్పందిస్తూంటే కళ్ళు విచ్చుకున్నాయి.

కీర్తి మాటలువింటూ నవ్వుతూవస్తున్న సూర్యచంద్ర, పిలిచినట్లు పూజవైపు చూశాడు.

ఇద్దరి చూపులు కలుసుకున్నాయి. పూజ చూపులు జివ్వుమని అతని ప్రాణాలు లాగేసినట్లున్నాయి. సూర్యచంద్ర ప్రాణం పూజ దగ్గరకు పోవా



ని కొట్టుకుంటూంది. భావనలో నుంచి బయటపడటానికి, అక్కడ నుండి దలిపోవటానికి విశ్వప్రయత్నం చేయవలసి వచ్చింది పూజకు.

తనను తాను సంభాళించుకుని, తన ప్రేమను హృదయంలో ఓ మూల దాచిపెట్టి, ఇంట్లోకివెళ్ళి నిద్రపోవటానికి ప్రయత్నించింది. పూర్తిగా ళ్ళు మూయనే లేదు- రంగా వచ్చి లేపింది.

"లేవండి! తయారై కబీర్‌గారి పెళ్ళికి వెళ్ళాలి" అంది.

స్నానాదులు ముగించి నేవిబ్లూ, సఫారి డ్రెస్ షర్ట్‌పాంటు వేసుకుని చ్చింది. పిల్లలు ఇంకా నిద్రపోతున్నారు. ఇంటిముందు ఎడ్ల మువ్వలు గల గల మంటూంటే బయటికి వచ్చింది. రంగా సిల్కు చీర కట్టి పూలు పెట్టి నికి వున్న వెండి ఆభరణాలు, కడియాలు, పట్టీలు ధరించి, ఆకు వక్క గ్గన పెట్టి బండిలో ఎక్కి కూర్చుంది.

"ఏయ్ రంగా! ఎక్కడికి?" అని అడిగింది పూజ.

"పెళ్ళికే! మేమంతా బండిలో వెళతాం. మీరంతా కారులో సిటికలో అక్కడికి వస్తారు మరి!"

"ఉండు- నేనూ వస్తాను." అని చెప్పి శ్యామలమ్మ దగ్గరకు వెళ్ళి "రంగాతో బండిలో వెళుతున్నా! శరత్ అడిగితే చెప్పండి అత్తయ్యా!" అని రుగున వచ్చి ఎగిరి కూర్చుంది.

ఊయల ఊగుతూ గతుకు బాటపై బండి ప్రయాణం ఆనందంగా, కొత్తగా ఉంది. రంగా చెప్పే కబుర్లు సగం సగం వింటూ చుట్టూ ప్రకృతిని డసాగింది.

బండ్లన్నీ వధువు వూళ్ళోని రామాలయానికి చేరుకున్నాయి. చెట్ల క్రింద బండ్లు ఆపి, ఎద్దులను కాడికి కట్టి వాటికి చొప్ప పడేశారు.

పట్టు బట్టల్లో కళకళలాడుతున్న కబీర్ పూజను చూసి, "ఇప్పుడా వచ్చేది? పద,పదా కాఫీ, టిఫిన్ తీసుకుందువు" పూజ చెయ్యి పట్టుకుని ఆనందంగా ప్రాంగణంలోవున్న పూజారింటికి తీసుకువెళ్ళాడు.

ఆ పూజారి ఇంట్లో వరండాలో పొడుగాటి బెంచీలు వున్నాయి.

ముందు చిన్నచిన్న టేబుల్స్ వున్నాయి. పూజను అక్కడ కూర్చోబెట్టి లోపలికి వెళ్ళి చెప్పివచ్చాడు.

పూజ కాఫీ త్రాగుతుండగా శరత్, "పూజా-పూజా!" అంటూ వచ్చాడు.

వారిని లేపకుండా ముందే వచ్చినందుకు నిష్ఠూరం వేశాడు.

"పొంగలిలోవున్న జీడిపప్పు ఏరి శరత్‌కు ఇచ్చి కోపాన్ని వుప సంహరించుకోమంది.

అత్తయ్య, కీర్తి- పెళ్ళికొడుకు వాళ్ళుండే గదికి వెళ్ళారు.

పూజ, శరత్‌తో పెళ్ళికూతురు గదికి వెళ్ళింది.

కళ్యాణమంటపం ముందు గాద్రేజ్ కుర్చీలు వేసి, విసన కర్రలు సప్లయి చేశారు. ఊరిపెద్దలు, ఇంకా కొందరు పెద్ద మనుష్యులు వచ్చి కుర్చీలలో ఆశీనులైనారు.

పురోహితుడు జనాన్ని అట్టే విసిగించలేదు. తొందరగానే తాళి కట్టించేశాడు.

"చేసుకునే వాళ్ళకి బాగానే వుంటుంది. చూసే వాళ్ళకే ఇబ్బందిగా వుంటుంది" అని కబీర్ త్వరగా ముగించేయమనలేదుగదా- అని అనుకుంది పూజ.

తిన్న టిఫిన్ అరగనేలేదు- భోజనానికి తయారు అయ్యారు. వధూ వరులను దీవించి కానుకలు స్వయంగా వారిచేతికి ఇచ్చారు పెద్దమనుష్యులు. పెళ్ళికొడుకు, పెళ్ళికూతుళ్ళ ఏజంట్లు కాయితంపై పెన్ను పెట్టుకుని కూర్చున్నారు.

చిన్న మనుషులు చిన్నవి, పెద్ద మనుష్యులు పెద్దవి కానుకలు సమర్పించారు. ఐదు నుంచి పాతికవరకూ పేరు, పేరున చదివించి వెళ్ళారు.

*　　　*　　　*

పూజ టవునుకు పోవటానికి తయారవుతుంటే, "మేమూ వస్తాం. మాకు బోర్‌గా వుంది. మామయ్య హాలిడేస్‌లో ఎక్కడికో తీసుకువెళతానని ప్రామిస్ చేశాడు. ఆ సంగతే మరచి పోయారు" అని శరత్ గొడవ చేయ సాగాడు.



"పూజా! ఇప్పుడేం టైపు కొడుతున్నావు" అని కీర్తి అడిగింది.

"ఎ యస్ డి యఫ్ జి యఫ్! కొట్టిందే కొట్టమంటున్నాడు— తలనాటి డొక్కుమిషన్ ఇచ్చి."

వరండాలో శ్యామలమ్మ చాకలి వానితో గొడవ పడుతూంది.

"పూజా! ఇలారామ్మా! ఈ షర్టుగుండీ వూడినట్టుంది కాస్త కుట్టిపో" అని, "ఉతికిచ్చిన బట్టలనే పాడుచేసే వాడ్ని నిన్నే చూశాను. సరిగ్గా ఇస్త్రీ కూడా లేదు చాకలి పని మానేసి మరేదైనా చూసుకో! మా ప్రాణాలు తీయక" అని శ్యామలమ్మ అంటూంటే పూజ పకపక నవ్వుతూ అంది— "చాకలివానితో పడలేక విష్ణువు నూలు బట్టలు మాని పట్టు పీతాంబరాలు ధరించాడు. శివుడు చర్మాన్ని కప్పుకున్నాడు. ఛీయని మదిరోసి భైరవుడు బట్టలనే మానివేశాడు! సూర్యచంద్ర ఛీ అని గోచి పాత పెట్టుకుంటారులే!"

రంగ, చాకలికూడా కిలకిలా నవ్వారు.

"రేపు నీ మొగుడికి గోచి పాత పెట్టేలా వున్నావు" అని శ్యామలమ్మ అంది.

"గోచి పాత కూడా ఎందుకు? బి.డి. సూట్‌లో ఉంటారు."

"అదే సూటు?" అన్నట్లుగా చూసింది.

"బర్త్‌డే సూట్ అమ్మమ్మా!" అని కీర్తి అంది.

"సిగ్గు లేదు" అని శ్యామలమ్మ అంటే, "నిన్నే చాకలబ్బాయ్! సిగ్గు లేకుండా పెళ్ళి కొడుకులా నవ్వుతున్నావ్' అని అంటున్నారు" అని పూజ అంది.

అందరి ముఖాలు నవ్వులతో విరిసి వున్నాయి.

అప్పుడు గబగబా సూర్యచంద్రవచ్చి, "అమ్మా! విజయవాడ వెళుతున్నాను. పీరిద్దరినికూడా సిద్ధం చేయి" అన్నాడు. అతని ముఖం సీరియస్‌గా, వర్రీగా ఉంది.

"అర్జంటుగా ఈ ప్రయాణం ఏమిటి?"

"అక్క మామగారు చనిపోయారట. ఆస్తి పంపకాలు జరుగుతున్నాయట."

నందన మామగారు పోయినందుకు బాధ పడుతూ, 'ఇంత కాలానికి

పిల్లలు జ్ఞాపకం వచ్చారు. అక్కడ ఏమి గొడవలు జరుగుతున్నాయో' అని తలుస్తూ, "మీ పెద్దనాన్నగారిని తీసుకుపోకూడదు?" అంది.

"ఈ ఎండలో ఆయన ప్రయాణం చేయలేరు. అంతగా అవసరమైతే ఫోన్ చేస్తాను. మరో గంటలో వెళ్ళాలి."

పిల్లలు బట్టలు, కావలసిన వస్తువులు సర్ది సిద్ధం చేసింది పూజ. కబీర్ ముక్కుతూ, మూలుగుతూ వచ్చాడు. కొత్త పెళ్ళాంను వదలిరాలేక.

"మన బాస్‌కి పెళ్ళి అయితేగాని తెలిసిరాదు. త్వరగా పెళ్ళి కావాలని శపిస్తున్నాను పిన్నీ!" అన్నాడు.

పూజకు టాటా చెప్పారు. "పూజ కూడా వస్తే బాగుంటుంది మామయ్యా!" అని అన్నారు పిల్లలు.

సూర్యచంద్ర ఏమి అనలేదు. శ్యామలమ్మ ప్రక్కన నిల్చున్న పూజను యధాలాపంగా చూశాడు.

ప్రయాణం చేసినంతసేపూ పూజ విషయమే మాట్లాడారు. పూజ చెప్పిన జోక్స్. సీక్రెట్ అని చెప్పిన విషయాలు కూడా చెప్పేశారు.

సూర్యచంద్ర మెల్లిగా వారికి తాత గారింట్లో ఎలా నడుచుకోవాలో చెప్పాడు. ఆ మాటలు బోర్ కొట్టినట్లు నిద్రలోకి జారిపోయారు.

*　　　*　　　*

ఆ రోజు పూజ టవున్ నుంచి తిరిగి వస్తూంది. సూర్యున్ని మబ్బు చాటేసింది. గ్రామంలో మంగళ వాయిద్యాలు వినిపిస్తున్నాయి. మేళగాళ్ళు సృతి సరిచేసుకుంటూ సరికొత్త పాటను సాధన చేస్తున్నారు. "ఎవ్వరి పెళ్ళో?" అని ఇంట్లోకి వచ్చింది.

"పొరపాటున వేరేఇంట్లోకి రాలేదుకదా?" అని కళ్ళు విప్పారించి చూసింది.

ఆ ఇంట్లో ఈ చివరినుండి ఆ చివరి వరకు చిక్కని చల్లటి పందిరి వేసి వుంది. పచ్చని తోరణాలతో కళకళలాడుతుంది. విశాలమైన మంటపాన్ని తయారుచేస్తున్నారు. ఇంటినిండుగా ముత్తయిదువలు- హడావిడిగా తిరుగుతూ వున్నారు. పనివాళ్ళు-ఒక్క దగ్గర నిల్చోవడంలేదు. పరుగుపరుగున



పనులు అందుకుంటున్నారు. లైటింగ్ వేసేవాళ్ళు వైరులు సరిచూసుకుంటూ బల్బులను అలంకరిస్తున్నారు.

'ప్రొద్దున వెళ్ళేటప్పుడు నిశ్శబ్దంగా, శాంతంగా వున్న యిల్లు అంతలోకే ఇంతగా మారిపోయిందేమిటి? ఒకరినొకరు పురమాయించుకుని పనులు చేసుకుంటున్నారు. కాలంకంటే వేగంగా ముగించాలని తాపత్రయ పడుతున్నారేమిటి?'

వారి మాటలను బట్టి ఆ ఇంట్లో రాత్రికి పెళ్ళి ఏర్పాట్లు జరుగుతున్నాయని గ్రహించింది.

'ఎవరికి ఇంత అర్జంటుగా పెళ్ళి?' ఇంత హడావుడిలో, పనిలో వున్న శ్యామలమ్మతో మాట్లాడటానికి వీలు చిక్కదని తెలుసు. 'తాత గారినే అడగాలి!" అనుకుంటూ పూజ భుజాన సంచి సరిచేసుకుంటూ అటు వెళ్ళింది.

పురోహితులు మాట్లాడుకుంటూ, ముక్కు పొడుం పీల్చుకుంటూ, మెట్లు దిగి వస్తున్నారు. ప్రక్కకు జరిగి వారికి దారి ఇచ్చింది. వారు వెళ్ళిన తరువాత పరుగున మెట్లెక్కి వచ్చింది.

తాతగారు ప్రశాంతంగా ఈజీ ఛైర్‌లో కూర్చుని ఉన్నారు. దీర్ఘాలోచనలో వున్నట్లు కనుపించారు. అయినా ఆ ముఖంలో సంతోషం కొట్టవచ్చినట్లు కనిపిస్తూంది

పూజ ఆయన ముందు మోకాళ్ళ మీద కూర్చుని, చేతులు కుర్చీ చేతులపైవుంచి, "తాతగారూ! ఏమిటీ కోలాహలం? అందరూ ఆనందాతిశయంతో వున్నారు. ఎవ్వరి పట్టాభిషేకం?" అని హృదయంలో కలిగిన ఆందోళనను కప్పిపుచ్చుకుంటూ తమాషాగా అడిగింది.

ఆ పురాణ పురుషుడు ఆప్యాయంగా పూజ తలపై చెయ్యివేసి, తలను వొడిలోకి లాక్కుని, "పట్టాభిషేకం కాదు తల్లీ! సూర్యచంద్ర వివాహ మహోత్సవం...."

"తన అనుమానమే నిజమయ్యింది. హృదయం అదో మాదిరిగా కొట్టుకుంటూంది.

చివ్వున తల ఎత్తింది. "సూర్యచంద్రకా? ఇంత అర్జంటుగానా? మద్రాసు నుండి వాళ్ళు వచ్చారా?"

అనురాగ పూరితనయనాలతో పూజను చూస్తూ, చుబుకం పట్టుకుని "పూజా! ఆ కళ్యాణగడియరావాలేగాని వస్తే ఆగదు. సూర్యచంద్రకి పెళ్ళి అత్యవసరమైంది." చక్కిలిగింతలు కలిగినట్లు నవ్వుతూ, "పూజా! బాగా విను. అర్థం చేసుకో! నందన మామగారుపోయారు. వారికి బాగానే వుంది ఆస్తి. శరత్‌కి చిన్నాన్నలు, అత్తలు వున్నారు. ఆస్తి పంపకాలలో గొడవలు వచ్చాయి. శరత్ వాళ్ళకి న్యాయంగా రావలసినదానికి పేచీలు పెట్టుకున్నారు. పిల్లలనూ, ఆస్తినీ వాళ్ళే చూసుకుంటామంటున్నారు. నందన మళ్ళీ పెళ్ళి చేసుకుందని గొడవలు లేపుతున్నారు. చివరికి గార్డియన్‌గా మన సూర్యచంద్ర పనికిరాడన్నారు. నేనా ముసలివాడిని. సూర్యచంద్ర పెళ్ళి పెటాకులు లేనివాడు. బాధ్యతలేనివాడు. "సూర్యచంద్రకేం తెలుసు. చూసుకోవడం," అని ఆక్షేపిస్తున్నారట! పెద్దదినానికి అందరూ చేరి తీర్మానం చేసుకుంటారట. సూర్యచంద్ర గృహస్థుడు కావాలి. సంఘంలో బరువు బాధ్యతలుగలవాడై వుండాలి. అందుకే అర్జంటుగా పెళ్ళి చేసుకుంటున్నాడు. ప్రొద్దున ఫోన్‌లో అన్ని విషయాలు మాట్లాడాడు. హైదరాబాదునుండి. ఈ రాత్రి పది గంటలకే శుభలగ్నం. మరో మాసం వరకులేవన్నారు. అందుకే ఈ ఏర్పాటు" అంటూ "పూజా! రామ్మా" అని లోపలికి తీసుకువెళ్ళాడు.

పెద్ద చెక్క పెట్టి తెరిచాడు. అందులో ఇనపెట్టె వుంది. అదీ తెరిచాడు. అందులో మరో చిన్న పెట్టి వుంది.

అది తీసి "ఇందులో వున్న నగలు కోడలుకోసం జాగ్రత్త చేసింది. నీవు నీ కోడలికి ఇవ్వాలి ఇవి" అంటూ తీయగా నవ్వాడు.

"నేనా?!"

"అవును తల్లీ! నీవే ఈ రోజు పెళ్ళి కూతురివి. ఆశ్చర్యంగా వుందా? దేవుని లీలలు ఎవ్వరికీ అర్థం కావు పూజా! పెళ్ళిళ్ళు దైవ నిర్ణయమే! దాన్ని ఎవరూ కాదనలేరు."

"తాతగారూ! సూర్యచంద్రకి తెలుసా పెళ్ళికూతురు ఎవరో? మద్రాసు ఏంతో దూరం లేదు. రామస్వామి వాళ్ళకి కబురుచేస్తే విమానంలో వస్తారు



తాతగారూ! తొందర పడుతున్నారు. సులక్షణ.... ఐదు లక్షల కట్నం...."

"పిచ్చి పిల్లా! సూర్యచంద్రకి తెలుసు- ఎవర్ని చేసుకోవాలో! ఆలస్యంగా చేసుకుంటున్నా మంచి నిర్ణయమే తీసుకున్నాడు."

"తాతగారూ నేనంటే ఆయనకు ప్రేమ లేదు.నాకు దీప్తిఅంతఅందం లేదు. సులక్షణ అంత ఆస్తి లేదు. నేను తనకు...."

"తగవా? నీకిష్టం లేదా?"

"రెండూనూ నేను పెళ్ళి చేసుకుంటే ప్రేమకోసమే చేసుకుంటాను. నేను ప్రేమించినంతగా నా భర్త నన్ను ప్రేమించాలనుకుంటాను."

"నిన్ను నీ భర్త ఎందుకు ప్రేమించడనుకుంటున్నావు పూజా? నీ అందం నీకు తెలియదు. అది చూడగలిగిన వారికే తెలుస్తుంది. సిరికంటె విలువైనది నీ మనస్సు. చిన్న దానివి- పిచ్చిగా ఆలోచించకు. పుస్తకాల్లో వ్రాసినట్లు నిజజీవితంలో వుండదు. పెళ్ళిచేసుకున్నాకనే నేను నా భార్యని ప్రేమించాను. ఈ తాతమాట కాదనకు. శరత్ నీ కోసం ఫోన్ చేశాడు. వారి కోసమైనా నీవు ఈ పెళ్ళి చేసుకోవాలి."

ఆలోచనల్లో పడిన పూజ తల నిమురుతూ, "సూర్యచంద్ర నీవనుకున్నంత కఠినుడు కాదు చంద్రుడంతటి చల్లనివాడని నీకే తెలుస్తుంది. ముందు అత్తయ్య దగ్గరకు వెళ్ళు" అంటూ పూజ తలను నిమిరి పంపాడు.

పూజకు అంతా కలలా ఉంది. దగ్గరగా వచ్చిన పూజను శ్యామలమ్మ చేతుల్లోకి తీసుకుంది. చంపలపైనా, నుదుటిపైనా కీర్తిని ముద్దు పెట్టుకున్నట్లు ముద్దు పెట్టుకుని హృదయానికి గట్టిగా హత్తుకుంది.

"నా మొర దేవుడు ఆలకించాడు. నీవు నా దగ్గరే వుంటావు పూజా!" అంటూ సంతోషంగా నవ్వింది.

పూజను పెళ్ళి కూతుర్ని చేసి కూర్చోపెట్టారు. బంగారు రంగు చీరలో బంగారు బొమ్మలా మెరిసిపోతూంది. శరీర కాంతి ఏదో చీర రంగు ఏదో తెలయటం లేదు. మెరుపులో మిరమిట్లు గొలుపుతూంది.

"శ్యామలమ్మా! నీ కోడలు లక్ష్మీదేవిలా వుంది" అంటూ మెటికలు విరుస్తూ ఐదునిముషాల కొకసారి దిష్టి తీసేస్తున్నారు.

పూజకు భయంగా వుంది. "ఇది నిజమేనా- కలా?" అన్న అనుమానం వస్తూంది.

మంగళ వాయిద్యాలు వున్నట్లుండి ఒక్కసారిగా తారాస్థాయినందుకున్నాయి. మరో నిముషంలో శరత్, కీర్తీలు దూసుకు వచ్చారు.

సూర్యచంద్రను చూసి వాయిద్యగాళ్ళు వాళ్ళ సంతోషాన్ని అలా తెలిపారు.

శరత్, కీర్తిలు పూజ ముందు అంతదూరంలో నిలుచుండిపోయారు. పూజ చేతులు చాచింది- వారిని చూసి. హృదయం మామూలుగా కొట్టుకుంది- ఎంతో రిలీఫ్‌తో.

వారిని చూసి ఎన్నో రోజులైనట్లుంది. మెల్లమెల్లగా పూజ చేతుల్లోకి వచ్చారు. ఒకరి స్పర్శలో ఒకరు వారి ప్రేమను కొలత తీసుకున్నారు.

"మీ ప్రయాణం బాగా జరిగిందా? ఎంజాయ్ చేశారా?" అంది నవ్వుతూ.

"హైదరాబాదు నుంచి ఇక్కడికి మూడు గంటల్లో వచ్చేశాం" అని ఇంగ్లీష్‌లో అన్నాడు శరత్.

"ఎంత స్పీడ్ వెళ్ళినా మామయ్య కబీర్‌ను ఏమీ అనలేదు." అంది కీర్తి.

పూజపైబడి చీర నలిపేస్తున్నా అదేమి పట్టించుకోలేదుపూజ. శ్యామలమ్మ వారిని తీసుకుపోతూ "స్నానంచేసి కొత్త బట్టలుకట్టుకురండి"అంది.

కీర్తి పోతూ, "పూజా! నీకు ఎన్ని చీరలు కొన్నామో తెలుసా? షాపింగ్ అంతా మేము చేశాము!" అని చెప్పింది.

నిముషాల్లో స్నానం ముగించుకుని, బట్టలు వేసుకుని వచ్చారు.

కీర్తి కళ్ళన్నీ పూజ శిరోభరణాలమీదనే వున్నాయి.

"పూజా! నీవు ముద్దుగా వున్నావు" అంటూ ముద్దు పెట్టుకుంది.

దువ్వెన తీసుకుని కీర్తికి దువ్వుతూంటే, "నాకు అవి ఎప్పుడు పెట్టుతావు?" అంది.

పూజ నవ్వింది. తలలోని సూర్యచంద్రులను తీసి కీర్తికి పెట్టుతూ "జాగ్రత్త! అవి బంగారపువి" అని చెప్పుతూవుంటే, అంతలో ఒక ముత్తయిదువ, "అయ్యో! తీయకు. పెళ్ళి నీకా-ఆ అమ్మాయికా?" అంది వారిస్తూ.



"కీర్తి చిన్న పెళ్ళికూతురు" అంటూ మెడలోని హారం తీసి కీర్తి మెడలో వేసింది.

కీర్తి కళ్ళు మిలమిలా మెరిసాయి. శరత్ మగాడిలా గంభీరంగా వున్నాడు. తృప్తిగా మనస్సుకు శాంతిగా వుంది.

'పూజ ఇక ఎక్కడికి పోదు. ఆ ఇంట్లోనే వుంటుంది.' జేబులో చేతులు పెట్టుకుని పూజను చూస్తూ ఆలోచిస్తున్నాడు శరత్.

పూజకు ఏదో తట్టినట్లు శరత్ వైపు చూసింది. ఈ పెళ్ళి శరత్ వల్లనే జరుగుతుందనిపించింది. ఏనాటి బంధమో వారినంతగా కట్టి పడేసింది.

"పూజా!" అన్న పిలుపు విని అటు చూసింది. కబీర్ సంభ్రమాశ్చ నోరు కొద్దిగా తెరిచి చూస్తున్నాడు.

"పూజ! నీవు మా పూజవేనా?" అంటూ దగ్గరకు వచ్చాడు. "నీవో కాదోనని అనుమానంవేసి పిలిచాను. తిరిగి చూశావు. నీవు పూజవే! ఏం మంత్రం వేసింది పిన్నీ- చక్కని పెళ్ళి కూతురిలా మారిపోయావు. బాస్ చూశాడా? ఇంకా చూడలేదా?" అంటూ వుంటే....

"అలా చూడకు కబీర్! దిష్టి తగులుతుంది" అని ఓ ముత్తైయిదువ వేళాకోళం చేసింది.

"మీ ఆవిడకు కబురు వెళ్ళిందో లేదో నీవు వెళ్ళి పిలుచుకురావూ?" అంది పూజ.

మాటల్లోనే వచ్చేశారు- సుజాత, సుజాత అమ్మగారు. కబీర్ భార్య ఇంకా సిగ్గుపడుతూ తలవంచుకుని నిలుచుంది.

ఆడవాళ్ళని చూసి కబీర్ బయటకు వెళ్ళాడు. వెళ్తూ భార్యనుచూసి నవ్వాడు. సుజాత, పూజ దగ్గర కూర్చుని కబుర్లు చెప్పుతూ నవ్వించింది.

పెళ్ళి తంతు బయట జరుగుతూ ఉంది. ఈ ఆర్భాటంచూసి సూర్య

చంద్ర కనుసైగగా పెదనాన్న వైపు చూశాడు. నిరాడంబరంగా కుటుంబసభ్యులతో ముహూర్తం జరిపించమని చెప్పాడు. ఇంతకొద్ది వ్యవధిలోనే పక్కా వివాహమహోత్సవం జరిపించేస్తున్నాడు పెదనాన్న. వృద్ధుడు-ఇల్లు కదలకుండా అన్నీ ఏర్పాట్లు మాటల మీదుగానే జరిపించేశాడు. వూరు వూరంతా కదిలి వచ్చింది.

సూర్యచంద్ర లోపలికి వెళ్ళి స్నానంచేసి పెళ్ళి దుస్తులు వేసుకుని నిరాడంబరంగా వచ్చి కూర్చున్నాడు. తొందరగా ముగించేయమని, పురోహితునికి చెప్పాడు, చేతి గడియారం చూసుకుంటూ.

ఒక ప్రక్క కీర్తి, మరో ప్రక్క శరత్, వెనుక ముత్తైయిదువలు, అపురూపమైన పూజను పట్టుకుని తీసుకువచ్చి కూర్చోబెట్టారు.

తన ప్రక్కన నెమ్మదిగా మెత్తగా కూర్చున్న పూజను యథాలాపంగా చూశాడు సూర్యచంద్ర.

చూపులను వెంటనే తిప్పుకోలేకపోయాడు తన భావాలను ముఖంలో కనిపించకుండా వుండటానికి ఎంతో శ్రమ పడవలసి వచ్చింది.

పురోహితుడి మంత్రాల మధ్య సూర్యచంద్ర పూజ మెడలో తాళి కట్టాడు.

*　　　　*　　　　*

సూర్యచంద్రకు పెళ్ళి అయ్యిందని, అదీ పూజతో అని వూరెళ్ళి వచ్చిన వెంకటలక్ష్మి తెలుసుకుని ఏడ్చుకుంటూ వచ్చింది, గుండెలు బాదుకోవటం ఒకటే తక్కువ.

దీప్తిని ప్రేమించాడు. ఆమెను మరువలేక పెళ్ళి చేసుకోలేదు- అంటే నిజమే అనుకుంది. ఆ భగ్నప్రేమికుడ్ని ఆరాధించింది. సులక్షణ కోసం మాటలు జరుగుతున్నాయంటే ఆమెతో తూగలేననుకుంది. పట్నంపిల్ల, సూర్యచంద్ర వ్యాపారాలలో ముఖ్య భాగస్తుడు, కోటీశ్వరుడు, ఎవరైనా ఐదులక్షలు వదులుకుంటారా —— అని తనసుతాను సరిపెట్టుకుంది. సూర్యచంద్రకి పెళ్ళి అయ్యింది అంటే అయ్యింది కాబోలు అనుకుందేగాని, పూజతో, జానెడు పిల్లతో, రొమ్ములు కూడా సరిగ్గాలేని పిల్లతో అయిందనుకోలేదు. అందగాడు, తన ప్రేమికుడు- అనాథను, పాంట్లు వేసుకునే పిల్లను



చేసుకుంటాడా? ఏమి ఖర్మ? శ్యామలమ్మ ఎలా వూరుకుంది?' అనుకుంటూ పరుగు పరుగున వచ్చింది.

తెల్లగా పాలిపోయి, ఎర్రని కళ్ళతో వగర్చుతూ వచ్చిన వెంకటలక్ష్మిని చూసి ఆమెలో చెలరేగుతున్న భావాలను గ్రహించిన పూజ, వెంకటలక్ష్మిని సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టింది.

శ్యామలమ్మ చెప్పుతున్న అడ్రస్సులను ఆహ్వాన పత్రికల మీద వ్రాస్తూ చిన్నగా నవ్వుతూ, "వెంకటలక్ష్మి! నీ కొరకు ఎన్నిసార్లు కబురు పెట్టానో! నీవు ఊళ్ళో లేవన్నారు. ఏ వూరికి వెళ్ళావు? చూశావా నీవు లేనప్పుడు, ఎంత పని జరిగిపోయిందో?" అనునయిస్తున్నట్లు చెప్పింది.

"ఇందులో ఏదో ఉంది. లేకుంటే వాళ్ళెవరినికాదని నిన్ను చేసుకుంటాడా?" అంది.

"నిజమే! శరత్ తాతగారు చనిపోయారు. ఆస్తి పంపకాలలో ఏదో గొడవలు వచ్చాయి. "బ్రహ్మచారివి- నీకేం తెలుసు పిల్లల బాధ్యత? నీకే బాధ్యతలు లేవు. పెళ్ళామా? పిల్లలా?" అని గొడవ పెట్టుకున్నారు. "మా పిల్లలూ, మా ఆస్తి భద్రంగా వుంటాయని గ్యారంటీ ఏముంది? మా పిల్లలు మా దగ్గరే వుంటారు" అని పేచి పెట్టారు. అందుకే అర్జంటుగా పెళ్ళిచేసుకోవలసి వచ్చింది. అప్పటి కప్పుడు ఎవరు దొరుకుతారు? సమయానికి నీవు కూడా లేవు. నీ అదృష్టంనన్ను వరించింది."

పూజ చెప్పింది నిజమే అనిపించింది. కాస్త స్థిమిత పడింది. ఆ సమయంలోనే తను లేకుండాపోయింది. హైదరాబాదు వెళ్ళి బ్యూటీ క్లినిక్‌లో అందంగా తయారై వచ్చింది.

తలకు షాంపు పెట్టి స్నానం చేయటం, పొడిపొడిగా దువ్వుకోవటం లాంటివి నేర్చుకుంది. ముఖం నిగనిగలాడుతుంది. ఈ రోజు వెంకటలక్ష్మి బాగానే ఉంది. వక్షస్థలంకూడా ఎత్తుగా ఉంది.

కొంటెపిల్ల పూజకు అనుమానం వచ్చి కావాలనే చేయి తగిలించింది. గట్టిగా తగిలింది చేతికి. నవ్వాపుకుంటూ, "అవి కూడా పెట్టావే?" అంది.

వెంకటలక్ష్మి పూజను ఇప్పుడు గమనించింది.

పూజ ముఖం ఉషోదయాన విచ్చుకున్న గులాబిలా వుంది కళ్ళు

ఇందీవరాలను గుర్తుకు తెస్తున్నాయి. హృదయకారంలో వున్న ముఖంలో చక్కని కనుబొమ్మలు- ఇంద్రధనుస్సులా వంగి ఉన్నాయి. సన్నని పొడు గాటి ముక్కు, ఆ ముక్కుకు పోగు మరింత అందాన్నిచ్చింది. సన్నని పైటలోనుంచి కలువ మొగ్గల్లా స్తనద్వయం.

ఛాతీ వంక చూస్తూ, "నీవు కూడా పెట్టావే!" అంటూ 'ఆ షేప్ బాగుంది అలాంటివి కొనుక్కోవాలి' అనుకుంది వెంకటలక్ష్మి.

'షేప్ పాడ్స్ పెట్టుకున్నాను.' అని వెంకటలక్ష్మిఅనుకుంటూవుందని తెలిపేసరికి నవ్వాగ లేదు పూజకు.

పైట్ సర్దుకుంటూ నవ్వేసింది పూజ. బొట్టు తాంబూలం తీసుకుని వెళ్ళిపోయింది వెంకటలక్ష్మి.

* * *

ఒకటి, రెండు, మూడు రోజులు గడిచిపోయాయి. పిల్లలు మహా సందడిగా హుషారుగా ఉన్నారు. వారితోపాటు పూజ. ఎప్పుడూ పూజను వదలి వుండటం లేదు వాళ్ళు. పూజ, మామయ్యను పెళ్ళి చేసుకున్నాక వారు పూర్తి హక్కు పొందారు. అంతకు రెట్టింపు ప్రేమానురాగాలు కురి పిస్తున్నారు.

"ఈ జన్మకు ఈ పసి వాళ్ళ ప్రేమచాలు!" అని అనుకుంది.

ముగ్గురూ ఒక దగ్గిరే పడుకోవటం. పూజ రాత్రి పూట భర్త గది లోకి పోవటంలేదని తెలుసుకున్నాడు రామచంద్ర.

"పిల్లలు వాటికి ఏకాంతం కలుగచేయటం లేదా?" అన్న అనుమానం వచ్చింది.

తన దగ్గరకు వచ్చి పోతున్న సూర్యచంద్రని చూసి, "ఇప్పుడు టవున్‌కు పోతున్నావా? కొత్త పెళ్ళికొడుకువి" అన్నాడు.

మేడమీద అరుపులు విని, "నాకు కాదు పెళ్ళి వాళ్ళకి అయింది" అంటూ నవ్వాడు సూర్యచంద్ర.

"ఈ రోజు ఎక్కడికీ వెళ్ళకు. సాయంకాలానికి ఇంటికి వచ్చేయ్ కొన్నిరోజులు శలవు తీసుకో. అక్కడి పనులన్నీ మేనేజర్‌కి చెప్పు. అవ



రం అయితే నా దగ్గరకు రమ్మను. పూజ నీవు అలా తిరిగిరండి!" ఆజ్ఞా ంచి నట్లే చెప్పారు పెదనాన్న.

రామచంద్ర హడావుడి చేయలేదు. గదిని, మంచాన్ని అలంకరించ ేదు.

"పిల్లల ప్రశ్నలకు జవాబు ఎవరు చెప్పుతారు?"

ఒకరి వెంట ఒకరు తరుముకుంటూ వచ్చి, తాతగారి ప్రక్కన కూర్చున్నారు.

తాతగారికి ఆనుకొని అలుపు తీర్చుకుంటూ వుంది పూజ.

"అమ్మమ్మ దగ్గరకు వెళ్ళండి" అని పిల్లల్ని పంపేశాడు.

"పూజా! నీ వింత అమాయకురాలివని అనుకోలేదు. ఈ కాలం పిల్ల లకు అన్నీ తెలుసు అనుకున్నాను. నీకు పెళ్ళి అయ్యిందని మర్చిపోతు న్నావు. భార్యగా నీవు నెరవేర్చవలసిన ధర్మాలున్నాయి. సూర్యచంద్ర నీవాడు అతని సుఖమే నీదనుకోవాలి. నీ పడక, భోజనం అన్నీ అతని తోనే" మెల్లమెల్లగా హితవు చెప్పుతూ వుంటే, పూజ తలవంచుకునివింటూ వుంది.

కబీర్ వచ్చాడు. వస్తూనే, "పూజా! నీ వస్తువులన్నీ తెచ్చాను. ఇంకా నీ పుస్తకాల పెట్టెలు మిగిలిపోయాయి" అని చెప్పాడు.

"అంకుల్ వాళ్ళు వున్నారా?" అని అడిగింది.

"లేరు. నీ విచ్చిన తాళంతో ఆ ఇంట్లో నీ గదిని తెరిచాను. వచ్చి చూసుకో" అన్నాడు.

పూజ తాతగారివైపు చూసి పోతూంటే, "పూజా! నీ వస్తువులు ఎక్కడ పెట్టుకోవాలో తెలుసుగా?" అన్నారు. సిగ్గుగానవ్వింది.

"ఇప్పుడు అమ్మాయిలా వున్నావు. అమ్మాయిలకి అంత సిగ్గు అవ సరమే సుమా!" నవ్వుతూ అన్నారు రామచంద్రగారు.

పూజకంటే ముందు పిల్లలు ఆ పెట్టెపై దాడి చేశారు. కొత్త వస్తు వులు, పుస్తకాలు వుంటాయని కెలికేస్తుంటే, వారిని వారించి లాభంలేదని వూరుకుంది.

పొద్దు చల్లబడింది. పూజ స్నానం చేసి తలదువ్వుకొనింది. జుట్టంతా

పైకి దువ్వి గట్టిగా ఒక జడ అల్లి, చివర్న కుచ్చులు కట్టింది. విరిసిన మల్లెలు జడచుట్టూ పెట్టింది. ఎర్రని చీర, ఎర్ర కమ్మలు–మెడకు బిగుతుగా నెక్లెస్ ఎర్రరాళ్ళ గాజులు, విచ్చుకున్న చెంగల్వలా వుంది పూజ.

"పువ్వులా ఉన్నావు పూజా!" శరత్ అన్నాడు.

పూజ డ్రస్ చేసుకుంటూ వుంది.

కబీర్ వచ్చి తాను కొత్తగా టవున్‌లో మొదలయిన ఎగ్జిబిషన్‌కి వెళుతున్నానని, ఎవరైనా వస్తే తీసుకు వెళ్ళడానికి అభ్యంతరం లేదని చెప్పాడు.

"ఓ–మేము వస్తాం" అని శరత్, కీర్తి పూజ కోసం వెళ్ళుతుండే, సూర్యచంద్ర– "పూజకు కొంచెం పనివుంది. పూజా, నేను తరువాత వస్తాం. ముందు మీరు వెళ్ళండి. జాగ్రత్త!" అని చెప్పి అఫీస్‌రూంలో వున్న బెడ్ రూం తాళాలు కబీరుకు ఇచ్చి, "ఆలస్యమయితే రాత్రికి అక్కడే పడుకోండి!" అని చెప్పాడు.

తాళాలు తీసుకుంటూ కన్ను గీటాడు కబీర్. శరత్ చెప్పగా కీర్తి పరుగెత్తి వచ్చి చేతిలోనున్న ఫోటోను సోఫాలోపడేసి మామయ్యకు టాటా చెప్పి, ముద్దు ఇచ్చింది.

అప్రయత్నంగా ఆ ఫోటో అందుకుని, "ఎవరిది?" అన్నాడు.

"పూజ పెట్టెలో దొరికింది" అంటూ కబీర్‌తో వెళ్ళిపోయారు.

యధాలాపంగా చూశాడు ఫోటోవైపు చూశాడు సూర్యచంద్ర.

పెద్దపెద్ద కళ్ళతో, చురుగ్గా చూస్తూ అందంగా నవ్వుతున్నాడు. పాతికేళ్ళ అబ్బాయి.

భృకుటి ముడిచి దీర్ఘంగా చూశాడు. 'ఎవరీ అందగాడు?'

చూపుల్లో కొంటెతనం తొణికిసలాడుతుంది. విశాలమైన నుదురు, చెదిరిన వుంగరాల జుట్టు.

ఫోటో వెనక్కి తిప్పిచూశాడు. వెనక వున్న అక్షరాలపైనే చూపు నిలిచిపోయింది. కన్నార్పలేదు.

ముత్యాల్లాంటి అక్షరాలతో "నిన్ను ఆరాధించే పూజారి" అని ఉంది



"ఎవ్వరీ పూజారి?" ఆ ఫోటో చూసే కొలది హృదయాంతరాల ంచి పొగలు సెగలు రాసాగాయి.

"పూజకు ఒక ప్రేమికుడువున్నాడా? మైగాడ్! పూజకూడ దీప్తిలా వకాశం రాగానే ప్రేమించినవాడ్ని కాదని తనను చేసుకుందా? అతనిని రచిపోలేక తనచాటున ప్రేమించిన వాడు తటస్థపడితే దీప్తిలా అతనిని రుకుంటుందా? పూజను అంతగా పూజించిన పూజారి ఏమైనాడు? భగవాన్ కెందుకో శిక్ష? ఎందుకిలా నన్ను పరీక్షిస్తున్నావ్?" ఆలోచనలతో తల ద్దలై పోతుందేమోనని భయం వేసి రెండు చేతులతో తల పట్టుకుని ఫాలో వాలిపోయాడు.

"పూజా! ఎంతపని చేశావు? ఎందుకీ పెళ్ళికి అంగీకరించావు? నా ందుకీ శిక్ష వేశావు? పూజా! నీ చిలిపి ఆటలు, మాటలు, నన్ను మోసం ాయి. శరత్‌లా నేను నాకు తెలియకుండానే నీ ప్రేమలో పడ్డాను. నీ వ్వు విన్నపుడల్లా నా శరీరం పులకించి పోతుంది. నీ నిర్మలత్వం, అమాయ త్వం ముందు దీప్తి కళ తప్పినట్లు అనిపించింది దీప్తి ఆకర్షణకు తట్టుకో లిగాను. నీ చూపులే నా కా శక్తినిచ్చాయి. దీప్తి అంతరంగం ఎరిగి అస హ్యించుకున్నాను. నీ ముందు దీప్తిని నిలబెట్టాను. వెల తెలబోయింది. దీప్తి లంపు నన్ను బాధించలేదు. భర్తతో తిరుగుతూ వుంటే ఈర్ష్య వేయలేదు.

దీప్తి నాది కాదు. నాకేమికాదు. అది ఒక కల అనుకున్నాను. కల దిరిపోయింది. కొత్తజీవితం ఆనందమయమైన జీవితం నీతో వుందని ంగారుకలలు కన్నాను. ఏదైనా క్షమించవచ్చు! తన భార్య మానసిక వ్యధి రానికి లోనవుతుందని తెలిసీ నీతో? ఎలా కాపురం సాగించను? నిన్ను లా పొందను? ఎలా తృప్తిపడను? పంచ భూతాల సాక్షిగా భార్యవైననిన్ను ం చేయను?

కొత్తగా తలెత్తిన సమస్యకు పరిష్కారం వెతుకుతూ అంతు క్కక జుట్టు పీక్కున్నాడు.

"పెదనన్న–అమ్మకు తనేం చెప్పాలి?"

అలా ఎంతసేపు కూర్చున్నాడో సూర్యచంద్రకే తెలియలేదు. సంధ్య

ఛాయలో కలిసిపోయింది. మలిసంధ్య చిక్కనైన చీకటిగా అయ్యింది. గగనం మణిదీపాలను అలంకరించుకుంది.

"సూరీడు భోజనానికి రాలేదు. సిగ్గుపడుతున్నట్లున్నాడు" శ్యామలమ్మ పూజతో నవ్వుతూ అని, పూజ అలంకరణ చూసి మురిసిపోతూ, స్పెషల్‌గా చేసిన ఫలహారం, పాయసం, పళ్ళు ఉంచిన ట్రే పూజకు ఇచ్చింది. దీవెనలన్నీ పూజపై కుమ్మరిస్తూ.

ఆ చల్లని తల్లికి పాదాభివందనం చేసి ట్రే తీసుకుంది.

కొంతదూరం వెళ్ళి ఆ ట్రే రంగాని తీసుకురమ్మని చెప్పి, ఛెంగు ఛెంగున పరుగెత్తి తాతగారి దగ్గరకు వెళ్ళి, "భర్త ఇంటికి వెళుతున్నాను. దీవించు తాతయ్యా!" అన్నట్లుగా చూసింది.

రామచంద్రగారు లేవబోతుంటే చప్పున కాళ్ళ దగ్గర కూర్చుంది. తలమీద రెండు చేతులువుంచి, మౌనంగా-వారికి సుఖమైన జీవితం, దీర్ఘాయుస్సు ఇవ్వమని మనసారా భగవంతుని వేడుకున్నాడు.

ట్రే పట్టుకుని రంగా గది ముందు నిలుచుంది.

"రంగా? నీకు తొందరగా పెళ్ళికావాలని దీవిస్తున్నారు" అని ట్రే అందుకుంది పూజ. సూర్యుడ్ని వెతుక్కుంటూ వచ్చిన సంధ్యలాగా లోనికి వచ్చింది.

గది చీకటిగా, వెచ్చగా వుంది. తడుముకుంటూ వచ్చి ట్రే బల్లపై పెట్టి, లైటు, ఎ.సి. స్విచ్చులు వేసి ఇటు తిరిగింది.

తల రెండు చేతుల్లో పట్టుకునికూర్చున్న సూర్యచంద్ర కనుపించాడు. తల చెదిరిపోయింది. ఆరాటపడినట్లు చొక్కాగుండీలు విడివడి వున్నాయి. తెల్లని ఛాతిపై నల్లటి వెంట్రుకలు దట్టంగా కనుపిస్తున్నాయి

"సూర్యచంద్రకి ఏమైంది? ఎందుకు అలా వున్నాడు?" దీర్ఘంగా చూసింది.

పూజ చూపులు వాడికిరణాల్లాగ తగిలినట్లు, తలెత్తి చూశారు.

చెదిరిన జుట్టు నుదుటి మీద పడుతూవుంది. కళ్ళు అగ్ని కణాల్లా వున్నాయి. మొదటిసారిగా పూజను చూస్తున్నట్లున్నాయి-అతని చూపులు. వికసించిన పూవులాంటి పూజను చూసి హృదయం మూలిగింది.



ఆ స్థితిలో ఉన్న సూర్యచంద్రను చూసి తన వూహాలోకం, సంతోషము నీళ్ళు కారిపోగా సూర్యచంద్ర వేదనాపూరిత మనస్సునుగ్రహించింది.

'ఎందుకంతగాబాధపడుతున్నారు?' అంతులేని సంఘర్షణకు లోనయినట్లు అతని ముఖ కవళికలు స్పష్టం చేస్తున్నాయి. 'అతన్ని అంతగా వేధిస్తున్న విషయం ఏమిటో?'

శరత్‌లా వున్నాగు నలిగిపోయి. హృదయానికి చేర్చుకునివోదార్చాలనిపించింది. అతను తన భర్త అనుకుంటే తృప్తిగా వుంది.

'అతని సమక్షంలో పువ్వులా ఒక్కరోజు జీవించిన చాలు! తన భర్తను సుఖపెట్టాలి. సులభ, శ్యామల అత్తయ్యల్లా నడుచుకోవాలి!' అనుకుంటూ ముందుకు నడిచింది.

సూర్యోదయపు సూర్యుడిలా, ఎర్రగా, అందంగా తన దగ్గరకు వస్తున్న పూజను చూశాడు.

స్నేహంగా దగ్గరకు వచ్చి ఎదట మోకాళ్ళపై కూర్చుని, కన్నులెత్తి సూర్యచంద్రను చూసింది నవ్వుతూ.

పళ్ళబిగువున చూస్తూంటే, "బాస్! ఎందుకలా వున్నారు?" అని చనువుగా తొడపై చేతులు వేసింది.

అతను బిగుసుకుపోవటం చూసి, కిలాకిలా నవ్వింది.

"రాక్షసీ!" అన్నాడు నొసలు చిట్లించి.

"బాస్! భయపడుతున్నారా-ఈరాక్షసితో ఎలా కాపురం చేయాలని? మిమ్మల్ని అర్థంచేసుకోగలను. తాతయ్య చెప్పితేవచ్చాను. అంతే మిమ్మల్ని ఏమి చేయను. మీ శీలానికి భంగం కలిగించను! రేప్ చేయను. రిలాక్సవ్వండి! నన్ను మీరు పెళ్ళి చేసుకున్నారని మరచిపోండి. మీ సెక్రటరీ అనుకోండి నిజం! అలా చూడకండి! నేను నిజంగానే చెపుతున్నాను. పరిస్థితులు చక్కబడిన తరువాత మీరే నిదానంగా మీ కిష్టమైన వారిని పెళ్ళి చేసుకోవచ్చు. యు ఆర్ ఫ్రీ మాన్. ఇప్పుడూ, ఎప్పుడూ మీరు పూజను చేసుకున్నారని మరచిపోవచ్చు. మీరు ఎప్పుడు వెళ్ళిపొమ్మంటే అప్పుడు వెళ్ళి

పోతాను. ప్లీజ్! నన్ను నమ్మండి!" చివరి ఆ మాట అంటూంటే తనకేం తెలియకుండానే తన గొంతు వణికింది. క్షణం ముఖం వివర్ణమయ్యింది.

సూర్యచంద్ర గబుక్కున పూజ జెడను పట్టుకుని వెనక్కువంచి, "పూజా! నీ వింత తెలివైనదానివని నేను వూహించలేదు నా ఆస్తిని చూసి నన్ను పెళ్ళి చేసుకున్నావు. పిల్లల్ని, వృద్ధుడైన పెదనాన్నని మోసం చేసి నట్లు నన్ను మోసం చేయలేవు పూజా! ఇక కాస్సేపు వుంటే నేనేమై పోతానో, నిన్నేం చేస్తానో నాకే తెలియదు. ఈ క్షణం నా యిల్లు వదలి పో! గెటవుట్! యూ బ్లడీ వుమెన్?" అంటూ విసురుగా తోసేశాడు. ఆ వూపుకు వెనక్కిపడిపోయింది. తల దిమ్మెక్కిపోయినట్లు అలాగే నేలకు అంటుకుపోయింది.

అధికారం చెలాయిస్తే స్త్రీ వూరుకుంటుంది. లొంగి వుంటుంది. అవమానిస్తే ఏ మాత్రం సహించదు. త్రాచులా తలెత్తుతుంది.

నేలమీద వెల్లకిలాపడుకుని సూర్యచంద్రనే చూసింది పూజ. వూహించని సంఘటనకి నిశ్చేష్ట పోయింది. మెల్లగా అతి మెల్లగా జ్ఞాపకం చేసుకోసాగింది.

"ఏమిటీ, ఇంకా నాటకం ఆడదామని ప్లాన్ వేస్తున్నావా? ఎంత తొందరగా నీవు వెళ్ళితే అంత మంచిది వూ- లే!"

"ఎందుకు? ఎందుకు వెళ్ళాలి? నేనేం తప్పు చేశాను. మిమ్మల్ని మోసం చేశానా? ఎలా?" సూర్యచంద్రను ప్రశ్నించుదామనుకుంది. 'తనను ఎందుకు వెళ్ళమంటున్నాడు? ఈ క్షణమే ఎందుకు పారిపోవాలి. అతనికి తనేం హాని చేసింది?"

పైకి లేచి, "మీరు ఏం మాట్లాడుతున్నారో మీకు తెలుసా? తెలివిలో వున్నారా?" అని అడిగింది.

"ఎంత ధైర్యం నీకు?" పిడికిళ్ళు బిగించాడు.

భయపడకుండా, తొణకకుండా నేరుగా చూసింది. "మీరంటున్నది ఏమిటి? మీ ఆస్తిని చూసి మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నానా? ఆత్మ గౌరవం వున్న ఏ స్త్రీ అలా చేసుకోదు! కాని నేనెందుకు చేసుకున్నానో తెలుసా...."



పెదవి దాటనున్న మాటను పెదాలుతో బిగబట్టి చివరి క్షణంలో ఆపేసింది ఉద్వేగం అణచుకోవటంలో సన్నని వణుకు ప్రారంభమైంది.

"ఎందుకు? ఎందుకూ? నా ఆస్తిని చూసి కాదూ?" బిగ్గరగా నవ్వాడు.

"ఆస్థి పరుడివే. అందుకే ధీమా! వున్నవాడిలా ప్రవర్తించావు. నీకు నీ ఆస్తికి తలవంచి ఎవ్వరైనా పరుగెత్తి వచ్చి నిన్ను పెళ్ళి చేసుకుంటారని తలచావు. కాని నా ఉద్దేశమేమిటో, నా ఇష్టమేమిటో అడిగావా? ఇక్కడ నీ బానిసవున్నట్లు ఫోనులో చెప్పావు? అభిమానమున్న వాళ్ళెవరూ ఇలా పెళ్ళి చేసుకోరు. పరిస్థితులు ఎంతో ప్రాణంమీదకు వస్తే గాని అలా చేయరు. పెళ్ళి నూరేళ్ళ పంట- ఒక్కనాటితో పోదు అని ఆలోచించే స్త్రీ తన జీవితంలో చావుకంటే పెళ్ళంటేనే భయపడుతుంది. చచ్చిపోతే అందులో శాంతి దొరుకుతుంది. భర్తతో సుఖపడలేని స్త్రీ నరకాన్ని చవిచూస్తుంది. బ్రతికినంత కాలం ఆ నరకంలో మగ్గి పోవలసిందే!

"అయినా నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నాను. నాకు కృతజ్ఞతలు చెప్పవలసిందిపోయి, దూషిస్తున్నారు. పెళ్ళయిన స్త్రీకి ఎన్నో ఆశలు వుంటాయి. ఎన్నో కలలు కంటుంది. తన భర్త దగ్గరకు వస్తుంది. దేవుడిచ్చిన భర్త దగ్గరకు నేను అంతే ఆశగా వచ్చాను. మీరు బాధ పడుతున్నారు. నేను ఇష్టం లేక మీ ధర్మాన్ని కాదనలేక మీలో మీరు బాధపడుతున్నారని మిమ్మల్ని వోదార్చటానికి నిలిచాను. శరత్, కీర్తిల కొరకు ఈ పెళ్ళి అవసరమై మీకో భార్య కావలసి వచ్చింది. కాని మీ కొరకు కాదు. మీరు ప్రేమించింది మరొకరిని. మీకు కావలసింది మరొకటి.

"ఐదు లక్షలు తెచ్చే సులక్షణ మీకు కావాలని నాకు తెలుసు. నేను మీకు బర్డన్‌గా వుండకూడదు. పిల్లల కొరకు చేసుకున్నా ఈ పెళ్ళికి విలువ ఇవ్వక్కరలేదని ఈ బంధానికి మీరు బందీలుకాదని చెప్పిన నేను వంచకినా? ఇప్పుడు చెప్పండి! నేను మీ ఆస్తి కోసం పెళ్ళి చేసుకున్నానా?" ఇక చెప్ప లేక ముఖంచేతుల్లో దాచుకుంది.

"ఎక్కడికి వెళుతున్నావ్?" మందస్థాయిలో యజమానిలా అడిగాడు.

తల ఎగురవేసి, "ఎక్కడికో వెళతాను. మీకెందుకు?" అంది.

"యూ బ్లడీ వుమన్" అని తిట్టాడు.

ఆ మాటకి త్రాచులా తల పైకెత్తింది. కన్నులు ఎర్రగా వున్నాయి. గుండెలు ఎగిసెగిసి పడుతున్నాయి. "మరోసారి ఆ మాట అంటే మర్యాదగా వుండదు."

పూజలో అంత కోపం చూసి ఆశ్చర్యపోయాడు. "నీవు బ్లడీ వుమన్‌వే కాదు, మోసగత్తెవు, వ్యభిచారివి ...."

పులిలా ముందుకు దూకి చెంప చెళ్ళుమనిపించింది. "నీకెంత ధైర్యం. నన్ను తిట్టటానికి?" కళ్ళలోంచి నిప్పులు కురుస్తున్నాయా అనిపించింది.

ఇలా పైనబడి కొట్టగలదు అని అనుకోలేని సూర్యచంద్ర, కళ్ళు పెద్దవి చేసి చూశాడు. చెంప తడుముకోలేదు. కదలలేదు. క్షణంలో తేరుకున్న అతని పెదాలు వ్యంగ్యంగా వంకర తిరిగాయి. "నీవు పతివ్రతవని అనుకుంటున్నావా? ప్రేమించినవాడ్ని సమయానుకూలంగా మరచి, నన్ను పెళ్ళి చేసుకున్నావు." వచ్చిన అవకాశాన్ని జారవిడువలేదు. "చేసుకున్నవాడి దగ్గర నుండి నీ ప్రియుని దగ్గరకు వెళుతున్నావు కాబోలు! వీడేగా నీ ప్రియుడు" అంటూ ఆ ఫోటోను పూజ కళ్ళముందు వుంచాడు. ఆ ఫోటో వంక కన్నార్పకుండా చూస్తూంది పూజ. ఎర్రని కన్నులలో నీరు సుడులు తిరిగింది.

"నీ ప్రియుడే కాదు-నీ పూజారి" అంటూ ఫోటోను వూపాడు.

రెండు చేతులలో ఆ ఫోటోను అందుకుంది. తలవూపుతూ కళ్ళెత్తి చూసింది. కెంపుల్లా నీళ్ళతో మెరుస్తున్నాయి కళ్ళు. అవి వర్షిస్తున్నాయి. కాని పూజ పెదాలు నవ్వుతో విచ్చుకున్నాయి. ఆస్థితిలో పూజ అపూర్వంగా కనిపించింది.

"నా ప్రియుడు, నాకు ఇష్టమైనవాడు. నా కన్న తండ్రి ప్రియమైన వాడు కాదా? డాడీ! డాడీ!!" అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది



ఏడుస్తూ, "నేను ఏడవటంలేదు డాడీ! ఈ మగవాళ్ళే నన్ను ఏడిపిస్తున్నారు డాడీ! ఇక ఎప్పుడూ దేనికి ఏడవను. నీచమైన మగవాళ్ళకి భయపడి ఎక్కడ తలదాచుకుందామా-అని ఇంతచోటు కోసం వెతికాను. అభిమానాన్ని చంపుకుని పరుల పంచన వుండటానికి వచ్చాను. ఇక ఎప్పుడూ ఎవ్వరికీ దేనికి భయపడను డాడీ!" అంటూ కళ్ళు తుడుచుకుని ముందుకు అడుగు లేసింది.

సూర్యచంద్ర, "పూజా!" అంటూ ఎదురొచ్చి నిలుచున్నాడు.

అతన్ని తోసివేసి తలుపుతీసి బయటకు వచ్చింది.

ఒక్క అంగలో వచ్చి పూజను గట్టిగా పట్టుకున్నాడు. పూజ చేతిలోని పెట్టెను తీసుకుంటూంటే, "ఏం కావాలి?" అంది. జబ్బ పట్టుకున్నచోట నొప్పిగా వుంది. ఆ పెట్టెను తీసుకుని అలా విసిరేశాడు. తరువాత భుజానికున్న బాగ్‌ను తీసివేస్తుంటే, పూజ వూపిరి బిగపట్టి దూరంగా పోటానికి ప్రయత్నిస్తూ, "ఏం కావాలి?" మీ వస్తువులు ఏవీ తీసుకొనిపోవటం లేదు" కోపంగా అంది. బాగ్‌ను కూడా విసిరేసి రెండుచేతులతో పూజను చుట్టి దగ్గరకు హత్తుకున్నాడు.

పూజకు వూపిరి సలపలేదు. సూర్యచంద్రను ఎలా అర్థం చేసుకోవాలో తెలియక, రెండు చేతులు గుండెలకి అడ్డం పెట్టి, దూరంగా జరుగుతూ కోపంగా చూసింది.

"పూజా!" అని మెత్తగా పిలిచాడు. అతనిముఖంలో కోపం, తాపం, అలసట 'హుష్' అన్నట్లుగా మాయమైపోయినవి. జుట్టు చెదరి నుదుటిమీద పడుతూంది.

"పూజా!" అంటూ చుబుకం పట్టుకుని ముఖాన్ని తనవైపుకు తిప్పుకుంటుంటే, విదిలించుకుని దూరంగా జరగబోయింది.

"పొగరుబోతు" అంటూ అమాంతంగా రెండు చేతుల మీదుగా ఎత్తుకున్నాడు. గింజుకున్నా ఆ ఉక్కు చేతులనుండి తప్పించుకోలేక పోయింది.

గబగబా మెట్లు దిగుతూంటే పడిపోతానేమోనని అప్రయత్నంగా సూర్యచంద్ర మెడచుట్టూ చేతులువేసి పట్టుకుంది. తన గది వద్దకు వెళ్ళి

కాలితో తలుపు తెరుచుకుని లోనికి వెళ్ళాడు. నేరుగ పూజను మంచంమీద పడుకోబెట్టాడు. లేవబోతుంటే భుజాలు పట్టుకుని అదిమి వుంచాడు.

పెనుగులాటలో వెంట్రుకలకుకట్టిన రిబ్బన్ వూడిపోయి వెంట్రుకలు దిండు అంతా పరుచుకున్నాయి. పూజ ముఖాన్ని తనివి తీరా చూస్తూ "పూజా! అయాం సారీ! నన్ను క్షమించి స్వీకరిస్తావా? అలా చూడకు. ఇందాక పిచ్చివాడిలా ప్రవర్తించాను. నిజంగానే పిచ్చి వాడి నయ్యాను" అంటూ ముందుకు వంగి పూజ అధరాలను అందుకున్నాడు. కాలం స్థంభించి పోయింది.

పూజకు తెలియకుండానే పూజ చేతులు సూర్యచంద్ర మెడచుట్టూ పెనవేసుకుపోయాయి.

సూర్యచంద్ర తలను పూజ ఛాతీపై పెట్టి పడుకున్నాడు. "నీవు క్షమించేదాక నేను ఇలాగే వుంటాను" అన్నాడు మెల్లగా.

"సూర్యచంద్రా! ఇలా చేయటం తప్పు కదూ?"

"తప్పా!" అని తలెత్తి చూశాడు.

"మీకు తప్పు కాకపోవచ్చు! నాకు తప్పుగానే ఉంది. మీకు.... మీకు.... నేనంటే ఇష్టం లేదు. ప్రేమ లేదు. అలాంటప్పుడు మీరు ఇలా చేస్తూంటే నాకెలాగో వుంది." పూజ కన్నుల నుండి తడి మెల్లగా జారింది.

ఆ తడికళ్ళని మెల్లగా ముద్దు పెట్టుకుని ప్రక్కన పడుకుని, పూజ చేతిని తన గుండెపై పెట్టుకుని, "పూజా! ఈ గుండెలో నీవు తప్ప మరెవ్వరూ లేరు. మొదటనుంచి నన్ను ఆకర్షిస్తూనే వున్నావు. నాకు తెలియకుండానే నీవు నా హృదయంలో జొరబడ్డావు. నీ చిలిపి చేష్టలు నన్ను ముగ్దున్ని చేశాయి.

"పూజా! నిన్ను ఎలా అడగాలో, నేను నిన్ను ప్రేమించానని ఎలా తెలపాలో తెలియక తికమక పడ్డాను. రౌడిపిల్లవు-ఏం అంటావో తెలియదు. అందుకే శరత్, నేను ఆ ప్లానువేశాము. ఆస్తి విషయంలో అంతగా గొడవలు రాలేదు. అంతా పెద్దమనుష్యులతోనే సర్దుబాటు జరిగిపోయింది. నీకు ఇష్టంలేకపోయినా శరత్, కీర్తిలకోసమైన తప్పక చేసుకుంటావని



మాకు తెలుసు. ఈ రోజు కోసం నేను ఎన్నో కలలు కన్నాను. నిన్ను ఇలా నా దగ్గర పడుకోపెట్టుకోవాలని, నా బాహువులలో వుంచి నిన్ను భద్రపరచాలని, నేను ఎప్పుడు దేనికి భయపడకుండా నీ హృదయంలో నిశ్చింతగా నిద్రపోవాలని....ఎన్నో అనుకున్నాను. కీర్తిపోతూపోతూ ఆ ఫోటో ఇక్కడ పడేసిపోయింది. అందమైన యువకుడు - మీనాన్న అని ఎలా వూహించను? ఒకసారి దెబ్బతిన్న నేను దెబ్బమీదదెబ్బపడితే తట్టుకోలేను అది మీ నాన్న మీ అమ్మకు పంపిన ఫోటోఅని ఎలావూహించను? ఇప్పుడు అనిపిస్తూంది-అతని కళ్ళు నవ్వు ఎక్కడో చూసినట్లుందని. పూజా! నీవు మీ నాన్నలా ఉంటావు" అన్నాడు.

అరచేతిని ముద్దుపెట్టుకుంటూ, సూర్యచంద్ర పెదాలను తడుముతూ మీసాలను పట్టుకుంది పూజ. "ఆ రోజు నిద్రలో మీ మీసాలు తగలగానే మా డాడీ వచ్చారనుకున్నాను. నన్ను వదలి వెళ్ళిపోతాడేమోనని గట్టిగా పట్టుకున్నాను" అని మెల్లగా నవ్వుతూ ఛాతిపై వాలిపోయింది.

"పూజా! అనుమానం తీరిందా? నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఇక నిన్ను ముట్టుకోవచ్చా? తప్పులేదుగా?" అని నవ్వుతూ ఏదో గుర్తుకువచ్చి, "పూజా! నీవు అభిమానం, ఆత్మగౌరవం చంపుకుని నన్నెందుకు చేసుకున్నావు!" అంటూ రెండుచేతుల్లో పూజ ముఖాన్ని ఇముడ్చుకున్నాడు.

ఎందుకో పూజ కళ్ళు వాల్చేసింది.

"వూఁ- చెప్పాలి మరి! ఎందుకేమిటి?"

"మిమ్మల్ని ప్రేమించాను- చంద్రుడు అందడనే అనుకున్నాను."

"ఎప్పుడు ప్రేమించావు?"

"మీరు ముద్దు పెట్టుకున్నారే— అప్పుడు నాకు ఎలాగో అయిపోయింది."

"అంటే నా ముద్దు నీకిష్టమయ్యిందా, నేనే కదా నిన్ను మొదట అలా ముద్దు పెట్టుకున్నది?"

పూజ సిగ్గుగా సూర్యచంద్ర మెడ వంపులో ముఖం దాచుకుంది.

పూజను హృదయానికి హత్తుకున్నాడు. వారిద్దరూ గాలి కూడా చోరనంత దగ్గరకు హత్తుకుపోయారు. ఇప్పుడు వారిద్దరూ ఒకే శరీరం, ఒకే ప్రాణం!

* * *

సూర్యచంద్ర లేచేటప్పటికి పూజ తలారా బెట్టుకుంటూ తూర్పు కిటికీ దగ్గర నిలబడి ఉంది. లేత సూర్యకిరణాలు పూజమీద పడి చిట్లిపోతున్నాయి సూర్యచంద్రకు రాత్రి తాను పొందిన అమితసుఖాన్ని తలచుకుంటే తృప్తితో కూడిన చిరునవ్వు మోమునకెత్తింది. స్త్రీ ప్రేమ ఎంత విచిత్రమైనది. ఎంతో సున్నితంగా ఓ చిన్న ఊట లాగ ప్రారంభమైన ఆ ప్రేమ, ఇంత అంతయి ఆకాశగంగలా అంత ఎత్తునుంచి పడుతుంది. ప్రేమ వాహినిలో ముంచెత్తుతుంది. ఆ ప్రేమలో మత్తెక్కిస్తుంది.

గగన వీధుల్లో నడిపిస్తుంది. స్వర్గాన్ని చవి చూపిస్తుంది ఆ సుఖం కోసమే మగాడు గుడ్డివాడయి పోతాడు. గుప్పెట్లో ఇమిడిపోయే ఈ పూజలో అంతటి శక్తి వుంది. ఈ ఇంటి సుఖశాంతులు ఆమె గుప్పెట్లో వున్నాయి.

స్త్రీ అబల కానే కాదు. బలంలో అబలే కావచ్చు. కాని శక్తి స్వరూపిణి. ప్రపంచాన్ని తనచుట్టూ తిప్పుకుంటుంది.

పూజ గిరుక్కున తిరిగింది. దిండును ఆనుకుని తనవైపే చూస్తున్న సూర్యచంద్రను చూసింది.

తెల్లని బెల్‌బాటమ్, బెల్‌చేతులు చీజ్‌కాటన్ టాప్‌లో వున్న పూజ సిగ్గుసిగ్గుగా వచ్చి సూర్యచంద్ర ప్రక్కన కూర్చుంది. బొట్టు లేదు. తల చెదిరి ఉంది. అలసిపోయినట్లున్న అతని ముఖం తృప్తిగ కళ్ళు కాంతిగా ఉన్నాయి.

"భర్తను చెంపపైకొట్టిన స్త్రీ ఏమైనా పుట్టివుందో పరశురాముడ్ని అడగాలి." అని నవ్వాడు. చెంపమీద ముద్దు పెట్టుకుంది. "సారీ సూరీడు" అని చెంపలమీదనే అంది.



"నీవు అలా ముద్దుపెట్టుకుంటే నాకెలాగో ఉంది. తప్పు" అన్నాడు. పకపకనవ్వుతూ మెడచుట్టూ చేతులువేసి గట్టిగా కౌగిలించుకుంది. "రౌడీపిల్ల సిగ్గులేదు." అని ఉడికించాడు.

"మొగుని దగ్గర సిగ్గెందుకు అని మీరేగా అన్నారు" అంటూ ఏవో జ్ఞాపకం వచ్చినట్లు లేచినిలబడి–

"నేనేమైనా మారిపోయానా" అంటూ అటునుంచి ఇటుగెంతింది. "శరత్‌కీర్తిలు ఏదైన మార్పుఉంటే పసిగట్టేస్తారు" అని అంది.

సూర్యచంద్ర పకపకనవ్వాడు. ఆ సమయంలోనే తలుపులు భళ్ళున తెరుచుకున్నాయి.

శరత్‌కీర్తిలు బుల్లెట్లలా దూసుకువచ్చారు. వారిని వారిస్తున్నట్లుగా వెనుక రంగా, రంగా వెనుక కబీర్ పరుగుపందాల్లో పరుగెత్తుతున్నట్లు వచ్చారు.

* * *

శ్యామలమ్మ ఆ రోజు విందుభోజనాలు పెట్టింది. ఇంటివాళ్ళు పని వాళ్ళు తృప్తిగా తిని లేచారు. ఇల్లు సందడిగా వుంది. సూర్యచంద్ర హనీమూన్‌కి ప్లాన్ వేస్తున్నాడు.

"పిల్లలతో ప్రేమయాత్ర" అని నవ్వుకుంటూ ఉన్న సమయంలో రంగా పరిగెత్తుకుంటూ వచ్చింది. "ఎవరో చుట్టాలు వచ్చారు" అంటూ.

టాక్సీలోనుంచి ముందు ఒకామెదిగింది. ఆమె వెంట ఐదేళ్ళకొడుకు నడుస్తుండగా ఆమె లోపలికి వచ్చింది. ఆమె దొరసానిలా ఉంది. మెడ వరకే జుట్టు, చేతుల్లేని రవిక, తెల్లని కాటన్‌చీర, మెడలో ముత్యాలదండ, ముత్యాల కమ్మలు, కుడిచేతికి బ్రాస్‌లెట్, ఎడమచేతికి పెద్ద రిష్టువాచీ, ఎత్తు మడమల చెప్పులు అందంగా హుందాగా వుంది.

చిన్న పిల్లాడు. నల్లని కళ్ళతో ఆసక్తిగా చుట్టూ చూస్తూ, "మమ్మీ

ఇదేనా ఇల్లు?" అని ముద్దు ముద్దుగా ఇంగ్లీష్‌లో అడిగాడు. ఆమె తనెదుట నిలుచున్న వారిని చూసింది.

సూర్యచంద్రకు ఒక ప్రక్కన కీర్తి బొమ్మలా ఉంది. ఆరోగ్యంగా ఉంది. సూర్యచంద్ర ప్రక్కన వీనస్‌లా వున్న పూజను ఆనుకొని పొడుగ్గా, తెలివిగా కనిపించాడు శరత్.

ద్వారానికి అవతలనుంచి ఆసక్తిగా చూస్తున్న శ్యామలమ్మ ఆమెను చూసి, "అమ్మా! నందనా!" అంటూ రెండు చేతులు చాపి ముందుకు వచ్చింది. నందన శ్యామలమ్మను హత్తుకుపోయింది.

పూజను పట్టుకునివున్న శరత్ వూపిరిబిగపట్టాడు. పూజ శరత్ భుజం చుట్టూ చెయ్యి వేసి "రిలాక్స్" అని మెల్లగా అంది.

నందన శ్యామలమ్మలు సంభాళించుకుని తక్కిన వాళ్ళ వైపు చూశారు.

"సూర్యచంద్రా!" ఆప్యాయంగా పిలుస్తూ భుజంపై వాలిపోయింది.

"అక్కా!" అంటూ కీర్తిని నందనకు చూపించాడు.

కీర్తి కళ్ళు విప్పారించి చూస్తూంది.

"కీర్తీ! మీ అమ్మ" అని ఇంగ్లీష్‌లో చెప్పాడు. కీర్తి నందన దగ్గరకు పోలేదు.

"శరత్ చంద్రా!" అంటూ చేతులు చాపింది నందన.

పూజ "వెళ్ళు!" అన్నట్లు మెల్లగా ముందుకు నెట్టింది శరత్‌ని.

తల్లీ-కొడుకులు కౌగిలించుకున్నారు. మరుక్షణంలో శరత్‌కి తల్లి స్పర్శా, ప్రేమా అర్థం అయినాయి. గట్టిగా తల్లికి హత్తుకుపోయాడు. ఆ తల్లీ కొడుకుల కలయికచూసి అందరి కళ్ళు చెమ్మగిల్లాయి ఎప్పుడు ఎక్కడో ఏమోగాని శ్యామలమ్మ చంకను ఎక్కాడు కొత్తబ్బాయి.

"వాటీజ్ యువర్ నేమ్?" అని అడుగుతూ వుంది శ్యామలమ్మ.

"కృష్ణచంద్రా?" అని చెప్పాడు.



చాలా సేపటికిగాని వాళ్ళు టాక్సీలో నుంచి సామాను దింపుకు అక్కడే నిలుచున్న వ్యక్తిని గమనించలేదు.

నందన నవ్వుతూ, "మీ బావగారు" అని సూర్యచంద్రకి చెప్పిం

ముఖం తుడుచుకుంటూ, పొడుగ్గా తెల్ల బట్టల్లో వున్న అతన్ని చెయ్యిపట్టుకునిలోనికి తీసుకు వచ్చాడు సూర్యచంద్ర.

అతనంటే అందరికీ సదభిప్రాయం కలిగింది. శరత్‌ని దగ్గర పిలిచాడు. పలుకరించాడు. ప్రేమగా శరత్ వీపు తట్టి, "వ్వాట్ మై సన్ అని సంబోధించాడు.

కీర్తి సూర్యచంద్రను వదలిరాలేదు.

పూజ, కృష్ణచంద్రను తీసుకుని తాతగారి దగ్గరకుపోయింది. ఈ చైర్‌లో పడుకుని పుస్తకం చదువుకుంటున్నారు.

"తాతగారూ! అయోధ్యలో రాముని పట్టాభిషేకం అని పట్టణమం అలంకరించి ఉత్సవాలు జరుపుకుంటూంటే, కైకతన మందిరంలోఉన్నట్లుం మీ సంగతి. కింద ఎంత కోలాహలంగా ఉందో! ఈ రోజు పండుగ దిన మనకు. చూడు మీ కెవ్వరిని తెచ్చానో" అంటూ "మీట్ యువర్ గ్రాం పా రామచంద్రా" అని కృష్ణచంద్రను తాతగారి వొడిలో వుంచి, "అం మీలాగే ఉన్నాడు. బాగా చూడండి! నందనక్క కొడుకు" అని చెప్పింది.

తాత, మనవడు ఒకరినొకరు దీర్ఘంగా చూసుకున్నారు. ముం బాబు నవ్వాడు. "ఐ లైక్ యూ" అంటూ తాతగారి చెంపమీద ముద్దు పెట్ట కున్నాడు.

నందన భర్తతో పైకి వచ్చింది. ఇద్దరూ ఆ వృద్ధునికిపాదాభివందన చేశారు.

రక్త సంబంధం తెంచుకున్నా తెగని బంధం! పాత నీటిలోకి కొ నీరు వచ్చినట్లు- వారు కలసిపోయారు. నందన భర్తకు కొత్తగా లేదు. ఎప్ప నుంచో వారంతా తెలిసినట్లుగా కలిసిపోయాడు. వారితో మాట్లాడాతు.

* * *

నందన తనకు పిల్లలున్నట్లు చెప్పలేదు. ఎప్పటికప్పుడు చెపుదామనుకుంటూనే దాటేసింది. పెళ్ళికి ముందు చెప్పవలసింది. పెళ్ళి అయిన తరువాత చెప్పలేకపోయింది. 'ఏమో రెండవ సంబంధం మొగవాడు. ఏ క్షణాన ఎలా మారతాడో? ఇద్దరు బిడ్డల తల్లి అంటే అతనికి ఎలా వుంటుందో? అతనికిది మొదటి పెళ్ళి. అంతా కొత్త అనుభవం. ఎప్పుడు ఏ కొత్త సమస్య తలెత్తుతుందో?' అని అనుక్షణం భయపడుతూ వుండేది.

ఇండియాలో వుంటే ఎలా పరిణమించేదో కాని, అమెరికాకు రావడంతో వారి జీవితం సాఫీగా గడిచిపోయింది. అక్కడ రెండో పెళ్ళి కొత్త కాదు. పిల్లల తల్లులు రెండో పెళ్ళి, మూడో పెళ్ళి కూడా చేసుకున్న వారున్నారు.

ఇక్కడి సంఘానికి విరుద్ధంగా వారేదో చేశారన్న భావన వారిద్దరికి కలుగలేదు. గిల్టీ ఫీలింగు లేదు. ఆ వయస్సులో నందన వుధృతంగా పారే నదిలా వుండేది. భర్తతో సంతోషంగా కాలాన్ని గడిపివేసింది. కృష్ణచంద్ర పుట్టాడు. వాడి ఆలన, పాలనలో శరత్, కీర్తిలు గుర్తుకు వచ్చేవారు.

కృష్ణచంద్ర పెద్దవాడయ్యేకొలదీ, "అన్నయ్యా, అక్కయ్య ఇండియాలో ఉన్నారు" అని చెప్పాలని మనస్సుకొట్టుకొనేది

ఒకరోజు పడుకున్న సుధాకర్ దగ్గరకు వచ్చింది. కాళ్ళ దగ్గర కూర్చుంది. పాదాలచెంత దీనంగా కూర్చున్న భార్యను ప్రశ్నార్థకంగా చూశాడు. చిన్నగా నవ్వాడు.

ఏ దేశపుస్త్రీ హిందూదేశపుస్త్రీకి సరితూగదనుకున్నాడు. తన దేశపుస్త్రీ- తన భార్యను చూస్తుంటే చాలా గర్వంగా వుంటుంది.

"అర్ధాంగి ఉండవలసింది కాళ్ళదగ్గర కాదు-ఇక్కడ!" అంటూ ఛాతీ చూపించాడు.



వంగి పాదాలపై ముఖం వుంచి, "సుధా! ఇంటి దగ్గర నాకు ఇద్దరు పిల్లలు వున్నారు." అంటూ పాదాలను కన్నీటితో తడిపేసింది.

ఆ మాతృమూర్తి వేదన అర్థం చేసుకున్నాడు సుధాకర్. తల నిమురుతూ, "ఇన్నాళ్ళు నాకెందుకు చెప్పలేదూ? పిచ్చిదానా! ఇంతేనా నీవు నీ భర్తను అర్థంచేసుకుంది! నీ పిల్లలు — నా పిల్లలుకారా?" అంటూ హృదయం మీదకు తీసుకున్నాడు.

ఆ తర్వాత నందనకు చెప్పకుండా ఇండియాకు టిక్కెట్టుకొని సర్‌ప్రైజ్ చేశాడు.

*　　　*　　　*

ఆ సాయంకాలము వెంకటలక్ష్మి శుభలేఖ ఇచ్చి తన పెళ్ళికి రమ్మని మరీమరీ పిలిచి వెళ్ళింది.

శుభలేఖలో వరుని పేరు చూచి ఆశ్చర్యపోయ్యారు.

దినకర్! సుభద్ర, బదరీనాథ్‌ల సుపుత్రుడు.

"సుభద్రమ్మ ప్రయాణం వృధా కాలేదు. కొడుక్కి సంబంధం కుదుర్చుకుంది" అనుకుంది పూజ.

"కట్నం ఎంత వెంకటలక్ష్మి?" సాగనంపుతూ అడిగింది పూజ.

"యాభై! అని చప్పరించింది.

"రెండు లక్షలు అన్నావ్?"

"సూర్యచంద్రకైతే!" నవ్వింది వెంకటలక్ష్మి.

ఆ రాత్రి గదిలోకి వచ్చిన సూర్యచంద్ర కొత్తగా ఉన్నాడు. సూర్యుడిలా వెలిగిపోతున్నాడు. చంద్రుడిలా చల్లగా చూస్తున్నాడు.

పూజ సరయూనదిలోని కలువపువ్వులా ధవళవస్త్రాల్లో తళుకులీనుతూ బెడ్‌పై ఉంది.

సూర్యచంద్ర బెడ్‌ని సమీపించి ముందు వంగాడు. పైకి లేవబోయింది పూజ. లేవనీయులేదు సూర్యచంద్ర.

పూజ తనవారి కోసం-ఆత్మీయుల కోసం-అనురాగం కోసం అలమటించిపోయింది. అవన్నీ సూర్యచంద్రలో దొరుకుతున్నాయి. లతలా అల్లుకుపోయింది.

అర్ధరాత్రి ఆ గది తలుపులను దబదబమని బాదుతున్నారు. సూర్యచంద్రకౌగిలిలో ఉలిక్కిపడి లేచింది పూజ.

సూర్యచంద్ర గాబరాగా వెళ్ళి తలుపులుతీశాడు. శరత్, కీర్తి దిండ్లు పట్టుకుని నిలుచున్నారు.

సూర్యచంద్ర కళ్ళు పెద్దవిచేసి చూస్తూంటే, నిద్ర కళ్ళతో వారిని చూచిన పూజ నవ్వి, వారిని లోపలికి తీసుకొచ్చి బెడ్‌మీద పడుకోబెట్టింది.

ఆకాశంలో చంద్రుడు, నక్షత్రాలు నిలుచుని కాపలాకాస్తుంటే ప్రకృతి మత్తుగా సేద తీరుతోంది.